88 03

భారతి

[సచిత్ర మాసపత్రిక]

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్



ఆంధ్రపత్రికా ముద్రాలయము
మదరాసు

సంపుటము 30 మార్చి 1953 సంచిక 3

విడిప్రతి వెల ఒకరూపాయి



విషయానుక్రమణిక

మార్చి - 1952

త్రివర్ణచిత్రము—'గాలం' చిత్రకారుడు : దేవీప్రసాద్ రాయచౌదరిగారు


త్వరలో
విడుదల!
ఏ యస్ ప్రొడక్షన్సు వారి
ఆడబ్రతుకు
శ్రీరంజని కనకం కృష్ణకుమారి
ప్రొడ్యూసర్ A నరసయ్య డైరెక్టర్_B A సుబ్బారావు



అయితే, ముగ్గురి జీవితాలు, ప్రవర్తనాలు
మూడు విధాలు
మాతృప్రేమయొక్క మధుర తంతులను
స్పందింపజేస్తున్నవి

త్వరలో వచ్చుచున్నది



'గాలం'—శ్రీ దేవీప్రసాద్‌రాయ చౌధరి



ఖర
ఫాల్గునము

భారతి

సంపుటము 29
సంచిక 3

శృంగారకందము

★

శ్రీ ఆయాచితుల హనుమచ్ఛాస్త్రి

[యౌవన ప్రారంభమున నౌతమేఘము కురిసిన శృంగారపు చిటపాటి చినుకులు]

ఇది వెన్నె , యభ్ర దీ మధురాంభః పూరనిభము మదనోత్సవదో
హనము వియత్సురభిం దదుదారకవోష్ణ దుగ్ధధారానమము౯

ఓం! క్షపావల్లరి! రావోసి సుమమరంద హృదయ! జ్యోత్స్నాస్నిగ్ధాం
గీ సితదరహాసరుచివిభాసిత మృదుహృదయ భవ్యభావునిఁ జేయ౯

శారదవిమల జ్యోత్స్నా సారమ్ములు, ప్రావృషేణ్య సంధ్యావేళా
ధారాధర విద్యుద్రేఖారమణీయములు దంతకాంతులు చెల్లు౯

సుస్మితములు చంచలములు ఘనరాగ ధుర్ధురీణ క్రమములరుణా
రుణకాంతి స్ఫురితములు మనోజ్ఞములు భవదుదారమంజుల దృక్కుల్

రసనిమ్నగా కృతిని నాం బెనలారెడు చిన్నదాన! యేదీ చెప్పుమా!
వినవిన లాడెదు నాహృది నిసుమంత ప్రమోదరసము నింపుదుగాదే!

ప్రణయము, కరుడేయగు త్వద్వియ యగుణా ప్లావితమయి, విస్మృతధునినై
నను, తద్గుణనిలోలా త్మునిగా నొనరించితివి ముగ్ధని చేయు౯

ఇది పొలయలుకయె యగుఁగా హృదయాహ్లాదకము, విశృద్ధ స్పర్థా
స్పదమన్యోన్య ప్రణయ ప్రసాదోపరిచరత్సు ఖ్యాదులానిల నమ్ముర్

నటమూర్తి శివుకు సంధ్యా నటన క్రమమునకు డస్సినవసినవసి త్రో
క్కుటఁ బదునట నేర్చికొనెను నటనీ కొనువలన నటనాచారముల్

అని తెచ్చినవీ కబురుల్ త్రిణయనచూడా నిబద్ధ దివ్యా భ్రతరం
గిణి పవనాంకు రమ్ములు ఘనసార సుగంధవహాన కార్యాత్మకముల్


సుందర మందిరములు గిరి కందరములు, చందన తరుగంధా ఘ్రాణం
బిందిందిర ఝుంకారము సుందరి మనయిరువురకును శోభన ప్రదముల్

గిరిమల్లీ సుమవాసన శరదిందురుచి ప్రసార సారమ్ము, సరో
వరనిర్మల జలకేళీ తరుణమ్మును మదనదోహద ప్రాయమ్ముల్

పలుకుందే నెలఁ గురిపించు లకాలలితాంగి, మృదుల సుమనః కోదం
డలన జ్యావల్లీమణి కలస్వన సదృశములు శుభకార్య కరణముల్

లోలకరి మురపుల నాఁగులు గల కలకంఠి' భవదమృత కంఠస్వనముల్,
జల జల రాల్చెడు పలుచని పలుకుంజిమురుల నెడంద పంటకు దిరుగుల్

దంచన చర్చలు, క్రీడా మందిర చర్యలు, సుగంధమాల్య ద్రవ్యా
నందము, మనకందమ్మట కందమ్మన కవిమయూర కమ్మాడి కొడుల్



శాస్త్రపరిశోధనా సమీక్ష*



శ్రీ విప్పా అప్పారావు

శాస్త్రపరిశోధన మరియు సత్యాన్వేషణ అందు నిమగ్నులైన శాస్త్రజ్ఞులు ఇతరమును మరచి తపించుచుందురు. ఇందు రెండు మార్గములు గలవు I నిష్కామము, II సకామము అని. ఏ ప్రయోజన మును వాంఛింపక సత్యగ్రహణ పారవశ్యమున గలుగు ఆనందమునకై చేయు పరిశోధన నిష్కామము (*Pure Research*) ఇట్టి పరిశోధనలవలన కాలాంతరమున క్షేమలాభములు కలిగిన కలుగవచ్చును. రేడియో, టెలిఫోను, డైనమో, మోటారు మొదలైన విట్టి ఫలితములే సద్యఃఫలితము నపేక్షించి, ఒక ప్రయోజనము నుద్దేశించి, చలుపు పరిశోధనలు సకామములు-(*Applied Research*) అటంబాంబు, హైడ్రొజన్‌బాంబు, కృత్రిమ రబ్బరు, గురించిన పరిశోధన లిట్టివే.

ఈ రెండు మార్గములకు చెందిన నేటి పరిశోధనలు కొన్ని క్రింద వివరింపబడినవి.

I. నిష్కామ పరిశోధన

(1) మీజాను (*Meson*) పరమాణువుల (*atoms*) నాభిభాగమున ఒక కేంద్రకము (*nucleus*) దాని చుట్టూ వలయములలో (*orbits*) కొన్ని ఎలక్ట్రానులు ఉండును, ఈ ఎలక్ట్రానుల గురించి చాలా విషయములు తెలిసికొనబడినది కాని, కేంద్రకముయొక్క నిర్మాణము గురించి అంతగా తెలియదు కేంద్రకమే పరమాణువుయొక్క ఆయువుపట్టు పరమాణువుయొక్క బరువంతయు అందు చేరియుండును. ధనవిద్యుదావేశము గల ప్రోటానులు, విద్యుదావేశము లేనిన్యూట్రానులు అను సూక్ష్మాణువులతో కేంద్రకము నిర్మింపబడినది బంగారు పరమాణు కేంద్రకములో 79 ప్రోటానులు 118 న్యూట్రానులు చేరియుండును. ఒక సెంటిమీటరులో సుమారు లక్షకోటి భాగము (10^{-12} Cm) అష్టకోలతగల వలయములో ఇవి బంధింపబడియుండును ప్రోటానులకు, న్యూట్రానులకు మధ్య అంతరము సెంటిమీటరులో లక్షకోటిభాగముకంటె ఎంతో తక్కువగా ఉండవలెనుగదా అంత సూక్ష్మాతిసూక్ష్మమగు స్థలములో 79 ప్రోటానులు చేరియుండుట ఆశ్చర్యకరమగు విషయము

ఒకే విధమైన విద్యుదావేశముగల రెండుపదార్థములు దగ్గరకు వచ్చినచో ఒకదానినొకటి దూరముగా గెంటివేయుట—వికర్షణ (*repulsion*) స్వభావమని విద్యుచ్ఛాస్త్రము చెప్పుచున్నది ఈ వికర్షణశక్తి రెండింటి మధ్య గల దూరము తగ్గినకొలది విపరీతముగా పెరిగిపోవు స్వభావము కలది అట్టిచో 79 విద్యుత్కణములు అంత దగ్గరగా చేరినప్పుడు విపరీతమగు వికర్షణశక్తులు (*repelling forces*) పుట్టి కణము లన్నియు చెల్లాచెదరై ఎగిరిపోవలసి యున్నది కాని అట్లు జరుగుటలేదు సరిగదా, కేంద్రములోనికి వెళ్లినకొలది పెరిగేటటువంటి ఆకర్షణశక్తివలన (*attracting force*) ఈ కణములు గట్టిగా బంధింపబడియుండున్నవని పరిశోధనలు తెలియజేయుచున్నవి అందుచేత వికర్షణశక్తిని మించిన ఆకర్షణశక్తి కేంద్రమందలి కణములమధ్య ఉండి తీరవలెనని, నిశ్చయింపవలసివచ్చినది ఈ ఆకర్షణశక్తులయొక్క ప్రమాణము ఇంతియని ప్రయోగములవలన తెలియవచ్చినది అంతప్రమాణముగల ఆకర్షణశక్తి ఎట్లు కలుగుచున్నది దాని స్వభావ మెట్టిది. అని జపాను విజ్ఞానవేత్తయగు యుకావా (*Yukawa*) తర్కించుకొని ఇట్లూహించినాడు

ప్రోటానులమధ్య, న్యూట్రానులమధ్య ఒక విలక్షణమైన ఆకర్షణశక్తి యుండవలెను. వాటినుండి సూక్ష్మతరములగు ఏవో కణములు బయలువెడలి, ప్రోటానునుండి న్యూట్రానుకు, న్యూట్రానునుండి ప్రోటానుకు, మారుచుండవలెను ఈ సూక్ష్మతర కణములనే బంతులతో ప్రోటాను న్యూట్రానులు బంతులాటను జరుపుకొనుచుండవలెను. పూలబంతు

---

* విజయవాడ రేడియో కేంద్రములో చేసిన ప్రసంగమును పెంచి వ్రాసినది

లాట లాడుటవలన పెండ్లికొడుకు, పెండ్లికూతుకు, ఒకరికొకరు ఎట్లు ఆకర్షణ చేసికొందురో అట్లే ఈ విలక్షణముగు పెండ్లాటవలన న్యూట్రాను ప్రోటానుల మధ్య ఆకర్షణ శక్తులు కలుగుచున్నవని భావించవచ్చును! దగ్గరగా వచ్చినకొలది యీ యాకర్షణ శక్తులు వృద్ధి పొందును.

ఈ సూక్ష్మతర కణములయొక్క భారము, విద్యుదావేశము, ఎంత యుండవలెనని యూకావా లెక్కించినాడు ఎలక్ట్రాను బరువుకంటె 200 రెట్లు బరువు, ఎలక్ట్రానుకున్నంత విద్యుదావేశము, ఉండవలెనన్నాడు ఈ కణములకు మీజాను లని1935 లో పేరుపెట్టినాడు

ఇట్లూహించిన మూడేండ్ల తరువాత విశ్వకిరణముల (*Cosmic rays*) యందు, మీజానులున్నవని గుర్తించబడినది (విశ్వకిరణములు విశ్వాంతరాళమునుండి, భూమిపై నిరంతరము పడుచుండును ఇవి మన మెరిగిన అన్ని కిరణములకంటె—గామా కిరణములకంటే—మిక్కిలి శక్తివంతములు)

మీజాను కణమునుండి, ఒక్కొకసారి, (1) ఎలక్ట్రాను, (11) విద్యుదావేశములేనట్టి ఎలక్ట్రానుతో సమానముగు బరువుకలిగినట్టి న్యూట్రినో అను కణమున్నూ, విడిపోవుచుండునని 1940 లో కనిపెట్టిరి ధనవిద్యుదావేశము, ఋణవిద్యుదావేశము కలిగి, ఎలక్ట్రానుకంటె 200, 300 రెట్ల బరువుకల రెండురకముల మీజానులు కలవని పరిశోధనలవలన తెలియవచ్చినది మరియు, విశ్వకిరణములు అతిశక్తివంతములగు, ప్రోటానులని, భూమి వ్యాపించియున్న గాలిలో చొరబడి భూమిపై పడుటలో, గాలిలోని పరమాణు కేంద్రకములను డీకొని, భేదించుటవలన మీజానులు పుట్టుచున్నవని తెలియవచ్చినది మీజానులయొక్క బరువు, విద్యుదావేశము, అవి చెందుమార్పులు ఆ మార్పులకు పట్టుకాలములు, నిశితముగా తెలిసికొనవలసిన విషయములు విశ్వకిరణములయందు మీజానులు సకృత్తుగా గోచరించుటవలన ఈవిషయములను విశదముగా తెలిసికో వీలు కలుగలేదు

మీజానులను పరిశోధనాశాలలలో సృష్టించిన యెడల, వాటితో ఇష్టానుసారముగా ప్రయోగములను సల్పి, విషయములన్నియు నిశితముగా తెలిసికొన వచ్చునని విజ్ఞానవేత్తలూహించి సాధించిరి. ఈసాధనలో ముఖ్యముగ తోడ్పడిన యంత్రమునకు సింక్రో సైక్లోట్రాను (*Syncro - cyclotron*) అని పేరు వలయాకారముగు విద్యుదయస్కాంతమొకటి (*Electro - magnet*) ఇందుండును ఆ వలయము యొక్క అడ్డుకొలత 15 అడుగుల 4 అంగుళములు దీనిశక్తి ప్రచండమైనది దీని నిర్మాణము ఒక యజ్ఞమువంటిది

సింక్రోసైక్లోట్రానులో అల్ఫాకణముల(*alpha particles*) ను ప్రవేశపెట్టుదురు అవి ఆ యంత్రములో గిరగిర తిరుగును తిరిగినకొలది వాటి గమనశక్తి పెరుగును ఆ వేళకొన్ని ఇట్లు తిరిగి, మిక్కిలి శక్తివంతములై, అల్ఫాకణములు, యంత్రమునుండి వెలువడి గ్రాఫైటు అను మెత్తటి బొగ్గును ఢీకొనును బొగ్గుపరమాణుకేంద్రకములు భేదింపబడి వాటినుండి మీజానులు సృష్టియగును ఈ మీజానులయొక్క వివిధ గుణాలు పరిశోధన తీవ్రముగా సాగుచున్నది కొంతనిశ్చయజ్ఞానము సంపాదితమైనది

ఎలక్ట్రానులకంటె 300 రెట్లు బరువుగల మీజానులు, రేడియో ఏక్టివిటీచేత, వాటంతటవే 200 రెట్లు బరువుగల మీజానులుగా మారునని, ఎలక్ట్రానుకంటె 700—1,000 రెట్లవరకు బరువుగల మీజానులు కూడ కలవేమోయని తెలియవచ్చినది ఈ వివిధములగు మీజానుల గుణములన్నియు బాగా గుర్తించి, వాటిని సమన్వయపరచినచో పరమాణుకేంద్రక నిర్మాణ రహస్యము—సృష్టిరహస్యము—తెలియగలదని శాస్త్రజ్ఞులాశించుచున్నారు ప్రస్తుత మిట్టి ప్రయోగములను భూమిపైన 60,000, 70,000 అడుగుల ఎత్తున జరుపుచున్నారు అవసరమైన పనిముట్లు (*Instrument*) అమర్చిన పెద్దపెద్ద గాలిబుడ్డలను (*Balloons*) పైకి వదులుచున్నారు భారతదేశమందు (*Tata Institute of Fundamental Research*) వారి యాజమాన్యమునవిట్టిపరిశోధనలు జరుగుచున్నవి

విశ్వకిరణములలోని కణములు కేవలము ప్రోటానులే కావని, ప్రోటానుకంటె బరువైన పరమాణు కేంద్రకములుకూడ విశ్వకిరణములలో ఉన్నవని, నక్షత్రగోళములయందుండు వివిధపరమాణుకేంద్రకములు, విశ్వకిరణములయందుండియుండునని, క్రిందికి రానురాను బరువైన కేంద్రకములు అంత

రించుచుండునని, ఈహ లీ గాలిబుట్టల ప్రయోగముల వలన గోచరించుచున్నది

మరియు పైకి పంపినకొలది విశ్వకిరణజన్యము లైన విజ్ఞానములు విరివిగాను, బరువైనవిగాను పుట్టుచుండునని ఈ ప్రయోగములు తెలుపుచున్నవి ఈ పరిశోధన ఒక మహత్తరమైన నిష్కర్షమైన, సత్యాన్వేషణ.

I (2) సేంద్రియ ప్రాణులు, (*Living Organisms*)—పరమాణువులు

కుటుంబనిర్మాణమును పోలి, పరమాణు నిర్మాణముండును పరమాణు సూర్యనాభియందుగల కేంద్రకమును చుట్టి, సూర్యునిచుట్టు తిరుగు గ్రహములవలె, ఎలక్ట్రానులు తమతమ కక్ష్యలలో తిరుగుచుండును ఈపోలికయే జీవకణములయందు (*Cells*) కూడ గోచరించుచున్నది జీవకణమునకు వాని ప్రదేశమందు ఒక కేంద్రకముండును. దానిని చుట్టి సూక్ష్మకణములు తిరుగుచుండును చూచుట, వినుట, ఆనందించుట, మొదలగు ఇంద్రియానుభవములు తీవ్రముగా ఉన్నప్పుడీ సూక్ష్మకణములు తీవ్రముగా సంభ్రమించుచుండును జీవకణములు, జీవముకల పరమాణువులవంటివని జీవశాస్త్రవేత్తలు పరిశోధనవలన గ్రహించుచున్నారు లక్నోలోని కింగ్ జార్జి మెడికల్ కాలేజి ప్రధానాచార్యుడు, వారి సహాయులు ఈ పరిశోధనలు చేయువారిలో ముఖ్యులు

హైడ్రోజను మొదలు యురేనియము వరకుగల పరమాణువులయొక్క బరువు, నిర్మాణ వైచిత్ర్యము, క్రమముగా పెరిగినట్లే, జీవకణములలో కూడ క్రమాభివృద్ధి కలదని తెలిసికొనిరి జీవకణములలో మెదడు జీవకణము (*Brain Cell*) పరమాణువులలో యురేనియము వంటిది

రేడియమువంటి రేడియో ఏక్టివుపదార్థముల లోను,పరమాణుబాంబులోను ద్రవ్యరాశులు నశించి శక్తి పుట్టుచుండునట్లే, కండరములు (*Muscles*) పనిచేయునప్పుడు అందలి కణములు (*Muscular cells*) నశించి, పనిచేయుటకు కావలసినశక్తి కలుగుచుండును

ఇట్టి పరిశోధనలవలన, ప్రాణముయొక్క స్వరూపమెట్టిది, ఇంద్రియానుభవము తీవ్రమైనప్పుడూ, అనారోగ్యము కలిగినప్పుడూ, ప్రాణమున కేమిటి సంచలనము, సంక్షోభము కలుగును, అను జీవశాస్త్ర మూలసమస్యలకు సమాధానము దొరకగలదని, శాస్త్రజ్ఞులు భావించుచున్నారు

I (3) రేడియో ఖగోళశాస్త్రము

Radio Astronomy

ఖగోళశాస్త్ర పరిశోధనలు దూరదర్శిని (*Telescope*) వర్ణమాలదర్శిని (*Spectroscope*) యంత్రముల సహాయమున జరుగుచున్నవి సూర్యుడు మొదలగు నక్షత్రములు ప్రసారము చేయు వెలుగును దూరదర్శినిచే గ్రహించి, వర్ణమాల దర్శినిచే ఆ వెలుగులోగల వివిధరంగులను, వాటి ఛాయతీవ్రత (*Colour-intensity*)లను కొలిచి, వాటినిబట్టి నక్షత్రములయొక్క స్వరూపము, బరువు, దూరము మొదలగునవి కనుగొనుచున్నారు నక్షత్ర కాంతులయొక్క వర్ణమాలను (*Spectrum*) ఫోటోగ్రాఫుతీసినచో కంటికి గోచరించు రంగులకంటె ఎక్కువ రంగులను, సూక్ష్మతరముగా గుర్తింపవచ్చును ఫోటోగ్రాఫు ప్లేటువలనకూడ గుర్తింపవీలులేని కాంతితరంగములు ఉండవచ్చును వాటిని తెలిసికొనుట యవసరము అట్టి ప్రయత్నము లీ మధ్య కొన్ని సంవత్సరములనుండి రేడియోమూలకముగా సాగుచున్నవి

వెలుతురుతరంగములు కొన్ని పొట్టిగాను, కొన్ని పొడుగుగాను ఉండును వేడివస్తువులు కంటికి గోచరముకాని తరంగములను ప్రసారము చేయుచుండును అవి కంటికి కనపడే తరంగముల కంటె చాల పెద్దవి అంతకంటె చాల పెద్దవి రేడియోలో ఉపయోగపడు తరంగములు (*Radio waves*) వీటిలో మిక్కిలి పొట్టివి పదిమీటర్ల పొడుగుండును

మనల నావరించియున్న గాలియొక్క పై భాగములయందు (*Upper atmosphere*), విద్యుదావేశముగల నైట్రోజను, ప్రాణవాయువుల, పరమాణు దొంతరలు (*Layers of ions of nitrogen and oxygen of atmospheric ionised layers*) భూమిని చుట్టూ ఉండును ఇవి రేడియో తరంగముల నడ్డగించి, ఆకాశములోనికి పోనీయక, వాటిని భూమి

పై పునకు త్రిప్పి పంపుచుండును అందువల్లనే ఒక చోటనుండి చేయబడిన రేడియో ప్రసారము భూమి యంతటను వినిపించుచున్నది ఈ అయాను దొంతరలను ఛేదించుకుని పోగలిగిన, మిక్కిలి పొట్టివైన, రేడియోతరంగములు రేడారను యంత్రముచేత ఈమధ్యనే సృష్టింపబడినవి అవి 1–10 సెంటిమీటర్ల మధ్యగల పొడుగుగలవి ఈ రేడారు తరంగములు గాలి పైభాగమునకల అయాను దొంతరలను ఛేదించుకొని చంద్రగోళమువరకు పోయి పరావర్తమై తిరిగి వచ్చుచున్నవి ఈ రాకపోకలకుపట్టే కాలమునుబట్టి చంద్రగోళముయొక్క దూరము ఏ క్షణమున కా క్షణమే నిశితముగా లెక్కగట్టగలుగుచున్నాము

ఉల్కాపాతములు సాధారణముగా నవంబరు మాసమున అధికముగా ఉండును ఈ ఉల్కలు సూర్యునిచుట్టి తిరుగుచుండును వీటి కక్ష్యలు భూమికి సమీపములు ఇవి మరీ దగ్గరైనప్పుడు భూమిచే ఆకర్షింపబడి ఉల్కాపాతమగును ఈ ఉల్కలగురించిన పరిశోధనలు దూరదర్శినిమూలమున మబ్బులేని రాత్రులయందు మాత్రము జరుగుచుండును పగటియందు, మబ్బుగల రాత్రులందు ఉల్కలను రేడారు సహాయమున ఇప్పుడు గుర్తింప వీలుగా ఉన్నది వాటి గురించిన నూతనవిషయములు సేకరింపబడుచున్నవి భూమికి దగ్గరగాఉన్న చంద్రగోళము, ఉల్కలు, గురించి మాత్రమే రేడారు యంత్రసహాయమున పరిశోధనలు సాధ్యము కాని సూర్యుడు, ఇతర నక్షత్రములు పంపే రేడియోతరంగము లేమైన ఉన్నచో వాటిద్వారావచ్చు ఆయా నక్షత్రముల సందేశములను తెలిసికొనుటకు రేడారు అంతగా ఉపయోగపడదు

ఇందులకై నూతనముగా రేడియో దూరదర్శిని (*Radio-telescope*) అనుదానిని నిర్మాణము చేసిరి ఆస్ట్రేలియాలోని సిడ్నీవద్దగల నక్షత్ర పరిశోధనశాల (*Observatory*) మొదలగుచోట్ల ఈ యంత్రము లుపయోగింపబడుచున్నవి

పదిహేను ఇరవై సంవత్సరములనుండి ఖగోళమందుండి వచ్చునట్టి హిస్సుమను వింతశబ్దములను (*Cosmic noise*) రేడియో పరిశోధకులు గుర్తించుచున్నారు వాటి వివరములు, ఇదివరలో తెలియలేదు కానిసేదు వీటిఉత్పత్తి స్థానమును రేడియోదూరదర్శినిలవలన కనుగొన్నారు కొన్ని శబ్దములు సూర్యునివద్దనుండి వచ్చుచున్నధ్వని (*Solar noise*) అని, ఒక సెంటిమీటరునుండి 150 సెంటిమీటర్లవరకు పొడుగుగల రేడియో తరంగములని తేలినది

మనకు కనబడు సూర్యబింబమును ఫొటోస్ఫియర్ అందురు దీనివేడి 6,000 సెంటిగ్రేడు డిగ్రీలు దీనిపైన కంటికి కనపడని, వాతావరణముండును సూర్యబింబముపైన 6,000 మైళ్ళ ఎత్తువరకు చుట్టూ ఉండును దాని ఉష్ణోగ్రత (*Temperature*) 30,000 సెంటిగ్రేడు డిగ్రీలు దీనికి క్రోమోస్ఫియర్ అని పేరు. దీనినుండి గాలి మంటలు నాలుకలవలె అప్పుడప్పుడు పైలుదేరుచుండును వీటిని ప్రామినెన్సెస్ అందురు ఇవి కొన్నిలక్షల మైళ్ళ ఎత్తువరకు ఎగిసిపోవుచుండును మరితీవ్రమైన మంటలు సూర్యబింబముపైన 10,00,000 మైళ్ళవరకు ఎగయుచుండను ఈప్రాంతమునకు కరోనా కిరీటము— అనిపేరు సూర్యమండలముయొక్క ఆవరణకు పైభాగమై, కిరీటమువలె ఉండుటవలన దీనికి ఆ పేరు వచ్చినది దీనివేడి సుమారు 80,000,°c అని ఇదివరకు భావింపబడేది కాని ఈరేడియోదూరదర్శినిలవలన దినివేడి ఇంతకంటె చాల ఎక్కువ అని కొన్ని భాగములయందు పదిలక్షలడిగ్రీలవరకు ఉండునని తెలిసినది 150 సెంటిమీటర్ల పొడుగుగల రేడియోతరంగములు కరోనా నుండివచ్చుచున్నవని, పొట్టితరంగములు క్రోమోస్ఫియరునుండివచ్చుచున్నవని తెలిసినది సూర్యుని చుట్టియున్న వాతావరణములో బింబమువద్దనుండి కరోనావరకుగల వివిధ అంతరములలో వాతావరణముయొక్క సాంద్రత (*Density*) ఉష్ణోగ్రత, ఈ నూతన పరిశోధనలవలన వెల్లడైనవి సూర్యుని వాతావరణముయొక్క వేడి క్రమముగాతగ్గి, తిరిగి యథాస్థితికివచ్చుచు కొన్నేండ్లకొకసారి హెచ్చుచు తగ్గుచున్నదేమో యను సందేహములు కలుగుచున్నవి మరియు సూర్యబింబమంతయు సమానకాంతివంతమైనది కాదేమో, అంచులనుండి మధ్యభాగమునకు వెళ్లినకొలది కాంతి తగ్గుచున్నదేమోయని కూడ పరిశోధనలు సూచించుచున్నవి

సూర్య బింబమందు 11½ సంవత్సరములకొకసారి మచ్చలు పుట్టుచుండును అవి పెరిగి, విశాలములై క్రమముగా క్షీణించుచుండును. పెరుగుదల సమయములలో పుట్టు సూర్యసంబంధమగు ధ్వని

తీవ్రముగా ఉండును. మచ్చలు తగ్గినకొలది తీవ్రత తగ్గును మచ్చలులేని సాధారణస్థితిలో కూడ కొద్ది పాటి శబ్దము ఎప్పుడునూ ఉంటూనే ఉండును ఈ కొద్దిపాటిశబ్దము పొట్టిరేడియో తరంగములవలన (4-8 *Cms*)ను తీవ్రమగు శబ్దము 25 సెంటిమీటర్ల పొడుగుగల తరంగములవల్లను కలుగును అని తెలియ వచ్చినది ఈ తరంగములశక్తి అతి తీవ్రముగా ఉన్న ప్పుడు కొన్నిగంటలవరకు మన రేడియోలు పని చేయవు ఏ ప్రసారమును గ్రహించజాలవు దీనిని రేడియో ఫేడౌటు అందురు ఇట్టి సమయముల యందు, సూర్యబింబమందలి మచ్చలప్రాంతమున— మేఘములయందు పుట్టు తీవ్రమైన మెఱుపుకంటె తీవ్రతమమైన ఒక మెఱుపువంటి కాంతి (*flare*) పుట్టుచుండునని దానికారణముననే ఈ ఫేడౌటు కలుగునని, ఈ సమయములయందే భూమియొక్క ఉత్తర దక్షిణ ధ్రువముల ప్రాంతములయందు అరోరా (*aurora*) లను వింత వెలుతురు పుట్టుచుండునని, భూమియొక్క అయస్కాంత క్షేత్రములో తీవ్ర మగు మార్పులు (*magnetic storms*) కలుగుచుండు నని నిర్ధారణయైనది సూర్యబింబమునందు కలిగిన ఈ విపరీత సంచలనము కారణముగా అమితవేగము, విద్యుదావేశముగల గాలి అయానులు (*high speed ionised particles*) సూర్యవాతావరణమునుండి మన వాతావరణములో ప్రవేశించుటచేతనే ఇవన్నియును కలుగుచున్నట్లు ఈ రేడియో ఖగోళశాస్త్ర పరిశోధ నలవలన నిశ్చయింపవలసి వచ్చినది

సూర్యమండలమునుండి వచ్చు శబ్దములే కాకుండా, అంతకంటె శక్తివంతములగు శబ్దములు ఆకాశగంగ, నక్షత్రపథము (*Milky way*) అని మనము వాడుకునే గేలక్సీనుండి పుట్టుచున్నవి వీటినే 20 ఏండ్లక్రిందట మొట్టమొదట రేడియో పరిశోధకులు కనిపెట్టినారు ఈ విశ్వశబ్దము (*Cosmic noise*) వివిధ దిక్కులనుండి వచ్చునని, దాని తీవ్రత దిక్కునిపట్టి మారుచున్నదని రేడియో ఖగోళశాస్త్రజ్ఞులు తెలిసి కొన్నారు. నక్షత్రపథమందెచ్చట నక్షత్ర సంఖ్య హెచ్చుగానుండునో అచ్చటనుండి శబ్దము తీవ్రముగాను, సంఖ్య తక్కువగానున్న దిక్కునుండి శబ్దము బలహీనముగాను వచ్చుచున్నది దీనినిబట్టి నక్షత్రపథముయొక్క ఆకారమును ఇదివరకుకంటె విశేషముగా నిర్ణయింపగలుగుచున్నారు. ఇతర బ్రహ్మాండ ద్వీపములగు (*Island universes*) నెబ్యూలాలవలె (*Nebulae*) — దూదిపింజలవలె దూరదర్శినిలో అగపడే జ్యోతిర్మండలములవలె— గేలక్సీ (నక్షత్రపథము) కూడ సర్పిలాకారము (*spiral*) కలదని చెప్పుటకు తగిన యాధారములు కన బడినవి

మరియు నక్షత్రపథమునుండి వచ్చు శబ్దములకు సంబంధము లేనట్టి బలహీనమగు శబ్దము లున్నట్లు తెలియవచ్చినది ఇవి రేడియో నక్షత్రములనుండి (*radio stars*) కలుగుచున్నట్లు ఈ పరిశోధనలవలన కనిపెట్టినారు ఇదివర కెరిగిన ఏ నక్షత్రములకు సంబంధము లేనట్టి 40-50 రేడియోనక్షత్రములు గోచ రించినవి వీటి జన్మ తీరెట్టిదో, ఇట్టి వింకా ఎన్ని యున్నవో అను అనేక విషయములగురించి రేడియో ఖగోళశాస్త్రవేత్తలు పరిశోధనలు చేయు చున్నారు

చంద్రమండలమును కప్పియున్న ఒకధూళి తెర గురించి పూర్ణిమ అమావాస్యల మధ్య చంద్రమండ లముయొక్క వేడిలోని మార్పులుగురించి పరిశోధనలు సాగుచున్నవి

సూర్యకుటుంబమందలి గ్రహము లన్నియు వాతావరణ లేనట్టి చైతన్యము లేని, గోళములు వాటి నుండి వచ్చే రేడియో తరంగములు అతి బలహీనములు గనుక రేడియో దూరదర్శినులను ఇంకను శక్తివంత ములుగా చేసి గ్రహములు గురించిన పరిశోధనలు జరుపప్రయత్నములు జరుగుచున్నవి తక్కిన గ్రహ ములవలె కాక శుక్రగ్రహమును చుట్టి కొంత వాతా వరణ మున్నదని తెలియుటచేత శుక్రగ్రహ పరిశీలనకై ప్రథమ ప్రయత్నములు సాగగలవు

ఈ రేడియో ఖగోళశాస్త్ర మింకను బహు బాల్యదశలో యున్నది ఇది పెరిగిన కొలది మహ త్తరమగు ఖగోళరహస్యములు వెల్లడి కాగలవని ఆశింపతగియున్నది

II. నకాము పరిశోధన .

(1) ట్రేసరు విధానము (*Tracer - method*) ప్రజాక్షేమము.

న్యూట్రానులు, ప్రోటానులు మొదలగు కణముల చేత పరమాణు కేంద్రకములను ఘట్టడించి

కొట్టగా, కేంద్రకములు రెండుగా చీలిపోవుటచేత క్రొత్త పరమాణు కేంద్రకములు సృష్టియగుచున్నవి. ప్రోటానుచేత లిథియము కేంద్రకమును కొట్టగా రెండు హీలియము కేంద్రకములు సృష్టియగుచున్నవి. ఇట్లే అనేక ప్రయోగములు జరుపబడినవి. సృష్టింపబడిన కేంద్రకములలో కొన్ని స్థిరకేంద్రములుండును, అవి మార్పుచెందక అట్లే ఉండిపోవును. పైన వివరించిన హీలియము కేంద్రకమట్టిదే. సృష్టియైన కేంద్రకములు కొన్ని అస్థిరము లగుటచేత రేడియో ఏక్టివిటీని చూపి, ఎలక్ట్రానులను వదలి సుస్థిర కేంద్రకములుగా మారుచుండును. స్థిరమైన సోడియము కేంద్రకమును డ్యూటిరానుతో కొట్టగా, అస్థిరమైన సోడియము కేంద్రకము సృష్టియగును. అది రేడియో ఏక్టివిటీని చూపి, ఎలక్ట్రానును విసర్జించి మెగ్నీషియము సుస్థిర కేంద్రకముగా మారుచుండును. ఈ రేడియో ఏక్టివ్ సోడియము కొన్ని గంటలవరకు సజీవమై ఎలక్ట్రానులను విసర్జించుచుండును. ఇట్లే రేడియో ఫాస్ఫరము, బొగ్గు మొదలగునవి కూడ. అవి సజీవములుగా ఉండు కాలములు ఒకదానికొకటి వేరు. మామూలు ఉప్పు (Sodium Chloride) తో కలిపినట్లు రేడియోసోడియము ఉప్పును (Sodium Chloride) కలిపి తినినచో రేడియో ఉప్పు కూడ మామూలు ఉప్పువలెనే జీర్ణమగును. జీర్ణమగుచుండగా రేడియో ఉప్పు దేహములో ఎక్కడ, ఎప్పుడు ఉండేది దేహము పై భాగమున అమర్చిన యంత్రసహాయమున గుర్తించవచ్చును. ఈ పద్ధతిని ట్రేసరు విధాన మందురు. ఉప్పు దేహములో ప్రవేశించినది మొదలు జీర్ణమైపోయేవరకు ఎట్టి మార్పులు, ఎలా పొందుచున్నది ట్రేసు చేయవచ్చును గాన —కనిపెట్టవచ్చును గాన— ఆ పేరు పెట్టబడినది. రేడియో సోడియమును సోడియముయొక్క రేడియో ఏకస్థానీయ మందురు (*Radio isotope of Sodium*). ఇట్లే రేడియో ఫాస్ఫరము, బొగ్గు మొదలగువాటిని వాటివాటి రేడియో ఏకస్థానీయము లందురు. ఈ ఫాస్ఫరమును, సోడియమును ఉపయోగించి జంతువులయందును, మొక్కలయందు జరుగు అనేక విషయములను గుర్తించుచున్నారు. మానవకోటికెంతో క్షేమమును కలుగజేయుటకై వైద్యశాస్త్రజ్ఞులు, జీవశాస్త్రజ్ఞులు, ఈ ట్రేసరు విధానముచేత పరిశోధనలు జరుపుచున్నారు.

క్రొవ్వు పదార్థములు (*Fats*), పిండి పదార్థములు (*Carbo-hydrates*), మాంసకృత్తులు (*Proteins*), దేహములో పొందే మార్పులను, ఈ విధానముచేత తెలిసికొని జీవశాస్త్ర రహస్యములను శోధించుచున్నారు. విటమిన్సు, హార్మోనులు, ఎన్‌జైములు, దేహక్రియలలో ఏ విధముగ ఉపయోగపడుచున్నవి, తెలిసికొనుచున్నారు. మధుమేహము కలవారికి ఇన్సులిన్ ఇచ్చినచో వారు తిన్న పిండిపదార్థములు చక్కెరగా మారకుండునట్లు ఇన్సులిన్ ఎట్లు చేయగలుగుచున్నది తెలిసికొనుచున్నారు. ఔషధములలోని ఇనుము, రక్తపుష్టి ఎట్లు చేయుచున్నదో, తిండిపదార్థములలోని ఫాస్ఫరము ఎముకలకు, పండ్లకు, ఎట్లు బలము నిచ్చుచున్నదో, ఈ ఫాస్ఫరము మొదలగునవి దేహములో ఎంత భాగము ఉపయోగపడి, ఎంత విసర్జింపబడుచున్నదో మొదలగు అనేక విషయములు తెలియుచున్నవి. మరియు మందులవలన వ్యాధులెట్లు నివారణగుచున్నది, మందులు, రోగక్రిములను ఎట్ల రూపుమాపుచున్నది తెలిసికొనుచున్నారు.

రసాయన ప్రయోగములలో కొన్ని వస్తువులను సంపుటి చేసి అవి ఏ పదార్థములుగా చివరకు మారుచున్నది కనుగొనుచుందుము. కాని ఆరంభమునకు— అంత్యమునకు మధ్య జరిగే మార్పు లేవో తెలిసికోలేక పోవుచున్నాము. ఈ ట్రేసరు విధానము వచ్చిన తరువాత మధ్య జరిగే మార్పులను కూడ గ్రహించగలుగుచున్నాము. దీనివలన రసాయనశాస్త్రజ్ఞాన మభివృద్ధి చెందుచున్నది. పరమాణుసంఖ్య 92 గల యూరేనియము కంటె బరువైన పరమాణువు లిదివరలో సృష్టిలో అగపడుటలేదు. ఒకవేళ పూర్వమెప్పుడో ఉండినను రేడియో ఏక్టివిటీచేత అవి క్రమముగా అంతరించిపోయియుండును. అట్టివాటిని తిరిగి సృష్టించగలుగుచున్నారు. వాటిని ట్రేసరువిధానముచేత గుర్తించగలుగుచున్నారు. పరమాణుసంఖ్యలు 93 నుండి 98 వరకు గల నెప్ట్యూనియము, ప్లూటోనియము, అమెరిసినియము, క్యూరియము, బెర్క్లియము, కేలిఫోర్నియము అనుపేరుగల రేడియో ఏక్టివుపరమాణువులనే కాక, ఇంకా పేరు పెట్టని 99,100 పరమాణు సంఖ్యలుగల రేడియో ఏక్టివు పదార్థములనుకూడ ఈమధ్యనే కనిపెట్టినారు. ఈ ట్రేసరు విధానముచేత

రసాయన, జీవ, వైద్యశాస్త్రములు ఎంతో అభివృద్ధి పొందుచున్నవి. ఎన్నో మందులకు నూతనోపయోగములు కనిపెట్టుచున్నారు. ప్రక్రియలయందును, యంత్రనిర్మాణమునందు కూడ ఈవిధానమెంతో ఉపయోగపడుచున్నది.

అన్ని పరిశ్రమలకంటె వ్యవసాయపరిశ్రమ ప్రాచీనమైనది. ప్రజాసుఖజీవనమున కాధారమైనది. కొన్ని దేశములలో ఆహారపదార్థములు కొరతగా నుండుటచేత విపరీత సంక్షోభము కలుగుచున్నది. ఇంగ్లాండువంటి దేశములలో నేడుకూడ ప్రాతపద్ధతులతోనే వ్యవసాయము సాగుచున్నది. అమెరికా మొదలగు దేశములలో దున్నుట, విత్తనములు జల్లుట, ఎరువులు వేయుట మొదలగు కార్యములన్నీ, నూతన విధానములతో సాగుచున్నవి. ఎకరమునకు పండే పంట బాగా ఎక్కువగా పండుచున్నది. ఈ అభివృద్ధికి ముఖ్యసాధనము ఎరువులు. వీటి నుపయోగించి పంట నభివృద్ధిచేయుచున్నారు. కాని, పంటకు ఎంత ఎరువుపయోగపడుచున్నదో, ఎంత వృథాగా నేలపాలగుచున్నదో తెలియుటలేదు. అందుచేత నాగరకతగల దేశములలో కూడ వ్యవసాయము కొంత గ్రుడ్డితనముగానే సాగుచున్నది. ఇట్టి సందర్భములో మార్గాన్వేషణ విధానము నుపయోగించి పరిశోధనలు జరిపి చాలా సంగతులు తెలిసికొన్నారు.

అమ్మోనియము ఫాస్ఫేటుమున్నగు ఎరువులలో స్వయం ప్రకాశమగు (*Radio - active*) భాస్వరమును స్వల్పముగా చేర్చి వాడినచో ఎరువులోని భాస్వరములో ఎంతపాలు ఉపయోగపడుచున్నది తెలియుచున్నది. మరియు, కొన్ని పంటలకు ఆరంభమందే గాని, చివరవరకు ఎరువవసరము లేదని, బంగాళా దుంపవంటివానికి ఎరువులు చివరంటా కావాలని, ప్రత్తిపంట మొదలైనవాటికి, ఎరువు భూమిని పట్టి ఇంతమని, ఎరువు నుపయోగించేవిధానమునుబట్టి ఎరువుయొక్క మొత్తము కొన్ని పంటలకు తగ్గించవచ్చునని, తెలియవచ్చినది. వ్యవసాయ పరిశోధనా కేంద్రములలో (*Experimental Agricultural Research Stations*) ఈమార్గాన్వేషణావిధాన సహాయముతో పరిశోధనలు చాలా దేశములలో జరుగుచున్నవి.

ఎరువులలో ఉపయోగించుటకై కావలసిన స్వయంప్రకాశమగు ఏకస్థానీయములు—బొగ్గుగంధకము, భాస్వరము, కాల్షియము, పొటాసియము మొదలగునవి—విదేశములయందంతట నుపయోగించుటకు కావలసినంత విరివిగా అమెరికా ఇంగ్లాండు దేశములలో తయారగుచున్నవి. భారతదేశమందు కూడ ప్రయత్నములు ప్రారంభమైనవి. రాగి, ఇనుము మొదలగు లోహములవంటి కింతవరకు ఉపయోగమును విషయము, పరిశోధన జరుగుచున్నవి. పంటలకు కలిగే చీడలకొరకు, పట్టే పురుగులకొరకు, ఇతరవ్యాధులకొరకు స్వభావమును తెలిసికొని వాటిని నాశనముచేయుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. రేడియో ఏకస్థానీయములను కొన్నిటిని పైరులపైని, పంటలపైని జల్లినయెడల, పొగాకు మొదలగు పంటలకు పట్టిన చీడలు గుర్తింపగలవను విషయములెన్నో వెల్లడియగుచున్నవి.

ఈ వివిధోపయోగములను తెలిసికొనుటలో ప్రేషకవిధానము—మార్గాన్వేషణా విధానము—అత్యుపయోగముగా ఉన్నది.

II (2) భూతకాల నిర్ణయము— రేడియో బొగ్గు

విశ్వకిరణములు మన వాతావరణముగుండా ప్రసరించుచున్నవి. వాటి తాకుడుచేత నైట్రోజను పరమాణు కేంద్రకము రేడియోబొగ్గు కేంద్రకముగా పరివర్తన మగుచుండును. అందుచేత వాతావరణములో 12 పరమాణు భారముగల సాధారణబొగ్గు, 14 భారము గల రేడియోబొగ్గు కలసియుండును. మొత్తము బొగ్గులోని లక్షకోటి (10^{12}) పరమాణువులయందు రేడియోబొగ్గు పరమాణువు ఒక్కటి మాత్రమే యుండును. అన్ని రేడియో ఏకస్థానీయపదార్థములవలెనే రేడియోబొగ్గు కూడ కిరణప్రసారము చేయుచు, హరించు స్వభావము కలది. ఎంత రేటుతో రేడియో బొగ్గు హరించునో అంతే రేటుతో వాతావరణమందు రేడియోబొగ్గు విశ్వకిరణముల కారణమున సృష్టియగుచుండును. అందుచేత మొత్తము బొగ్గులో రేడియో బొగ్గుయొక్క భాగము ఎల్లప్పుడు ఒకటిగానే ఉండుచుండును. వాతావరణమందుకల బొగ్గుపులుసు గాలి (*Carbon dioxide*) లో ఇమిడి ఈ బొగ్గంతయు ఉండును. కాని వేరుగా ఉండదు. బొగ్గుపులుసు గాలి నుపయోగించుకుని చెట్లు, మొక్కలు పెరుగుచుండును. అందుచేత చెట్లలోని బొగ్గు పదార్థములో రేడియోబొగ్గు ఒక లక్షకోటి భాగమే ఉండును. చెట్టు బ్రతికియున్నంతవరకు రేడియో బొగ్గుయొక్క భాగము ఈ రీతిని ఉండును. చెట్టును కొట్టినచో అది గాలిలోని బొగ్గును గ్రహించలేదు. కొట్టిన చెట్టులో ఉన్న సాధారణబొగ్గు అట్లే ఉండిపోవును, రేడియోబొగ్గు క్రమముగా హరించి, దాని భాగము తగ్గిపోవును. రేడియోబొగ్గులో సగముభాగము ఇట్లు హరించుటకు 5,700 ఏండ్లు పట్టును. మిగిలిన సగభాగములో సగము హరించుటకు అనగా ఆరంభమందలి దానిలో నాల్గవవంతు మాత్రమే మిగిలియుండుటకు

ఇంకొక 8,700 ఏండ్లు పట్టును మొత్తము 11,400 ఏండ్లు. రేడియోబొగ్గు భాగము తగ్గిపోలేదు దాని కిరణప్రసారముయొక్క రేటు-తీవ్రత-కూడ తగ్గును ఈ కిరణప్రసారపు రేటు కొలిచి సజీవముగానున్న చెట్టులోని పూర్వప్రసారపు రేటుతో దానిని పోల్చి చూచినచో, ఎంతవరకు రేడియోబొగ్గు తగ్గినదో తెలియును దానినిబట్టి చెట్టు కొట్టి ఎన్నేండ్లయినది తెలిసికొన వీలగుచున్నది ఈ పద్ధతిలోని భూగర్భమందలి ప్రాతగోతిలలోగ ముక్కలను, ఆదివాసులు (*Primitive Cave men*) నివసించు గుహలలోని కట్టెముక్కలను తీసి, వాటి కిరణప్రసారపు రేటును కొలిచి ఆ కట్టెలయొక్క కాలనిర్ణయము చేసిరి చరిత్రవలన నిర్ణయమైన కాలములతో ఈ కాల నిర్ణయములు రమారమిగా సరిపోయినవి దీనినిబట్టి భూతకాలనిర్ణయమును రేడియోబొగ్గు సహాయముతో చేయవచ్చునని నిర్ణయమైనది భూగర్భశాస్త్ర పరిశోధనలకు (*Geological researches*) పురాతన వస్తుశాస్త్ర పరిశోధనలకు (*Archaelogical researches*) ఈ విధాన ముపయోగపడుచున్నది. 1951 లో ఇరాన్ దేశమందు ఒక అతి పురాతన పట్టణమును త్రవ్వి కనుగొన్నారు అది సుమారు 7,000 ఏండ్ల నాటిదని ఈ రేడియోబొగ్గు విధానము చేతనే నిర్ణయించినారు

విజ్ఞానశాస్త్రపరిశోధనము మహావృక్షము వంటిది శాఖోపశాఖలు కలిగి ఫలముల నొసగుచు నిరంతరము విస్తరించుచుండును వివిధదేశముల యందలి పరిశోధకులు ఎడతెగని పూనికతో సత్యాన్వేషణము చేయుచున్నారు నూతన విషయములను కనుగొనుచు, ప్రాతవిషయములను తరచి విస్తరింప చేయుచు, ఒక శాస్త్రమునకు, మరియొక శాస్త్రమునకును గల సంబంధములను గుర్తించి సమన్వయించుచు, సత్యముయొక్క నైకాల్యమును, ఏకత్వమును, నిరూపించుచున్నారు. తెలిసికొనతగిన సత్య మగాధమైనది. దాని నన్వేషించు పరిశోధనా మార్గము అనంతమైనది

కవిత



శ్రీ మొక్కపాటి కృష్ణమూర్తి

చివురుంజొంపము. తేటి ఝూంకృతులతోఁ జెన్నార, క్రొంబూల నే
తువ గారాబుఁ బసిండి వెల్లువల దళ్కొందూఁ గు టుయ్యాలలన్
నవవాసంత విలాసలాలన లసన్మందార, చాంపేయ, మా
ధవ సు శ్రీనవకంబు వెల్లివిరియన్ దావచ్చెఁ; బూఁదావినై!

కొలఁకుల సాంధ్యరాగ విని గూహనమోహన పాండురద్యుతుల్
దలకొని మేచక ప్రభల, లావణ్యదభం గుర భంగమాలికా
వళి విలసన్నవోదయ విభానమునమ్ము కనుంగవన్ జగా
కలుచలు బూయ నాయత వికాస సుపత్మల నార్చివచ్చెనన్

పలుకుం దొయ్యలి భృంగలాలిత విభా భాస్వత్కటాక్షాంచ లో
చ్చల మాధ్వీక మరంద మాధురులు నాస్వాంతంబు నిండార, దా
గల హంసాకృతి కాంతిపూర మదమః కాసారసారంబులో
జలఖేలాయ తమత్త వృత్తయగుచున్ సంచారముల్ సేయుతన్

దృశ్య కావ్యము :

బైసికిల్ దొంగ



ఇటలీలో..

ఇల్లిల్లూ తిరిగి ఉద్యోగాలడిగే రోజులు పోయాయి ఎంప్లాయ్‌మెంటు ఏజన్సీలు వెలిశాయి ఒకసారి అక్కడ పేరు రిజిష్టర్ చేసుకోటం, ఇక అక్కడినుంచి ఆ చుట్టుపక్కలే పడిగాపులు గాచుకొంటూ కూర్చోటం స్వయంకృషితో ఉద్యోగం చేసి న్యాయమార్గాన్న కుటుంబపోషణ చేసుకొందామనుకొన్న వ్యక్తులు వందలకు వందలు అక్కడే కాచుకూంటారు.

''అంటోనియో! అంటోనియో!''

ఎంప్లాయ్‌మెంటు ఏజంటు కోర్టు అమీనాలాగా ఆ పేరు కేక వేస్తున్నాడు ఉద్యోగానికి మూగిన వాళ్ళు ఆ పేరందుకొని ''అంటోనియో అంటోనియో'' అంటూ అంచెలమీద ఆ పిలుపు ఆ చుట్టుపట్లంతా వెదజల్లుతున్నారు ఏజన్సీదగ్గర క్యూలో ఆత్రంతో ముందు నిల్చున్న వాళ్ళకు ఈ ఉద్యోగలక్ష్యం లేని వ్యక్తి రాకపోతే ఆ ఉద్యోగం తమ కెవరికన్నా రాకూడదాఅని ఈర్ష్య పుడుతూంది ఒక మిత్రుడు అంటోనియోని వెదుకుతూ బయలుదేరాడు

అంటోనియో క్యూదగ్గర పడిగాపుల గాయటంతో విసుగెత్తి మందిరం పక్కనున్న మట్టికుప్పలలో విస్తున్న కాల్చి, మనసులోని వైరాగ్యంతో యుద్ధంచేయలేక నిస్పృహుడై గుప్పు మిటకరిస్తున్నాడు. మిత్రుడిచ్చిన ఉత్సాహంతో ఒక్క పరుగున మూల చీల్చుకొని ఏజంటుదగ్గిర పడ్డాడు.

''సినిమా పోస్టరంటించే ఉద్యోగం. రేపు ప్రొద్దున్న ఏడుగంటలకు ఫలానా కంపెనీదగ్గర హాజరవ్వు. ఈ ఉద్యోగానికి సైకిలుండాలి. నీకు సైకిలుందా?''

అంటోనియో గొంతుకలో ఉన్న బదులు కసురుక బైటికొస్తూంది ''లేదు ఉంది'' నసుగుతున్నాడు.

''ఏం చెప్తావ్ లేకపోతే ఉద్యోగం లేదు'' ఏజెంటు వత్తిడిచేస్తున్నాడు

''నాకు సైకిలుంది, నాకు సైకిలుంది, నాకు యిప్పించండి ఉద్యోగం, నాకిప్పించండి ఉద్యోగం'' అంటూ వందకంఠాలు అరుస్తున్నాయి. ఏజెంటు వాళ్ళందరినీ నిశ్శబ్దపరచ చూస్తున్నాడు అతిప్రయత్నంమీద అంటోనియో గొంతు పెగుల్చుకొని ''ఉంది'' అని నాలుకమడతపెట్టి అనేయగలిగాడు.

''రేపు పొద్దుటే వెళ్ళి చేరు.''

అక్కడ్నించి తప్పించుకొని బైటపడ్డాడు. దిక్కుతోచటం లేదు ఈ ఉద్యోగం చెయ్యాలంటే మళ్ళీ ఇంకో రెండేళ్ళదాకా మట్టిదిబ్బల మీద పడుకొని అంతరాత్మతో నిత్యయుద్ధంలో నీరసించవలసిందే తను పేట చేరుకొన్నాడు వీధి కొళాయిదగ్గిర బాల్చీల సమ్మర్దంలో నిలబడి భార్య నీళ్ళు పట్టుకొంటూంది ఎల్లాగో ఒక బాల్చీడు పట్టింది. త్రోపులాటలో రెండవ బాల్చీ పంపుదగ్గిరకు చేర్చింది అంటోనియో పిలిచాడు అసలే చిరాకులోఉంది ఏదీ కాని వేళ ఉద్యోగప్రయత్నాలు కూడా మానుకొని భర్త ఇల్లా ఎందుకొచ్చాడా అన్నట్టు చికాకుగా గొణుగుతూంది ఇంటికి పోతున్నాన్నాడు కేక వేసి ఆపింది. రెండు బాల్చీలతో బైటపడింది ''సంగతేమిటి?''

తన జీవితాన్ని తల్చుకొని సిగ్గుపడుతూ చెప్పాడు ఉద్యోగం ఉంది. కాని సైకిలు ఉండాలి. లేకపోతే ఉద్యోగం లేదు

పెళ్లయింది. గడచిన రెండేళ్ళ నిరుద్యోగంలో సైకిల్ తాకట్టుపెట్టుకొని వాడేశారు. 2000 ఫ్రాంకులుంటేగాని తాకట్టు వాకట్టుగాదు.

అతని మనస్సు పనిచేసే స్థితిలో లేదు ఎంతయినా ఆడది తెలివితెక్కువదుకొక్క గలిగి విక్త కృత్యాలు జాగ్రత్తగొంటూ ముందు వచ్చేవరకు సాగినట్టు మొగవాడు ఎదుర్కోలేడు పదివేళ్ళ కొడుకుని పని బిడ్డనూ భర్తనూ ఇందరినీ సాకుకొంటూ వచ్చింది ఎల్లాగో ఆ నిస్పృహలోంచి చేతి వాలుగు మొకుకులు కలిగిం చింది పడకగదిలోకి, (ఒకే కూపంలో భాగాలుగా ఏర్పడిఉన్న పరంబీ) వెళ్ళింది పక్కదుప్పట్లు, బొంతలూ, కాలువలు అన్నీ తీసింది ఆయింట నిద్రా దేవికి స్థానం లేకపోయినా, అవన్నీ దాదాపు కొత్తవిగానే ఉన్నాయి పిల్లాడిని పనిపిల్లకు కాపలా పెట్టింది భర్తతో బైలుదేరింది

"ఎక్కడికి''—తెల్లబోతున్నాడు.

"ఇన్ని దుప్పట్లెందుకు మనకు తాళ్ళలో, అమ్మకమా- పెట్టి వచ్చిన డబ్బుతో సైకిలు విడిపించుకో వచ్చు—''

అతడు దాని తెగింపుకూ, త్యాగానికి విభ్ర మంతో మూగిపోయి వెంట నడిచాడు

ఆమె బేరం చేసింది అయిదు వేల (ఫ్రాంకులకు కూట వదల్చుకొంది ఆ షాపులో అల్లాంటి భద్ర గృహచిహ్నాలైన తొక్కట్లు వస్తువుల వగైరా సెక్కులు, పైకప్పు నందుకొంటూ బరువుకు షెల్ఫులను క్రుంగ దీస్తున్నాయి

ఏ నిరుపేద కొనియువంలోనే ప్రవేశపెలసిన పరిస్థితి సంతోషంతో సైకిలు విడిపించుకొన్నాడు సైకిలు ఇవాన తిరిగించుకొని మహానిధానంగా చూసు కొంటూ సేల అననీయకుండా తెచ్చుకొంటున్నాడు దారిలో ఎలుకలేలు కొత్తే ఎలుకపాని ఇల్లు ఉంది ఆ కొత్త వైభవంతో భార్యకు భవిష్యత్తు తెలు సుకోవాలని ఆకాంక్ష జనించింది ఇక్కడే ఉండ మని లోపలికి పోయింది ఎంతసేపటికీ రాదు సైకిలు నుమార్చన్నప్పీ కాపరా కొస్తున్నాడు పనిలేనిపిల్లలూ యువకులూ గోలీకాయలాడుతున్నారు భార్య ఎంత సేపటికీ రాదు "అబ్బాయి సైకిలు చూస్తుంటా"మని పురమాయించి ఆ అబ్బాయి వినలేదనైనా గమనించ కుండా లోపలికి పోయాడు భార్య జ్యోస్యుల్ని వింటూ ఉంది ఏమిటే యీ ధనమ్మకొలని మందలించ బోయాడు చివరికి బైటపడ్డారు పుణ్యవశాత సైకిలు పోలేదు భార్గవ మంగు కూర్చొబెట్టకొని సైకిలు తొక్కుతుంటూ సంతోషంతో ఇల్లు చేరుకొన్నాడు

తెల్లవారింది పదివేళ్ళకొడుకు బ్రూనో సైకిలు తుడిచి నీటుగా అట్టేపెట్టాడు. అంటోనియో పని లోకి పోవటానికి ముస్తాబౌతున్నాడు భార్యపట్ల కృతజ్ఞతతో కౌగిలించుకోబోయాడు ప్రకృతి సహజ మైన సరసంతో విదిలించుకొంది, ఒక్కముద్దు దయ చేసి ప్రయాణం చేసింది పెట్రోలు బంకులో పని చేస్తూ ఇంటికి ఉద్యోగిగా ఉన్న పదివేళ్ళ పసి బాలుడు బ్రూనో కూడా పనికి బయలుదేరాడు బస్సుస్టాండు దగ్గిర క్యూలో కొడుకుని దింపి అంటో నియో ఉద్యోగం చూసుకోటానికి వెళ్ళాడు బ్రూనో పెట్రోలు బంకుదగ్గిర పనిలో లీనమైపోయాడు

అంటోనియో పని సినిమాపోస్టర్లు, వీధి గోడల పైభాగాల్లో అంటించటం ఒకనిచ్చెన, గోదుబొట్టి, పోస్టరుకాగితాలు ఇవన్నీ పుచ్చుకొని సైకిలుమీద తిర గాలి సినిమా తారల మొగాలు ముడతలుపడకుండా పోస్టర్లు ఎల్లా అంటించాలో, వాళ్ళు కొత్త ముసి లిగా కనపడితే పోస్టర్లంటించే ఉద్యోగానికి ఎంత భంగకరమో, అన్నీ అంటోనియోకు చెప్పి, పెద్ద పనివాడు తన పనిలో తాను వెళ్ళిపోయాడు

అంటోనియో ఒక గోడమీద బొమ్మ అంటిస్తు న్నాడు సైకిల్ పక్కన గోడకానించి నిచ్చెనమీద కూర్చొని పోస్టరులోని హేడీలామార్ యౌవనానికి భంగం రాకుండా తంటాలుపడుతూ మధ్య మధ్య సైకిలుకేసి చూస్తున్నాడు

అకాత్తుగా ఒక దొంగ సైకిలెక్కి ఉడా యించాడు అంటోనియో ఆ మనిషిని గుర్తుగానే చూశాడు క్రిందకొక్క ఉరుకురికి "దొంగ, దొంగ ఆపండి" అంటూ దొంగవెనక పడ్డాడు జనం తెల్ల పోయి చూస్తుండగానే దొంగ విప్రతేకుండా మాయ మయ్యాడు

అంటోనియో కాళ్ళీడ్చుకొంటూ పోస్టరుదగ్గి రకు వచ్చాడు ఏంచెయ్యటానికీ తోచలేదు పోలీసు స్టేషను కెళ్ళాడు సైకిల్ నెంబరు, వివరాలు అన్నీ ఇచ్చాడు. "సైకిలూ దొంగా కలిసి కనబడితే దగ్గి రున్న పోలీసుని పిలు ప్రయోజనం ఉండవచ్చు"నని ఇన్స్పెక్టరు తాపీగా సలహా ఇచ్చాడు పూరి పోలీసు రిపోర్టువల్ల ప్రయోజనమేమిటి? దొంగను వెంటనే పట్టుకోలేరా!

నీ సైకిలు కోసం వెతకాలంటే ఇటలీలో ఉన్న పోలీసు బలమంతా చాలదు. సైకిలూ దొంగా దొరికితే, రిపోర్టు ప్రయోజనం అప్పుడుంటే ఉండవచ్చును అన్నాడు ఇన్స్పెక్టరు

బస్సెక్కి ఇంటిదగ్గిర స్టాండులో బ్రూనోను కలుసుకున్నాడు

"నాన్నా సైకిలు ఏదీ?"

మొగం తిప్పేసుకొన్నాడు. ఇంటి కెళ్ళటానికి మొగం చెల్లటంలేదు. కొడుకు అడిగే అమాయక ప్రశ్నలకు జవాబు చెప్పలేకపోతున్నాడు. ఇంటి చాయలకు వచ్చాక ఇంట్లో కెళ్ళటం మరీ కష్టమనిపించింది. "నువ్వింట్లో కెళ్ళు నేను ఇప్పుడే వస్తా" అని కొడుకుని పంపించి తన ఆప్తమిత్రుడి దగ్గిరకు వెళ్ళాడు

"అబ్బాయి బాధ మంచిదే. సైకిల్ దొంగ ఈపాటికి కప్పుడే టైర్లకు టైర్లు చక్రాలకు చక్రాలు బెల్, సీటూ అన్నీ మార్చేసి ఉంటాడు. ఫ్రేముకు కొత్తరంగు వేసి ఉంటాడు. వీని నవి సెకండుహాండ్ బజారుకు వెళ్ళిపోయుంటాయి. అయినా రేపు ఆదివారం ఉదయం వెళ్ళి చూద్దాం—"

మర్నాడు పిల్లాడు బ్రూనోను వెంటబెట్టుకొని స్నేహితులను ముగ్గురను కలుపుకొని సెకండుహాండు బజారుకు బయలుదేరారు

"ఒరేయి నువ్వు టైరులు చూస్తూ ఉండు— కలానా టైర్ తెలిసిందా—అబ్బాయి నువ్వు చక్రాలు చూడు ఆంటోనియో నీకు ఫ్రేము నంబరు తెలుసుగా వాళ్లు చెరిపేసి ఉంటారు గాని అయినా ప్రతి ఫ్రేమూ చూడు. ఒరేయ్ బ్రూనో నీకు గంట తెలుసుగా గంటలన్నీ చూడు నేను సీట్లు చూస్తాను దొరకటం కష్టంగాని —అయినా నీకోసం చూస్తాం పద—"

తండ్రికి కొడుకుతో ఉన్న ఆదుర్దా తక్కిన వాళ్ళకెల్లా ఉంటుంది! విప్పలం అనుకొనే స్నేహిత ధర్మం పాటిస్తున్నారు. అక్కడ అన్నీ గంటలే, అన్నీ సీట్లు, అన్నీ చక్రాలే, అన్నీ టైర్లే, అన్నీ ఫ్రేములే—నిండు సైకిళ్లు కూడా పరీక్ష చేసుకొంటూ చూస్తున్నారు బ్రూనో గంటలన్నీ పరీక్షగా చూస్తున్నాడు

ఆంథోనియో కొక ఫ్రేము, షాపులో బాగు చేసున్నది, తన దనిపించింది. నంబరు చూడనివ్వన్నాడు ఆ షాపువాడికి మండుకొచ్చింది. చూపించను పొమ్మన్నాడు అన్నకొద్దీ అనుమానం. స్నేహితులు నిదానించమంటున్నా వెళ్ళి పోలీసును తీసుకొచ్చాడు పోలీసు నంబరు చూసేటట్లు చేశాడు తనది కాదు మొగం వాల్చుకున్నాడు. షాపువాడూ పెళ్లామూ కలిసి చెడామడా తిట్టారు. స్నేహితులు ఈ ధోరణి బాగుండలేదని ఆంథోనియోను మందలించారు ఇంతలో భోరున వర్షం స్నేహితులు ఇళ్ళకు తప్పుకున్నారు బజారువాళ్ళు కొట్లు మూసేసుకొని తరలిపోతున్నారు

వాన జోరుగా కురుస్తోంది ఆంథోనియో ఒక మారుపంచకు చేరుకున్నాడు బ్రూనో పరుగెత్తుతో పడి లేచి అక్కడకు చేరుకున్నాడు తండ్రి గమనించటం లేదు "నాన్నా! నేను పడ్డాను" చెప్పినా గ్రహించేస్థితిలో లేడు ఆంథోనియో. వాన కొంత వెలవగానే మళ్ళీ బజారు చేరుకున్నారు ఒక ముసలివాడు షాపుదగ్గిరకు ఒక వ్యక్తి సైకిలు తెచ్చి, బేరం పెడుతూ ఆంథోనియోని చూసి దౌడుతీశాడు ఆంథోనియో అతనికోసం పరుగెత్తాడు బ్రూనో కూడా పరుగెత్తాడు ఆ మనిషి అందలేదు ముసలివాడ్ని కలుసుకొందామని వెనక్కువచ్చారు. వృద్ధుడు షాపు మూసేస్తున్నాడు ఆ మనిషి నెరుగనన్నాడు అక్కడే హడావిడిలో ఆంథోనియోను తప్పించుకొన్నాడు

ఆంథోనియో బ్రూనోతో కలిసి ముసలివాడిని వెతకసాగాడు వానలో తడుస్తూ తిరుగుతూ ముసలివాడు ప్రభుత్వ ధర్మసత్రంలో దూరాడు. ఆంథోనియో వెంటబడ్డాడు ముసలివాడు మంగలి షాపులో దూరాడు. అక్కడినుంచి ధర్మసత్రంలో నుంచి, వాళ్ళ ప్రార్థనచర్చిలో దూరాడు—ఆంథోనియో వెంటబడి చర్చిలో ముసలివాడి పక్కనే చేరాడు—"ఆ మనిషెక్కడున్నాడో చెప్పు", అని గొంతుక బిగబట్టి గదమాయిస్తున్నాడు. ముసలివాడొక దొంగఅడ్రెసు చెప్పాడు ఆంథోనియో వాడిని తన వెంట రమ్మన్నాడు ముసలి మొండికేశాడు ఈ అల్లరికి ఫాదరీ గదమాయిస్తున్నాడు. ఆంథోనియోకి ఉద్రేకం ఆగటంలేదు. అక్కడ గల్లంతులో ముసలివాడు చల్లగా జారాడు చర్చిలో ఒక పల్లెతెరవెనుక నక్కాడు—ఆంథోనియోని బైటికి పంపిస్తున్నారు. బ్రూనో తెరదీసి ముసలాడిని చూశాడు. ముసలి

పిల్లడిని త్తిని ఒక్క దెబ్బ వేశాడు — బ్రూనో చెప్పగా అటు పరుగెత్తాడు అంథోనియో. తెర వెనుక కాకి చర్చిలో అల్లరి చేస్తున్నందుకు అంథోనియోని చర్చివాళ్ళు వెలుపల పడేశారు

దొరకనట్టే దొరకి దొంగజాడ చెయిజారి పోతోంది. బ్రూనోకు విసుగ్గా ఉంది తండ్రిని చికాకు పెడ్తూ మొరాయిస్తున్నాడు అంథోనియో ఆ చికాకులో బిడ్డవని ఒక్క లెంపకాయ కొట్టాడు బ్రూనోకు కోపం ఏడుపూ కూడా తలముక్కలుగా వచ్చాయి తను వానలో తడిసి, ఉద్యోపోగుకోటానికన్నా తీరిక లేకుండా సైకిల్ కోసం ఇంతకష్ట పడి వెతుకుతున్నా, నాన్నకు చీమతలకాయంత విశ్వాసమైనా లేదనుకున్నాడు "అమ్మతో చెప్తా నుండు" అంటూ కళ్లనీళ్లు పెట్టుకొని ఏడుస్తున్నాడు అంథోనియో పశ్చాత్తాపపడి సముదాయించాడు, కాని బ్రూనో కోపంతో దూరంగానే నడుస్తున్నాడు.

ఆ చర్చి పక్కదోవ నదిఒడ్డుకు చేరుకుంది నది ఒడ్డున నదికి లే మునకాడు దొరుకుతాడేమో! "బ్రూనో ఆ బ్రిడ్జిమీద కూర్చునుండు ఇప్పుడే వస్తా ఎక్కడికీ కదలకు" అని చెప్పి నది ఒడ్డున కుట్టెగుట్టలన్నీ చూపు సారించి వెదుకుతున్నాడు బ్రిడ్జి దిగువను కల్లోలం వినిపించింది "నీళ్లల్లో పడిపోయాడు" అని అరుస్తున్నారు. అంథోనియో గుండె, ఆగిపోయింది అటు పరుగెత్తాడు బ్రిడ్జిపైకి కనుమాత్రం అందలేదు జనం మూగిన చోటికి పరుగెత్తాడు బ్రూనో కాదు! ఎవరో యువకుడు నీళ్లల్లో మునుగుతుంటే తీశారు నిట్టూర్పు విడిచి వెనక్కి వచ్చి బ్రిడ్జిదగ్గరకు వచ్చాడు —బ్రూనో బుంగమూతి పెట్టుకొని మెట్లు దిగుతున్నాడు.

ఇక బిడ్డని కష్టపెట్టలేడు తను కష్టపడలేడు ఒకటే వైరాగ్యం. జేబులో కాకట్టు బాపతు డబ్బు కొంత మిగిలివుంది జీవితం ఏడుకాని కొంతకాలం జీవించవలసింది. రేపటి విషయం ఆలోచించటం—మృగతృష్ణలను వెంటాడటమే—"నాయనా ఆకలేస్తోందా?"—పిల్లడికి ఆకలేస్తోంది.

పెద్ద హోటలు ప్రవేశించాడు అక్కడి నృత్య గీతాల ఆనందంలో మునిగిపోదలిచాడు. దూరంగా ధనికుల పిల్లలు ఖరీదైన తినుబండారాలన్నీ తింటు న్నారు. బ్రూనో అటు చూస్తున్నాడు "అవి తెప్పించవా బాబూ"

అన్నీ తెప్పించాడు.

ఆ పిల్లలు చాలా సుకుమారంగా తింటున్నారు.

బ్రూనో కడి చేతకావటం లేదు అటు చూడకుండా, తన ప్లేటుతో యుద్ధం చేయబోగాను బ్రూనో అంథోనియో కొడుక్కి వేదాంతం బోధిస్తున్నాడు ఉన్నప్పుడే, తినాలి ఆనందించాలి రేపు సైకిల్ లేదని ఉద్యోగం ఉండదు అవిషయం ఈనాటి ఆనందాన్ని పాడుచేయకూడదు. పిల్లడికి కాదు చెప్తున్నది! ఈ కాస్త సౌఖ్యానికి ఈసడిస్తున్న తన అంతరాత్మకు జవాబు

దోవలో ముసపటి "ఎరుకసాని" భవనం కనపడింది ఆవేళ భార్యని నీకూ ఈ మూఢనమ్మకాలున్నాయా అని వేళాకోళం చేశాడు ఏమో! సహేతుకంగా సాగిద్దామనుకొంటే సంఘటనలన్నీ ఇంత సక్రమంగా ఏడుస్తున్నాయి లోపలికి వెళ్లి, ఎరుక నడిగి తెలుసుకొన్నాడు "సైకిల్ ఇప్పుడు దొరికితే దొరుకుతుంది లేకుంటే అసలు దొరకదు"—అంతకు మించి దేవతలు చెప్పరు

వైఎపడి అన్వేషణ సాగిస్తున్నాడు దొంగ కనబడ్డాడు ఎరుక నిజమే—తన్ను చూసి తప్పించుకుపోతున్నాడు ఎరుక నిజమే! వెంట బడ్డాడు ఆ మనిషి ఓయింట్లో దూరాడు తనూ వెంటనే దూరాడు

"నా సైకిలు ఏదీ?"

"నాకు తెలియదు పో!"

పట్టు చిక్కించుకునేందుకు పిల్లి ఎలుకను విదిలిస్తున్నట్టు ఆ దొంగ యింటిముందే దొంగను బుజాలుపట్టుకు విదిలిస్తున్నాడు—పేటలో ఆడా మొగా అంతా మూగారు—ఓహో! అక్కడెంత సంఘీభావం! ఆ పిల్లడిని వదలమంటే వదలమన్నారు—కావలిస్తే పోలీసును తెచ్చుకోమన్నారు. పోలీసుని పిలుచుకొచ్చాడు—దొంగ ఇంట్లో చేరి ఇల్లంతా వెదికారు—దొంగ తల్లి మహా నిరసనంతో తూష్కారించి చేస్తోంది పాతవైర్లున్నాయి. ఆ వేళో వాడి మామయ్య తెచ్చాడు గాబోలు అంది తల్లి —సైకిలుమాత్రం లేదు పోలీసు మీకు సాక్ష్యముందా అని అడిగాడు దొంగను చూసుకోనా సాక్ష్యాలు చూసుకోనా! మనిషి తనకు గుర్తే—తన ఇంద్రియాలు తన్ను మోసంచెయ్యవు. తను తన

ఆత్మను హింసించెయ్యడం. కాని ఆ వెజాయితీ ప్రయోజనం పోలీసులకు కనబడలేదు—అబ్బాయి లాభంలేదు అనుకున్నాడు. పేటపేట అంతా, "పోలీసుల తొత్తు" అంటూ అంట్లోనియోను కిక్కిరిస్తూ పేటనుంచి వెలవడిపోయారు.

బ్రూనో కాళ్ళు తిరిగిపోతున్నాయి ఆదివారం సైకిల్ పందాలు ఆటలు జరిగేచోటుకి వెళ్ళారు ఏ సైకిలని గుర్తుపట్టటం—అన్నీ సైకిళ్ళు వరుసతీర్చినట్లు కళ్ళల్లో ఆడుతున్నాయి ఆ చోటు విడిచి కదిలారు

ఒక భవనంముందు తలుపవతల సైకిలు ఆనించి ఉంది కాపలా ఎవరూ కనబడటంలేదు—అ నిస్పృహలో కలిపురుషుడు మనస్సులో ప్రవేశించాడు ఊపిరాడక అటూ ఇటూ అక్కడే పచార్లు చేస్తున్నాడు బ్రూనో కాళ్ళు పీక్కుపోయి పేవ్ మెంటుమీద కూలబడి తండ్రి మొగంవంకే చూస్తున్నాడు

అంతరాత్మకవ్వా వికీతంగాఉంది ఆ పని మాపు తను పేటకు వెళ్ళే ట్రాం వస్తోంది "బాబూ, ట్రాం ఎక్కి నువ్వు ఇంటికిపద నేను ఇప్పుడే వస్తున్నాను" అని పంపించాడు బ్రూనో వెళ్ళేటప్పటికి ట్రాం నిండిపోయి కదిలిపోయింది బ్రూనో అక్కడే కూలబడ్డాడు

"దొంగ, సైకిల్ దొంగ!" అంటూ కేకలూ జనం మూకగా పరుగూ చూశాడు బ్రూనో. అటు మూకలోకి కదిలాడు తను సైకిలేసికో—జనం దొంగని పట్టుకొన్నారు తంతున్నారు బ్రూనో చూశాడు. దొంగ తండ్రి అంట్లోనియో! తండ్రి కాళ్ళను కౌగలించుకొని "నాన్నా నాన్నా" అని ఏడుస్తున్నాడు

అంట్లోనియో మొగంలో కదలికలేదు—ఈ జనంకాదు తన్ను తంతూంది విధి! విధి కాకపోతే కొడుకు నక్కడక లేదు—నిర్జీవంగా తిట్లు తన్నులూ భరిస్తున్నాడు

"పిల్లాడికి మంచిపాఠం చెప్పుతున్నావే! భలే తండ్రివే! పిల్లడినిమానీ వదులుతున్నాం పో!" అంటూ నిర్లక్ష్యంగా తను నక్కడదలి సైకిల్ తీసుకొని జనం తొలగిపోయారు

తల వంచుకు ముందుకు సాగాడు—తండ్రి కోటుపట్టుకుని వెళ్ళాడుతూ గుడ్ల నీరు కుక్కుకుంటూ, తండ్రి కాలు కౌగలించుకొని వస్తున్నాడు బ్రూనో—ఎంత సైకి చూసినా తండ్రి ఆకాశంలోకి చూస్తున్నాడు తప్ప తన మొగంలోకి చూసటం లేదు

తండ్రి బాధ కొడుకూ, కొడుకుబాధ తండ్రీ అర్థంచేసికొంటూ బాధపడుతూ—ఆ సందడికి మూకలో కలిసిపోయారు

[ప్రసిద్ధ ఇటాలియన్ చిత్రం "బైసికిల్ థీఫ్" అన్న చిత్రంలో చూచాయగా తెలిసేకథ ఇది. వాస్తవికతను దాదాపు నేటి ఉత్తమచిత్రాలన్నీ పాటిస్తున్నాయి. కాని నిత్యజీవిత సామాన్యత్వాన్ని అందులోని జీవిత విషాదాన్ని, ధ్వనివిశేషమాత్రంచేత గాఢంగా హృదయస్థం చేయగల ప్రతిభావంతమైన చిత్రాలు ప్రపంచచిత్రాల మొత్తంమీదే బహుకొద్ది కనిపిస్తాయి. ఆ ఉత్తమ శ్రేణికి చెందిన చిత్రం ఇది. భాష తెలియకుండా బొమ్మలు చూసి గ్రహించినంతమాత్రంగామాత్రమే ఇక్కడ కథగా చెప్పటానికి ప్రయత్నం జరిగింది. చిత్రం చూస్తేనేగాని, ఆ దృశ్యకావ్యంలోని ప్రతిభ గోచరం అవటం కష్టం.]

కీ. శే. కె. యస్. వెంకటరమణి



ప్రసిద్ధ తమిళ రచయిత శ్రీ కె. యస్. వెంకటరమణి తన 61 వ ఏట, దీర్ఘవ్యాధి పీడితుడయి యీ ఫిబ్రవరి నెల 28 వ తేదీన శాలించాడు. గాంధీయుగాన్ని గీతాలలో సుప్రసిద్ధ తమిళ కవి "భారతి", ఇతిహాస వ్యాసాలలో కె. యస్. వెంకటరమణి, తమిళ సాహిత్యంలో ఉజ్జ్వలంగా ప్రతిష్ఠాపింపచేశారు. వెంకటరమణి ఆంగ్ల రచయితగా ముందు ప్రసిద్ధిలోకి వచ్చి, టాగూర్ వంటి ప్రపంచ ప్రఖ్యాతి రచయితల ఆదరణను పొందగలిగిన వాడి శాస్త్రి టాగూరని తమిళనాట ప్రఖ్యాతికి వచ్చాడు. తరవాత మాతృభాషలోనే తన సాహిత్యవ్యాసంగం సాగించాలన్న జాతీయోత్సాహంతో తమిళంలో పత్రికలు నడిపి, మాతృభాషలో కూడా ప్రఖ్యాత రచయితగా పేరుపొందాడు.

భారత ఆర్షధర్మాదికం, భారతీయ సంస్కృతి, ఇచటి ఆధ్యాత్మిక దృక్పథం, ధర్మచోదితమైన అర్థ కామ సాధనతో-మోక్షగమ్యాన్ని చేరుకోవటం ఈ భావనలన్నీ ఇతనిలో పురా పరంపరంగా జీర్ణితమైపోయి, మహాత్ముని బోధావిధానానికి ఇతన్ని కైవసం చేసుకొన్నాయి. భారతసంస్కృతి దృక్పథంతో గ్రామ పునర్నిర్మాణం, వికేంద్రీకృత ఆర్థిక, పంచాయితీపాలన పునర్నిర్మాణము, అహింసా విధానంతో సంఘ విజయము, వ్యక్తిస్వాతంత్ర్యము, వ్యక్తి గౌరవము, మానవ న్యాయాలను గౌరవించే సంఘ ఆదర్శము, ఇత్యాది గాంధేయ భావాలు "మురుగన్", "దేశభక్త కందన్" మొదలైన ఉజ్జ్వలమైన నవలల సృష్టికి ఇతన్ని ప్రోత్సహించాయి. బోధ మాత్రమే కాకుండా ఆచరణ కూడా అలవర్చుకొని కావేరీ తీరంలో ఆశ్రమం కట్టి పోషించిన కవి, యస్. వి. వెంకటరమణి

1891 లో మాయవరంలో జన్మించాడు. బాల్యపు చదువంతా ఆ ఊళ్ళోనే గడిచింది. ఉన్నత విద్యకై మద్రాసు వచ్చి క్రిస్టియన్ కాలేజీలో చేరాడు. ఇంగ్లీషు లిటరేచర్‌లో ఆనర్సు పాస యాడు. 'లా' పరీక్ష ప్యాసయి సర్ సి. పి. రామస్వామి అయ్యర్ గారివద్ద జూనియర్ లాయర్‌గా చేరాడు.

కాలేజీ రోజులలోనే ఆంగ్లభాషా వ్యాసంగంలో ప్రఖ్యాతి గడించాడు. 1921 లో "పేపరు బోట్సు" (కాగితపు పడవలు) అన్న ఆంగ్లవ్యాస సంపుటి ప్రచురించాడు. "మురుగన్ ది టిల్లర్" అనే నవలతో గ్రామపునర్నిర్మాణ సమస్యలను అద్భుతంగా ఆకళించుకొన్న నవలా రచయితగా మంచి పేరు తెచ్చుకొన్నాడు. "కందన్ ది పేట్రియట్" (దేశభక్త కందన్) లో గాంధీ ఉద్యమాలను ప్రతిబింబించాడు. 1937 లో "జటాధర, తదితర కథలు" అన్న కథాసంపుటి ప్రచురించాడు.

1920, 30 ల మధ్య "తమిళ్ ఉళగు" అన్న తమిళ పత్రికను, 1930, 40 ల మధ్య భారతివాణి అన్న తమిళ వారపత్రికను (తర్వాత మాసపత్రిక అయింది) ప్రారంభించాడు. ఆయన భాష చక్కని పాకంలో ఉండి, మంచి ధార, కట్టు చమత్కృతి, చక్కని హాస్యము, భావాలకేగి, అతి ఆస్వాదనీయమైన ప్రసాదగుణమూ కలిగి ఉంటుందని తమిళ పాఠకులు మెచ్చుకొంటారు. యువకవులను, రచయితలను ప్రోత్సహించడంలోనూ చాలా ఉదారుడని, ఆయన సంభాషణ, సునిశితమైన హాస్యంతో అమృత తుల్యంగా ఉండేదని ఆయనెరిగిన సాహిత్యపరులంతా, గత ఆగష్టులో ఆయన షష్టిపూర్తి సందర్భంలో జరిగిన ఉత్సవంలో, తమతమ ఉపన్యాసాలలో వెల్లడించారు.

1945—47 దాకా ఆల్వార్ సంస్థానంలో, విద్యాశాఖ సలహాదారుగా ఉద్యోగం చేశాడు. విద్యావిషయంలో యునెస్కోలాంటి ప్రపంచ సమితులు కూడా ఈయన సలహాలను పాటించేవి. మద్రాసు యూనివర్సిటీ సెనేటులో మూడేళ్లు, అన్నామలై యూనివర్సిటీ సెనేటులో తొమ్మిదేళ్లు సభ్యుడుగా పనిచేశాడు. ప్రఖ్యాత భారతవిశ్వవిద్యాలయాలన్నీ ఈయనచే ఉపన్యాసాలిప్పించాయి. ఆయన తన షష్టిపూర్తి సందర్భంలో తనను గూర్చి చెప్పుకొన్నట్లు "ధృతి, వినయము, రక్షితమైన గర్వం ప్రాతిపదికగా, భారతదేశం యావత్ప్రపంచమూ కూడా పురోగమించగల ఆశయంతో ఒక నూతనపథ నిర్మాణం కోసం జీవితంతో కృషిచేసినవాడు" యీ. తిరుమల తన భార్య, ఏకపుత్రుడును విషాదంలో ముంచి ప్రపంచ పథం విడిపోయాడు. ఆ కుటుంబానికి సానుభూతితో ఈయన ఆత్మకు శాంతి కలుగుగాక అని ప్రార్థిస్తున్నాము.

నవయుగోదయము

★

ౘ్రీ దండిపల్లి వేంకటసుబ్బాశాస్త్రి

౧

నీవే రాజువు నేటినుండి,—మన పున్నెంబుల్ ఫలింపంగ, నే
నీవాసూత్రము లామహాత్ము డుపదేశించెఁ, బ్రజాస్వామ్య రా
జ్యావిష్కారకునాడు, వాని స్మరణన్ సాగించి, దేశమ్ము ర
క్షావైయుక్తిని నేలుమా భరతవర్షా! నీకు శ్రేయంబగున్

౨

వదలెన్ భారత దాస్యబంధము, ప్రజాస్వామ్య ప్రభుత్వమ్ము న
భ్యుదయోత్కర్షముగా లభించినది తెమ్మాయమా! స్వాతంత్ర్యంపు సం
పద లింపారిన జాతిజీవనము, నీ పాండిత్య, మీ సంస్కృతిన్
విదితం బయ్యెడు విశ్వమంతటికి నీ విజ్ఞానమూలమ్మునన్

౩

ఒకనా డుండిన చక్రవర్తులు, ప్రభుత్వోద్యన్మహా గర్వ రా
జకులాలంకృతు, లాత్మ వంచకులు సంస్థానాధిపుల్ లేరు; నే
టికి స్వాధీనము చేసికొన్న జయపెట్టెన్ మూడులోకంబు, లెం
తకు వెల్గింపుము భారతమ్మున స్వతంత్రజ్యోతి ధీరవ్రతా!

౪

నీ తేజమ్మును జూచి జాతు లిక మన్నింపన్ వలెన్, శాంతి సం
కేతమ్మైన పతాక విభ్రమముకై కేల్మోడ్చు విశ్వంబు, సం
పూతమ్మయ్యెడి నీయమోఘచరితమ్మున్, నూత్నరాజ్యాంగ వి
ఖ్యాతిన్ నిల్పుము భారతా! నవయుగాద్యాదర్శ రాజ్యమ్ము చేన్.

౫

కాశ్మీర సౌందర్య గహన సీమలు విదే
శపు యాత్రికుల నివాసములు కాగ,


జీవనదు లఖండ సేతువ్రతము లౌట
బంగారు పండు భూవసతి కాగ,
వైజ్ఞానిక మహత్వ వర్ధిత విద్యలు
అఖిల జాత్యభ్యుదయములు కాగ,
రాజ్యతంత్రమ్ము సర్వంసహా మానవ
శాంతి సందేశ ప్రసారి కాగ,
సంస్కృతి విభవమ్ము నసంఖ్యాకులగు
నాగరికతల దిద్ది మన్నన లొంద—
పాలనము సేయు మింక నో భరతవీర!
ప్రజలకొరకు! ప్రజకొరకు!! ప్రజలకొరకు!!!

౬

ప్రజయే నీకు శరణ్యమంచు మదిలో భావించి, స్వర్గోరు సౌ
ఖ్యజయప్రోజ్జ్వల నైతికప్రవణ బుద్ధాశోక చక్రాంకిత
ధ్వజ సందేశ విరాజమానమగు తత్వమ్మ్మని, సాగింపుమా,
విజయ మ్మాగద నీకు భారత! శుభావిష్కార మైయుంట చేఁ

౭

ఇది ప్రజాస్వామ్య నవయుగ మ్ముదయ మైన
పాడు నాందిగీతములను పరభృతములు
ప్రకృతి వర్షించె హిమకణప్రవణకుసుమ
వివరముల భారతా! నీకు విజయ మింక.



మహాభినిష్క్రమణం





శ్రీ బొడ్డు బాపిరాజు

(అంతఃపురంలో హంసతూలికా తల్పంపైన గౌతముడు, ప్రక్కన సువర్ణపీఠంపై యశోధర రాజ వంది కైవారం చేస్తుంటాడు)

వంది "సకలాశా వనవీధి తారక
  లుదంచ ద్యామినీ వల్లికా
ముకుళమ్ముల్ విరబూసె, నెల్ల జగముల్
  ముంచెత్తె నిద్రాముఖా
లిక, నిశ్శబ్ద పతంగి పక్షులు
  సారించెన్, వసుధాహాస్య లా
స్యకళా వ్యాస చలద్విలంఘులలు
  విశ్రాంతించె నంతఃపురిన్ "

గౌత దేవీ యశోధరా!

యశో ప్రభూ!

గౌత (మౌనం)

యశో పిల్చారు ప్రభూ!

గౌత (పరధ్యానంలో) ఏమన్నావ్?

యశో మీ మనస్సు కలతపడినట్లుంది రాజ వంది కైవారం చేసి వెళ్లి చాలాసేపయింది యిది మీ నిద్రవేళ (అనునయంగా) యేవో సామాన్య విషయాల కెందుకింతోరాటం ప్రభూ!

గౌత (సాభిప్రాయంగా) యివి సామాన్య విషయాలే నంటావా దేవీ?

యశో జీవికి జరా మరణాలు సహజ ధర్మాలే కదా

గౌత అయినప్పుడు వాటికింత భయపడ్డం దేనికి? యెవరివానికీ జన్మకు భయపడటం మరి? వీటి పరిణామాలేగా అవి యిక్కడ లేవి భయం దుఃఖం అక్కడెందు కుండాలి?

యశో॥ అరుణోదయంలా తేల్కొలిపి జీవితాన్ని కలిగించే ఆశాభ్యుదయరేఖ లివ్వి — అవ్వి అస్తమయంలాగా నిశ్శబ్ద నీలాంధకారంలో కలిసిపోయే విరాళా నిష్ప్రభాచ్ఛాయలు—

గౌత (చిరునవ్వుతో) అంతా నీ పలుకుల గారడీ! నిజాని కభయసంధ్యలలా సమానరమణీయాలు జననమరణాలల్లా కాదు—అస్తమయానికీ వుదయానికీ మధ్యనున్న వ్యవధి మనకొక ప్రశాంతిగా అభయం కలిగిస్తూ వుంది కాని, మృత్యువుకూ జన్మకూ మధ్యవున్న అఘాతం మాత్రం భయపెడుతూ వుంది అందుకే జరామరణాలంటే భీతి, నిష్ప్రభా వీటిని జయిస్తేకాని లోకం నిర్భయం కాదు

యశో (ఆశ్చర్యంగా) ఏమంటున్నారు ప్రభూ! జరామరణాల్ని జయించడమా? అది సాధ్యమే?

గౌత ఎందుకు కాకూడదు? యేనాడు వాటికి భయపడమో ఆనాడు వాట్ని జయించినట్లే మరా మార్గాన్నన్వేషించి జగత్తును నడిపించే బోద్ధా, తపశ్శాలీ, కావాలి

యశో (శంకిస్తూ) యీ చరణదాసిని అనాథను చేయకండి ప్రభూ! నా హృదయానికి దీప్తి మీరూ, నా కన్నులకు వెన్నెల రాజులూ

గౌత పిరికిదానా! ఎందుకలా భయపడతావ్!

యశో నా మనస్సే నన్ను భయపెడుతూ వుంది యిక మీరీ ఆలోచనలు మాని విశ్రమించాలి. రాత్రి తిరిగిపోతూ వుంది

గౌత నీ మాటలు విన్నా ఆలోచనలవే నన్ను వెంటాడి వేటాడి వేధిస్తున్నాయ్

యశో యింక చాలు. యీ తియ్యని ద్రాక్షారసం త్రాగి ప్రశాంతంగా నిద్రపొండి

గౌత దేవీ—

యశో (ఆర్ద్రోక్తిలో) వద్దు! మీరిక మాట్లాడవద్దు! నిద్రించేవరకూ మీ ప్రక్కనే వుంటా. మీకోసం అయినా మీరు విశ్రాంతి తీసుకోవాలి. కమ్మని నిద్రాసుఖంలో మీ కలవరాలన్నీ కరిగిపోతాయ్. సుమిత్రా! హాయిని పలికించేవరకూ ఒక కమ్మని పాట పలికించవే

సుమ చిత్తందేవి! (వీణాశ్రుతితో పాడుతుంది)

ఆలించినావే నీ పిలుపు వాడుదు నేను
పాలించ వచ్చేయవే చెలి ||ఆలిం||

కటిక చీకటిరేలు కరగిపోయిన వింక
ఉదయాద్రి శిఖరాల కదలె కమ్మని వెల

అరుదెంచు చంద్రమ
స్తరళ ముక్తా రథము
అమృత కాంచనకిర
ణాంచల దల చలత్పరిధుల || ||ఆలిం||

శిథిలవాంఛా దుఃఖ శిశిరమ్ము గతియించె
మధుజీవనోద్యానమునకు చల్లనిగాలి

అరుదెంచు వసంత
పరిమళాంకోళికలు
సరసశైబిక పిక
స్వరిత కూ కూ స్వనుల || ఆలిం ||

కలవరపు నీ బ్రదుకు కడలిలో నమృతంపు
సోనలెత్తి సత్తావి కనకాటలమరించు

తెరచుకొన్నవి ద్రేసు
జీవితా మందిరపు
ఆశా కవాటముల్
ఆకుశు పెట్టవె చెలీ || ఆలిం||

యశో: స్వామి శయనించినారిక పాట పాడలేవే—(తనలో) విస్తరంగ పయోరాశిలా వున్నారు. కరవీరపు మొగ్గల్లా పెదవులెలా కదుల్తున్నాయో! కలల్లోని దేవకన్యలతో కబుర్లు చెబుతున్నట్టున్నాయి ఏ సముద్రమథనం సాగుతూవుందో స్వామి హృదయాంతరాంతరాల్లో—తెలియని భయమేదో నన్ను వేధిస్తూవుంది లోకాల్ని జయించబోయే దీవకామణి నన్ను చిన్ని గుప్పెట్లో నిలుపుకోవాలనుకుంటున్నా స్వామిని విడిచి వెళ్ళడానికి కాళ్ళాడడం లేదు రాత్రికి రాత్రే యీ సుప్తసౌందర్య స్వప్నంలో కట్టి గడపగలిగితే! నా ప్రభువును, నా స్వామిని నావద్దనుంచి వేరు చేసేవారు—

చెలికత్తె: (అర్ధోక్తిలో—వెలుపలినుంచి) వస్తున్నారు వస్తున్నారు దేవి!

యశో: (కలవరంతో) ఎవరది?

చెలి: చిన్ని ప్రభువులు లేచి మీకోసం విలపిస్తూవుంటే వస్తున్నారంటున్నా దేవి!

యశో: వస్తున్నా పద

2

(ఆరోహణా వరోహణాలతో వీణా స్వనం— గౌతముడు కలలు కంటూవుంటాడు కలలో)

గౌ: దేవి ప్రభూ!

గౌత: ఎవర్నువ్వు? నాదరి చేరావే కురులూ, కన్నీళ్ళ చారికలు కట్టిన చెక్కిళ్ళూ, దుమ్మున నాశ కాయం, కృశించిన తనువూ, దుఃఖదేవత వన్నెలైవున్నువ్వ?

భూ: మరచిపోయారా స్వామీ! (దీనంగా) యుగయుగాలుగా మీకోసం కాచుకున్న యీ దీనురాల్ని పోల్చుకోలేదా ప్రభూ! నా ప్రభువు లవతరిస్తారు నన్ననుగ్రహిస్తారు యీ మొయ్యలేని భారం తొలగించి నాకు విముక్తి ప్రసాదిస్తారన్న ఆశామాత్రమే అవలంబనంగా యిన్నాళ్లూ యీ దుఃఖాలూ బాధలూ భరిస్తూవొచ్చా నన్నింకా గుర్తించలేదా ప్రభూ? నన్ను నిజే మరచిపోయావా ప్రభూ?

గౌ: (జ్ఞప్తి తెచ్చుకుంటూ) నన్ను నేనే మరచిపోయానా?—యేవో పూర్వస్మృతులు నాలో మేల్కొంటున్నాయ్!—ఆఁ స్మరించా నువ్వు భూదేవతవు కావూ! అయ్యో పాపం! నీ రూపే మారిపోయింది! నిత్యకళ్యాణం పచ్చని తోరణంగా వుండే దానవ్వా!!

భూ: (ఆర్ద్రోక్తిలో) ఏం చెప్పను స్వామీ! ఆశా లోభాలూ కామక్రోధాలూ నామీద స్వారి చేస్తున్నాయ్—బిడ్డల్లో అసహనం స్వార్థం వెల్లి పాతుకపోయాయ్ హత్యలూ యుద్ధాలూ—యెక్కడ చూచినా క్షామం వ్యాధులూ శోకమేమిటి బ్రదుకే భయంకరమైపోయింది మహోన్నతమైన అర్థములోని కపార్థాలు కల్పిస్తున్నారు యజ్ఞయాగాల పేరుతో నిర్దయగా జీవహింసలు సాగిస్తున్నారు ప్రపంచంలో యే ప్రాణికీ సుఖం శాంతి లేదు యీ సమయంలో యింక మీ అభయహస్తాన్నందిస్తే కాని, యీ భారం తగ్గించుకోలేను ప్రభూ!

గౌత: మన్నించు దేవీ! ప్రాథిక వ్యాధా

హంలో యిప్పటికే యెన్నేళ్ళో వృథా చేశా యిం కాలక్షేపం చెయ్యను—శోక దుఃఖభరితమైన యీ మహాసంసారసాగరాన్ని చిలికి నీకానంద నవనీతాన్నందిస్తాను భయపడకు దేవీ!

భూ॰ (నిట్టూర్చి) అమ్మయ్య! అమృతంకన్నా చల్లని నీ అభయవచనంతో నా దుఃఖం తీరినట్లయింది యీ దీనురాల్ని విస్మరించకు ప్రభూ! చంద్రుని కోసం చకోరిలా మీ కోసం నిరీక్షిస్తూ వుంటాను నిత్యాపన్నురాలైన లోకానికే మీరాక కెదురు చూస్తూ వుంటుందన్న ధైర్యం యీ విశాల హృదయంలో యేమూలనున్నా చాలును ప్రభూ, నా

(భూదేవి వెళ్లిపోతుంది)

గౌత (జాలిగా) వెళ్లిపోయింది (ప్రావృట్కాలనీలాంబుధరం వలె కన్నులవిందైన దేవీ సస్యశ్యామలమూర్తి దీనంగా యెలా తెలిపోతూ వుంది! (నిట్టూర్చి) ముందీ రాజభవనాల్లోంచి బయట పడితేగాని గాలి పీల్చుకోలేను—సాలీడుగూళ్లలా నా చుట్టూ సంసారబంధనా లెలా అల్లుకున్నాయో! యివి తెంచరాకుండా యెంత గట్టిగా వున్నాయ్! అనురాగాలూ, యీ భోగాలూ, ఆనందాలూ, అనుభవాలూ అన్నీ సంకెళ్లై నన్ను కాలు కదల్నిచ్చేట్టు లేవే! ఎలా వెళ్లగలను?

రాజ్యలక్ష్మి (ప్రవేశిస్తూ) ఎక్కడికి యువరాజా?

గౌత ఎవరమ్మా నువ్వు? నిన్ను చూస్తూ వుంటే మాతల్లి గౌతమికివలె నీపాదాలకు ప్రణమిల్లాలనిపిస్తూవుంది ఎవరు తల్లీ నువ్వు?

రాజ్య నేను మీ రాజ్యలక్ష్మి న్నాయనా! యిదివరకూ నీపూర్వులు శాక్యరాజులు వారి భుజస్కంధాలమీదగా చిక్కని ముత్యాల గొడుగుల్నీడల్లో నీ జనకుని దాకా నడిపించుకొచ్చారు యిహపరాలు రెండూ సాధించుకున్నారు మీ తండ్రిగారు జరాభారానికి తోడు నిత్యప్రవృద్ధమైన రాజ్యభారాన్ని కూడా భరించలేకుండా వున్నారు. వారిని వానప్రస్థం పిలుస్తూవుంది యిక నువ్వాయనకు విశ్రాంతి నివ్వాలి బలయౌవన సంపన్నమైన నీ భుజపీఠాన నన్ను ప్రతిష్ఠించు!—

గౌత లేదు తల్లీ లేదు! యీ బంగారు పంజరంలో నన్ను బంధించుకోలేను. రాచరికపు తొడుగునించి తెరిపికోసం నా ఆత్మ తహతహలాడుతూ వుంది

రాజ్య (ఆశ్చర్యంగా) ఏమంటున్నావ్? (అనునయిస్తూ) నువ్వు చేసేదేమిటో నీకే తెలియడం లేదు ధర్మాన్ని త్యజిస్తానంటున్నావ్ పిచ్చి తండ్రీ! రాజ్యబంధం విచ్ఛేదం కాదు నాయనా! ఆనుపూర్వికమైన మహోత్తర విధినిర్వహణం! అమాయకుడా! యీపూలతోట నీకు ముళ్ళతోటయిందా? యిది కాదని నిరాకరించి యింతకన్నా నువ్వు సాధించే దేమిటి?

గౌత ప్రపంచ కళ్యాణం తల్లీ

రాజ్య (వెక్కిరింపుగా) ఏమిటయ్యా ఆ ప్రపంచకళ్యాణం! చోరుడిలా అర్ధరాత్రి గృహత్యాగం చెయ్యడమేనా? పిరికివాడా! మనువు మొదలు నీ వరకూ వచ్చిన రాజమార్గంలో ముళ్ల కంచెలు వేస్తున్నావా?—శస్త్రాన్ని నిలిపి— దేశాన్ని సుభిక్షంగా—ప్రజల్ని కన్నతండ్రిలా పాలిస్తూ, శాంతిజ్ఞానదీపికలు వెలిగించి నన్నారాధిస్తూ నీ భోగ్యాలు పండించుకోరాదటయ్యా! నీ ప్రపంచాన్ని నేను కానా? యింతకన్నా క్షత్రియ జీవితపరమార్థమేమున్నది?

గౌత వున్నదమ్మా! వున్నది ప్రపంచమంటే ఒక్క యీ కపిలవస్తు నగరమేనా తల్లీ?—కాదు ఒక్కసారి నీ చూపు త్రిప్పిమాడమ్మా! అధ్యాత్మికంగా లోకం యెంత దిగజారిపోతూవుందో! ప్రజల్ని పాలించే రాజులకా దిప్పుడు కావలసింది వారి ఆత్మల్ని పాలించే ఆచార్యుడు కావాలి దుఃఖాంధకారాన్నించీ అవిద్యాగర్తాలు దాటిస్తూ అహింసాజ్యోతితో శాంతిమార్గాన్ననడిపే మార్గదర్శి కావాలి! అందుకే నన్ను బంధనాల్నించి విముక్తుణ్ణి చెయ్యి తల్లీ! అంతపురాల్లో లభ్యంకాదా ఆత్మసాక్షాత్కారం నా తపస్సు పండితే మొదట నీ సేవకే వస్తానమ్మా!

రాజ్య నవనీతసుకుమారమైన యీ తనువూ తారుణ్యం, రాజసుఖాల కలవాటుపడ్డ యీ ప్రాణం నీకు వశమై నీ కఠోరనిష్ఠ కవకాశమిస్తాయా అని— అయ్యోపాపం! నీమీద ప్రాణాలుపెట్టుకున్న ఆ

వృద్ధభూపతి పాల్లిం కావస్తున్నారూ! నీ కౌగిళ్ళ కెదురుచూస్తున్న కీర్తి, ప్రాభవం, జయశ్రీ—అన్నీ వృధా! వృథా!!

గౌత తల్లీ! నీకు నమస్కారం నన్ను ప్రలోభపెట్టకు నాలో రేగిన యీ మహోత్కృష్ట మందాకినీసందర్శనంతో కాక యింతా అంతా తీరేది కాదు నన్ను పోనియ్ నా ఆత్మకు బలం విశ్వాసం ప్రసాదించు అదిగో భూదేవివిలువులు వినిపిస్తున్నాయ్ మా కులపతులైన శాక్యరాజులవలే నిన్ను సేవించలేని నా దుర్బలత్వాన్ని క్షమించి నన్ను దీవించిపంపు తల్లీ!

రాజ్య ల శుభం తంత్రీ శుభం! నీ సాధనలో నీకు జయం కలుగుతుంది పోయిరా నాయనా! ప్రపంచాన్నంతా శ్రాంతంచేసి దివ్యజ్ఞాన హీనిని ప్రమదా వనంలో క్రీడాసరస్సుకు మలపాలనుకున్నా—తెలుసుకున్నా—లోకానుగ్రహణార్థం అవతరించిన మహా మూర్తివి నువ్వు! జరామరణచకితమై హింసా లోక వ్యాకులమైన ప్రపంచాన్ని త్వరగా వుద్ధరించు ప్రభో! యిక నాకు సెలవు (వెళ్లిపోతుంది)

గౌత కన్నతల్లి దీవనల్లా రాజ్యలక్ష్మీవలు కులు నాలో వినూత్నశక్తి ఉద్దీపింప చేస్తున్నాయ్

(దూరాన్నుంచి గజ్జెల ఘల్ ఘలలు మువ్వల మోతలూ వినిపిస్తాయి)

గౌత (ఆలోచిస్తూ) చక్కిడివి కరకంకణ క్వణితులతో చరణమంజీర ఘలంఘలలు! పరి క్రాంత మవ్వంలాగా యెంత మధురంగా మత్తెక్కిస్తా వున్నవి! అంతఃపురానికి యశోధర విచ్చేసిన ఆ తియ్యని రోజుల్ని గుర్తుకు తెస్తున్నా యీ ధ్వనులు—ఎవరివి?

యవ్వనశ్రీ నేనే నీలో వున్న యవ్వనశ్రీని. నా సంభాషణంతా విన్నా యెక్కడికి అంతెరుగని ప్రయాణం—యెందు కింత వైరాగ్యం? యేమిటలా కృశించి తపించి సాధించేది? అందు కొక్కకలసిన వయసు ముందున్నది యిప్పట్నించీ యీ తపన దేనికోయ్! పన్నెల్లో నిల్చి చీకట్లని పిలిచే వెర్రివాడివవు తున్నావే! యీ యవ్వనం కాస్తా జారితే—మధు వొలికిన పాత్రెవరి కొక్కవాలి? పూలు పూచే యీ వయస్సులో యేమిటీ మూర్ఖత్వం? యీ జన్మ,

యీ సౌందర్యం, యీ యవ్వనం, యే మహాక్షేత్ర తపస్సు చేస్తే లభించాయో భావించావా? యీ దైవప్రసాదాల్ని భగ్నం చెయ్యడానికి నీకెం అధికారం వుంది? వసంతాన్ని శిశిరంగా మారుస్తావా? యెవరు నీకీ దుర్మార్గాన్ని వుపదేశించింది? అనుభవ హీనమైన జీవితం అడివిలో పువ్వులా రాలిపోతుంది ఓయ్ విపరీతబుద్ధీ! ప్రత్యక్ష చంద్రికను పరిత్యజించి కనబడని కొంకులకోసం పరిగత్తి పడతా వంటు న్నావ్! నా మాట విను హాయిగా సుఖించు

గౌత (కఠినంగా) ఆగు! యిక నీ ఊహాగానం నిలుపు! క్షణికమైన యవ్వనానికిన్ని రంగులు పులిమి యింద్రధనుసు చేసి చూపిస్తున్నావ్ యింతసేపు దీని ప్రభవం? చాల్ చాలు నీ ఆనందపు లోతు తెల్సి నిర గనివి కావు యీ దారిలో యెండమావులు! పృథ్వి వ్యాకులంబవాలు—న న్నిక భ్రమపెట్ట లేవు పో పో!

యవ్వ ఓరి మూర్ఖుడా! విప్పి చెప్పినా తెలుసుకోలేకపోతున్నావే పోనీ కాని, యీ గడిచే వరకూ నిన్నే నమ్మి నీకోసం తన విశ్వాసాన్ని భద్ర పరుచుకున్న చరణదాసి హృదయరాజ్ఞి యశోధర కన్నా యీ జన్మలో నీకు లభ్యమయ్యే పరమార్థ మేముందిరా? నువ్వింత విశ్వాసఘాతుకుడవను కున్నదా ఆ అమాయకురాలు? అప్పుడే మరిచి పోయావా వరజాను క్రితం యశోధర యేమన్నదీ—గుర్తు తెచ్చుకో—

(—లోపల్నించి వినిపిస్తున్నట్టు—)

యశో ప్రభూ! యీ చరణదాసిని అన్యాయం చేయకండి యీ హృదయానికి దీప్తి మీరూ, యీ కన్నులకు పున్నెల రాహాలుడూ—

గౌత (వ్యంగ్యంతో) అమ్మో దేవీ! నీ కన్యాయం చేస్తున్నానా?—అదిగో (వింటూ వున్నట్టు) మళ్లీ యెవరిదా ఆక్రందనం—

(మళ్లీ లోపల్నించి వినిపిస్తున్నట్టు—)

భూదేవి యీ దీనురాల్ని విస్మరించకండి ప్రభూ! చంద్రుని కోసం చకోరిలా నిరీక్షిస్తూ వుంటా—

గౌత (దృఢస్వరంతో) వస్తున్నా భూదేవీ! వస్తున్నా (కోపంగా) ఓసి యవ్వనశ్రీ! నీ దుస్తంత్రా

తీక చాలించు గౌతము వంత చంచలుడు కాడు పో పో!!"

యశ్వ : పోరి అబివేకి! కడసారిగా చెబుతున్నాను విను యీ కౌమాయంతో నువ్వు సాధించేదేముంటోయ్? తల బోడైతే తలపులు బోడవుతాయా? చూడు, వుభయ భ్రష్టుడవు కాకు, కొడంటావా నీకర్మ పోనీ యీవిశ్వరూపన్నె యశోధరతో చెప్పి పో అది మంచిమార్గం—చూపరా, అటు చూడు—

అదిగో నీప్రణయాధిదేవత సతి
స్వప్నానంద సందీప్తము
ద్వదనాంతమ్ముల హాసరేఖల
యాహ్వానించునో నిన్ను - ఓ
రి దయాహీనుడవు! చూడు మేలుక
రహః క్రీడాపథాలో చనా
భ్యుదిత హ్రీ కలనంబొ రంజవులు
ప్లాయున్ చెక్కుటద్దాలపై
చూడు చూడు—
ముద్దుల మూటగట్టు పసి మోముస
తల్లిపయంట ద్రోయుచున్
సద్దుదొరంగి రొమ్మునకు చల్లని
చేతులు సాచుచున్న యీ
నిద్దపు రేఖ, శౌర్యకుల నీల
నభోళ్ళిశిరేఖ అచ్చువం
ద్రుదివయట్టి నీకు ప్రతిరూపము
బిడ్డనికంక చూడరా!

నీ వంటి విరసపాషాణ మూర్తులతో వాదు పని లేదులే—(గొంతు గలగలలతో వెళ్ళిపోతుంది)

గౌత (నిట్టూర్చి) అబ్బ! యిప్పటికి అవాంతరాలు తీరినట్లే వారిధికి సేతువు కట్టినట్లయింది వార్ధకుకే నన్నింతగా పుటం పెట్టి పరిశుద్ధుణ్ణి చేశాయ్ (తల్పంనించి లేస్తాడు పక్కసారిగా శాఖాలు వొంగి నిల్చిపోతాయి)

3

"శోవో దేవతల్లారా!"

దేవ అదిగో అశరీరవాణి యేమో చెబుతూన్నది వినండి వినండి

అశరీరవాణి (అఖండంగా) ఓహో దేవతల్లారా! స్వామి లేచారు విశ్వకళ్యాణంకోసం స్వామి బయల్దేరారు ఓ నిద్రాధిదేవతా! నీ వచ్చని కౌగిళ్లలో అంతఃపురాన్ని బోకొట్టి నిద్రపుచ్చాలి. స్వామి నిష్క్రమించేవరకూ యే ప్రాణీ మేలుకోరాదు ఓహోయ్ విఘ్నదేవతల్లారా! స్వామి మార్గాన్నంతా బాగాలతీరి నిలవండి విఘ్నరాక్షసులు పొంచుండి మీ ప్రయత్నాలు భగ్నం చేస్తారేమో చూస్తారు జాగ్రత్త! మీ సన్నని నిట్టూర్పుగాలులతో నిశ్శబ్దంగా అంతఃపురద్వారాలన్నీ తెరిచివుంచండి అదిగో స్వామి బయలుదేరుతున్నారు ముందట మీ విరిలతికపాళాల్లో మార్గమంతా పరిష్కరణంచేసి నిరటంకం చెయ్యండి వింటున్నారా? స్వామి రత్నపాదుకల ధ్వనులు కూడా వినిపించకుండా పువ్వులకన్నా మెత్తని మీ అరచేతుల్ని పరిపాడుసునా అరుణాంబుజ మాలికల్లాగా పరచండి స్వామి మీ పాణిపల్లవాలమీదుగా నడిచిరావాలి ఓ అదృశ్య దేవతల్లారా! జగత్కళ్యాణంకోసం స్వామి బయల్దేరి వస్తున్నారు చెన్నుని మేల్కొలపండి! కంటకాశ్వాన్ని సుసజ్జితం చేసి సౌధద్వారంవద్ద నిలిపించండి ఓ వాయుదేవతల్లారా! స్వామి నిష్క్రమించేవరకూ మీలోవున్న శబ్దప్రసారగుణాన్ని స్తంభించుకోండి యీ నగరసీమ లతిక్రమించేవరకూ యే ప్రాణికూడా అశ్వఖురన్యాసరవళి వినకూడదు! నక్షత్రాల్లారా! స్వామిమార్గానుకూలంగా మీ వె లు గు లు ప ట్టం డి (వుత్సాహంగా) వచ్చేశారు స్వామి వచ్చేశారు వచ్చేశారు—

వేయి యామినుల లొక్క రేయి తోచినయట్లు
తియ్యని తావులు తెరలివచ్చి,
కోటి చందురులొక్కచోట వెల్గినయట్లు
విరిసిన కాంతుల వెల్లివచ్చి,
క్షితిగు స్వనములొక్క శ్రుతిని మ్రోగినయట్లు
అడుగు సవ్వడులల్లనల్ల వచ్చి,
సకలభాగ్యములొక్కసారి కూడినయట్లు
చిరకాంక్షిత స్వప్నసిద్ధివచ్చి
వచ్చివచ్చి విపన్న జగద్భయంబు
అదుకొను వరదాభయ హస్తముద్ర
స్వామిగా వెట్టయెదుట సాక్షాత్కరించె
శాశ్వతంబగు తమోరాశి చంద్రవంక

అశరీర ముక్కోటి దేవతల ఆనందాశ్రువులతో పాటు పరిమళ పారిజాత మందార మకరందబిందు

పూలు జల్లుజల్లుగా పడుతూ వున్నాయ్. ఆ పూల వానలో స్వామి అశ్వా న్నధిరోహించిం దాల స్యంగా గాలిలో లేచి మబ్బుల్లో తేలి పోతున్నాడు నగరప్రాకారాలపైనించి దాటిపోయే స్వారాని ముందుగా ఆకాశంలో చెన్నుడు కూడా నడిచిపోతు న్నాడు. నిష్క్రమించాడు స్వామి నిష్క్రమించాడు—

"అతి సుహాసయ మోహన ముఖారవింద మౌళి
నడి చుట్టి గెలువని

స్ఫురదు పవిత్రతేజ మవికల్పక
శాంతిసమాధి నిష్ఠ హిం
సామలిన ప్రవిష్ట, లిహ పంకిల
ధర్మ్య పదమ్ము పట్టి స్వ
స్థిరసురాత్ములై భువి
తరింప సత్వర మున్ధరించుత నన్!"

నమో దిశ్య నిగమతో అవమాతో సమ్మానం బుద్ధా—

నా ప్రభూ! ★

శ్రీ బెళ్లారి శ్రీనివాసమూర్తి

నాఁడు మనోజ్ఞహర్మ్యసుఖ వాసనలెవ్వియు—జీవితంబులో
తలఁపునలేని సౌఖ్యములు—త్వత్కరుణామృత వాహినీసము
జ్జ్వల మధురాంబుపానములు వల్పదు చిన్నకుటీరసీమ, నీ
చెలిమికి నాదు ప్రాణములు సిద్ధముచేసితిరమ్మ నా ప్రభూ!

ప్రేమయొకండె నిన్ను వలపించెడు వస్తువటంచు నాదు హృ
త్సీమకు దోఁచిపోయినది, తియ్యని నాయనుభూతి నొల్ల నీ
ప్రేమకు ధారవోసితిని రెక్కలువిచ్చిన నింగిగాగ నా
ధామము చెంగ్రవాలుదు గదా క్షణ మాత్రములోన నా ప్రభూ!

అల్లన కంఠమెత్తి ప్రియమారగ పిల్చిన, నా స్వరంబులో
పల్లవితంబుగా మృదుల భావనలన్నియు గుస్తవట్టనా
యుల్లినవత్తు నిర్మ్యోదకు నెమ్మోదకున్ జనవింత, నేను పూ
వల్లరి నీవు వృక్షమవు ప్రాకెద నిమ్మదినొల్ల నా ప్రభూ!

ఎన్నఁడునీవులేవొ భవి నెందును నేనును లేనుగాన, న
కున్న సమస్త మీవొకఁడవో యను శాస్త్రమె నాదిగాన, నీ
చిన్నెలులేని నా బ్రదుకు చేదయి తోఁచునుగాన, నన్ను నీ
కిన్నెల కౌఁగిలింతకడగా నొనరింపఁగరమ్మ నా ప్రభూ!

నీ వొక బాటసారివయి నిల్తువు నా గృహసీమచెంత సం
ధ్యావిపులాంధకారముల నక్కట—ఆకలి దప్పి దీర్చి నీ
శ్రోవకు చల్దిగట్టి పరితోషమునన్ పయనింపఁజేతు మ
ద్భావపరీమళంబు దనుకన్ తొలివెల్గులలోన నా ప్రభూ!

స్థాయిభావములు

★

శ్రీ పోతుకూచి సుబ్రహ్మణ్యశాస్త్రి

శృంగారము మొదలుగాగల రసము లెనిమిది గలవు. ఈ రసములకు రతి, హాసము, శోకము, క్రోధము, ఉత్సాహము, భయము, జుగుప్స, విస్మయము అను ఎనిమిది స్థాయిభావము లగుచున్నవి కాని స్థాయిభావమును నిర్వచించ వలసియున్నది

ఎక్కువ ఆలోచన లేకుండా, బుద్ధిని వినియోగించకుండా, మన మనేక పనులను చేయుచున్నాము ఇట్టి కృత్యముల నందరును దాదాపు యాంత్రికముగా చేయుట గలదు పరిస్థితులు మారినను వీటిలో చెప్పదగినంత మార్పు కన్పించదు అనుకరణగాని, అనుభవముద్వారా తెలిసికొని చేయుటగాని వీటిలో కన్పించదు ఇట్టి కృత్యముల సాంకేతికనామము ఇన్‌స్టింక్టివ్ బిహేవియర్ "(Instinctive behaviour) అందురు ఈ విధముగ ప్రవృత్తి ప్రతివ్యక్తిలోగల స్థాయిభావముల నాశ్రయించుకొని వచ్చునది పరిసరములతో సమన్వయపరచుకొనుచు పోవు ప్రాణుల ప్రవృత్తిని స్థాయిభావ ప్రవృత్తి యందురు. ప్రాణరక్షణకు, వంశవృద్ధికి తోడ్పడు నీ స్థాయిభావములు ప్రతివ్యక్తియొక్క మానసములోని అంగములని యొక వాదము గలదు కాని భావోద్రేకముగాని, జ్ఞానముగాని లేని స్థాయిభావప్రవృత్తి కేవల మంధపరంపరలోనిదగును ఒక ఒక స్థాయిభావప్రవృత్తిలో వివిధభావయానములేల వ్యాపృతము లగుచున్నవో, ఈ వాదము చెప్పలేకున్నది ఈ స్థాయిభావప్రవృత్తి జ్ఞానహీనమై, గ్రుడ్డిదైనచో అనుభవము దీనిని మార్పజాలదు కాని అనుభవ మెక్కువైన కొలది ఈ ప్రవృత్తిలో మార్పులు కన్పించుచున్నవి

స్థాయిభావప్రవృత్తికి మనస్సునకుగల సంబంధము వివేచనీయము అనుభవమున, ప్రవృత్తియందు, మనస్సు కొన్ని సన్నివేశములు వ్యక్తపరచుచున్నది. ఈ సన్నివేశములు సామాన్యముగా కొంత తీరున కల్పించుటచే తద్ద్వారా అంతరంగికమగు మనస్సుయొక్క స్వరూపస్వభావములు మనకు గోచరము లగుచున్నవి. మనస్సు విశ్రమించియున్న వేళలో గూడ నీ స్వరూపస్వభావములు స్థావరముగా నిలచి అభివృద్ధి నందుచున్నవి కాగా మనస్సు వివిధభాగములతో సంవలితమై, ఆ అంగములతో సమన్వితము కలిగియున్నదనవచ్చును ప్రతి భాగము తన కృత్యమును తాను నిర్వర్తించుటయేగాక, ఇతర భాగములతో సన్నిహిత సంబంధము కలిగియున్నది తద్ద్వారా ఇతర భాగములలో దీనివలన మార్పులు రాగలవు. ఈ భాగములే స్థాయిభావములు స్థాయిభావములకంటె విలక్షణమైన మనస్సు లేదని చెప్పవచ్చును ప్రవృత్తి నిర్దేశించు అంతరంగికములగు స్థాయిభావములు మనస్సుయొక్క వివిధపరిణామములు మానవప్రవృత్తి కందుచే నివి హేతుభూతము లగుచున్నవి.

స్థాయిభావనిర్దిష్టమగు ప్రవృత్తి ప్రయోజన సహితమైనది ఒక వస్తువు నుద్దేశించగల భావన ఉద్దిష్టవస్తువును తెలిసికొనగల జ్ఞానము అనుసరించును లేనిచో ప్రయోజనము నెరవేరజాలదు, ప్రవృత్తి స్వాభావికమై, అయత్నసిద్ధమై, ఉద్దిష్ట విషయప్రాప్తివరకు నుండును విషయప్రాప్తికి అంతరాయములు వాటిల్లినచో ప్రవృత్తిలో వేగములు బలము లందేరును అప్పుడు దిష్టవిషయము నెరవేర్చుచున్నది. అనగా ప్రవృత్తిలో కేవల అవగాహనము మాత్రమే కదలుటగాక, శారీరకాధ్యాత్మికరూపములగు వివిధయంత్రములు వ్యాపృతములగుటకలదు శరీరసంవలితమైన మనస్సు ప్రవృత్తిలో ప్రవేశించుటచే స్థాయిభావ ప్రవృత్తిలో జ్ఞాన ముండదనుమాటను తృణీకరించవలెను

మనస్సుయొక్క స్వరూప విన్యాసమున స్థావరముగా నుండునవి స్థాయిభావములు జీవి ప్రాణముతో నున్నంతవరకు నీస్థాయిభావము లుండగలవు. ప్రతి స్థాయిభావములోను జ్ఞానాంశ, ప్రవృత్త్యంశ అను రెండంశములుగలవు వీటిద్వారా స్థాయిభావములోని శక్తి

స్వేచ్ఛను పొంది సక్రమమార్గమును పొందుచున్నది అనగా స్థాయిభావముల కన్నిటికి మూలభూతమగు జ్ఞానాకార శక్తినుండి బలము చేకూరుచున్నది ఈ మూలరాశినుండి కొన్ని స్థాయిభావము లెక్కువశక్తిని గ్రహించవచ్చును మరికొన్ని తక్కువ గ్రహించవచ్చును కాని ఈ శక్తి ప్రాణియొక్క చైతన్యము కంటె విలక్షణమైనది కాదు చైతన్యము సాపేక్షకమై విషయసంకలిత మగునపుడు స్థాయిభావములను రూపములద్వారా అవి వ్యక్తమగునని భావము ఉద్దిష్టవిషయము కనబడినపుడు అనుభవించు వ్యక్తికి ప్రమేయముతోనే అవ్యక్తత్వసంబంధము కలుగుచున్నది అనగా ప్రవృత్తి ఉభయాభినివిష్టమై ఉత్పన్నమగుచున్నది కేవలము విషయమునుండిగాని, కేవలము ప్రమాతనుండిగాని, ప్రవృత్తి రాజాలదు ఈ ప్రవృత్తిలో క్రియానందము లవినాభావసంబంధము కలిగియున్నది

వ్యక్తులందరి స్థాయిభావ ప్రవృత్తులు ఒకే ఒక రీతిగా నుండవు వంశక్రమానుగతమగు సన్నివేశములు, అనుభవములు మొదలగునవి స్థాయిభావ ప్రవృత్తులలో విపరీతమైన మార్పులను తీసికొని రాగలవు ఈ మార్పులను గమనించినచో వీనిలో స్థాయిభావములే కల్పించుటలేదని గూడ చెప్ప సాహసింపవచ్చును అభిరుచి, జాగ్రత్త, పరిశీలన, ప్రవృత్తిలో మార్పు, అభ్యాసజనితమగు జ్ఞానము మొదలగునవి ప్రవృత్తులలో కల్పించుటచే స్థాయిభావము జ్ఞాన సంకలితమని చెప్పవలయును

ప్రతివ్యక్తి ఉపయోగించగల మానసిక శక్తి స్థాయిభావ ప్రవృత్తిలో కల్పించును పరిశీలన, జాగ్రత్త మొదలగువానితో కూడియున్న దీశక్తి కాగా కొన్ని ఇంద్రియములు కొన్ని విశిష్టవిషయములయందే వ్యాపృతములు కాగలవు నిరీక్షణ, పరిశీలన, అన్వేషణ మొదలగునవి వ్యాపారములో కల్పించును వీటి అన్నిటియందును క్రియాశక్తి అను మూలతముగా గలదు ఈ క్రియాశక్తిద్వారా ఉద్దిష్టార్థ ప్రాప్తి జరుగగా స్థాయి భావము సంతృప్తినందుచున్నది దీనికి అంతరాయములు కల్గినచో ప్రవృత్తిలోగాని, సన్నివేశములలోగాని, మార్పులు తీసికొని రాబడుచున్నవి అనగా ప్రతిస్థాయిభావములోను జ్ఞానాంశ కలదని భావము జ్ఞానసంకలితమగుటచే స్థాయిభావప్రవృత్తి వివేకముతో మెలగుచు వైశిష్ట్యము నందగల్గుచున్నది ఈ జ్ఞానసంకలితత్వము ప్రథమప్రవృత్తిలో సహితము కల్పించుచున్నదని పరిశీలకులనుచున్నారు ప్రయోజనము జ్ఞానాధీనమగుటచే, ప్రవృత్తిప్రయోజనాన్వితమని చెప్పనచో మొదటి ప్రవృత్తిలో సహితము జ్ఞానము కలదని చెప్పవలసియున్నది

క్రిమికీటకములయందు, పశుపక్షులయందుగల స్థాయిభావము లుద్దీపన విభావముచే జ్ఞాన రహితముగా ప్రవృత్తములగుచున్నట్లు కన్పించుచున్నవి అట్టి ప్రవృత్తులు మానవదశయందు చాల కొద్దిగా నున్నవి కొరుకుట, దప్పట్లు చరచుట, నోటి వద్దకాహారమును తీసికొనిపోవుట, ప్రాకులాడుట, ధ్వనులను చేయుట, అరచుట, నవ్వుట, కోపగించుట మొదలగునవి మాత్రమే ఇట్టివి వీనిలో ఆలోచనగాని, జ్ఞానముగాని గోచరించుటలేదు. కాని మానవస్థితియందు మానసిక ప్రవృత్తులే అతి ముఖ్యములైనవి ఈ ప్రవృత్తులలో అభిరుచి, యత్నము, నిరీక్షణ, అన్వేషణ, కార్యసాధన మొదలుగాగల జ్ఞానాకారమే గోచరించును

స్థాయిభావమున బాహ్యవిషయ సందర్శనచే యత్కించిచ్చలనము కలిగిన తర్వాతనే ప్రవృత్తి ఉత్పన్నమగును ఈ కదలిక రాగానే స్తబ్ధముగా నున్న స్థాయిభావము పైకి ఉబుకును ప్రతి స్థాయిభావమున విశిష్టమగు సంచారిభావ మొకటి ఉండును ఈ సంచారిభావము సంచలితమైననే స్థాయిభావము ప్రవృత్తిమార్గమునకు దిగును కాగా ప్రవృత్తికి సద్యఃకారణము సంచారిభావమని తెలియవలెను స్థాయి సంచారి భావములు రెండును సదా జ్ఞానసంకలితములైయుండును భయము, ఉత్సాహము, జుగుప్స యనునవి స్థాయిభావములు కావచ్చును, లేదా సంచారి భావములు కావచ్చును స్థాయి సంచారిభావములు విలక్షణములు కావని, సంచారి భావరహితమైన స్థాయిభావము లేదని వీటివలన సిద్ధమగుచున్నది సంచారిభావము ద్వారా ప్రవృత్తియొక్క స్వరూప స్వభావములు మన కవగతము లగుచున్నవి కావుననే ధర్మాది శబ్దములు సందర్భానుసారముగా స్థాయి వ్యభిచార్యాది నామకము లగుచున్నవని అభినవగుప్తుడనినాడు. అంతరంగికము అను సుఖదుఃఖ

స్వభావము లీ స్థాయిభావములని శంకుకుడు సహితము వచించెను

ప్రతి స్థాయిభావ ప్రవృత్తియందు విషయజ్ఞానమున్నది. ప్రస్తుత సన్నివేశమున మార్పును తీసికొని వచ్చి ఉద్దిష్ట విషయమును పొందవలెనను యత్నము స్వాభావికముగా నిచట కలదు. విషయజ్ఞానము సంచారి భావమును మేల్కొలిపి ప్రయత్నమునకు దారితీయుచున్నది. ఇట్లు అంతరంగిక చైతన్య మీ ప్రవృత్తుల ద్వారా బహిర్గతమై వ్యక్తమగుచున్నది. అనగా స్థాయిభావములను సంవిద్రూపములుగా చెప్ప వచ్చును. కావుననే స్థాయి యను చిత్తవృత్తి మాత్ర మున పొడగట్టక పూర్ణవికసితవి సంచారిభావములని అభినవుడనినాడు. స్థాయిరహితముగా సంచారిభావ మస్థిరంతియు కాదు. క్రియ యను భావమనేక కారణముల ద్వారా గలదు. ఈ క్రియయొక్క స్వరూప స్వభావములు తన్మూలభూతమగు స్థాయిద్వారానే తెలియబడగలవు. స్థాయిభావము స్థావరముగా నుండు నదగుటచే సంచార్యాదులలో ననువృత్తముగా నుండును, సంచారిభావముల నిందుచే నస్థాయులని వారు

మనస్సున స్థావరముగా, విచ్ఛేదరహితములై యుండు అంశలు స్థాయిభావములు. ప్రమాతృ ప్రమేయ సంబంధము ననుసరించి స్థాయిభావము లభి వ్యక్తములగును. ఉద్దిష్ట ప్రమేయము చేరుకొనుటలో స్థాయిభావమే వ్యాపృతమగుటచే విరుకొనుట సహజమై వృత్తితో వచ్చునదగుచున్నది. విశిష్ట వస్తువులను సమీపించుట, పరిశీలించుట, పరీక్షించుట, తెలిసికొనుట అనునవి ప్రక్రియలో వచ్చు విశిష్ట ప్రవృత్తులు. కావున విశిష్టవస్తువు గమనింపబడగా సంచారి భావోద్రేకము కలుగును, అప్పుడు విషయప్రాప్తికై మన మొనర్చు ఉచితయత్నమే స్థాయిభావము. ఇచ్ఛాజ్ఞానానందములే స్థాయిభావములు. అంతరిత ములై యుండుటచే వీటి సముదాయమే స్థాయి యగుచున్నది. వీటిలోని ఎక్కువ తక్కువల నాధారముగా చేసికొని స్థాయిభావములో భేదములు వచ్చుచున్నవి. విషయప్రతిక్రియను సంచారి భావోద్రేకము అను వాటితో పాటు సంచారి భావములయొక్క బహిః స్వరూపములు సాత్త్విక భావములతో వ్యక్తమగునది స్థాయిభావము.

ఉదాహరణకు జుగుప్స యను స్థాయిభావమును తీసికొందము. దీనిలో జుగుప్స యను సంచారి భావము కూడా కలదు. దుర్గంధ, రుధిర, మాంస, మేదస్సుల సాంబంధము సా గ్రహించి, కృమి కీటాద్యుద్దీపనములతో విధి సంచలితమగును. అప్పుడు మోహము, అప స్మారము, ఆవేగము, వ్యాధి మొదలుగాగల వ్యాప్యసన్నివేశములతో సంచారిభావము వ్యక్తమగు చున్నది. నిష్ఠీవనము, ఆస్యవలనము, నేత్రసంకో చనము మొదలగు కృత్యముల ద్వారా ప్రవృత్తి కన్పించును. ఈ కృత్యము లన్నియు సంచారిభావము నాధారముగా చేసికొని వచ్చుటచే స్థాయిభావము సంచారిభావముచే వశీకృతమగుచున్నదని యనవలెను. అనగా నొక్కొక్క స్థాయిభావములో తత్తద్విశిష్ట సంచారిభావము గలదని భావము. స్థాయిసంచలనమున సంచారిభావమును భూయమానమగును. విద్యు దుత్క్రమని చెప్పదగు వలె స్థాయిమాత్ర మగ్నమగుట కన బడుచు, మాయమగుచు, స్థాయిభావమునకు వైచిత్ర్యము సంపాదించునవి సంచారిభావములు.

స్థాయిభావమొక చిత్తవృత్తి. కాని చిత్తవృత్తి ఎక్కువ కాలము మార్పులేకుండా ఉండజాలదు. వ్యక్తియొక్క మనస్సు ద్వారా చైతన్యమునుండి ఆవిర్భవించు స్థాయిభావము తిరోహితమగునప్పుడు కొన్ని వాసనల నుంచిపోవును. చిత్తవృత్తి బయలు దేగనప్పుడు సంచారిభావము లనేకము లుత్పన్నము లైనను, అవి స్థాయిని నశింపచేయజాలవు. ఉప్పు అన్ని పదార్థముల తన రుచిలోనికి పరిణమింప చేయునట్లు, సంచారిభావములను తనలోనికి పరిణ మింప చేయజాలునది స్థాయిభావమని దశరూపకకారు డనెను. సంచారిభావములు స్థాయికి విరుద్ధము లైనను, అవిరుద్ధములైనను, స్థాయిని తిరోగమింప చేయలేవు. చిరకాలము చిత్తమున నిలచి, అనుబంధ ములతో సంస్కారములను పెంపొందించుచు, రసత్వ మును పొందునవి స్థాయిభావములని సరస్వతీకంఠా భరణకారుడు కూడ చెప్పినాడు. ప్రజలకు రాజునకు గల సంబంధ మెట్టిదో, శిష్యులకు గురువునకుగల సంబంధ మెట్టిదో, అట్టి సంబంధమే సంచార్యాది భావములకు స్థాయిభావమునకు గలదని భరతుడని నాడు. ఈ స్థాయిభావమే రసముగా పరిణమించునది.

స్థాయిభావము సంచారిభావ మగుట, సంచారి భావము స్థాయిగా పరిణమించుట, కన్పించుటచే స్థాయిసంచారిభావములకు వైలక్షణ్యము సంపాదించుట దుర్ఘటమని కొందరు విమర్శకు లనినారు. సంచారిభావస్వరూపమును విమర్శించుచు ఈ విషయమును తెల్పితిమి. ఇచట విచారింపవలసిన విషయ మింకొకటి గలదు. రుద్రట, లొల్లట, సమసాహ, భోజాదులు సంచారిభావములనుగూడ రసములుగా పరిణమించగలవని సిద్ధాంతీకరించినారు. ఈ విమర్శకుల ననుసరించినచో సాత్త్వికభావములు, విభావానుభావములు గూడ స్థాయిభావములు కాగలవని చెప్పవలసి యుండును.

విభావములు రెండు రకములుగా నున్నవి. మొదటిది ఆలంబన విభావము. రసమును ఆవిర్భవింపచేయు వ్యక్తిగాని, విషయముగాని ఆలంబనవిభావ మగును. ఈ విభావము చిత్తవృత్తి కాదు. రెండవది ఉద్దీపనవిభావము. పరిసరములతో భావము నుద్దీపింపచేయు సన్నివేశ ముద్దీపన విభావము. ఇది కూడ చిత్తవృత్తి కాదు. చిత్తవృత్తి కానిది స్థాయిభావము కాజాలదు. అనగా విభావములు స్థాయిభావములు కాజాలవు.

సంచారిభావములను మన మనుభవించునపుడు బాహ్యముగా శరీరమున కన్పించు చలనములు సాత్త్విక భావములు. సంచారిభావ జనితములు. చిత్తవృత్తి రసముగా పరిణమించుటకు సంచారిభావ సహాయము నపేక్షించును. కాని సాత్త్వికభావములు సంచారిభావములవలన జన్మించుచున్నవగుటచే వీటిని స్థాయిభావములుగా స్వీకరింప వీలులేదు. సాత్త్విక భావ మన్యానుయాయి యగుటచే అనుభావాదులతో సంబంధమును వ్యతిరిక్తించి గ్రహించలేము. కావున ఋతుమాలాది విభావములు, బాష్పాదిబాహ్యానుభావ ములు స్థాయిభావములు కావని నిశ్చయింపవలెను. స్థాయి సంచారిభావములకతి సన్నిహిత సంబంధ ముండుటచే నొకదాని ప్రవృత్తిని మరియొకటి గ్రహించుటవలన భిన్నముగా కన్పించవచ్చును. బాహ్యాను భావముల ద్వారా సంచారి భావముల వ్యక్తమగుటచే, బాహ్యానుభావములు కేవలము సంచారిభావము లేనట్లే మనము భావించవలెను. ఈ బాహ్యానుభావ ములద్వారా అంతర్లీనముగానున్న సంచారిభావ స్వరూప మవగతమగును. కావున స్థాయిభావము, సంచారిభావము, బాహ్యానుభావము, సాత్త్విక భావము అనుమూటికి సన్నిహితమైన అన్యోన్య సంబంధము కలదని సిద్ధాంతము.

విభావానుభావ వ్యభిచారి సంయోగమున రసము నిష్పన్నమగునని భరతసూత్రమున స్థాయిభావము కన్పించదు. పైగా రతిహాసాది స్థాయి భావములను చెప్పు సందర్భమున స్థాయిభావములు ఎన్నిగలవో వాటి సంఖ్యనుగూడ భరతుడు చెప్పలేదు. స్థాయి భావము లసంఖ్యాకములగుటచేతను, ప్రతి ప్రవృత్తిని ఏదో ఒక స్థాయిభావముతో సమన్వయపరుపవలెను గనుకను, సంఖ్యానిర్ణయ మిచట గావింపబడలేదని అభినవునికన్న ప్రాచీనులైన సాహిత్యసమీక్షకులు వ్యాఖ్యానించిరి. సహృదయావర్జకత్వ ప్రాచుర్యము వలన, పార్షద ప్రసిద్ధిననుసరించి, ఎనిమిది స్థాయిభావ ములే చెప్పబడినవి గాని ఇవి అసంఖ్యాకములని లొల్లటాదుల అభిప్రాయము. మన తత్త్వ శాస్త్రవేత్తలు గతించిన నూరేండ్లలో అనేక స్థాయిభావ ములను లెక్కించియున్నారు. వీరి లెక్కలో వేటాడుట, తినుట, జీర్ణించుకొనుట గూడ స్థాయిభావము లైనవి. కాని ఇవి ఆహారాన్వేషణరూపమగు మృగయాభావములోనివే గాని వేరు గాదు. స్థాయిభావము చిత్తవృత్తి యగుటచే శారీరికవృత్తులను, ఇంద్రియవ్యాపారములను స్థాయిభావము లనరాదు.

శాస్త్రజ్ఞులు, సాహిత్యసమీక్షకులు అనేక స్థాయిభావములను గూర్చి పలికినారు. వీటిలో కొన్ని సాహిత్యమున కుపకరించునవో విచారింపవలసి యున్నది. ప్రధానాలంకారిక సంప్రదాయము ననుసరించి రతి, హాసము, శోకము, క్రోధము, ఉత్సాహము, భయము, జుగుప్స, విస్మయము అను ఎనిమిదిస్థాయిభావములే గలవు. ఈ ఎనిమిదింటి తోబాటు వాత్సల్యము, స్నేహము, ఆసక్తి, సంతోషము, అరతి, గర్వ, మృగయా, ఆశ, స్పృహ, వ్రీడనకము, మాయ, శ్రద్ధ, భక్తి అను స్థాయిభావ ములను కొందరు గ్రహించిరి. మరికొందరు శౌచము, ప్రవాసము, నిద్ర, నిర్మాణము మొదలగు వానిని గూడ చెప్పినారు. ఈ ఇరువదిరెండింటిని పరిశీలించి, వీటిలో కొన్ని స్థాయిభావములు కాగలవో నిశ్చయింపవలసియున్నది. స్థాయిభావముల సంఖ

క్లీబముగా విశిష్టమగు సంచారిభావము స్పష్టముగా సంచరింపని జ్ఞప్తియందుంచుకొని, తద్విలక్షణములైనవి స్థాయిభావములు కాజాలవని తేల్చవలెను.

స్పృహాజనకమగు భావ మాహారవిషయక ప్రవృత్తిలోనిది. ఈ రెండును, ఆత్మరక్షణ, వంశవృద్ధియను ప్రాథమిక ప్రవృత్తులలో అంతర్లీనములై యున్నవి పైగా భయక్రోధాదులద్వారా స్పృహ జనింపదు స్పృహా, మృగయా భావములద్వారా ఆత్మజీవితకాంక్ష అభివ్యక్తమగుచున్నది సంతానవిషయక ప్రవృత్తిలోను, పిల్లలను రక్షించు ప్రవృత్తిలోను ఇవి ముఖ్యాంగములు ఈ ప్రవృత్తులద్వారా గృహాది నిర్మాణము జరుగుచున్నది కాగా పైన చెప్పబడినభావము లన్నియు రతియను స్థాయిభావమున నంతర్లీనములైయున్నవని నిశ్చయించవచ్చును వాత్సల్య, స్నేహాది సుకుమార భావములు కూడ రతి స్థాయిభావరూపములే యగుచున్నవి

ఆక్రోశమున కన్పించు నిస్సహాయిత శోకములోనిఅంగము ఇది క్రోధ, భయములద్వారా నిష్పన్నమగును శోకముద్వారా జనించు ఆర్ద్రామభూతి వలన శోకతెగను పొందిన వ్యక్తులకు సన్నిహిత సంబంధము కలుగుచున్నది కాగా శోకజనితమగు చిత్తసంవాదమున స్నేహ మంత ర్వ్యాప్తమగును తద్ద్వారా సాంఘిక జీవనము పోషింపబడును అనగా శోకవర్గమునకు చెందినభావములలో శోక మొక్కటే స్థాయిభావముగా కన్పించగలదు

అరతి, సంతోషము అనునవి ప్రతి అనుభూతిలోను అనుషంగికముగా వచ్చు వేదనారూపమున నున్నవి యగుటచే వీటిని స్థాయిభావము లనరాదు అలసత, అనాదరణ, నిర్మాణాది భావము లుత్సాహ స్థాయిభావము నాశ్రయించుకొని యుండునవి శారీరక పరిస్థితులవలన, వాతావరణము వలన ఉత్పన్నములగు స్థితులగుటచే విశ్రాంతి, నిద్ర, ప్రవాసము అనునవి స్థాయిభావములు కావు శౌచము, ఆసహ్యము అనునవి మనస్సు ఉద్దేశించు స్థితులే గాని చిత్తవృత్తి రూపములు కావు ఇట్లే ఇచ్ఛాశక్తిలోని దోషము నాశ్రయించుకొని బయలుదేరునది నష్టభావము

అపార్థమునకు సాధనగా గాక, విరుద్ధ భావములో ననుభవింపబడు నిర్మాణవృత్తి స్థాయిభావ మీయగునని అలెగ్జాండర్ నిర్వచించినాడు కాని రసప్రపంచమున అనుభూయమానములగు భావముల కన్నిటికి ఈ లక్షణము వర్తింపగలుగు గనుక ఈ వాక్యమును స్థాయిశబ్ద నిర్వచనముగా గ్రహింప వీలులేదు జ్ఞానము, భావన అనునవి స్వేచ్ఛగా వికారించగా వచ్చు స్థితులు నిర్మాణము, మృగయ, శ్రద్ధ, భక్తి యనునవి అనగా ఇవి స్థాయిభావములు కావు

భక్తి వలన గాని, వాత్సల్యము వలన గాని, జనించు ప్రియతరాభావమగు ప్రీతిస్థాయి భావము కాజాలదు ప్రేయస్ అనునది భావము కావ్యమందలి గుణము మాత్రమే అని ఉద్భటు డనినాడు సంచారి భావజనితములై, అత్యంతము విలువగల స్థితులగు స్నేహ, వాత్సల్యములు చిత్తవృత్తులవలన ఉద్భవించునవే గాని స్థాయిభావములు కావు స్నేహస్థాయి ఆర్ద్రప్రీతి యని చెప్పు సమీక్షకులు రత్యుత్సాహములలో ఆర్ద్రప్రీతి అంతర్భూతమని మరచుచున్నారు స్నేహము, భక్తి, వాత్సల్యము అనునవి రతియొక్క విశేషరూపములని హేమచంద్రుడు గూడ వచించినాడు.

ప్రాణుల జీవితములో రతిస్థాయిభావ మతి ముఖ్యమైనది దర్శప్రవృత్తి, జ్ఞానవికాసము ఈ స్థాయిభావమునుండియే బయలుదేరుచున్నవని మెక్డూగల్ యొక్క సిద్ధాంతము పాలు కుడుచుట, ఆహారమును తెచ్చుట, ఇంటిని కట్టుట, శిశువును రక్షించుట, శత్రువుల నెదుర్కొనుట మొదలగు క్రియలన్నియు రతిద్వారా వచ్చునవి ప్రేయస్, వాత్సల్యములు గూడ రతినుండియే వచ్చుచున్నవి శిశువు యొక్క ఆక్రందనము మాతృత్వమును, పితృత్వమును అభివ్యక్తము చేయగల్గుచున్నది అనగా రతిస్థాయి భావ మనేక భావములకు ప్రధాన కారణముగా కన్పించుచున్నది

రతిని సాంప్రయోగికీ ప్రీతి, మైత్రి, సౌహార్దము, భావము అని నాల్గు విధములుగా కవికర్ణపూర గోస్వామి విభజించినాడు సాంప్రయోగికీ ప్రీతి యనునది సంభోగాత్మకమగు ప్రవృత్తి దీనిని పశుపక్ష్యాదులలో షెన్నర్ స్థాయిభావముగా గ్రహించినను, మానవస్థితియం దిది రతిలోని అంతర్భావముగనే కన్పించుచున్నది భక్తిశ్రద్ధలలో జ్ఞానము, భావన, ఉత్సాహము కలవు ఈ మూడును రసప్రతీతిలో విశిష్టముగా కన్పించుటచే వీటితో కూడిన భక్తిశ్రద్ధలను స్థాయిభావములుగా గ్రహింపవీలులేదు. స్మృతి,

మతి, ధృతి, ఉత్సాహములతో సంకలితములైన భక్తి శ్రద్ధలు శాంతరసముయొక్క అంగము లగుటచే వీటికి స్థాయిత్వము లేదని అభినవుడు సిద్ధాంతించినాడు ప్రీతి భక్త్యాదిభావములు, శృంగారహాస్యాది రసములు హర్షోత్సాహములలో సంతర్భూతము లగుచున్నవని దశరూపకకారుడు వచించినాడు. సమాన స్థితిగల లలోనున్న వారల మధ్య పరస్పరముగాగల రతిని స్నేహమని, అనుత్తముని ఉత్తమునియందు గల రతి ప్రపత్తిని భక్తియని, ఉత్తముని కనుత్తమునియందుగల రతిని వాత్సల్యమని హేమచంద్రుడు ప్రపంచించినాడు

కోపమువలన సంభవించు బాహ్యానుభావములలో క్రోధస్థాయి భావము కలదు ఈ క్రోధము స్థాయిభావము, సంచారిభావముకూడ నగుటచే దీని స్వరూపమును నిర్ణయించుట కష్టము స్థాయిభావముయొక్క స్వాభావికప్రవృత్తికి ఆటంకములు కలుగగా ఉద్దిష్టార్థ విషయప్రాప్తి దుర్లభమైనట్లు కన్పించినపుడు ఉత్పన్నమగు క్రోధమును స్థాయిభావముగా గ్రహించవలెను ఆటంకము, అంతరాయములను పారద్రోలుటకు చేయబడు యత్నము, అనువాని ద్వారా నభివ్యక్తమగు ప్రవృత్తిలో క్రోధము ప్రధానమైనది ఇచట విషయముకన్న ప్రవృత్తియే ముఖ్యమగుచున్నది ఆటంకమున భయము, యత్నమున ఉత్సాహము వచ్చుచున్నవి భయముద్వారా భయానకము, ఉత్సాహముద్వారా వీరము సిద్ధించగలవు వీరభయానకములు క్రోధము నాశ్రయించుకొని వచ్చుటచే వీటికి రౌద్రము మూలభూతమగుచున్నది అనగా ఉత్సాహ, భయ, క్రోధములకు సన్నిహితసంబంధము కలదని భావము పరుగెత్తుట, పారిపోవుట, మీదకు దుముకుట, స్తబ్ధముగా నుండుట, వణకుచు కూలిపోవుట, మొదలగునవి భయవర్గమునకు చెందినవి ప్రీతితో సంవలితమైనది క్రోధము ఉద్దిష్టార్థమును సాధించుటకు క్రోధము వ్యాపృతమగుచుండగా, విషయమునుండి వెనుకకు మరలుట జుగుప్సలో గలదు జాగరూకత, కంపము, తొట్రుపాటు మొదలగునవి ఉభయత్ర కలవు. ఇటి వన్నిటిని ప్రత్యేక ప్రత్యేకముగా స్థాయిభావములన వీలులేదు

క్రోధ, భయ, జుగుప్సలద్వారా శోకము రాగలదు ఈ శోకము బీభత్సమునకు సంబంధించినదగుటచే జుగుప్సావహమగును కాని భయముగొల్పు వస్తువు మిక్కిలి ఆకర్షణీయమైన విస్మయము రేకెత్తును విస్మయము సర్వసాధారణమై అన్ని ప్రవృత్తులలోను కన్పించును అన్ని ప్రవృత్తులకు కొంతవర కాధారభూతమైనది విస్మయము అసమగ్రప్రతీతినిగాని, జ్ఞానమునుగాని అధారము చేసికొని బయలుదేరు విస్మయముద్వారా విషయముగాని, సన్నివేశముగాని అతి స్పష్టమగును పరిశీలన, అన్వేషణ, జ్ఞానము మొదలగువానికి విస్మయము మాధారభూతము. దీనిని చేతోవిస్ఫార మందురు ఈ విస్మయమున చిత్తవికాస విస్తృతులు కన్పించగలవు అనగా అనేక స్థాయిభావములకు విస్మయమే పట్టుకొమ్మవంటిది విస్మయముద్వారా ప్రధానముగా జ్ఞేయవిషయకమగు జుగుప్స కలుగును కావున క్రిమికాది శబ్దములచే తెలియబడు విశయవిజ్ఞేయతలు స్వతంత్రముగా స్థాయిభావములు కాజాలవు విస్మయము కొన్ని ప్రవృత్తుల కాశ్రయమైనను, కొన్ని ప్రవృత్తులలో విస్మయమే ప్రధానముగా గోచరించును లోకోత్తరవిషయములను దర్శించునపుడు విస్మయ మెక్కువే కన్పించగలదు

కావున రతి, క్రోధము, భయము, ఉత్సాహము, విస్మయము అనునవి మానవజీవితములో నతి ముఖ్యమైన స్థాయిభావములు కరుణాంతర్గతమగు శోకముతోను, హాసముతోను కలసి ఈ మొత్తము ఏడు స్థాయిభావములు పురుషార్థ (*Values*) సాధకము లగుచున్నవి మానవజీవితమున కరుణాంతర్గతమగు శోకము స్థాయిభావముగాను, సంచారిభావముగాను కూడ అనుభూయమానమగుచున్నది బాధలోగాని, దుఃఖములోగాని ఉన్న వారియెడల మన మనుభవించు కరుణ లాలిత్యముతో గూడి చిత్తమును ద్రవింపజేయునది విపత్తులోగల విషయముపై ప్రేమయున్నచో చిత్తము ద్రవించును అనగా కరుణ రతి స్నేహవాత్సల్యాదులతో సంవలితమై యున్నది చిత్తద్రవీకరణ ద్వారా ఇతరుల బాధను భరవారూపముగ అనుభవించుటయే హాస్యమందలి ప్రధాన విషయము కాగా రతి హాసశోకములకు పరస్పరము సన్నిహిత సంబంధము కలదని, మిగిలినవాటికి ఇట్టి అన్యోన్యసంబంధమే కలదని సిద్ధమగుచున్నది.

ఈవిధముగా నతి ముఖ్యమైన స్థాయిభావములు జుగుప్సతో కలసి ఎనిమిది యగుచున్నవి ఇవి కేవ

లను చిత్తవృత్తులు మనస్సునకు అనుకూలవిషయముపై కలుగు ప్రసన్నతాయుతము రతి వైక్లబ్యమును చిత్తవృత్తివిశేషము శోకము చేసి విశాదము పోసము ప్రజ్వలన మనబడు చిత్తవృత్తియే క్రోధము ఔన్నత్యయుక్త చిత్తవృత్తి ఉత్సాహ మంగురు. భయమున చిత్తవైక్లబ్యము కలదు గనుక భయశోకము లను రెండు భిన్న స్థాయిభావములుగా పరిగణింప నవసరములేదు చిత్తవిస్ఫార రూపమగు విస్మయము జుగుప్సాగులకు హేతువు కాగా అదే ప్రధాన స్థాయిభావము లగుచున్నవి

ఈ స్థాయిభావముల కన్యోన్య సంబంధ మతి సన్నిహితము ఒకేసమయమున అనేకచిత్తవృత్తులు పైకి ఉబుకవచ్చును ఒకేవిషయము నుద్దేశించి అనేకులందరికి ఒకే ఒక భిన్నమైన చిత్తవృత్తి కలుగవచ్చును. ప్రతిస్థాయిభావము ప్రవృత్తి పరముగుటకు తత్తద్విశేషములు, ఉద్దీపనములు గలవు ఇతరుల చిత్తవృత్తుల వలన కలుగు బాహ్యానుభావములను చూచినపుడుగూడ ఈ స్థాయిభావములు పైకి రాగలవు భయజనితమగు శోకమును వినగానే అదే వర్గమునకు చెందిన ఇతర వ్యక్తులకు దుఃఖానుభూతికలుగుట సాజము అట్టిసమయములలో మనస్సు కంపించి, ఇతరులమనస్సులతో సనస్వరత్వమును పొందుచున్నది దీనినే చిత్తసంవాద రూపమని ఆర్ద్రిర యందురు ఈ సంవాదిరూపము ద్రవీకరణ మానసికము దీనివలన ఒకేవర్గమునకు చెందిన వ్యక్తులకందరకు నొకేవిధమైన మనస్సు, మనః ప్రవృత్తులు కలవని చెప్పవీలగుచున్నది ఈ తాదాత్మ్యత్వము లేనిచో స్థాయిభావములకు ప్రవృత్తి ఉండజాలదు అనగా స్థాయిభావములన్నియూ నొకరియొక మూలశక్తినుండి ఆవిర్భవించుచు, ఆ శక్తియొక్క రూపములుగా బహిర్గతములగు చిత్తవృత్తులనిభావము. కావున నొకరియొక ప్రవృత్తిలో ననేక స్థాయిభావములు కల్పించ వీలున్నది కాని వీటిలో నొక్క స్థాయిభావమే ప్రధానమగును మిగిలినవి దీనికి అంగములు కాగలవు ఒక స్థాయిభావమున కంగములగు మిగిలినస్థాయిభావములు సంచారిభావములవలె ప్రవర్తించగలవు అనగా సందర్భవశమున నొకేరయొక చిత్తవృత్తి స్థాయిభావముగాను, సంచారిభావముగాను కూడా కవ్వచును సజాతీయ విజాతీయ భావాంతరములచే తిరస్కృతముగాక ఉపనిబద్ధమానములగు రత్యాదులే స్థాయిభావములని అవలోककారుడు నిర్వచించియున్నాడు

క్రోధ, శోక, భయ, జుగుప్సలు తమంతట తామే పరుని ఉత్పన్నములు చేయజాలవనుటచే నీశక్తి దీనికి సంక్రమించునదేగాని, వీటినుండి ఉత్పన్నమగునది కాదని స్పష్టము రతి, ఉత్సాహ, విస్మయములతో సర్వదా మెలగునది హాసము ఇది ప్రతిప్రవృత్తిలోను కల్పించు భావములు చిత్తద్రవీకరణశక్తితో నీనాల్గుభావములు అర్థరహితములు, ప్రయోజనరహితములు కాగలవు స్థాయిభావజనితములగు అనుభావము లవగతములైనపుడే చిత్తసంవాదము కలుగును సాంఘికజీవనమున కీచిత్తసంవాద రూపమగు అవగతి లేక వ్యంజన ప్రముఖాధారము తద్ద్వారా వ్యక్తులందరు అన్యోన్యసంబంధమును కలిగి మెలగుదురు. ప్రమాతృప్రమేయములకు సమగ్రమగు అనన్యత్వము సిద్ధించుటయే ఈ చిత్తసంవాదము ఈ అనన్యత్వము రసప్రతీతిలో నతిప్రధానమైనది కాగా చిత్తసంవాదమున కే యే భావము లుపకరించుచున్నవో వాటినే సాహిత్యమున మనము ప్రధానముగా స్వీకరించవలెను అప్రధానము వస్తువు ఎవనిచిత్తమునకును విశ్రాంతి నీయజాలదు అప్రధానము భావము ప్రధానభావమున పర్యవసితమగుచు, అన్యముఖప్రేక్షియగుచున్నది ప్రధానమై, ఇతర భావముల కంగము గాక, స్వయంసిద్ధమై, సమగ్రమై, సంపూర్ణమైనది స్థాయిభావము పరిసరములలో కలుగు మర్పులకు లోబడక, చిత్తవృత్త్యాత్మకములైనవి స్థాయిభావములు ఈచిత్తవృత్తులు ప్రవృత్తికి దోహదము లొసగుచున్నను ముఖ్యముగా నివి జ్ఞానాకారములే యని చెప్పవలెను

కాలక్రమమున స్థాయిభావములలో విశిష్టములగు మార్పులు వచ్చుచున్నవి పశుపక్ష్యాదులలో కన్పించు స్థాయిభావములు క్లిష్టములు కావు మానవులలో నివి యనేకభావములతో క్లిష్టములై కన్పించుటచే వీనిని వివిధ భావములలోనికి విశ్లేషించవచ్చును ఈ భావము లన్నియు ఉద్దిష్టార్థప్రాప్తికి గాని, విషయమునుండి పరాఙ్ముఖ మగుటకు గాని వ్యాపృతము లగుచున్నవి అనగా ఇచ్ఛాశ్రయించుకొని ప్రవృత్తికులగు నీ భావములు, ఉద్దిష్టార్థప్రాప్తితో ప్రయోజనవంతము లగును ప్రవృత్తికి హేతుభూతములగు కోరికలద్వారా ప్రవృత్తి సుఖదుఃఖముల నొసగజాలుచున్నది కాని ప్రతి ప్రవృత్తిలోను సుఖదుఃఖములు సంవలితములైయుండు నని మరువరాదు స్థాయిభావముల నాధారముగా చేసికొనియున్న రసప్రతీతి మానసికానుభూతిని, ఆత్మానుభూతిని ఇచ్చునది చిత్తవృత్త్యాత్మకమైనదగుటచే స్థాయిభావ ప్రవృత్తి ప్రయోజన సహితము ఈ ప్రయోజన మితర భావములద్వారా, ప్రవృత్తుల ద్వారా, అవగత మగుచున్నది ఈ అవగతి చైతన్య ప్రతీతి యైగా అవగతి అర్థరహితము కాదు అర్థము జ్ఞానాకారము అనగా చైతన్యము, జ్ఞానము అనునవి పర్యాయపదములు అనుభూతిలో విషయములన్నియు జ్ఞానమున లీనమగుచున్నవి ఈ యనుభూతి చేతనుండు వ్యక్తికే కలుగునది

తెప్ప తిరునాళ్లు

★

శ్రీ కంమకూరి రామభద్రరావు

రండమ్మరండి! రవలసొమ్ములతోడ,
తరలి రారండి! తెప్పతిరునాళ్లు,
శ్రీనృసింహస్వామి శ్రీదేవితో గూడి
కార్తీక జ్యోత్స్నలో కడలి కరడుంపైన
ఉయ్యాలలూగగా ఊరేగివచ్చేను   రం॥

వెన్నెలంతా నింగి వలిగొడుగు విప్పింది
హరితాంకురాలతో అవని పులకించింది
నేయిది వ్వేలతోడ వేంచేయుసామికై
హాయిగా సాగు సన్నాయిమేళము రండి.   రం॥

వెండితళుకుల చిర ప్రేలాడుకుచ్చుళ్లు-
గొప్పింటి ఒయ్యారి గోదావరీగంగ
ఆదరికి ఈదరికి ఒరుగుతూ తానచ్చి
నిజనాథు పజ్జనే నిలిచి మ్రొక్కింది   రం।

సాగురుడు చేపట్టి చదలంటగా లేచి
పగవల్లు ప్రొక్కుతూ పాల్కడలి తానమై
గోదావరీ దేవి కొంగు కొంగూ కలిపి
స్వామికెదురుగవచ్చి స్వాగతంబిచ్చేను   రం॥

పల్లెపడుచులు బిగువు పగలబడి నవ్వగా
తెల్లపూదెప్పపై తేలిపోవును సామి
జేజేలు నల్దిశలు చేరి మార్మ్రోగేను
క్షీరసాగరశయను సేవింప రారండి   గం।

సాగరుడు శయనమై సంతసించెడు వేళ
మేళాలు తాళాలు మినుబాణసంచాలు
కోలాహలమ్ముగా కొలువుదీర్చెను సామి
అభయహస్తము నెత్తి ఆశీర్వదించేను   రం॥

యజ్ఞఫలము

భాసమహాకవి సంస్కృతనాటకమునకు ఆంధ్రీకరణము

శ్రీ బులుసు వేంకటేశ్వరులు

(గత సంచిక తరువాయి)

విష్కంభము

(సరయూ తీరమున క్రీడించు నిరువురు గంధర్వులు ప్రవేశింతురు)

చిత్రకేతువు: చిత్రపథా! నీ వీ జలముల స్నానము చేయు నుత్సాహమున నీ కర్తవ్యమునే మఱచితివి. మన మిట కేల వచ్చితిమో తెలియునా?

చిత్రపథుడు: తెలియకేమి యింతియు దెలియును. రావణుడు రామునకేమైన కష్టము చేయుటకు నిగూఢరూప చ్ఛాయతో నయోధ్యాప్రాసాద సమీపమున దిరుగుచున్నాడు. మహేంద్రుని యాజ్ఞను రాముని సంరక్షింప మనము స్వర్గమున నుండి యిటకు వచ్చినారము. కాని

హిమగిరి నీరసౌఖ్య మొక
యింతయు సాటికి రాదు, నుత్త
మోత్తమమగు గంగ నీరు మఱి
తక్కిన దివ్యజలంబు లింతయున్
సమములు కావు చూడగ న
నంతము నీ సరయూ జలంబుతో,
సకుహిత మిందు స్నానము, మరు
శైత్యము, విహగజాల దీవినిన్.

చిత్రకే: హిమాద్రిక ప్రదేశమునుండియే మన మిపుడు వచ్చినను నిది నిదాఘకాల మగుటచే స్నానము సుఖావహమే కాని, స్వామి నియోగము మఱచిపో గూడదు గదా!

చిత్రప: ఔను కాని,

నిఖిల ఋతువుల బహురమణీయ మగుచు
సకల దేవర్షి మనుజ ప్రశంసితంబు
నయిన సరయూజలంబు పాపౌఘ మడచు
గ్రీష్మ శిశిరర్తువుల సమశైత్య మొసగు

ఏమైనను నేను స్వామి నియోగము మఱవలేదు అపరాహ్ణమునకు బూర్వమే రావణు డెట్లయోధ్యకు రాగలడు? పుష్పకమున వచ్చినను నంత త్వరగా రాలేడు. ఇంతకు నింద్రాదులే తమ భార్యలను రక్షించుకొనుటకైనను వాని ప్రభుత్వ మంగీకరించిరి కదా! ఇక నెవరు రాముని రావణుని బారి నుండి రక్షింపగలరు? అట్లని ప్రభు నియోగ ముపేక్షింతుమని కాదు కానిమ్ము గూఢ దేహులమై యీ ప్రాసాదోపవనమున నిరీక్షింతము.

చిత్రకే: అట్లనకుము. రావణుడు దశరథుని కంటె బలవత్తరుడేమైనచో నేల యాతడు గూఢముగా వచ్చును? తన కనిష్టము సంభవింపవచ్చునను భయము చేతనే యాతడు దశరథునకు దెలియకుండ వచ్చుట.

చిత్రప: కాదు కాదు రావణునకు ద్వితీయ బలవంతుడు

చోరులు కిసలును వ్యసనులు
భీరుత్వము గాంచ, రెపుడు భీతి ప్రగుల
వ్యాపరలు, ప్రత్యక్షముగా
క్రూరములగు పనులు చేయగోరరు మనుజుల్

చిత్రకే: ఏమైనను గలదు కదా! యీ యనిష్ట ప్రతీకారోపాయము

చిత్రప: సరే రమ్ము పోదము (నిష్క్రమింతురు)

ఇది విష్కంభము

తృతీయాంకము

రావ: (ఆకాశమార్గమున రావణుడు ప్రవేశించును)

పుట్టినాడ బులస్త్యర్షి పౌత్రకుడను
నందు నందితి శివు గొల్చి యమితబలము
సురలసేవల గొంటి, నసురులు భృత్యు
లపజయ మెఱుంగనే రావణాసురుండ.
అద్వితీయుడ భుజబలానంతశౌర్య
ములను జేగీయమానుడ నక్షయకీర్తి

తెప్పతిరునాళ్లు

★

శ్రీ కందుకూరి రామభద్రరావు

రండమ్మరండి! రమణీసామ్ములతోడ,
కొలిచి రారండి! తెప్పతిరునాళ్లు,
శ్రీనృసింహస్వామి శ్రీదేవితోగూడి
కార్తీక జ్యోత్స్నలో కదలి కరడులపైన
ఉయ్యాలలూగగా ఊరేగివచ్చేను రం॥

వెన్నెలంతా నింగి వలిగొడుగు విప్పింది.
హరితాంకురాలతో అవని పులకించింది
నేయిదివ్వెలతోడ నేం చేయుసామికై
హాయిగా సాగు సన్నాయిమేళము రండి రం॥

వెండితళుకుల చిర వ్రేలాడుకుచ్చిళ్ల-
గొప్పింటి ఒయ్యారి గోదావరీగంగ
ఆదరికి ఈదరికి ఒరుగుతూ తానచ్చి
నిజనాథునజ్ఞనే నిలిచి మ్రొక్కింది రం॥

సాగురుడు చేపట్టి చదలంటగా లేచి
పావల్లు త్రొక్కుతూ పాల్కడలి తానమై
గోదావరీదేవి కొంగు కొంగూ కలిసి
స్వామికెదురుగవచ్చి స్వాగతంబిచ్చేను రం॥

పల్లెపడుచుల బిగువు పగలబడి నవ్వగా.
తెల్లపూ దెప్పపై తేలిపోవును సామి
జేజేల నల్దిశలు చేరి మార్మ్రోగేను
క్షీరసాగరశయను సేవింప రారండి రం।

సాగరుడు శయనమై సంతరించెడు వేళ
మేళాలు తాళాలు మినుబాణసంచాలు
కోలాహలమ్ముగా కొలువుదీర్చెనుసామి
అభయహస్తము నెత్తి ఆశీర్వదించేను రం॥

యజ్ఞఫలము

భాసమహాకవి సంస్కృతనాటకమునకు ఆంధ్రీకరణము

శ్రీ ఖులుసు వేంకటేశ్వరులు

(గత సంచిక తరువాయి)

విష్కంభము.

(సరయూ తీరమున క్రీడించు నిరువురు గంధర్వులు ప్రవేశింతురు)

చిత్రకేతువు: చిత్రపదా! నీ వీ జలముల స్నానము చేయు నుత్సాహమున నీ కర్తవ్యమునే మఱచితివి మన మిట కేల వచ్చితిమో తెలియునా?

చిత్రపదుడు: తెలియకేమి యంతయు జెలియును రావణుడు రామునకేదైన నష్టము చేయుటకు నిగూఢరూప చ్ఛాయతో నయోధ్యా ప్రాసాద సమీపమున దిరుగుచున్నాడు మహేంద్రుని యాజ్ఞను రాముని సంరక్షింప మనమీకార్యమున నునుచుటకు వచ్చినారము. కాని

హిమగిరి నీరసౌఖ్య మొక
యింతయు సాటికి రాదు, ఉత్త
మోత్తమమగు గంగ నీరు మఱి
తక్కిన దివ్యజలంబు లింతయున్
సమములు కావు చూడగ న
నంతము గా సరయూ జలంబుతో,
సమహిత మిందు స్నాన, మఘ
శోధ్యము, పాపగజాల దీనినిన్.

చిత్రకే: హిమాధిక ప్రదేశమునుండియే మన మిప్పుడు వచ్చినను నిది నిదాఘకాల మగుటచే స్నానము సుఖావహమే కాని, స్వామి నియోగము మఱచిపో గూడదు గదా!

చిత్రప: ఔను కాని,

నిఖిల ఋతువుల బహురమణీయ మగుచు
సకల దేవర్షి మనుజ ప్రశంసితంబు
నయిన సరయూజలంబు పాపౌఘ మడచు
గ్రీష్మ శిశిరర్తువుల సమక్షేమ మొసగు

ఏమైనను నేను స్వామి నియోగము మఱవలేదు. అపరాహ్ణమునకు బూర్వమే రావణు డెట్లయోధ్యకు రాగలడు? పుష్పకమున వచ్చినను నంత త్వరగా రాలేడు ఇంతకు నింద్రాదులే తమ భార్యలను రక్షించుకొనుటకైనను వాని ప్రభుత్వ మంగీకరించిరి కదా! ఇక నెవరు రాముని రావణుని బారి నుండి రక్షింపగలరు? అట్టి ప్రభు నియోగ ముపేక్షింతుమని కాదు కానిమ్ము గూడ దేహులమై యీ ప్రాసాదోపవనమున నిరీక్షింతము.

చిత్రకే: అట్లనకుము రావణుడు దశరథుని కంటె బలవత్తరుడేయైనచో నేల యాతడు గూఢముగా వచ్చును? తన కనిష్టము సంభవింపవచ్చునను భయము చేతనే యాతడు దశరథునకు దెలియకుండ వచ్చుట

చిత్రప: కాదు. కాదు రావణుఁ డద్వితీయ బలవంతుఁడు

చోరులు కినులును వ్యసనులు
భీరుత్వము గాంచ, రిపుడు భీతిప్రదుల
వ్వారలు, ప్రత్యక్షముగా
క్రూరములగు పనులు చేయఁగోరరు మదులన్.

చిత్రకే: ఏమైనను గలదు కదా! యీయనిష్ట ప్రతీకారోపాయము

చిత్రప: సరే రమ్ము పోదము (నిష్క్రమింతురు)

ఇది విష్కంభము

తృతీయాంకము

రావ: (ఆకాశమార్గమున రావణుడు ప్రవేశించును)

పుట్టినాఁడ బులస్త్యర్షి పూతకులము
నందు నందితి శివుఁ గొల్చి యమితబలము
సురలవేతల గొంటి, నసురులు భృత్యు
లపజయ మెఱుంగ నే రావణాఖ్యుడండ
అద్వితీయుఁడ సులభలానంతకార్య
ములను జేగొనువాడ నలఘుకీర్తి

సకలభువనంబులందు ననన్యసమాన
వీర్యమహితుండు మఱొకండు వెలయగలడె?
దశరథావనిపాలు తనయుడంట ప్రసిద్ధ
రామాభిధానవిభ్రాజితుడట
శస్త్రాస్త్రవిదుడంట సమరంబునందు
సురాసురగణములకైన లీల
గెలువ శక్తుండట తలపబాలుండైన
ఉత్తమయోధుడై యొప్పునంట
అని జనంబులు చెప్ప విని యాతడెట్టిడో
చూడంగ వచ్చితి జోద్యముగను

అట్టిమర్త్యుడు బలవంతుడైనవాడు
నరులలోపలగలడె యున్నట్టియేని
నతని జీవింపనిత్తునే యవనిపయిని,
అందుకొరకైనదే మదీయాగమంబు

మంత్ర ప్రభావమున నిగూఢరూపములో నాకాశజల పర్వతతుల్య గతిని జరించు నారథము నెవ్వరును గనజాలరు దీని నిట నుంచి ప్రాసాదమున కేగి చూచెదను

(నిష్క్రమించును)

(అంత విశ్వామిత్రుడు ప్రవేశించును)

విశ్వా

మును క్షాత్రోచితతేజమంద బరమా
మోఘాస్త్రసంఘాతముల్
నను నిర్జింపగజాలవయ్యె విభుడున్
బ్రహ్మర్షిత్వముగాంచనదే
వనికాయాస్త్రము లెల్ల నమ్మెయను నా
పై నట్టివిన్నొప్పల్నిరీ
హుని తేజస్విని శక్తియుక్తు గనవా
నొక్క జగంబందునన్
భువనంబెల్ల విహారముల్ సలుపనే
పాల్పొందనే యొక్క జే
పలిదన్ మాద్భవశక్తియుక్తు అని చూ
పం గల్గువా డేడి మా
నవసంఘంబున జృంభకాస్త్రతతియె
న్నన్ వశ్యమెవ్వాని క
య్యదియే యయ్ మతే తీయ శక్తి తలపో
యన్ గల్గనే యేరికిన్?
అతిశయవీరుడున్ దశర
థాత్మజుడున్ రఘురామనాము డు
న్నతబలశాలి యయ్యెనుఘ
నంబనదాంతి గలాడటన్న సం
గతి విని వచ్చినాడ గన
గా నతనిన్ గని సత్యమేని స
న్నుతముగ శిష్యుగా గొని య
నుగ్రహియించెద శస్త్రవిద్యలన్
ధరణీపతి వృద్ధుండు న
తరసుతి యాచించి రామచంద్రుని గొని సం
బరమున నాశ్రమపదమున
కరిగి మదీప్సితఫలంబు నందెద నిదపన్

(ముందు చూచి) ఏమి! రావణు డాకాశము నుండి భూమికి దిగుచున్నాడు! నా తిరస్కరిణీ విద్య వలన నిగూఢుడు స్వరూపుడు నగు రావణుని గనగంటిని కాని, యాతడు పైవారికి గనరాడు కానిమ్ము ఆతని తిరస్కరిణీవిద్యను నిగూఢ దేహమును గనగల్గుచున్నాను అతడిట నేమి యకార్య మొనరించునో? నారాకవలన నిక నాతని యాటలు సాగవు

రావణుడు (ప్రవేశించి) ఏమి! విశ్వామిత్రుడిటకు వచ్చినాడే! ఈతడు బ్రహ్మర్షి యైనాడో? రాత్రి నా జోరిక సీతను సాగనీయడు— నేనును దుర్ధర్షుడ నగు రావణుడ నగుటచే సీతను నా కీయనిష్టము చేయలేదు నా నిగూఢరూప మెరుడు చూడ శక్తుడు కావున నే నాతని కంటబడకుండ నిగూఢుడుగనే చరించెదను

విశ్వామిత్ర రావణులు

(ఎవరికి వారే) నేను జూచుచున్నాను కాని యాతడు నన్ను జూచుట లేదు (ముందు చూచి) వసిష్ఠునితో గూడ నెవరో యిటకే విచ్చేయుచున్నారు

(అంత వసిష్ఠుడు నలువురు కుమారులు ప్రవేశింతురు)

వసి కుమారులారా! దీర్ఘాయుష్మంతులు

కలిపితి నెల్ల విద్యలను గంటిరి
మీరు యథాక్రమంబుగా
మఱపొక యింతలేక శ్రుత
మాత్రముచే గ్రహియించి యాత్మలన్
స్థిరపడునట్లు చేసికొని, చెందను
ధన్యత మదురత్వమున్;

పరమ సుఖప్రదంబు లగు శాస్త్రముల
     శిక్షణము జ్ఞాన సంపదల్
దీపం బెట్టులు వేలుగు
దీపంబుల వెలుగజేయు తేజము పగిమా,
నా పగిదిని నస్మద్వి
ద్యా పరిణతి నా పమానులైతిరి మీరున్
మాదృశ పావనర్షి జన
     మాన్యము శ్రేష్ఠము మీదు వంశమ
త్యాదృతి శాస్త్ర ధర్మముల
     నంది జగజ్జన సౌఖ్యదాయిలై
త్యాదృశ సద్గుణ ప్రచుర
     తన్ వెలుగొందు ననాది నుండి యే
తా దృశ కీర్తి మీకు నగు
     తన్, భువి వర్థిల రాజ్యలక్ష్మియున్

కుమారులు భగవానులకు తమకడ చేరినది మొదలు మాకన్నియు శుభ పరంపరలే యగుచున్నవి ఇందు సంశయము లేదు ఇపుడు నగర బహిర్భాగమున కేగి మేము నేర్పిన రీతి ధనుర్వేద విద్యాభ్యాసము చేయ కుతూహల పడుచున్నాము తామనుజ్ఞ యొసగుచో యథేచ్ఛము సాధన చేయుదుము

వసి నేను సాధ్యమె కాన, అనధ్యాయము మీ యిష్టము వచ్చిన చోటి కేగుడు నేనవధ్యాయ కరణీయముల నిర్వర్తింతును (నిష్క్రమించును)

రాము వత్సలారా! మనము పురమునకు దక్షిణముగా పోయి ధనుర్విద్యాస్థలాభ్యాసము నేర్చిన రీతి జూపుకొందుము

భర పార్శ్వచరులను బిలువనంపనా?

రాము వలదు .

నలువుర మున్నవారము, వనంబున
     నేగగ భీతి కెందవి
న్నలమున గాము, దూరగమనంబున
     జేయము, చేతులందు నె
క్కులు శరముల్ చెలంగుగద! గుప్తముగా
     భుజవీర్య విక్రమం
బులు పరికించు కొంట తగు, పొమ్మను
     పార్శ్వచరాళి నిప్పుడే

శత్రు (తెరవంక జూచి) మనము చెప్పక పోయినను మనగమన మెఱింగి పార్శ్వానుచరులు మన వెంట వెంట వచ్చుచున్నారు

లక్ష్మ (తెరకెదురై) ఓ పార్శ్వానుచరులారా! మేము ధనుర్లాఘవ మభ్యసించుటకై వెళ్లుచున్నాము మీరు శ్రమపడి రావక్కఱ లేదు మీరు వచ్చిన దారినే వెనకకు పొండు

(అందఱు నడతురు)

రాము (వెను దిరిగి చూచి) వీరు వెనుక కేగుట లేదు

లక్ష్మ మీరు వెనుకకు పోనిచో నేను బాణములు వేసి మిమ్ము వెనుకకు బంపుదును (విల్లు ఎక్కుపెట్టును)

రాము వత్సా! శాంతింపుము వీరు స్నిగ్ధ హృదయులగు నాత్మీయులే దండనార్హులు కారు. (తెర కెదురై) అనుచరులార! మీరు వచ్చినచో నాపై నొట్టే మరలి పొండు

భర : అందఱు వెనుదిరిగి పోయినారు.

(అందఱు మరల నడతురు.)

రాము ఇంకను నడచి యేమి లాభము? ఇక్కడనే మనశాయమున్నత నభ్యసింతము. (అందఱు కూర్చుందురు)

శత్రు (లేచి)

అదిగో పిప్పలవృక్షమందు
     గల పత్త్రాళిక సమస్తంబు వా
పాదిలో నున్న విహంగ మొక్కటి
     యిదే పాల్పారగా నేగి ధి
ప్రదళిన్ బొందగ జేసి తత్క్షణమె
     చేరన్ వచ్చు స్వస్థాన ము
య్యది మీ రందఱు కన్గొనుండు
     పరమాహ్లాదంబు లేకత్తగన్

(బాణము విడచును)

రామ భరతలక్ష్మణులు బళాన్ వత్సా బళాన్

భర దీర్ఘాయుష్మంతుడు శత్రుఘ్నుడు వను శత్రుఘ్నుడు చేసినట్లే నే నింకొక వృక్షము నాకుల నట్లే చేసెదను (బాణము విడచును)

రాము బళాన్ వత్సా! బళాన్ నీ గుణ శ్వేద కౌశలము చూచినారము

లక్ష్మ (విల్లెక్కిడి)

"ఆమూలంబుగ వృక్షమున్ శకల
 చేయంగాంచి యాశ్రమాని సం
కొన్న ముక్కల్ పోవరించిరై చి దిశలందున్
 జిమ్ము వాయవ్యమ్ము మీ
రా మార్గంబున జూచుచుండు డిదె
 వాయవ్యాస్త్రమ్ము ప్రస్ఫుటమ్మై
క్షేమప్రౌఢి నొనర్చి యాపని
 సమీపించున్ విజయస్థానమున్ "

మఱియు, నింకొక బాణంబున—

"చలియించుచున్న మోదుగ
నిలువు దు ప్రస్థంబు గాగ, శాఖ నున్నతమా
కిలచే నావృతంబును
జలియింప నొనర్తు దృణము పవనుని కాగన్ "

(బాణములు విడచును) ఆహా! చూచితిరా!

"వనమున ఒరియించెను ప
గలములు పక్షులను ఫీతి గని గూడుల్లన్
భువలాభువ శరచిర్నన
మున బాణము జాను వేగముగ నరిగదిగో "

భరతశత్రుఘ్నులు ఆహా! మహాభాగుని బాణక్షేప కౌశల మద్వితీయము

రాము శెబాస్ వత్సా శెబాస్

"పార్థకమయ్యె నీ ధనువు
 సర్వ సురాసుర మానవ లోక
తర్ధము ఫీతిగూర్చెని
 నహా! ఉయ మియ్యది యల్పమానవు డే
వ్యర్థమౌ నైన వ న్నహారములను
 కీపెనివా పి వెట ర
ఊర్థము, మృత్యువే ఇ
 భయంబడి లే దిశ నాకు సెన్నడున్ "

లక్ష్మణ భరతశత్రుఘ్నులు (బద్ధాంజలులై) గుణాతిరత్వమునను నీవు శ్రేష్ఠుడవే

"గుణములచేత విద్య నహ
శీలత మాన్యత శ్రేష్ఠులైన స
త్తనయులలోన పెద్దవయి
ధన్యత గాంచితి వీవు చూడగా"

రాము:

"గుణము కుతింత రెల్లరును
గొల్వరు వృద్ధయినంత మాత్రచే
మిణుగురు బుర్వ వృద్ధయిన
పెత్తురు కాంతిని బాలభానునిన్ "

భరతలక్ష్మణ శత్రుఘ్నులు:

"నయమున నీతిని గుణమున
వయసున దలపోయ నీవ వరణీయుండవై
ప్రియ మొనరింతువు మాలో

రాము

ప్రియబంధువు లెపుడు గుణమె వెదకుదురుగదా!"

భరత లక్ష్మణ శత్రుఘ్నులు ఆర్యా! మాధనుర్వేద కౌశలమును జూచి నమస్కరించితిమి నీ నిపుణతను మేము కనగోరుదుము.

రాము

"జన్మసంస్కార విద్యల సములమైన
మనకు నెట్టుల గుణభేద మెనయు జూడ!

భర

జన్మచేత దలంప సముపి యైన
ముత్తెముల నక్షత్రుల్లలు పోలునొక్కొ!"

రాము సరే మీరు వినియోగింప నేను జూపనను నెట్లు? (తనలో) వత్సలప్రయోగ నైపుణ్యము జూచియున్నాను నేను వారికంటె నెక్కువ నైపుణ్యము చూపిన వారు చిన్నబుచ్చుకొనవచ్చును (ప్రకాశముగా) వత్సా! శత్రుఘ్నా! నీవు చూపిన ధనుర్వేదకౌశలము నేను జూప యత్నింతును (విల్లెక్కుడును)

విశ్వామిత్ర రావణులు (దూరమున ప్రవేశించి ఎవరికివారే తమలో) ఇతడే రాముడు

"పరమవిశాలమున్ దృఢము
 వక్షము, నున్నత మంసభాగముల్,
సురుచిర మా ముఖాంబుజము
 శోభిత మా నయనద్వయంబు, భీ
కర మరికోటి కన్న విలు
 కాని తనంబది, దేవదేవుడౌ
హరి యవతార మితడని
 యంటకు సంశయము న్నె చూడగన్ "

నే నీ నిగూఢదేహముతోడనే నా బాణములతో రామబాణములు లక్ష్యమును చేరుటకు బూర్వమే నడుమ ఖండించెదను. అతడు కోపిష్ఠుడై యేమిచేయునో చూతము. అతని పరాక్రమ మంతయు నపుడు పొడకట్టును.

"అతని యస్త్రము వారింప నగును గోపి
యపుడు తెలియును నతని వీర్యప్రశక్తి
క్రీడయందున్న శయనించి నీడనున్న
సింహశౌర్యంబు తెలియునే శీఘ్రగతిని ?
(నిష్క్రమింతురు)

రాము వత్సలారా ! చూడుడు ఆ వృక్ష పత్త్రము లన్నిటి తొక్కమాలుగా బిల్లలు పుచ్చెదను (బాణము విడిచి యాశ్చర్యములో) ఏమి ! గురితప్పి నా బాణము మార్గమధ్యమున రెండుముక్కలై పడిపోయినది !

శత్రు అది ప్రాతబాణ మేమో ?

లక్ష్మ అది విరిగిన బాణమేమో ?

భర దారిలో సుడిగాలి కలదేమో ?

రాము కానిండు మరల బాణము విడెదను (శరము సంధించును)

విశ్వా రావ (దూరమున ప్రవేశించి) ఏమి ! ఈ రాముడు

"అమర కింపురాప జని
తామిల చండరుసానకాళుక్రుడై
కమల దళోపమంబు లగు
కన్నుల నగ్నికణాళి రాల్చుచున్
శమము వొరంగి భీకర ద
శన్ గనుపట్టెడు సింహముట్లు లో
కములకు భీతిగొల్పు నధి
కంబుగ, వీని కసాధ్య మున్నదే ?"

రాము (మరల బాణము విడుచును)

అందఱు మరల వట్లే రాయనదే

రాము అస్త్రరాజమగు వాయవ్యాస్త్రమును సమంత్రకముగా విడిచి యా వృక్షమును వేళ్ళతో పెకలించి దూరముగా బారవైతును

విశ్వా రావ (దూరముగా ప్రవేశించి) దీనిని గూడ భగ్నము చేయుదును

రాము (బాణము విడుచును)

అందఱు : ఏమి ? ఆ చెట్టు అకైనను గదలదేదే?

రాము :

"అదయ బాణప్రయోగ రహస్యములను
నిశ్చయముగను వాయవ్యాస్త్ర విధివిధాన
నిపుణసంప్రయోగం బిది నిరసించె;
నస్మదీయ పరాక్రమ మరయ దింక"
(కోపముతో)

"అమితంబైన ప్రకాశముం గలుగు నీ
యాగ్నేయ దివ్యాస్త్రము
త్తమ భంగిన్ దరుసంతతిన్ క్షణములో
దగ్ధంబుగా జేయుతన్
విమలాస్త్రంబటు చేయలేనియెడలన్
విశ్వేంటనే నాదు దే
హము భస్మం బొనరించి వైమత ! నమో
ఘాస్త్రంబు సార్థంబుగన్"

రావ (దూరముగా ప్రవేశించి, తనలో) ఆహా !

"ఎంటి జరించు సింహ కిశో
రు ఉగ్రమృగాళికి భీతిహేతువౌ,
నొంటి పినాక పాణియును
హోగ్రగుణ దూర్యను తేజమూపనీ
కుంట జగత్ప్రసిద్ధ, మటు
లొప్పగ నీతడు నాకు భీతియౌ,
దింట తనంబునన్ దనువు
తా నిటు భస్మముచేయుమంచగన్"

ఆగ్నేయాస్త్ర సంహారముసైతము నాకు దెలిసి యున్నను నా ఉత్సాహముపోయి యేలనో భీతి జనించుచున్నది కావున, నే నిటనుండి వేగముగా బోవుదును ఆహా ! రావణునకు భయపడుట యిదే మొదటిసారికదా ! (నిష్క్రమించును)

విశ్వా ! (దూరముగా ప్రవేశించి తనలో) ఆహా !

"పరబలమెంతయైన నను
బాయదు సాహస మెన్నడున్, మహో
గ్రురత సమంత్రపూత మగు
తూణము తీయగ భీతియావు దా
శరథి, కలంచె మన్మనము
సౌమ్యుడు మూర్తిత మూర్తి యైన స
చ్చరితుడు రామచంద్రు డని
కంబగు నద్భుతమూర్తి చూడగన్"

"అతి విఘాతుకములు పరశ్శతము లగుచు
గలవు వనముల మృగములు, కాని యందు

సింహ మెక్కుటయే వనసీమ నెల్ల
గలచి వైచును గాదె! విక్రమత మెఱయ"

అహో! నిఖిల దేవాసురబలకులితుడు, అవిగళిత నిఖిలభువన విదారణక్షముడు, మహాశైల విరూప మహాకాయ ప్రభావుడు, విదితసర్వాస్త్రసంహారుడు నగు రావణుచే కుపితుడగు రాముని జూచి భయకంపితుడై మృగేంద్రుదర్శన మాత్రమున మృత్యుశంక బారిపోవు లేడివలె బారిపోయెనుగదా! ఈ దురాత్ముడు రథ మెక్కి లంకాపురి కేగువరకు నేను వీని ననుస రింతును లేనిచో సీత జిక్కి చేయనిష్టము చేయునో (నిష్క్రమించును)

రాము (కొంతసేపు ధ్యానించి బాణము విడువ జూచును)

భర ఆర్యా! శాంతింపుము ఈ వృక్షములు దగ్ధమౌటవలన పక్షిగణములు నిరావాసములై బాధపడ గలవు

"నిలునిలు బాణమేయకుము
నీ విధ! పక్షిగణంబు లెల్ల వి
ప్పులవట మాశ్రయించి తమ
భార్యల బిడ్డల గూడియుండు, నం
చలమాలు లాఘవంబు లగు
సత్వము పక్షులదేహముల్ , భవ
ద్బల నిశితాస్త్రమా నళిని
పాతిమ వానిక వీరు మిక్కి న్"

"శరణాగతరక్షణమును
పరమాశము క్షత్రధర్మపరములు నా, భీ
కరవాశిను వారింపుము
శరము నుపసంహరింపు చయ్యన నార్యా!"

రాము: ఈ యస్త్రము పాపరాధము

భర: (ముందు చూచి) ఆర్యా!

"అపరాధాస్త్రం బదియా ని
రపరాధం బగు సమంత్రమైనంతసె, నీ
కపగతమా స్త్రీవధ దో
షపరంపర, విడువకయ్య! శరము మహాత్మా!"

రాము (చూచి) ఔనౌను వారు మన ప్రాసాదచేటికలు ఓహో! మంథర కూడ (అంత చేటికలు మంథర ప్రవేశింతురు)

మంథ ఓసీ! దాస్య పరవశులు దాసులే యగుదురు మీరు మీ పనులు విడిచి యిట నిటు లాడుదురేల? మీరు వచ్చిన దారిని బొండు.

మధురిక మా పనులనుండి మమ్ము మరలింతు వేమి? మా చేటికలటనున్నారు నేన చటకేగదను పనియైన విడప బోవుదుము

మంథ ఏమే! ఏ పని కోసం మెక్కడికి బోదువు? ఇది యుచ్చము ఇది నీచము వవక మీ రాణులు మీకెప్పుడు పనులే చెప్పుదురా?

చతురిక నీవును దాసివే మేము మా రాణుల పనులెట్లు చేయుదుమో కైకేయి పనులు నీవు నట్లు చేయుదువు

మంథర నేను కైకేయికి పుత్రికా సఖీ సమానను నేను సేవ చేయను సాయము చేయుదును మీరు గర్భదాసులిది తెలియరు

చతు ఏమే దాసి దాసి యని యన్ని మాటలు అందువేమే?

మంథ ఔనే మీరు సేవకురాండ్రే నన్ను మా రాణి తల్లిగా పరమ దైవతముగా జూచును

మధు నీవు దాసి పని చేయుచున్నను నిన్ను నీ రాణి తల్లిగా పరమ దైవతముగా జూచుచున్నచో మేము మా రాణులకు దల్లితో సమ నలమే

మంథ నేను సంస్కృతము మాటాడుదును

చతు నీవు సంస్కృతము మాటాడినను నీయ వినయము, ఆత్మస్తుతి నీదాసిత్వమును జెప్పక చెప్ప చున్నవి గొప్పవారెప్పుడును దమ్ము దాము పొగడు కొనరు

మంథ మీ రిక్కడ నుండి లేచి పొండు మిమ్ము నే నాజ్ఞాపించుచున్నాను

అందఱు (నవ్వి) ఏమి దానికి గూడ నాజ్ఞాపింప నధికారమే?

మంథ (తనలో) ఈ గర్భదాసులు నన్నవ మానించినారు నా యవమానము కైకేయి యవమానమే భరతుడు దగ్గఱలోనే యున్నాడు ఏమి లాభము? అతడెప్పుడు రాముచే యనుసరించుచు చేత కాని వాడగుచున్నాడు ఇట్టివాని నెక్కడను జూడలేదు. (ప్రకాశముగా) నేను వెళ్లి మీ యవినయము మా దేవితో జెప్పి యేమి చేయింతునో చూడుడు (నిష్క్రమించును)

చకు విరూపమునకు దగినట్లు కుటిల భావము కల మంథర పోయినది ఆమె విరూపిణి యని యామె యను కొనదు ఈమె నిజముగా నందకర్త్రియే దైవ మేమి చేయుదు! మనోరికా! గౌరీ మంటపము కడ నున్న పిప్పల వృక్షముల యాకులను గోసి కొందము రా!

పుష్పలతిక (పైకి చూచి) దీని యాకు లన్నియు జిల్లులు పడినవే! ఎందుచేతనో (అంచలు నాశ్చర్యముతో జూతురు)

చకు (భూమిపై జూచి) ఇక్కడ జాల గాలి వస్తులు కలవు సుట్టుపక్కల వస్తులు కథ క్రముల వస్తులు కలవు

మగ రథములో పయాఱు లిటకు వచ్చి రం కొందును

చకు ఈ వస్తులే కాని రథము వచ్చినట్లిన జాడ లేదే!

మగ (భయముతో) ఏదో భూతము వచ్చిన ట్లున్నది బాబో! పోదము రండు (నిష్క్రమింతురు)

భర భయపడి చేటికలు పరుగెత్తుచున్నా రేలనో!

శత్రు అక్కడే గూర్యనియస్త్రము చిక్కి పోయినది

రాము ఎవడో మఱుగుపడి యట నుండియుండ వచ్చు యోగప్రభావముచే మాయాశక్తివలన నదృశ్యముగా నుండవచ్చునని వింటిని యోగులు మోస కారులు కారు మఱి నాయస్త్ర మిట నెట్లు అదృశ్యమైనది? ఎవడో మాయచేసినాడు సరే నా యస్త్ర శౌశల మాతని జెలియగలదు. అదృశ్యుడై యున్నా వేల? ఓ యదృశ్యుడా?

"కనబడకుండగ బాణము
గొనియుంటివి తృణములోన గొని తేవలెన్
అనుమాన మేల? క్రక్కం
బును రక్తము పాలు కాదు దుష్టాత్మకుడా!

(బాణము సంధించును) (దూరమున వసిష్ఠుడు ప్రవేశించును)

భర (చూచి) అయ్యో! ప్రమాదము భగ వానులు అర్ఘ్యగురుపాదులే నీ బాణమునకు లక్ష్యముగా వచ్చినారు. బాణ ముపసంహరింపుము.

రాము (బాణ ముపసంహరించి) ఏరీ గురు వులు? యోగప్రభావ పిహితదేహులై నా చిత్ర జూచియుందురు వీరివలననే నాయస్త్రము చిక్కి పోయి యుండును పూజార్హులగు వీరు నా బాణము నకు లక్ష్యమైరి ఇది తెలియక నేను దోష మొన ర్చితిని

"శిరముల నిప్పుడే సద్గురు
చరణంబుల నిలిపి పరమ సంభావ్యముగా
శరణంచు క్షమాభిక్షము
త్వరగా గోరెదము పరమసన్మాన్యుల గురులన్"

అందఱు రండు (వసిష్ఠుని పాదములపై బడి)

"పలుకుతవో విగ్రహుడవో
భగవానుడ గతుచేయు బాలుర మమ్మున్
అగణితమగు నీ కృప కే
మగదా భాజనుల మూడుము జగద్వంద్యా!"

"సుగులు శిష్యులు నపరంగ శతము చేయ
సుగులు క్షమియింత్రు వాత్సల్య పరవశులయి
బాలురము మేము తెలియక పొలువడిన
దోషమును విస్మరింపు మంతోష మొదవ

వసి ఇదియేమి? విరోధము లేదు నాకు కోపమేల? దీర్ఘాయుష్మంతులారా! లెండు

రాము మహాశిలనైన పిండిపిండి చేయగల నా బాణము తెలియక వృద్ధులగు తమపై నేయ జూచితిని తప్పు క్షమింపుడు

వసి నీవు శస్త్రాస్త్రజ్ఞులలో బాలుడవే యైయుండవచ్చును గాని,

"నేను నీయంత బాలుడనైనయపుడు
నింతకంటెను దివ్యాస్త్రమేసె దొల్లి
కౌశికుండు మహాక్రోధ కారణమున
గాని యది నాకు నెట్టివికార మీదు"

"శతదం బాచు శమంబె బ్రాహ్మణునకున్
గాపాడు జక్కాళవి
ప్రవి ఘాతంబులవారినుండి, భయమూ
లంబైన లేదందుచే
భవదీయాస్త్రమునన్, దలంప యమునున్
బ్రహ్మాత్మయోగీంద్రు లే
ర విషాదంబున వారిపోవు నవశ
స్త్రం బేమి చేయంగనున్ ?"

అందుచే నన్ను రక్షించి నీవు బాణము విడిచి యున్నను వాడు దగిలియుండడు వలసిన చేసి చూడుము నీ శక్తియును లేదు

రాము (నమస్కరించి)
"గురువులు భగవానులు ఋషి
వరులును ద్రష్టలును గరుణ శారంగ్రహులున్
స్వ శ్రర్మార్థాలు నిత్యము నే
శరణు నిడు పేర చెపుడు సంభవముగనే ?"

భర భగవానులు మాకే మంగళ మొసంగగోరి యిటు లనుగ్రహించి విచ్చేసినారో గదా

వసి : నేమను వనసంచార కుతూహలమున నిటకు వచ్చి యీ ప్రాంతమున నొకకమండలు వుండుట చూచి యట గుర్తించితిని విదపనది విశ్వామిత్రుని దని తెలిసికొంటిని

రాము ఏమి! విశ్వామిత్రులు కూడ వచ్చి యున్నారా ?

వసి ఆయన రావణునితో వచ్చియుండెను

రాము విశ్వామిత్రులను జూచుటవలన నేను గన్నుల మహదానందము పిలన, నింతవఱకు మీ మాయన యాశీర్వచనముకాని యభినందనములను గాని యందలేదు రావణునకు వచ్చె నని వింటిమి అతడు మహాబలు డనియు సురాసుర జయవర్చస్వి, సర్వవిద్యా పారదృశ్వ డనియు వింటిమి. కాని, కేవల మధర్మ పోషకుడట

వసి రావణునకు వత్స లఘుగా కవిష్టను చేయుటకే వచ్చినాను అతని రథముతో నాతను తిరస్కరణీవిద్యవలన నిగూఢముగా నుండెను విశ్వామిత్రుడు కూడ యీ ప్రభావము విని చూడవచ్చెను అతనును రావణునదంత మొఱుంగుటకు యోగప్రభావముచే నిగూఢుడయియే వచ్చెను

రాము తరువాత ? తరువాత ?

వసి, రావణుడు మిమ్ము జూచి వచ్చినదారినే వెడలిపోయెను ఆ పాపి దారిలో నేమైన పాపకృత్య మొనరించునేమోయని తపో వనాంతము దాక విశ్వామిత్రు డాతని ననుసరించెను ఈ సంగతి మీకు చెప్పుటకే నేనిటు వచ్చితిని

రాము ఐన విశ్వామిత్రులను నేను చూచెద నన్న మాట

వసి అ. నేను మీకు చెప్పినట్లు వినయవిధేయములతో వారిని మనస్సున కెక్కినట్లు ఋషి పాద స్పర్శ పురస్సరముగా నమస్కరింపుడు

రాము ఆయన క్షత్రియుడని వింటిమి

వసి ఐన నేమి?

రాము బ్రాహ్మణ చరణములనువలె క్షత్రియ చరణములను గూ శిరములకు దగుల నిత్తుమా?

వసి : అతడు తపోమాహాత్మ్యమున

౦ ము తపమే బ్రాహ్మణత్వ హేతువా?
తపము వ్రతమును కులము నీ త్రయము గూడి
యున్న బ్రాహ్మణ కారణ మంచు రట్టి
త్రయము ను వారిలో పూజ్యతము పెంచు
బలిక గూంచితి కొడు పెద్దలు తలంచి

వసి ఆ మాట సామాన్య తపో విషయమున మహాతప ఫలమునకు సామాన్య మన్నది విశేష విషయము

రాము ఐన

వసి : తప ప్రభావ మొక్కటే కాదు విశ్వామిత్రుడు తండ్రి తాతలు ఋషిత్వము బ్రహ్మత్వము కూడ సంధిన ...

భర అతడు బ్రాహ్మణుడో యబ్రాహ్మణుడో మనకేల? గురువుల యాదేశమే మనకు శిరోధార్యము అతడు క్షత్రియుడా? వయసునే విద్యచే తపముచే మన కగ్గుడా యనగ్గుడా? యన్న విచారము మనకేల?

రాము ఔను గురువాక్యము శరణమే మన కర్తవ్యము

అందఱు గురువులకేది యిష్టమో మనకునదియే
(నిష్క్రమింతురు)

మంథర : (ప్రవేశించి) కపట పండితుడగు వసిష్టుని సంగతి కంటిని వింటిని అతడిప్పుడు రామునితోడ నేమాటాడును గాని భరతుని లక్ష్య పెట్టడు పరిజనులు, దాసులు, నందఱు రాముడు మరల రావణుడు వచ్చినట్లు చెప్పుచున్నారు. వారి పనులు చాల నశ్చర్య జాతికట అతడుత్రుతి రఘుడట. వృద్ధుడగు రాజు రామునికే రాజ్యమీయ దలచుటయు వింటిని రావణుడు రామ విరోధియై యూతిని జంపి వేయుటతో నిక భరతుడే నిష్కంటకముగా రాజ్యమేల గలడు.

ఆహా! నా భర్తృదారిక యగు కైకేయికి నైతము రాము డన్నచో యిష్టము భరతుని కా రాజ్యము రానిచో నా పేరు మంథర కాదు ఆనార్యులు, అసురులు, పిశాచములు—వీరిని రామునికి శత్రువులుగా జేసి నేను భరతునే మహారాజును జేయుదును వృద్ధవశిష్ఠుడు కాని కపట సుమంత్రుడు గాని యేమిచేయగలరో చూచెదను అమ్మో! సుమంత్రుడు వచ్చుచున్నాడు (నిష్క్రమించును)

సుమం (ప్రవేశించి) ఇప్పుడు విశ్వామిత్ర మహర్షి వచ్చెను మరల వచ్చుగ, రావణుడు వచ్చి పోయినాడు తన యాతిథ్యము గైకొనకే యేల రావణుడు వెడలిపోయెనో యని మహారాజు ఖేదపడుచున్నాడు క్షత్రియ వైరి యాతడు వచ్చుటేమి? ఆతిథ్య మిచ్చుటేమి?

"తిరుమాలంబన వాడి గొడ్డలిని నీ
తన్ దైచి ఖండింపగా
దొరకొన్నట్టి విరోధికిన్ బరగ సం
తోషంబుతో నీవి
చ్చి రుచిన్ మించెడి పండ్లొసంగి మహిమయున్
జెల్వారు పుష్పంబులన్
గరుణామయత నిచ్చు భృత్యుడు గతిన్
ప్పట్టు నీ తండ్రిటన్

(తెర లాగ)

ఇప్పుడు రావణు నిచటికి నేను జంపా
నన్న సంగతి విని రాణు లసలు చుంద్రి
రాత్రులందు నిద్రంబు సంరక్షణంబు
నప్రమత్తత రక్షకు లరయు చలరు

సుమం (విని) సరే నేను రక్షకులకిది తెలుప వేగవలె. (నిష్క్రమించును)

(గంధర్వులు ప్రవేశింతురు)

గంధ

రాముం డప్రతి మోదసంచు దలిశన్
రామాస్త్రజాలంబులన్
శ్రీరామప్యండను తాటకాడిక, దశ
గ్రీవుండపతం డన్న సు
త్రాముంజుల్ భయమంద, నాతని శర
వ్రాతంబుచే రాముడే
దో ర్మార్గంబున రావణున్ దునుము నిం
ద్రుండింక దోషింపగన్.

రాముడే బలువగు వీరుడు
రాముడు సర్వాస్త్ర శస్త్ర రాశిపదరుం
డా మహనీయుడే చంపును
దాముదమున రావణాది దనుజాల నెల్లన్

(నిష్క్రమింతురు)

ఇది తృతీయాంకము

ప్రవేశిక

(ప్రవేశము నలుగురు వైతాళికులు ప్రాసాదముపై)

మొదటివాడు ఓరీ! భమరా! కటుకంఠా! నే నీగీతము నాగీతము చాలపాట్లువిన్నారు నీవు విను నీగీతము ఒక్కటేను శబ్దమురా

రెండవవాడు ఓరీ! మాళవకా! విను నీ స్వరము గాడ్దభస్వరమురా

మూడవవాడు మీ యిద్దరకు గీతమన్న నేమిన్నా తెలియదు వాద్యములతో గూడిన నాగీతము మీరు వినుండు

నాలుగవవాడు నేను సంస్కృత గీతము పాడుదును మీకు సంస్కృతము రాదు అది చాల బాగుగా నుండును ఒక్కసారి నాగీతము విన్న రాజు మరల మీగీతము వినడు అదే నా గీతజ్ఞత.

మాళవకుడు: భావ! గోపిలుడు సంస్కృతమున జదువునట అది రాజునకి గావలయు? మహారాజు నాగీతము వినెనా యిక మీగీతము వినడు

భమరకుడు: నే నిప్పుడు ప్రత్యూషకాల మగుటచే మహారాజును లేపుట కేగుదును గోపిలుడు పాడుట కవకాశము లేదు

మాళ ఓరీ! నీగీతము విన్న మహారాజునకు నిద్ర పాటిపోవునురా. అంతే కాదు. భృత్యులందఱు కూడ భయపడి పరుగెత్తుదురు

దంతిలుడు భావ! గోపిలుని వాద్యము లేక నీగీతము మహారాజెట్లు వినును? నేను నా వాద్యమును వాయింతును

గోపి నా వాద్యము లేకయా? సమయము వచ్చినపుడు చెప్పెదనులే

విదూషకుడు: (ప్రవేశించి) మీ రిక్కడ నేమి చేయుచున్నారు?

గోపి : సుందరకా! స్వాగతము విశ్వామిత్ర మహర్షి వచ్చినాడు. మన మాతని జూడవలయు

విదూ : ఇప్పుడు

గోపి ప్రతిదినము మహారాజు ప్రాసాదమునకు ఋషులు వచ్చుచునే యుందురుగదా! మరి విశ్వామిత్రునిపై రాజున కింత పక్షపాత మేల?

విదూ ఆయనకు రెండుముఖములు, నాలుగు చేతులు, నీవు లేదు రెండుప్రక్కల ముఖమే కన బడును

గోపి ఐన నెందు కింత గౌరవము?

విదూ : ఓరీ! ఆయన బ్రాహ్మణుడు క్షత్రియుడు రాజఋషి. అక్షమాలాధారి ధనుర్ధరుడు ముందువెనుకలు చూడగలడు ఉభయతో ముఖు డగుటకన్న నేమికావలయునురా?

గోపి ఆ రెండు ముఖములతో నాయన యేమి చేయును?

విదూ ఒకదానితో వేదము పఠించును రెండవదానితో శాపము లిచ్చును

గోపి నాలుగు చేతులతో నేమి చేయును?

విదూ రెండిటితో బ్రహ్మకర్మ రెండిటితో యుద్ధకర్మ

గోపి కేవల నారాయణునికె నాలుగుచేతు లుండు నని చెప్పుదురు.

విదూ భగవంతు డగు నారాయణునకు నాలుగుచేతులు ఒకముఖము. ఈయనకు రెండు ముఖములు రెండుప్రక్కల రెండురెండు చేతులు

గోపి ఆయనను నీవు చూచితివా?

విదూ : ఓరీ మూర్ఖా! నేనే చూడవలెనటరా? విన్నాను ఎప్పుడు చూచినదానికంటె విన్నదే యెక్కువ ప్రమాణము

గోపి ప్రత్యక్షముగా జూచినవారే చూచి నట్లు తెల్పక.

విదూ : ఓరీ! మూర్ఖా! కన్నులకు బొగ భ్రమ్మిద జూపె కళ్ళము గాదు చెవులకు బొగ భ్రమ్మదు కదా?

గోపి : సరె నీవు విశ్వామిత్రులగూర్చి విన్నావు. నే నిపుడే చూచెదను.

విదూ : నీవు జాగ్రత్తగా జూచి చూచినది చూచినట్లు నాతో చెప్పు

గోపి నీ విక్కడనే గూర్చుండుము ఆయనరే స్వయముగా నిన్ను జూచుట లేదా! రమ్ము స్వయముగా జూతువుగాని.

విదూ అబ్బో! నే నాయనను జూడలేను ఆయనకు కోపమెక్కువట ఏమో! ఆయన దండ కాష్ఠములతో నాబుఱ్ఱ పగులగొట్టగలడు దూరమున నుండియే చూచెదను (తెరలో)

"మును శస్త్రంబులచే జగంబు గెలిచెన్,
బూర్ణుండు సత్త్వంబులో
నను, నిత్యంబు భయంబు నొందు నితం
డన్నన్ మహేంద్రుండు, జే
కొనె బ్రహ్మత్వము క్షత్రియత్వమును వా
కోరాని తేజంబు, ని
మ్మని మూర్ధన్యుడు, గౌరవింపు డితనిన్
భాగ్యంబు లోకాళికిన్"

అందఱు విశ్వామిత్రులు వచ్చినారు రండు పోదము

(నిష్క్రమింతురు)

(ఇది ప్రవేశక)

చతుర్థాంకము

(ఆసనస్థుడై విశ్వామిత్రుడు ప్రవేశించుట)

విశ్వా

క్రతురక్షణ మనియెడుకోర
కృతికపు హేతువున రాము నిమ్మని రాజున్
బతిమాలెద నాయస్త్రము
లతిపాత్రుని కతని కిచ్చి యానందింతున్

సుమంత్రుడు (ప్రవేశించి) భగవానులకు నమస్కారములు

విశ్వా యశోవంతుడ వౌదువుగాక!

సుమం భగవానుడా! నీయాశీర్వదనమున కృతకృత్యుడైన మహారాజిదే యిటకు విచ్చేయు చున్నాడు.

విశ్వా : సరే మహారాజాగమనము పాటింతును.

(మహారాజు, వశిష్ఠుడు, కుమారులు, విదూషకుడు, ఇతరులు ప్రవేశము)

రాజు సావిత్రీప్రపన్నులు, తపోధనులు, మహామహులు నగు విశ్వామిత్రులకు దశరథు డిదే నమస్కరించుచున్నాడు (నమస్కరించును)

విశ్వా (లేచి) అనామయ మగు యశస్సు లభించుగాక!

రాజు భగవానుడా! కూర్చుండియే యాశీర్వర్షము కురిపింపుడు

విశ్వా
పరగుదైవత్వపాలకత్వములు నీకు
వఱలు నిత్యము రాజత్వవర్తనంబు,
ఏల నిలుమంపరాదు నీపాల నేను
నీసభావిజయముగోర నెలసకుండ!

రాజు
తాము నిలుచుంట మా కుచితంబు గాదు
ప్రభులు తాము శాసింపగా భటులము మేము,
తాము నిలుచున్న జగములు తక్కృమగను
నిలిచియే యుండెదన స్వకర్మనిష్ఠ లుడిగి
కూర్చుండుడు

విశ్వా (వసిష్ఠులతో) మహర్షీ! నమస్తే

వసి
తపమున బ్రహ్మత్వము గొ
న్న పరమఋషివి లభించె ననంతమహత్త్వం
బపుడే నీ కిక చేయుదు
గృపగొను ప్రతివందనంబు గృతకృత్యుడనై
కూర్చుండను (కూర్చుందురు)

కుమారులు పావిత్రులు భగవానులు నగు తమకిదే వందనము చేయుచున్నాము

(పాదములు ముట్టి విశ్వామిత్రునకు నమస్కరింతురు)

విశ్వా: అప్రతిరథులు, దీర్ఘాయుష్కులు, లోకప్రణయభాజులు నౌదురుగాక! అందఱకు భద్రమగుగాక! కూర్చుండుడు

(అందఱు కూర్చుందురు.)

రాజు తమ తపఃక్రియ కేయాతంకములు లేక జరుగుచున్నవి కదా!

విశ్వా
ధర్మపరు లౌచు జాయలు తనరుచుండ
నెటులు సుఖశంకు లౌదురో నృపులు నటుల
విఘ్నములు మాకు బొడమనివిధము కలుగ
క్షేమ మగు మాకు మాతపఃక్రియలు సాగు

వసి
పరమనృపులు స్వధర్మంబు చాటిసేయ
సౌఖ్యమబ్బుట ఋషుల, కాశ్చర్యమగునె!
చమురు కలుగుట గాలి వీసమ్ము లేమి
దీప మారక వెలుగదే దీప్తముగను!

విశ్వా (సగర్వముగా)
కరుణ వహించి రాజ్యము ల
కంటక మౌనటు చూచుచుందు రా
సురపతి మున్నుగా గలుగు
సూరులకైనను, రాజచంద్రులన్
బరమసహాయసంపద ను
పాయము చేతను బ్రోచుచుందు; మీ
కరణి నొనర్పకున్న ఫల
కారిగ జాడము సత్తపఃక్రియన్.

(ఆలోచించి తనలో) ఇది నాకోరికకు విరుద్ధమగుమాటకదా! ఇట్లందును

(ప్రకాశముగా)
అఖిలమగు తపోవిఘ్నమ్ము లకల ద్రోలు
నిన్ను నొక్కటి యాచింతు నేను నేడు.

రాజు
ఆజ్ఞసేయుడు మీయాజ్ఞ నవధరింతు
బరమమానుల పాదసేవకుడ గాన.

విశ్వా (వశిష్ఠునితో) భగవానుడా! అనంత బ్రహ్మర్షీ! ఈ దాశరథులు నలువురు యథావిధి నీచే నుపనీతులైరా?

వసి ఆఁ

విశ్వా వీ రేయే శాస్త్ర శస్త్రముల నభ్యసించిరి?

వసి: శాస్త్రము లన్నియు

విశ్వా ఏయే శాస్త్రములు?

వసి. మంత్రద్రష్టృత్వము తక్క నన్నివిద్యలలో వీరు నిష్ణాతులు.

విశ్వా ! ఈవయసు నచ్చుపరికి మీ రిన్ని విద్యలు నేర్చుట లోక సామాన్యవిషయము ఇది మీ మహిమయే కాని వేఱు కాదు.

వశి
దీపశిఖవలె గుణముల దీధితు లయి
స్నిగ్ధహృదయులు పరమ విశిష్టమతులు
నగుచు గుణ, బుద్ధి, పవిత్రత ననవరతము
మెలగి కనినారు సర్వవిద్యలను వీరు

విశ్వా హాయిగా మేడలోనుండి యనుభవజ్ఞానము లేక మీ కిక్రమమున నన్నివిద్యలు నేర్వ కలిగిరి?

వసి
విమలహృదితో గురుబోధనముల వినుట
శ్రద్ధతో మననంబును జలిపి యెఱుగు
టాదియైన క్రమంబున నఖిలశాస్త్ర
సముదయంబును నేర్చిరి చతురమతిని

విశ్వా ఎప్పుడైన నెవరైన వీరిని బరీక్షించిరా? ఏలన!

ఎన్నడు గురుండు సుస్నిగ్ధహృదయు డంట
శిష్యు దలపోయు జ్ఞానవిశిష్టునిగను,
సర్వమున సంతతంబు నిసర్గమైన
ప్రణయ మరయు గుణాధికత్వమ్ము నిజము

వసి వీరిని బరీక్షింపగల సమర్థుడే యింతవఱకు గానరాలేదు (కుమారులతో) దీర్ఘాయుష్మంతులారా! విశ్వామిత్రభగవానులు మిమ్ము ప్రశ్నింతురు మీరు సమాధాన మిందు

కుమారులు చిత్తము

విశ్వా కుమారులారా! అప్రతిమానశాస్త్రవిదులు, గురువులు, ధీమంతులు నగు వసిష్ఠులవారు మీ కేమి నేర్పిరి?

రాము (లేచి, నమస్కరించి) అన్నిటికంటె ముందు గురువులయెడ వినయము, స్నేహితులయెడ ప్రణయము, దీనులయెడ దయ, శత్రువులయెడ నిర్భయత్వము మాకు గురువులు నేర్పిరి పిదప భగవానులు నాలుగు వేదములు సమంత్రార్థసంగ్రహముగా వ్యాకరణము, అర్థపద నిర్వచనము, గ్రహచారము, పతంజలి యోగశాస్త్రము, మానవాచారశాస్త్రము, చతుర్వింశతివ్యవహారనిర్ణయము, వా ని వ రా జ శాస్త్రము, మేధాతిథిన్యాయశాస్త్రము, కాశకృత్స్ని మీమాంసాశాస్త్రము, నిరుక్తశిక్షాశిక్షోపయోగశాస్త్రములు, గజాశ్వరత్నపరీక్ష, శకునజ్ఞానము, కావ్యకళ ముఖ్యముగ నవి నేర్పిరి తక్కిన కన్నియు బాగుగా చదివియుంటిని. నేను గొన్ని విన్నాను. కొన్ని జ్ఞాపకమున్నవి

భరతలక్ష్మణశత్రుఘ్నులు

ఆహా! ఆర్యుని మహానుభావత్వము!
సద్గుణం బన్యగుణాదు లేకంబులైన
గాంచు నుత్కర్షభరితంబు గాగ నటులె
స్వీయగుణము లత్యుత్తమశ్రేణి నయ్యు
స్వల్పములు గా నెపుడు చెప్పం డహంకు.

విశ్వా సంతుష్టుడనైతిని ఇక శస్త్రాస్త్రము లెట్లు నేర్చిరో చెప్పుడు?

లక్ష్మ (రామునితో) ఆర్య! నా చాపలము క్షమింపుడు దీనికి సమాధానము నేను చెప్పెదను.

రాము సరే

లక్ష్మ (విశ్వామిత్రునితో) భగవానుడా!
అన్న యెఱుగును వేదంబు లన్ని కూడ
జ్యేష్ఠుడును శ్రేష్ఠుడును నా విశిష్టశస్త్ర
శాస్త్రముల, మాకు నెదిరియు లేకంబు తెలియు,
గాని యెట్టులు నతనికి గాము సాటి

మఱియు
జనక పాదారవింద ప్రసాదము నను
అస్త్రశస్త్రాదివిద్యల నాణితేరి
నార, మయ్యవి విజయసేనాపతిక-
నిత్యమును సాధనము చేసి నె డినాము

విశ్వా
శాస్త్రశస్త్రంబు లెఱుంగ జాలినట్టి
సన్మతిని యెయి యను బలశాలి మాకు
కుంభజుడు వార్ధిజలమెల్ల గ్రోలి గింట
మరల నింపుట యుత్కృష్టమహిమకలిమి.

వత్సా! నీవు గల రామభక్తికి నిన్నెంతయు నభినందింతును ఎద్దుట స్నేహము, భక్తి ప్రకాశించునో యాదట గుణము నుండును మీ శస్త్రాస్త్రము భవము నెట్లేచట ప్రదర్శించితిరి? ఏలన

మథన మొనరించినన్ గాని దధిని గాదు
శ్రేష్ఠమైనట్టి నవనీతసిద్ధి, యటులె
ప్రబల మనుధనము లేనిచో విరతియు యశము
నదియు నృపులకు గాదు సహాయకారి

విదూ : రాజు సురల దధి కౌశలయును దధి తిన్న ఘృతము తిన్నట్లే కదా!

రాము
వస్తువున కర్థ ద్రవ్యరూపములు గలుగు,
వాక్యపదముల కర్థము భావములను,
గురులతో మైత్రి సాధింపు కొఱపడును
అటులనే శాస్త్రము ప్రకాశ మొంద గాంచు

మఱియు
చెట్టునాకుల ఒలియింప జేయగలను
శిలల ముక్కలు బొడిపొడి జేయగలను,
అస్త్రశస్త్రములన్ వృక్షమును దగ్ధ,
ఖిలి యొనర్పంగ సమర్థత మెసగు మాకు

విశ్వా
వినయ విస్పష్ట శ ధిక విలసితములు
మీరు పలికిన పలుకులు మిమ్ము జూ
తెలియు మీకున్న శస్త్రాస్త్ర దివ్యశక్తి
సంశయము లేదు వాక్యము సంతసంబు

ఈ యభ్యాసపద్ధతి యెచ్చటను లేదు అస్త్రముల కెట్టు గపిల్పగల మీసమర్థత నిజముగా ప్రశంసాతీతము.

విదూ : చెట్టుఆకులు కదలిన నేమి లాభము? ఎండిపోయిన చెట్టు కొమ్మలు విరిగినను ప్రొయ్యి లోనికైన వచ్చును. వంటచెఱకునకు చాల కొఱతగా నున్నది కూడ

రాజు : విశ్వామిత్రా? నాకు లక్కిది చెప్పలేదు నేను వీరి నడుపునపుడు వేటకు గూడ గొనిపోవుచుందును

విశ్వా : వనములందలి కేసరి, గజ, మహిషాదులగు మృగములు రాజుల కేమి యపకారము చేయును?

రాజు : అవి యాత్రులను పశువులను హింసించును

విశ్వా : అవి బలిష్ఠములై ధర్మప్రజాపీడ కల్గించిన దండింపదగినవే కాని, శస్త్రాస్త్రములతో జంపదగినవి కావు. ప్రకృతి జనులను బీడించుచు సర్వలోపమును గల్గించు మహాబలవంతులగు రాక్షసులనే శస్త్రాస్త్రములతో జంపవలయును. నీతో గూడ వీరి నిచటికి దీసికొనిపోవుటవలన వీరికి యుద్ధక్రియ లెట్లు తెలియును?

రాజు : బలవంతులగు మృగములను దగ్గరకు రప్పించి వానిని వీరిచే జంపించి వీరి నిపుణత నరయుచుందును

విశ్వా : సరేకాని, పాపాత్ములగు రాక్షసుల జూచి యూరకుండ తగదు

రాజు : గ్రామవాసులు కృషీవలులు, గోపాలురు, వణిజులు, సార్థవాహులు నెవ్వరును రాక్షస పీడనుండి కాపాడ నన్ను గోరలేదు

విశ్వా : అసురులు ధనలుబ్ధులు కారు అందుచే కృషీవలులజోలికి వణిజులజోలికి రారు తపోవనములందు యజ్ఞములు చేయు తాపసులకు విఘ్నములు కలిగింతురు

రాజు : ఋషులు కాని తపస్వులు కాని నన్ను సాహాయ్యము జేయుమని కోరనే లేదు

విశ్వా : ఋషులు తపస్వులు స్వతపోరక్షణకై క్షత్రియ సాహాయ్యమును యాచింపరు.

రాజు : నన్నెవరును గోరకుండగనే నాకు తెలియని శత్రువుల నెట్లు రూపుమాపుదును?

విశ్వా
"ఎవ్వరు కోరగా దమము
నెప్పుడు బాలుగ్రహోలు సూర్యుడు
నెవ్వరు కోర వాయువు వది
యెల్లడ వీచు జగంబులోన? య
స్నెవ్వరు కోర శేషుడు మహీ
దలపై నిలుపున్? దలంపగా
నవ్విధి రాజు పాపుల నయాచిత
భంగి నణంపగా దగున్"

రాజు : పాపులను శాపముచే ఋషులే లేల నివారించుకొనరాదు?

విశ్వా : శపించుటవలన పుణ్యము క్షీణించును అందుచే దాపసు లెల్లప్పుడును శపింపరు

"శాప మసహ్యపాపజన సం
తత శాకశ కోగ్రదండమా;

తాపసవృత్తిలో మెలఁగు
ధన్యుల కయ్యది సర్వమున్, జగ
త్పోషితగోప మయ్యది, యొ
ప్పుంగ, ఫలం బది తాపకీనకు
స్థాపితకీర్తి శౌర్యగుణసంపద
కింక ? తెలుంగ జెప్పుమా !

రాజు సంతోషము నాకర్థమేమో తామే తెలుపవలెను

విశ్వా సరే ! ఒకసారి రెండు చెప్పుచున్నాను.

రాజు ఏ వని ?

విశ్వా గుణహారుమననయో జ్యేష్ఠుడు నీ కుమారుడునగు రామునకు దివ్యాస్త్రములు నుపదేశించితినా ?

రాజు నా నేర్పిన దివ్యాస్త్రము లన్నియు సుమారుల కొసంగితిని రాముడని యన్నియూ జక్కగా ప్రయోగింపగలడు నాకు రెండస్త్రములే తెలియనివి

విశ్వా ఏవని ?

రాజు జృంభకాస్త్రము, బ్రహ్మాస్త్రము

విశ్వా బ్రహ్మాస్త్రమిదు లోక్క వసిష్ఠ భగవానుకే

వని నేను సర్వాస్త్రసంహారము చేయగలను గాని యేయ లేను

విశ్వా అవి రెండు నెఱిగియే నేను బ్రహ్మత్వ మందినాను

రాజు జృంభకాస్త్రములుకూడ వనుకు దెలియునా ?

విశ్వా చక్కగా

రాజు ఆగుచో కొంతకాలము నా యింటనుండి కుమారుల కవి నేర్ప నర్థించుచున్నాను

విశ్వా అది యర్థములేని మాట

రాజు ఏల ?

విశ్వా

"అర్థి యరుదెంచు దాల గృహంబునకును
దాత యరుదేదు వెంట నాతనిని గోర,
దప్పి చెందినవాడె వెదకును సరము
సరము నదకదు తృషితుడౌ నరుని వరల.

రాజు నా గృహమంతయు దమదే తమకు నేను నమస్కరించినపుడే నా యీ సర్వస్వము తమ యధీన మయ్యెను తా మిటనే యుండి మమ్మనుగ్రహింప గోరుదును

విశ్వా రాజగృహంబు నానా వ్యవహారాకులము సౌధసౌఖ్యములను విడిచి వన్యఫలాశనులము, వ్రతపరంపరావితులము, బ్రహ్మవిచారనిహిత మనస్కులము నగు మావంటివారికి మరల నిటనుండి నేల తలంపు కలుగును ? గృహస్థుని యావాసము వివిధవ్యాపారనిలయము బ్రహ్మపరులక్రియలకు నేకాంతవాసమునకు యోగ్యముకాదు పర్ణశాలలయందే నిర్జనముగా వసించు తాపసులకవె గృహస్థులు వచ్చి యుండగలరా ? తాపసులు రాజసంపదలను ముట్టనొల్లరు

రాజు తమ చిత్తము నేను పరిహాసమున కవలేదు

"నేను ప్రవృత్తి భృత్యపతి
నిష్ఠిత మంత్రిబలంబుగా సుఖా
నూన సుహృద్వాహన మ
హోన్నతమ కోశ, నాదికంబుతో
మానిత మామకీన మణి
మండిత కేళి వనాదికంబుతో
మీ నుత పాదపద్మముల
మెప్పుగ చేసెద దావకాన్వలన్"

విశ్వా రుద్రస్వేదము, మునిమనము, వీరపాణి, రామారుచి, బలవిక్రాది సంపదలు నన్ను బంధింపజాలవు

వని యుక్తిపరుల కివి యేవియు బంధము నొసంగజాలవు ఏలన, గంధాక్షము, రుద్రస్వేదము నకు విబుధుడు భక్తిచే మునిమనస్సును రంజింపజేయవచ్చును నమస్కారముచె వీరపాణి సంతసించును దాక్షిణ్యము చూపినచో రమణీసౌందర్యము బాధింపజాలదు

విశ్వా ప్రాకృతు లగుజనులు ప్రాపాదవాసులలో గుణము గుణింపరు ఇంతకు దేశకాలపాత్రములే వస్తుగుణవికాన హేతువులు ఎట్లన,

"సరసున సరోజతతి వికాసంబు గాంచు
కులయ పర్వతమందున విలయుం జంత

వంబు, వస్తువు లట్లు స్థానమునుబట్టి
వర్తిలుచునుండు, వశియించి వ్యక్తియందున"

మఱియు

"చెట్టు చిగిరించు మధుమాససిద్ధితోడ
నమిలి నర్తించు వర్షర్తువందు గడంగి
హంస శరదాగమమున గూయందొడంగు
గాలమున సర్వమున్ గుణకలితము లగు

రాజా కుమారుల శస్త్రాస్త్రములు తెలియవు
కాన, వారు నాకంటె నధికులు కావలయును
అందుచే నవి తామిటనుండి వారికి నేర్పవలయును

విశ్వా నీ వట్లడుగవలెదు

రాజు ఏల?

విశ్వా నాయాచన మోఘమగు పక్షమున
నిన్నే మియు నడుగను

రాజు

"సకలచరాచరంబునను వ
శంబొనరించుసు మిమ్ము వంగు నా
కిక వలదీమియుఁగా మరల
కాన్కకు దమ్మడుగఁగ యశ్చర్యమై
సుకృతులు కైకొనందగును,
జాడ భవాదృశ లుత్తమోత్తముల్
నకరుణ నేది కోరినను
స్వామి! కొలుసంగక యుండ గాంతునే!

విశ్వా నేను నిన్నేమి కోరుదునో యది తీసి
కొని వెంటనే వనమున కేగుదును

రాము అజ్ఞాపింపుడు

విశ్వా రాముని యాచింతును

రాజా ఎందు కొఱకు?

విశ్వా ఈయదలచినవా రిచ్చెడుదానిఫలము
పుచ్చుకొనువారి నడుగరాదు

రాజా చెప్పుడు, ధనాదులకా?

విశ్వా మాదృశు లగు ఋషులు ధనాదులు
కోరరు.

రాజా. రాముడు నా ప్రాణముకదా?

విశ్వా వినవేమి? మహాత్ము లడిగినవారికి
ప్రాణ మీయరా?

రాజా రామునితో నేనును వచ్చెదను

విశ్వా నీ విచ్చినది మరల నిట్లు నిషేధింప
జూతువా?

రాజు

"కారణము లేకయే రాము గానమున
కంపి తనుతోడ నే నెట్లు లకట! గృహము
నందు నివసింతు ముసలినై యక్కటకట!
జీవితము నెట్లు నిల్పుదు చెప్పుము ప్రభు?

విశ్వా కారణములేకయే యని యనుట పాడి
గాదు.

రాజు కారణమేదో చెప్పుడు

విశ్వా పదిదినములలో బూర్తియగు యజ్ఞ
మొకటి నేను జేయుచున్నాను

వసి ఈకాలమున యజ్ఞమేమి?

విశ్వా

"యజ్ఞదాన తపంబుల నవరతము
చేయుటవలన గర్త చెల్లరు శీఘ్రగతిగ,
ఎపుడు చేయగ దలపరు, సెపరు రాంతి,
యపుడె తలపోయవలయు యజ్ఞావసరము

ఆ నాయజ్ఞము శస్త్రాస్త్రజ్ఞసాహాయ్యము లేనిది విజయ
వంతముకాదు సర్వశస్త్రాస్త్రవిదుడగు రాముడే యజ్ఞము
నిర్విఘ్నము గావింపగలడు

రాజు విఘ్నము లెట్లు కలుగును?

విశ్వా మారీచ సుబాహు ప్రముఖులగు రాక్ష
సులవలన.

రాజు నేను సైన్యసహితుడనై వచ్చి వారిని
సంహరింతును

విశ్వా రాముడు తక్క నొరు లందులకు సమ
ర్థులు కారు

రాజు

"రాక్షసులు నిర్దయులు బలరాశితులును
రాముని పదంబు లెద మృదురమ్యము లగు
నెటులు రక్షించు యజ్ఞంబు నింక తిండు
వనజము వనాగ్ని వార్పగా వలతిరో ప్రభు?"

విశ్వా.

"బాలార్కుండు త్రిలోక సంవృతతమో
భంగంబు గావింపగా
జాలుంగాదె వనిన్ మృగావళికి దా
వంటీయదే సింహాత్రం

...లైనన్, మఱి యట్లె రాముఁడిటు ర
క్షోదారకుండై భువిన్
బాలించున్, జయసిద్ధ నేల తపన
శౌర్యప్రభా రాజిన్ "

మఱియు
"తొలుత నొప్పిన దివ్యాస్త్రములను రెంటి
రామునకు నర్పించెదను చేయ క్రతు సమాప్తి
గొనసెదవు క్షేమంబున, నందువలన
నుత్తరోత్తర సత్ఫలములబ్బు, నమ్ము"

రాజు అట్లైన గురువులు లగు వసిష్ఠభగవానుల నడుగుదును (వసిష్ఠునితో)

"దేవ! కలవిద్య నే నీయు తెఱఁగేమి
తాపసోత్తము బాలింతు తప్పకగను
ధర్మహానియు సుతపరిత్యాగ మదియు
రెండు దుస్సహము ! నాదు నిందుమదిక!"

విశ్వా రాజసింహా! ప్రతిజ్ఞాహాని మహాపాతకము వాతో రాముని బంపుట పుత్రత్యాగము కాదు వినుము

"ఎంత ప్రియుఁడో రాఘవుఁ డీకు వంతకంటె
నెక్కుడు ప్రియుండు నాకును నింత కతకు
నాతి శస్త్రమహావిద్య ప్రీతి గాంచి
సత్వరంబ వచ్చు నీ సన్నిధికిని"

అని విశ్వామిత్రుని వెంట రాము పోయినచో నట్టి యనిష్టము కలుగదని నాకు దోచుచున్నది. నీకు ప్రతిజ్ఞాభంగము కాకుండ రాముని బంపుము. సందేహింపకుము

రాజు అట్లే చేయుదును (రామునితో గద్గదముగా) వత్సా! నాయనా! భగవానునితో బోయిరమ్ము

రాము (నమస్కరించి) తమ సెలవు

లక్ష్మ (లేచి) మహారాజా! గురుదేవా! భగవానుఁడా! నే నాతని ననుగమింతున్

"అవని ప్రత్యక్షము గాఁగ వేగలను
దత్సన్నిధ్యమంబే ప్రియం
బున గోగణంబులన్ జెలంగు
నెపలన్ బాణాస్త్రవిద్యాదికం
బున సేర్వంగను వేళ వాశిషములన్
బొల్పొందు వేళన్ సదా
యనువర్తించితి నాత్మ నిం
కడవిలో నట్లేను వర్తించెదన్"

విశ్వా
"శుభము నొందు రాముని వీడి మనవు నీవు
దమ్ము రామునితోడ వనమ్మునకును"

భరతశత్రుఘ్నులు
"మమ్ము విడవాకి వీరాడ వనమ్మునకును
బోవ మేము ౧ వత్తు మాపూరితవరికి"

రాజు (కన్నీటితో) ఏమి? అందఱు పుత్రులు వెళ్ళుదురా?

అని విశ్వామిత్రునితో రామలక్ష్మణులు వెడలుదురు. మిగిలిన భరతశత్రుఘ్నులు తండ్రికి సేవచేయుచు నిలచే యుందురు

రాజు (కన్నులు మూసి) అట్లుగాక లక్ష్మణాకు బోయివమ్మను

రాము, లక్ష్మ మీ మిత్రుడే భగవానునితో పోవలయునా!

విశ్వా (ఉపహరించి రాజుతో) ఈ దీక్ష పూర్తి చేసి పోగలను నే నిటు మన్నచో రాణా లను గాని నన్ను గాని కొనిపోగలరు రాక్షసులు. కొనిపోవుచో నాకు నావకర్తవ్య చేకూరదు నన్ను కొనిపోవుచో నేను రాక్షసులనే శిక్షించెదను

విశ్వా
"తల్లులకు మిత్రులకు నాజ్ఞ సెల్ల సేసి
యపుడు ప్రస్థానమంగళ మాచరింప
నేయుండి మీరు మనసుల నీప్పి శాంతి
యొందయుయున వని నే నేర వంతు నయ్యా!"

రాము, లక్ష్మ చిత్తము

రాజు అమాత్యా! వీరందఱను విక్రమింప చేయుము నేను పర్యాప్తులమగు వంతఃపురమున కేగుదును వీరా! దారి చూపుము

ప్రతీహారి ఇటు ఇటు (విశ్వామిత్రుడు తక్క నందఱు నిష్క్రమింతురు)

విశ్వా కోరినకోరిక సిద్ధించుటచే మనసు కుదుటబడినది

"చేయుదును రాము నే నద్వితీయుఁ గాఁగ
నస్త్రవిద్యల నసురుల వాగగొట్ట,
రావణుని శక్తి మందమా నేవ గంటి
క్రీతి గర్గ సిద్ధించు వఖిప్పిరముల"

(నిష్క్రమింతురు)

ఇది చతుర్థాంకము.

"మహాప్రస్థానము"



శ్రీ పొట్లపల్లి సీతారామారావు

"కవిరేవహి జానాతి కవేః కావ్యపరిశ్రమమ్" అన్నాడొక యాలంకారికుడు. కవి కావ్య పరిశ్రమములోని చిక్కులు కవికే తెలియునట. అందుకే విమర్శకుని బుద్ధి కవిప్రతిభ వెంట ప్రసరించి తద్గతమైన శిల్పమును విప్పిచెప్పవలెను. అంతేగాని మూలమాత్రమునకే దొసరుపెట్టకూడదు. కవి యదభిముఖముగా కావ్యము నిర్మించునో తదభిముఖముగా విమర్శకుడు కావ్యమును జూడవలెను. తాను భావించిన దందులేదని విమర్శ విమర్శయే గాదు. కవిసిద్ధాంతముంతో మన మేకీభవించకపోవచ్చును. కాని కవి శక్తి గలవాడైనచో నా శక్తిని యొప్పుకొనియే తీరవలెను. కవికాలమునాటి సాంఘికజీవనము, — కవికిగల శాస్త్రీయదృష్టి, — కవికిగల పాండిత్యము ఓనిని పరిశీలించి వ్రాసినంతమాత్రమున విమర్శ సంపూర్ణము గాదు. అవి *Comparative Criticism, Historical Criticism* అను పాశ్చాత్య విమర్శల ప్రతిబింబములుమాత్రమే. కాని నిజమైన విమర్శకుడు తన బుద్ధిని కవిప్రతిభ వెంట ప్రసరింపజేయును. ఆ ప్రతిభను పట్టుకొని చెప్పుటయే విమర్శలోని ముఖ్యాంశము.

లోకములో నన్ని భావములు రసమయములుగా నుండవు. రసానుగుణములైన భావములు కొన్ని మాత్రమే యుండును. ఆ భావములన్నియు పూర్వకవులచే ననంతముగా నలచిమలచి చెప్పబడినవి. పూర్వకవుల ఛందస్సులన్నియు నా భావములను వ్యక్తముచేయుట కేర్పడినవే. అట్లు రసాభిముఖముగాలేని భావములకన్నిటికి ఛందస్సుకల్పించి యా భావము నొక చమత్కారముగా తీరిపోసిన కవి శ్రీశ్రీ. "ఏవస్తువునైన కవి తన ప్రతిభవలన రసవంతము చేసికొనగలడు" అన్న ఆలంకారిక వాక్యము వస్తువిస్తృతికి హేతువుమాత్రమే. అయిన శ్రీశ్రీ భావములు రసవంతములుగావా? అని ప్రశ్నించవచ్చును. రసవంతమునగా విభావాదికల్పనచే భావించుటయేకదా! అట్లైనచో ప్రతివాక్యమునకు వేదోదితముగ విభావాదికకల్పన సేయవచ్చును. "మృగో, ధావతి" అన్న వాక్యముగూడ రసవంతమే కాగలదనవచ్చును. శ్రీశ్రీ భావములు రసన—చర్వణ—ఆస్వాదన—ఓనిచే సాధింపదగినవి కావని నా యభిప్రాయము. వాల్మీకి, నన్నయ్య పూర్వకవు ఛందస్సుల సృష్టించుటలో గొట్టిస్థానములు పొందిరో వేదును ఈ ఛందస్సును సృష్టించుటలో శ్రీశ్రీ అట్టి స్థానమును పొందెననుట యతిశయోక్తి కానేరదు.

శ్రీశ్రీని చదువుటతోడనే ప్రప్రథమమున స్ఫురించునది యతని శబ్దముల పొందిక. ఒక విధముగా చెప్పవలసివచ్చిన యీ కవి విలక్షణత యంతయు నా శబ్దముల సంఘటనలోనే యున్నది. ఏ శబ్దమును ముట్టుకొన్నను గింగురుమని మ్రోగును. కొన్ని కొన్నిచోట్ల శబ్దముల కర్థమే యుండదు. కాని యా శబ్దసంఘటనచేత ప్రధాన భావమునకు దీప్తి వచ్చును. ఇతని సంఘటనలోని యొక లక్షణము ఉచ్చారణ విచ్ఛిత్తి సామ్యముగల శబ్దముల నొకచోట పొదిగి భావము నుద్దీపితము జేయుట.

"ఇరవై కోరల, అరవై కొమ్ముల,
క్రూరఘోరకర్కోటకులో ?
కోరకినన్నూ, కొమ్మకినన్నూ,
కర్కోటక కర్కోటకులో"

ఈ కర్కోటక శబ్దమున కర్థపుష్టి లేదు. కర్కోటకత్వముయొక్క అనవధికత్వమును సూచించుటకు కవిచే వాడబడినది. ఇట్టి దనంతమున్నది.

"దారుణమారణ దానవభావుల !
ఫేరవభైరవ భీకరభూతవులు
ఘోషల, భాషల,
ఘుంటల ఘంటల
కంటక కంటకపు గణగణలో ?
చిటికెల చిటికెల చిటపటలో ?"

ఈ శబ్దజాలమంతయు కవికి సముద్రేకములో నప్రయత్నముగా దొరలును. అది లౌకికమైన భావ

ములకు చమత్కారము గల్గించును. రసానుగుణము
లైన భావములు కేవలము శబ్దాశ్రితములుగానే భాసిం
చవు దానికి నూహలో దిరుగవలసిన కల్పనము
లనేకములు గావలెను అందుకే యాలంకారికులు
"ప్రాయేణైవహి చిత్రే రసపుష్టిర్న దృశ్యతే"
అన్నారు ఈ భావములు రసవంతములు గావు
కావున నేదో శబ్దముల యింద్రజాలముచే మెఱపి
పోయి చమత్కారహేతువులగును చిన్నపిల్ల లాట
లాడునప్పుడు "ఉరుములు మెరుములు ఉటారు
తీగలు" ఈ శ్రేణిలోనివే అక్కడ శబ్దములకు
దింపుకున్న ప్రాముఖ్యము అర్థమునకు లేదు ఈ కవికి
నభిమానకవి స్విన్‌బర్న్ ఆయనకూడ క్రొత్తక్రొత్త
ఛందస్సులు సృష్టించిన కవి Diction లో నతిశయించ
వేసినచేయి అందుకే ఆ కవిని

"ఆకవీ! నీగళగళన్మంగళ
కళా కాహళహళాహళిలో
కలసిపోతిని! కరగిపోతిని!
కానగాకే కదలిపోతిని!"

అని కీర్తించినాడు ఇదంతయు శబ్దముల
యింద్రజాలమే

ఈ కవి శబ్దములపోతయే భావమును స్ఫురింప
చేయును ఎంత తీవ్రభావమునైనను శబ్దచ్ఛాయల
యాశ్రయముచే పరువెత్తించగలడు ఆ శబ్దములను
గిలుకరించి గిలుకరించి కరుకెక్కించును ఆ కరుకు
భావోద్వేగస్ఫోరకము అంతేకాని ప్రతిశబ్దమును—
అర్థమును—విడదీసి చూచినచో నర్థము సరిపో
వచ్చును కాని భావోద్వేగము స్ఫురింపదు పదము
లను వ్యత్యయముగా వాడి ఈ కవి అనేక చమత్కా
రములు చేయును

"పటఘూర్జటి
నిటాలాక్షి పగిలిందట!
నిటాలాగ్ని రగిలిందట!
నిటాలాగ్ని!
నిటాలార్చి!
నిటాలాక్షి పటాలుమని
ప్రపంచాన్ని భయపెట్టింది!"
"అదె ఝూం! ఝూం!
ఝుటక్, ఛటక్
హింసనచణ
ధ్వంసరచన!
ధ్వంసనచణ
హింసరచన!
విషవాయువు,
మరఫిరంగి,
టార్పిడో, టోర్నాడో!"

ఇట్టి శబ్దసంఘటన కుదురుట కష్టము ఈ కవిత
లోని ప్రాణమంతయు నా శబ్దసంఘటనమీదనే
యున్నది శ్రీశ్రీ యనుయాయులు శ్రీశ్రీవలె ప్రశస్తి
లోనికి రాకుండుటకు ముఖ్యకారణము వారియం దీ
శబ్దశక్తిలోపించుటయే ఆ ఛందస్సునకు— ఆ భావ
మునకు—ఆ శబ్దసంఘటనయే ప్రాణము అది లేనిచో
నా కవిత్వమే లేదు అట్టి శబ్దవిన్యాసముగలవారే
యా కవిత్వమునకు ప్రయత్నించవలెను

ఇతని యుపమలు క్రొత్తవి "ఆకాశపు టెడా
రిలో కాళ్లుతెగిన ఒంటరి ఒంటెలా వుంది
జాబిల్లి," "శరీరకళేబరముగా కదలకు కొంప" ఈ
యుపమలు రచన రసమునకు సన్నిహితముగా పోవు
చున్నదేమో యన్న భ్రమ కల్పించుచున్నది
చంద్రుడు శృంగారమునందే యుద్దీపనవిభావనగా
వాడుట మనమెఱుగుదుము ఇక్కడ చంద్రుని
ఒంటెతో పోల్చిన సైఖరి కవి మనస్థితిలోని శోకము
నుద్దీప్తికి దెచ్చుచున్నది "కూర్చున్న ముసలిది యారిన
కుంపటివలెనున్న" దనుట, 'రాత్రి నల్లనిరాతివలె'
నున్నదనుట కవి ప్రతిభాధీనమయిన విచిత్ర మనః
ప్రవృత్తిని బోధించుచున్నది అన్ని యలంకారము
లకు నుపమయే మూలము ఈ యుపమాలంకారముచే
భావము తేలికగా స్ఫురించును ఉత్ప్రేక్షాదులు
భావమును మిక్కిలి క్లిష్టము చేయును ఈ కవిలో
భావము సూటిగా తేలికగా స్ఫురించునదీ యలం
కారము పట్టులలో మాత్రమే మిగిలినదంతయు అతి
నరయా యర్థము చెప్పకొనవలసినదియే అలంకారములు
వాడని కవి యుండడు కొందఱికవుల యలంకార
నిర్మాణశక్తియే వారి కావ్యనిర్మితిలోని ప్రాణముగ
నున్నది కాళిదాసుని యుపమ, కృష్ణరాయల
స్వభావోక్తియు నీ శ్రేణిలోనివే. ఈ కవి రూపక
క్రమాలంకారములు వాడును కాని యవి యింత చను

త్కారముగా నుండవు. కొన్నిచోట్ల క్రమాలంకారములో వరుసగూడ తప్పియుండును.

"స్వర్గ, నరకముల, ఛాయాదేహళి
తెలి, నలి, తలుపులు తెరచి మానిసికొను
సర్గ, విలయ, హేమంత, వసంత,
ధ్వాంతకాంతి విక్రాంతి వేళలో"

సర్గ విలయములకు క్రమముగా వసంత హేమంతిములని యుండవలెను కాని యిందు తద్భిన్నముగా నున్నది

ఉక్తివైచిత్ర్యముచేత భావమునకు పుష్టి రాకపోయినను చమత్కారము జరుగును ఆ చమత్కారము కవిమనస్సులోని చురుకుదనమును వెల్లడించును శ్రీశ్రీ మనస్సు చమత్కారము తిరిగిన పన్నముద్దవంటిది ఆ చమత్కారములో మరల నొక వైశిష్ట్యమున్నది హిరణ్యాక్షుని హిరణ్యనేత్రుడనుట—హిరణ్యాక్షుడను రూఢమైన శబ్దము అందుండి హిరణ్యనేత్రుడని వియుప్రు హిరణ్యమనగా బంగారము డబ్బుగలవాడను నర్థము స్ఫురించుటకొఱకట్లు చమత్కరించుట అట్లే క్రుద్ధవృకోదరుడు—దాని వ్యుత్పత్త్యర్థముచే భయకృత్తుకలుగుట ఇవియన్నియు శ్రీశ్రీ కవిత్వమునకు మెరుగుపెట్టుకొనుట కేరుకున్న యుక్తులు ఆ యుక్తిచేత జరిగిన స్ఫుటితిస్ఫురణ—ఆ స్ఫురణలో నొక విచిత్రమైన యనుభూతి—ఆయనుభూతిని పొగడ్డివిడి శబ్దముల పోత విలక్షణాతి విలక్షణముగా నుండును పంకజమనగా కమలమని యర్థము ఇది రూఢము ఆ శబ్దమును తీసికొని కవి చిత్రముగా ప్రయోగము చేయును "పాపపంకమునుండి పద్మాలు పుట్టించి" ఈ విరుపులే ఈ కవిత్వమునకు శోభాహేతువులు ఈ మాటవిరుపులన్నీ చమత్కారములను పూర్వకవులు చేసినవారే అందులో ప్రబంధకవులలో నిది మెరమీరిపోయిన గుణము విజయవిలాసకర్త "అమ్మక చెల్ల! నా హృదయ మమ్మకచెల్లదు నీవి కియ్యొవన" అను పద్యభాగము ఈ శ్రేణిలోని యొక చమత్కారభావమే ఇదంతయు చిత్రకవిత్వములోని భాగము ఆ భావములకు—ఆ ఛందస్సునకు—అది యెక్కడ పుష్టినీయదు ఈ భావములు—ఈ ఛందస్సున కిది యెక్కడ పుష్టినివ్వకపోవు. అసలెక్కడ రసదర్శకత్వము లేదు. కవలము బుద్ధిచమత్కారములను

మాత్రమే యిది వ్రాయబడినవి. ఈ రచనవలన కలుగు ఫలమే యిది

ఈ గ్రంథములో కల్ల కొలికిపూసలవంటి రెండు ఖండములున్నవి అవి "బాటసారి" "భిక్షువర్షీయసి" ఇందు కవిప్రతిభ కాల మీరిపోవుచున్నది ఒక పేదబిడ్డ పట్టణములో కూలి చేసికొని బ్రతుకుటకై తల్లిమాట లెక్కచెట్టక బయలుదేరును. దారిలో ననేక కష్టపరంపర నెదుర్కొని మరణించును దీనిని కవి నిర్వహించుట హృదయగ్రాహిగా నున్నది. ఈ ఖండమంతయు మూడు ప్రయత్నములచే జెప్పబడినది అసలు కథకునికి కథాగమనము మలుపు తిరుగవలసి వచ్చినప్పుడెల్ల పట్టు తప్పకుండ జేయుట కష్టము చేటి చాల కథలలో నీలోపమే కనుపించును కథకుని మొదటి ప్రయత్నమునకు రెండవ ప్రయత్నమునకు సంబంధమే యుండదు ఈ కవి బాటసారి కష్టపరంపరలన్నియు తల్లి భావము మీదుగా నడపును కథ మలుపు తిరిగి రెండవ ప్రయత్నమునకు మరలునపుడు రెండింటికి *Link* గా "పల్లెటూళ్లో తల్లి ఏమని పలవరిస్తోందో" అని నిలిచి పెట్టును ఇది హృదయములో చురుక్కుమనును పతితహృదయము వింతగా నాకర్షించు మార్గముండదు మూడవ ప్రయత్నములో బాటసారి మరణమును జెప్పినాడు ఆ మరణము వివిధ విధములుగా స్ఫురించునట్లు చేసినాడు "వేగుచుక్క వెక్కిరించినదట", —"కోడికూత వేగుజామును తెలియజేసినదట" "బాటసారి కళేబరంతో శీతవాయువు ఆడుకొంటుందట" "పల్లెటూళ్లో తల్లికేదో పాడు కలలో పేగు కదిలింది" అనుదానితో వంతము చేయుటలో శిల్పమున్నది ఈ కావ్య ఖండము తల్లితోనే యారంభింపబడి తల్లితోనే యంతమైనది కథకు కావలసిన బీజ నిర్వహణముల సమైక్య మిందు సూచితమైనది ముద్రారాక్షసకారుడు సూత్రధారునితో "సుకవి కావ్యములోపలి బీజములో నొకటి నిర్వహణములో మరొకటి" అని అనిపించినాడు ఇది సుకవులను గురించి యాక్షేపణ. అట్టి వాని కళంకము పొందని కథాశిల్ప మితని సొమ్ము

రెండవది 'భిక్షువర్షీయసి' దిక్కులేని ముసలిదాని కథ ఇది కథగాదు ఒక పరిస్థితి మాత్రమే. కాని కవి యుద్దీపన విభావముల మూరకే పోతపోసి

కథవలె భ్రమ గల్పించినాడు భిక్షువర్షియని చుట్టూ నూరకే యుద్దీపన విభావములను గుప్పించుచు పోయినాడు. చిట్టచివర కాయుద్దీపనవిభావములే నిర్వహణ యోగ్యములై ముసలిదానికి సంపగా నించి నవి "రానున్నది చలికాలం" 'అనుక్కునే శక్తి లేదు' ఇవి యన్నియు నుద్దీపన విభావములే ఇందులో నుద్దీపనవిభావముల కంటె మించి పోల్చలేదు కాని చమత్కారము—కథవలె నున్నది

ఆధునికకవులలో నవ్యజాతీయము వాడుట యొకటి సంప్రదాయముగ నున్నది అట్టినవ్యజాతీయము వాడుటలో నేమి విశేషత యున్నదో తెలియదు మీదు మిక్కిలి పఠితకు అర్థక్లిష్టతాపాదన కలుగును సంప్రదాయ సిద్ధమైన పలుకుబడిలో శ్రోతను గచ్చుగొట్టినట్లుగా నవ్య-తీయముచే సాధ్యముకాదు ఇతర భాషాపాండిత్యము కేవలము తత్కావ్యగతమైన శిల్పము వలవరచుకొనుటకే ఆకావ్యములలో శ్రోతను పట్టుకొనుటకు కవు లుపయోగించిన మార్గము లేవో తెలిసికొని వానిని తన కావ్యమునం దిమిడించుకొనవలెను అంతేగాని సంప్రదాయభిన్నమైన పలుకుబడిని ప్రవేశ పెట్టరాదు "యముని మహిషపులోహఘంటలు మబ్బుచాటున ఖణేల్ మన్నాయ్" అన్నప్పుడు పఠిత హృదయ ముప్పొంగినట్లుగా "నరకలోకపు జాగిలమ్ములు గొలుసు తెంచుక పరువులెత్తాయి" అన్నప్పు డుప్పొంగదు. దీనిలో పఠిత తాత్పర్యార్థముచే గ్రహించును గాని గ్రీకుసంప్రదాయములోని "హెల్ లోని "డిర్నా" స్ఫురణకు రాదు యముని మహిషపులోహ ఘంటలన్న ప్రదుగుబాలతో చేర్చిన సంప్రదాయములోని ఛాయ మనస్సు కమితముగా రెచ్చగొట్టును ఈ గుంపములో మిగిలిన వన్నియు నురల సంప్రదాయము పైపునకే మొగ్గుజూపును "కనకదుర్గసింహ మూపులించుట—" "ఇంద్రుని మదపుటేనుగు ఘీంకరించుట"— "ఉదయ సూర్యుని హయము నురుగు గ్రక్కుట" ఇవి యన్నియు పాఠకుని సుజ్ఞాత లూగించును

"ఎగిరిన ఇనుపడేగ—" "ఎగిరే లోహశ్యేనం" —"అగ్ని శిరస్సున వికసించిన వజ్రం" —ఇవి తల పగులగొట్టుకున్నను వర్థముకావు ఇట్లనుటచేత స్వ సంప్రదాయ ప్రయోగము లేనివి వాడుమని కాదు, సంప్రదాయ సిద్ధమైన జాతీయముగాని మాట విరుపుగాని వాడినప్పుడెల్ల హృదయస్పందనము జరుగుచునే యున్నది

ఒంఘిజ్ ఖాన్, తామర్లేను,
నాదిర్ షా, ఘజనీ, ఘోరీ
సికందరో ఎవడైతే నేం ?
ఒకొక్కడు మహాహంతకుడు"

ఇందులో ఎవడైతే నేం ? అన్న విరుపు తెలుగు పలుకుబడిలోనిదే ఆమాట యీ పద్యమున కెంతైన యందము దెచ్చినది ఆ పలుకుబడికే కవి పాటుబడినచో కావ్య మెంతేని రమ్యముగా నుండెడిది

తిరువాలి ఛందస్సు ఈ ఛందస్సు మొదట వైదికముగా ఒయాలువెలిసినది అక్కడ దాని ప్రయోజనము కేవలం మంత్రములలోని శక్తి నధికము చేయుటకే. దాని ప్రయోజనము గాయత్రీమంత్రమున్నది అది యీ ఛందస్సులో చెప్పిన గాని యా దేవత ప్రసన్నగాదు అందుకే ఋషులను మంత్రద్రష్ట లందురు భారతీయులలోని గురుడోపాఖ్యానమంతయు నీ వైదిక ఛందస్సుల ప్రాబల్యమును సూచించుటకు వ్రాయబడినదే లౌకికమైన వాఙ్మయమునకు సరిపోవునట్లుగా దీనిని కూర్చినవాడు వాల్మీకి సాధారణముగా నున్న భావములన్నియు, ననుష్టుప్పులలోనే చెప్పి విశేష భావములకు ఛందస్సు మార్చి చెప్పెను కాని ఛందస్సును మార్చి భావము నుద్దీపింప చేయుట కాళిదాస భవభూతుల చేతులలో గాని నిగ్గుదేరలేదు కాళిదాసు కుమారసంభవములోని రతివిలాపమంతయు వియోగినీవృత్తముచే చెప్ప బడినది అదియునుగాక సంస్కృతిభాష నాటక యోగ్యమైన భాష అందుచేతనే సంస్కృత నాటకములవంటి నాటకములు సృష్టిలో లేవు దానిని కావ్యమునకు యోగ్యముగా ద్రిప్పిన వారు కాళిదాసాదులు నన్నయభట్టు కూడ సామాన్యముగా పద్యములు వ్రాయుచు విశేషముల నుద్దీపింప చేయవలసి వచ్చినపుడు వివిధములైన వృత్తములు వాడును అందుచేతనే యే కారణముచేత వాల్మీకి మహాకవియో నన్నయగూడ నా కారణముచేతనే మహాకవి యగుచున్నాడు

అసలు ఛందస్సులోనే వ్రాయవలెనను నియమ మేల కావలసి వచ్చినది ? గద్యములో వ్రాయవచ్చును గదా యన్నచో భావము గద్యములోకంటె ఛంద

స్సులో మెఱుగుదేరుటయే ప్రమాణము చిన్నయ సూరి—"ఏకవాక్యంబునం దాకాంక్షంబు కక్క సర్వ పదంబులు క్రమనిరపేక్షకంబుగం బ్రయోగిం పంబడు," నన్న వాక్యము కేవలము పద్య రచయితమ మనకులో నుంచుకొని వ్రాసినది మాత్రమే కాని ధ్వనివేత్తలు దీనిని సుకాపాదిగా జెప్పుదురు. వాడు వచ్చెను—అన్న వాక్యముకంటె వచ్చె వాడు— అన్న వాక్యములో రానే వచ్చెనను భావము వ్యంగ్యముగ నందురు నన్నయాదిట్టు వచనములు పద్యములవలె నుండును ఏనిని పద్యగంధివచనము లందురు అట్టి వచనములు కొన్ని తేటగీతులగనో, కందములగనో ప్రస్తరింపవచ్చును ఇవన్నియు ప్రయోజనముకొఱకే చేయునాయన్న విషయము శిల్ప సంబంధమైనది మనకు ప్రస్తుతము కావలసినది ఛందస్సునకు సంబంధించినంతవఱకు మాత్రమే దీనినిబట్టి యొక భావము—ఒక పద్ధతి గల భాషలో పద్యముగా బోతబోసినపుడు మన కాహ్లాదము కల్గించుచున్నదని తేలుచున్నది అనగా భావమునకు, భాషకును ఛందస్సునకును పరస్పర సంబంధ ముండియే తీరినదన్నమాట వేమన పద్యము లంత ప్రాచుర్యము నందుటకు గారణము భావము భాష ఛందస్సు తగిన పాళ్ళలో కలియుటయే లోకములో కొన్ని పద్యములే మిక్కిలి ప్రామర్శ్యము నందుటకు గూడ నిదే కారణము భావము భాష ఛందస్సుల సమైక్యము జరుగుటయే యాహ్లాదమునకు హేతువు అది మానవప్రకృతిలో నున్నది ఈ మూడు భావములను తూచినట్లుగ సర్వత వాడిన కవి సృష్టిలో నుండదు. మహాకవులైన వానియందు గక్కువ భాగ మీ మూడిటి యొక్క సమైక్యము గోచరించు చుండును కనుక భావమును ఛందస్సుచేత నుద్దీపింప జేసిన రచన యందు మనస్సు రమించినట్లుగా భావమును సూటిగా చెప్పిన వాని రచనయందు రమింపదు

అయితే గద్య వ్రాసిన దండి బాణుల విషయ మేమిటి? పాశ్చాత్యభాషా సంప్రదాయము ప్రకారము కేవలము పద్య కవిత వ్రాసిన మిల్టన్, షేక్స్పియర్ మొదలైనవారే కవులు కార్లైల్ మెకాలే మొదలైన వారు రచయితలు మాత్రమే తెలుగులో కూడ పద్య రచయితలే కవు లుగా బరిగణింపబడుచువచ్చిరి. కాని సంస్కృత భాషా సంప్రదాయము దీనికి భిన్నమైనది. దాని యందు కాళిదాసాదులవలె గద్య వ్రాసిన దండి బాణాదులు గూడ కవులే "గద్యమ్ కవీనామ్ నిక షమ్ వదన్తి" అన్న నానుడి కూడ నున్నది. అయితే కాళిదాసాదులను కవులన్న యుద్దేశ్యమునకును దండి బాణులను కవులన్న యుద్దేశ్యమునకును భేదమున్నది. దండి బాణుడు—వీ పాత్రపోషణమో కర్ణనమో చమత్కారముగా వ్రాయబట్టి కవులైరి కాళిదాసా దులవలె ఛందస్సును వ్రాయుటచే కవులుగా బరిగ ణింపబడ లేదు

వాల్మీకి కాళిదాస నన్నయాదులు ప్రసిద్ధ వస్తు మాత్రమైన యథార్థ భావము నుద్దీపింపజేయుటకే యా ఛందస్సును సృష్టించిరి ఆ భావము లా ఛంద స్సుల నేవే గాక వేఱొక ఛందస్సులచే జెప్పిన రమ్యముగావని వారి యూహ. తరువాత నది క్రమ ముగా పల్లవోజొచ్చిన పద్యముల పోకడల మీద దృష్టి నిలచెను "శ్రవణసుఖమ్ముగా సామగానస్థులు చదివెడి శుకముల చదువు పగిలి వినుచుండు కరులును" అని యొక ప్రయోజనము కొఱకు నిర్మించబడి నసెక సాగిన సీసము తరువాతి కవుల చేతిలోన నేక దర్శాలు పోయి "గగన కల్లోలినీ కల్లోల మాలికా హల్లీ సకము లతో నవఘుఙించి" "లలనాజనాపాంగ వలనా వస దనంగ తులనాభికాథంగ దోః ప్రసంగ" యిట్లు మారి పోయినది

సంఘము మతము ఆచారము మాఱినట్లే కవి త్వము మాఱినది పాశ్చాత్యులు క్రొత్త మార్గములు కనిపెట్టిరి కమ్యూనిజం వ్యాపించి పేదలు వర్గపోరా టములో పాల్గొనిరి లోకములో సర్వసామ్య సిద్ధాం తము పొంగి పొరలెను. రాజుల కథలే వ్రాయుట యేమి? పేదల కథలు వ్రాయవలెనను సిద్ధాంతము బయలుదేరెను పూర్వము పేదల కథలు వ్రాయక పోలేదు అవి యంగములుగా గాక కేవల మంగములుగ నున్నవి ఆ కథ లంగులుగా వ్రాయవలెనని నవీను లూహించిరి ఇట్లు వ్రాయుటకు ననుకటి ఛందస్సులు పనికిరావు. నూతనముగా ఛందస్సు నిర్మించవలెను శ్రీశ్రీ దాని నిర్మాణములో కృతకృత్యుడైనాడు

పూర్వకవులలో భావన క్రమముగా మన్కిలన మగుచు మహాదుర్మహారమ సంధానముచేతగాని భావము పదుసెక్కదు ఈ భావ మట్టిది కాదు. ఏదో కథిరిగత పాతమువలె బుద్ధిని తాడితము చేయును ఆ

కాదితమే యీ భావన యొక్క పరాకాష్ఠ దశ. అట్లు భావము ఝుడితిగా తెగులుటకు విడుపు చాలని ఛందస్సు కావలెను పూర్వపు ఛందస్సులలో భావము వివిధ వివిధముగా పొగుటకు చాలినంత స్థల మున్నది అందుచే శ్రీ శ్రీ తన భావనకనువుగా ఛందస్సులను సృష్టించుకొన్నాడు కొన్ని యుద్రేక పూరితములైన భావములు చెప్పవలసివచ్చినపుడు శ్రీ శ్రీ మొదటి యక్షరము లఘువుగా నుండి రెండవ యక్షరము గురువుగానున్న రచనలు పెక్కు చేయును. ఆ రెండవ యక్షరము విఱిగినపుడు భావము కూడ నుద్రేకముపై వుడకు విఱుగును

"పదండి ముందుకు
పదండి త్రోసుకు
పదండి పోదాం
పైపైకి"

"పొలాలనన్నీ
హలాల దున్నీ
ఇలాతలంలో
హేమం పిండీ"

ఇవన్నీ దీని కుదాహరణములు.

శ్రీ శ్రీ ఛందస్సంతయు లయాశ్రితము మాత్రలు లెక్కపెట్టినచో కొన్ని కొన్ని చరణములకు తక్కు వగుచుండును కావున లయాశ్రితముగా చూడవలసి నదే కాని మాత్రల ప్రకారము చూడదగదు పూర్వు లైన నన్నయాదులు ఛందస్సును ప్రస్తరించి యే ఛందస్సు ఏ భావము నిముడ్చుకొనునో యూహించి రచన చేసిరి శ్రీ శ్రీ యట్లు చేయలేదు తనలోని యుద్రేకము పొగినదానినే వ్రాసి యది యొక ఛందస్సుగా జూపినాడు కావున పైన చెప్పిన మార్గమునకు దీనికి భేదమున్నది లయాశ్రితమైన ఛందస్సులో భావము వ్యక్తమగునే కాని తచ్ఛా యాదికము వ్యక్తము గాదు పూర్వ కవులలోని భావము రచన—చర్వణ — ఆస్వాదనలద్వారా భాసించును ఈ కవిలో భావమట్లు భాసించదు పూర్వ ఛందస్సులు భావమును సంస్కరించును. ఈ కవిలో భావమే ఛందస్సుగా మారును గాన దాని కాస్కార ముండదు

లయ తప్పినచో నితని కవిత్వమే లేదు.

"ఆ అన్నే మరణిస్తే
ఆ పాపం ఎవ్వరిదని
వెఱ్ఱిగాలి ప్రశ్నిస్తూ
జశిపోయింది!"

ఇందులో నాల్గవ పాదము మాత్రలు తక్కువైనను లయకు సరిపడును వెనుకటి జానపదగీతము లన్నియు నీ లయ నాశ్రయించి వ్రాయబడినవే కవి యుద్రేకము కొలది ప్రతిభనుబట్టి యనేక భావములు ఛందస్సులుగా తిరుగును ఇవి పూర్వకవులలోని వానివలె సంస్కృతములు గావు అట్లు సంస్కృతము గావలసిన యగత్యమును దీనికి లేదు ఉదాత్తమైన భావము సంస్కరింపబడి యెంత భాసించునో అను దాత్తమైన భావము సంస్కారాభావముచే నంతగా భాసించును ఏ గుణమో—వృత్తియో—రీతియో దీని నుద్దీపనము చేయుటకు సాధించిన జాలను ఈ పరమసత్యము తెలిసికొని క్రొత్త మార్గము త్రొక్కిన కవి శ్రీ శ్రీ

ఈ కవిలోని ప్రధాన వస్తువు పీడిత ప్రజ ధని కుల పదాఘాతములకు జిక్కి విశీర్ణమై పోవుచున్న పేద ప్రజల జీవితమంతయు వ్యక్తము చేయబడినది

"అంతేలే, పేదల బ్రతుకులు!
తిరిపెమునకు పిడికెడు మెతుకులు!
తెరువరుగని దీర్ఘరాత్రిలో
తల పగిలెడి తలపుల గతుకులు!"

ఇట్టవి హృదయము నెంతేని కదలించున వెన్నేని యుదాహరణములు చూపవచ్చును కాని దానిని పాటుగా దీసికొని సంస్కృతిని విమర్శింప బూనుట ఆ విమర్శనలో నుదాత్తత యుంచెను, హేతువులేని వ్యర్థవినిగమనములతో నితని సిద్ధాం తము భావించుట కవికి నచ్చని ప్రతిదానిని విమ ర్శింపవచ్చును కాని యా విమర్శ పరిశుద్ధముగా నుండవలెను గాలిమాటల ప్రోవువలె నుండగూడదు అది కాక మతము, — సంస్కృతి, — సినిమాయ ములో నదేమియో తెలిసికొనకుండ విమర్శించుట సుతరామూ పనికిరాదు ఒకవేళ విమర్శించినచో సిద్ధాంతము తర్కసహముగా నుండవలెను

"జమీందారు రోల్సుకారు
మాయంటావా? బాబూ
ఏమంటావు?"

ఇదిమిథ్యావాది యను ఖండములోనిది. వేదాంతులు సత్యమును రెండు విధములుగా చెప్పుదురు (1) పారమార్థికమైనది (2) వ్యావహారికమైనది. పారమార్థికమైన సత్యముగానిది మిథ్యయని వారి సిద్ధాంతము. అది వ్యావహారికమైన సత్యమని వారే యొప్పుకొందురు. జమీందారులొల్ల కారు మాయయున్నచోనది పారమార్థికమైన సత్యముగాదని వారి భావము. మిథ్యావాదిని విమర్శించు మార్గమే యిది కాదు. తెంగాపటువులు కాని పాఠకులకు మిథ్యావాదమన్నచో నిజముగా నిదియే యని స్ఫురించును. ఇట్టివానిని ప్రత్యాఖ్యానము లందురు. ఈ ప్రత్యాఖ్యానములలో నిజమే సని భ్రమగొల్పు లక్షణమున్నగి మనుచరిత్రలో "ఎవ్వంటో బ్రహ్మయటన్న ప్రాజగువు సంతర్భుద్ధి నూహింపుమా" యని యున్నది. అసలిది యుపనిషత్తులలోనిది. అక్కడ యానంద మనకొట్టికో నిర్వచించి యది బ్రహ్మయని చెప్పబడినది. వరూధిని తన కనుకూలముగా నానందమునకు లౌకికమైన యానందమును భ్రమ గల్పించినది. ఇట్టివి సంస్కర్త యొక్క గొప్ప లక్షణములను కించపఱచును. మిథ్యావాదమును పరిపుష్టముగా తర్కసహాయముగా విమర్శించినచో నీ చిక్కుండదు.

ఇక నీ కవి కవితాసిద్ధాంతములు కొన్ని యీ విధములుగ నే యుండును

"కదలేదీ కదలించేదీ
మారేదీ మార్పించేదీ
పాడేదీ పాడించేదీ

కావాలోయ్ నవకవనానికి"

దీని నందరు నొప్పుకొందురు. ఎవ్వరును కాదనరు. ఈకవి "కవితా! ఓ కవితా!" యను కీర్తికలో కొన్ని సిద్ధాంతములు చేసినాడు. పూర్వకవిత్వమంతయు చటులాలంకారపు పటవలలో జిక్కుకొని రూపమే కానరాకపోవుటచే నీయన దీక్ష పట్టగా క్రొత్తమార్గము స్ఫురించినదట. అది శబ్దానముల లాంటి నిఘంటువులనాటి, ఛందస్సుల సర్పపరిష్వంగము వదలించుకొనిన మార్గము. పూర్వకవు లనగా బహుశః ప్రబంధకవులని యితని యుద్దేశ్యము. వారెవ్వరు నీ కవితంటె యొక్కవగా చటులాలంకారములలో భావమును బంధించలేదు. వ్యర్థపదములందలి కవిత్వములో నుండును. ఒక్కని కవిత్వమేమిటి—శబ్దము ప్రధానముగా వ్రాయు ప్రతి కవిలో నున్నవి శ్రీశ్రీలోగూడ నున్నవి. శ్రీశ్రీ వాడిన శబ్దాలంకారములలో నున్న సార్థకత్వము ప్రబంధకవులలో లేక పోలేదు. కేవలము పద్యరచనవిషయములో వారి కవిత్వ మందలి శిరోధార్యము. అంత మధురముగా పద్యరచన చేయువా రితర భాషలలో నైన చాల తక్కువ. శ్రీశ్రీ "ఐ" యను ఖండములో

"లోకాల,
భవసూతి శ్లోకాల,
పరమేష్ఠి జూకాల నామహో గ్రదకాల!"

అంత్యప్రాసకొఱకు కవి ప్రయత్నము చేసిన ట్లగుపించుటలేదా! జూకాలు సాధారణముగా స్త్రీలు ధరించుకొందురు. కాని యిక్కడ ప్రాసనియమముకొఱకు పరమేష్ఠి ధరించుకొన్నాడు. అంతమాత్రముచేత పెద్ద తప్పని నా భావము కాదు. శబ్దముపై మమకారము లోకములో సహజము.

ఇక నిఘంటువులు శబ్దానము లనుట యేమి? ఈయన నిఘంటువులలో లేని పదములు వాడునా! ఒకవేళ యీయన సాహసించి వాడినను—అది దోషరి కర్థమగును? అది యొక క్రొత్తిభాష యగునేమో. ఈ కవిభావము క్రొత్త క్రొత్త మార్గములను నిర్మించుట యనియేమో. లక్షణ యాగ్రహించుటమో—ఏదో విధముగ సరిపుచ్చుకొనుటమో చేయనిదే యీ కవిత్వ మర్థమే కాదు. మఱి "ఛందస్సుల సర్పపరిష్వంగం వదలి" అని వ్రాసినాడు. ఛందస్సుల ప్రయోజన మీ కవికి తెలియక యిట్లు వ్రాసినాడా! ఛందస్సు భావమును సంస్కరించును గాని బంధించదు.

శ్రీశ్రీ కవిత్వములో వద్దనుకొన్నను కొన్ని వేదాంతభావములు వచ్చును. తాను త్రుప్పపట్టినదనుకొన్న శ్రేణుల్లో—ఖారోంకారనారలు—నాదబ్రహ్మతో తనకు కావలసివచ్చినవి. "అక్షాగ్రదీపం" అను ఖండమంతయు వేదాంతము వాసన కొట్టుచున్నది. చచ్చిపోయిన మహాపురుషులు ఆకాశమందు నక్షత్రము లగుదురని లోకములో నమ్మకము గలదు. ఆ నమ్మకమే యీ ఖండములోని భావమునకాధారము.

"ఒక దూరదృష్టిలవి
ఉదయం అయిన్నరకు

ఆ గదిలోనే ఆరిపోయాడు
అతని దీపం ఆ గదిలో
మూలనక్కి మూలుగుతున్నది

దీపం ఆరిపోయింది
తారగా మారిపోయింది"

ఈ భావము వేదాంతమునకు సంబంధించినదే.

తరువాత "గంటలు" అను ఖండము పేర్కొనదగినది. ఈ ఖండము వివిధ విషయములైన ధ్వనులను వివిధ్యముగా చెప్పను సృష్టియంతయు ధ్వనిమయము అని ఓంకారము లోకమంతయు శబ్దమయమును వాదనదగు. దీనికి మూలమునుకొందును అందుచేతనే—

"ప్రాణము ప్రాణి ప్రతిస్థలములో,
నీహృదయములో, నాహృదయములో
గంటలు! గంటలు!
గంటలు! గంటలు!"

అని కవి చెప్పినాడు. గణ గణ గణ గణ యని పునరుక్తి చేయుటచే నాదబ్రహ్మముయొక్క యనంతత్వము సూచింపబడుచున్నది.

"నగరపుటల నీరింకిన
చెరువుపక్క, చెట్టునీడ —
గోనెలతో, కుంపటలతో,
ఏముడూస్తే అటు చీకటి"

చీకటి గోనెలతో కుంపటలతో నున్నదట. ఇట్టి రచనలు కొన్ని యీ కవిత్వము నా కోశపథమున కెక్కుచున్నవి. కవిని రచనా గౌరవమునుబట్టి మెచ్చుకొన వలయును. తన వ్యక్తిగత భావములకు తోడ్పడు విచ్చు సిద్ధాంతము కవిలో నున్నదని మహాకవి యనరాదు. సిద్ధాంతములందరికి నుండును. అవి వ్యక్తము చేయు రచనాశిల్పమే కవిని సామాన్యమానవుని కంటె భిన్నునిగా పరిగణింపజేయును. కాబట్టి కవిని గురించి చెప్పుట యన్న యా రచనాశక్తిని గురించి చెప్పుటయే. రచనాశక్తి తెలియక సిద్ధాంతములనుబట్టి మెచ్చుకొన వారికంటె రచనాశక్తిపరామర్శించి గ్రాహ్యగలవారివల్లనే కవి కావ్యమునకు గౌరవమైనను లాభముగల్గునని నా భావము.

శ్రీ శ్రీ కవిత్వమందరికి నర్థమగునని కొందరి యూహ. శ్రీ శ్రీ అన్ని పదములు లక్షణయా చెప్ప కొనవలసినదే కాని వాని వాచ్యార్థముల కావ్యాకార ముండదు. శ్రీ శ్రీ కవిత్వముకంటె పూర్వకవిత్వమే చప్పున స్ఫురించును. అందలి గతికి సాంకేతికములైన పదములు ప్రసిద్ధములు, సంప్రదాయబద్ధములై యున్నవి. అయితే శ్రీ శ్రీ లో ప్రతిపదము తెలియకపోయినను మొత్తముమీద తాత్పర్యము తెలియ నవచ్చును. ఆ తాత్పర్యమున్ను కవిత్వములలోను తెలియుచునే యుండును. ఈ క్రింది పద్యము నాచన సోముని యుత్తర హరివంశములోనిది

"హరిదంతరద్విప దంతికుంభ కబరా
లంకార నిర్బంధి
గ్గరరాగాంకిత వజ్రకర్కరిరి వి
చ్ఛాయైక రోమగ్ధుర
స్థిరవిద్యు త్ప్రతిపత్తివత్తుహెయి వ
హ్నిక్ స్తనచేయుంచు భా
స్కరబింబ ప్రతిబింబ మంబరము ప్రిం
గ వ్రప్పు చందంబునన్"

ఈ పద్యములో ప్రత్యంశము పదము భావ మందరికి తెలియుచున్నదికదా. ఆ సమాసముల కర్థము తెలియకపోవచ్చును.

"సింధూరం, రక్తచందనం,
బంధూకం, సంధ్యారాగం

గద్రాలీనయన జ్వాలిక
కలకత్తా కాళికనాలిక
కావాలోయ్ నవకవనానికి"

"కవీ! నీ గళగళన్నంగళ
కళా కాహళి హాళి హాళిలో
కలసిపోతివి! కరగిపోతివి!
కావరాకే కదలిపోతివి!"

ఇది తెలిసికొంటిమాత్రముగా నీపద్యము తెలియదు. ఏ కవిత్వమైనను తాత్పర్యమాత్రముగానే పాఠకులకు తెలియును. దానియందలి విశిష్టలక్షణము లన్నియు విజ్ఞులకు తెలియవలసినదే. శ్రీ శ్రీ చెప్పినట్లుగా పుష్కిన్, గోగల్, డాస్టవిస్కీ ప్రసిద్ధ శిల్పనిర్మాణదక్షులు. వారు కథలు చెప్పు లక్షణముకే విశిష్టములు. వారి కథలు గూడ పాఠకులకు తాత్పర్యమాత్రముగానే తెలియును. తద్రచనాశిల్పము తెలి

చుదు వారినిగురించి వ్రాసెడి నేటి ప్రతి విమర్శ
కుడు వారు ప్రజాజీవితమును వాస్తవికముగ జిత్రించి
రని చెప్పునే కాని వారి ప్రతిభలోని విశేషములు వివ
రించడు శిల్పము వారిచేతిలో విస్మృతిపోవది. ఆడెన్,
ఇలియట్ మొదలైన కవులలోని శిల్పసంస్కార
మీ కవి కవిత్వములో గనుపించదు ఎంతసేపటికి
ఛందస్సుల వైఖరి మాత్రమే పోలికగా భాసించు
చుండును

సంఘములో మానసికముగా దెబ్బతిన్న విచా
రము శ్రీశ్రీలో పలుచోట్ల గోచరించును అందుకే

"అలజడి మా జీవితం
ఆందోళన మా ఊపిరి
తిరుగుబాటు మా వేదాంతం"

"ఒక వ్యక్తిని మరొక్క వ్యక్తి
ఒక జాతిని వేరొక జాతీ,
పీడించే సాంఘికధర్మం
ఇంకానా? ఇకపై సాగదు"

అన్నాడు ఇవన్నియు వినువారు లేరు వారందరద్భు
తవంతులు ఈ సృష్టిలో పోసమే ప్రధానాంశము
"గాలిలో కనరాని గగనసుదర్యాలు గూగివంబుల
మున్నీ యాడుచున్నాయట"

"మానవుడా" అన్న గీతంలో మానవుని యనేక
విధములుగా సంబోధించును అది మానవతావైవిధ్యా
సూచించుట కేర్పరచుకొన్న పద్ధతి

ఈ కవిలో *Surrealism* (అధివాస్తవికకవిత)
యొక్క *Influence* చాల తక్కువ దానిమీద మమ
కార మున్నదే కాని దానిని కావ్యగుణం దిముడించ
లేదు

ఈ కవి సంస్కృతము ఎక్కువగా వాడినను
తప్పులు రావు "వగ్నకాభ్రములు—"ప్రాంతిరాలు"
—ఇవి సాధువులు కావు వార్షుకాభ్రములు—
ప్రాంతములు--అనవలె ననుకొందును ఇల్లోబాదిగిట"
యని యాపదిభక్తికముగా వాడినాడు ఇట్లు వాడ
కూడదు ఈ గ్రంథముపేరు మహాప్రస్థానము
ఇక్కడ దీర్ఘప్రయాణ మనగా మరణమని యర్థము
వచ్చును గొప్ప బాట యని యర్థము వచ్చుట
కంతగా వ్యాప్తార ముండదు ఇవన్నియు కవి ప్రతి
భను శంకించదగిన దోషములు కావు

"అంతయో యింతయో తెలిసినట్టి
విమర్శకులైన కావ్యసి
ద్ధాంతుల యుక్తిసింబడి మహాకవి
నాగటిచాలు దీక్షగా
లాంతరకీర్తి వృష్టిగతమై చను
లాభము గాంచుచుండె లలా
ఎంతసరూపు చింతివవట
స్మగుభారతి సత్యధారణిన్"

ఇది విశ్వనాథ సత్యనారాయణగారి రామాయ
ణానకారికలోని పద్యము ఏ కొంచెమో తెలిసిన
కావ్యసిద్ధాంతి యుక్తిచే మహాకవి నాగటిచాలు
తీర్చిపెట్టును కావ్యసిద్ధాంతులచే బరామృష్టము
గానిదే కావ్యము భాసించదు కవి యిట్లు కష్టించి
సాధించుటవలన ప్రయోజన మేమి? తరువాత జనులు
తన్ను కీర్తింతురను నాశచేత మాత్రమే అందుకే
కాళిదాసుకూడ "బలవదపి శిక్షితానా మాత్మ
న్యప్రత్యయమ్ చేతః" అన్నాడు లోకములో పేరు
పేరుకొనుకు ప్రాకులాడువారి కేమియు నవసరము
లేదు వారు కవులే కానవసరములేదు కొన్ని పట్టు
బడి పదములు చాలును

శ్రీ శ్రీ మహాకవి కాకపోయినను నొక పద్ధతికి
మార్గదర్శియైన కవి ఆ కవిత్వము బహు విమర్శలచేత
గాని భాసించదు మేధాపటువులైన విమర్శకులు కవి
ప్రతిభలో నిమిడిన విశేషములను బైటపెట్టవలెను
పూర్వకవులందఱు నట్లే నిలచిరి

భారతనారి



శ్రీమతి వట్టికొండ విశాలాక్షి

(గత సంచిక తరువాయి)

ఏమిటది? అంటూ అట్టతిప్పి పుస్తకం నాముఖం ముందు పెట్టారు సత్యం, పేరుకింద అదేపేరు ఏడెనిమిదిసార్లు పెన్సిలుతో వ్రాసిఉన్నది అది చూసేటప్పటికి నాకు అయోమయమైపోయింది అది ఆ విధంగా ఎవరు వ్రాశారో ఎలా వ్రాశారో ఎందుకువ్రాశారోకూడా నాకు బోధపడలేదు ఏమి సమాధానం చెప్పటానికి ఏమీతోచలేదు మాన్పా నిలబడ్డాను

ఏం చెప్పవేం? అంటూ కాలిచెప్పు విసిరారు

'మీకోక నమస్కారం నన్ను చంపబోకండి, మీకుఇష్టంలేకపోతే వదిలైవావెయ్యండి ఇదిమాత్రం నేను వ్రాయలేదు నా దస్తూరీ అవునో కాదో కావలిస్తే పరీక్ష చేసుకోండి అంతేకాని అనవసరంగా నన్ను అవమానించకండి ఇవన్నీ నామీద ఎందుకు ఇలా కొట్టుకొస్తున్నవో నాకేంఅర్థంకావటల్లా' అన్నాను నేనుమాట్లాడిన మాట ఒక్కటికూడా వారిచెవిలో దూరిఉండదు ఆ పరిస్థితుల్లో మానవత్వాన్ని కోల్పోయిన వ్యక్తి ఎలా ప్రవర్తిస్తాడో అదే మోస్తరుగా ప్రవర్తించారు నీకిమరునిమిషానికే ప్రయాణం కట్టవలసిందేనని చెప్పారు అంతలో మా అత్తగారు వచ్చారు మొగుడు కొట్టినందుకుగాదు తోడికోడలు తొంగిచూచినందుకని ఒక సామెతున్నది చూడండి అలాగే ఆమెకెక్కడ తెలిసిపోతుందోనని చాటుచాటుగా కళ్లుతుడుచుకొని గదిలోనుంచి బయటకువచ్చాను

వాడు వచ్చాడట్టుందేం? అన్నదామె నాతో,

ఊఁ, అన్నాను

'అప్పుడే వచ్చావేం? ఇంకావిమన్నా ఉన్న ఊర్లోకూ గాలించుకు పోదామని వచ్చావా? మర్వ్య వరసన ఊళ్లమీద తిరుగుతుంటే నీ యింటికి నీ పెళ్లానికి కావలసుకున్నావా ఇక్కడ నేను? నువ్వు ఊళ్లంబడి తిరుగుతూవుంటే నామాట వింటారా పెడ్తారా?

నీకేం తెలుస్తుది? ఎట్టాకొట్టా ఆ ముసల్దే చస్తది తెమ్ముకుంటావు ఇప్పటికి అరవై ఏళ్లు వచ్చినైనాకు ఇంత పసిపిల్లల్ని దగ్గరకూర్చోపెట్టుకుని ప్రొద్దుపుచ్చుకొనే రోజుల్లో ఆ గీతలేకపోగా అది లేదని ఇది లేదని ఇంట్లోవాటికోసమే దేవుళ్లాడాల్సొచ్చెనా బతుకంతా ఇంకెప్పుడు నన్ను నవ్వు సుకపెట్టేది? ఆ గొలుసెందుకురా నువ్వు తీసుకుపోయింది? ఈ తినేమద్దకూడా పడిపోటానికా? నీమచ్చచూయ' అని అంటున్నదామె

'అహాఁ ఇక చాల్లే ఆ ఉపన్యాసం కట్టిపెట్టు అంతటితో నువ్వు నాయిల్లుమాడద్దు, ఎవర్నీ చూడద్దులే' - అంటూ వాకిట్లోకి లేచిపోయారు కాసేపట్లో వాకిటముందు బండి నిలబడిఉన్నది

మళ్లీ బండెక్కడికిరా అన్నదామె వారు నావైపు చూచిపెట్టేగిట్టా సర్దుకున్నావా అన్నారు.

పెట్టెక్కడికి అన్నదామె రాగంతీస్తూ

అదుగో బండివాడు వస్తున్నాడు నీ పెట్టె ఇచ్చేసెయ్యి - అన్నారు

ఎక్కడికి అన్నదామె మళ్లీ నాతో ఇంటికన్నాడు

ఇంటికా? ఏమిరా? మొన్నటిదాకా ఉన్నవ్ తిరిగొచ్చావు మళ్లీ దాన్ని తిప్పబోతున్నావా? నేను చెయ్యలేనయ్యా మీయిద్దరం నాకెందుకు నేను పోతా ఎటోఅటూ అన్నదామె నేనలాగే నిలబడున్నాను ద్వారబంధాని కానుకొని

'మళ్లీ తగలాలా? ఎన్నిసార్లు చెప్పాలి బండెక్కమని!' అన్నారువారు. నాకళ్ళంబడి నీళ్లు బొటబొట కారుతున్నవి. పెట్టె బండివాని కివ్వటానికి సర్దుకున్నాను.

ఏమిట్రా ఏమిటే ? అన్నదామె ఆదుర్దాగా

ఏమీలేదు. దీన్నసలు మనింట్లో ఒక్క నిముషంకూడా ఉండనివ్వకూడదు. అని అంటున్నారు వారు నాకు ఇష్టంలేని పనేచేయవలసి వస్తున్నందుకు దుఃఖం పొర్లుకొచ్చి ఆపురుమన్నారు

'ఒకే ఒక్కదాన్నే పంపిస్తే మనల్ని మాత్రం నవ్వరట్రా ? ఏదన్నా తప్పంటే వాళ్లనాన్నను పిలవనంపిస్తే వాళ్లే చూచుకుంటారు నేనుంటిని గాయ్య పెద్దముండ అదన్నా చెప్పకూడదా అనుకుంటారు ఇదిచేసేది లోకానికం తెలుస్తుందంటా' అని అంటూ వున్నదామె పెట్టె సర్ది గదివాకిట్లో నిలబడ్డాను నేను వారు పెట్టె బండివాడిచేతికిస్తున్నారు నేనొకసారి మా అత్తగారి ముఖంవైపు చూచాను జాలిగా

'నన్నేం చెయ్యమంటావమ్మా ? మాస్తానే వుంటివిగా నా మాట వాడువింటాడు గనకనా పెడ్తాడు గనకనా ? మీలోమీరు ఏమనుకొంటున్నారో ఏంజేసుకొంటున్నారో నాకేం తెలుసమ్మా? నాకేవంటే వాడికంటే మూడాకులు నువ్వు ఎక్కువ చిపోతివి ఇవాళనుకుంటారు రేపుకాకుంటారు ఎటుతిరిగీ మీరుమీరు ఒకటేనమ్మా, నేనేతేడా అవుతాగాని' అన్నదామె ఎక్కవేంబండి - అని ఒక్కకేక వేశారు ఇక నాకు ఎక్కడలేని ధైర్యం వచ్చింది ఛీ అక్కరలేని వాళ్లతో ఎందాకా అతుకు పెట్టుకుంటాం? ఏదైతేమాత్రమేమి? ఏ సమయానికి ఏది చేయవలసివస్తే అదల్లా ధైర్యంతోనే చేసితీరాలనుకొంటూ బండి ఎక్కాను పరిష్కారంచేయలేని కొన్ని కొన్ని సమస్యలనుగురించి తీవ్రంగా ఆలోచించుటామే కాని తెలియక, వాటంతటవేపరిష్కారమౌతవి కావోలు ననుకొన్నానప్పుడు అంతటితో నా విషాద జీవితంలోని ఒకభాగం సమాప్తమైంది

నేను మా పుట్టింటికి వచ్చినతరువాత ఎన్నడు మాయింటికి రానివాళ్లుకూడా ఏదో ఒక వంకపెట్టుకుని మాయింటికి వస్తూండేవాళ్లు అట్లా-చిక్కిపోయావేం? ఏమన్నా జబ్బుచేసిందా? అనీ, మీఅన్నయ్య అత్తగారింటిదగ్గర ఉన్నాడు కావాల, ఎవరు తీసుకొచ్చారని, ఒక సెలవుంటావా, తొందరగానే వెళ్లాలా? అనీ ఇలా ప్రశ్నలమీద ప్రశ్నలు కురిపించేవాళ్లు అసలు విషయం వాళ్ళకు తెలియక కాదు నేను నేను విసంగా చెప్తానేమోనని. మా నోటిమీదగా చెప్పించి వినాలనీ, అలాంటి ప్రశ్నలతో మమ్మల్ని అవమానమూ బాధిస్తూండేవాళ్లు ఇక్కడకు వచ్చిన కొత్తరోజుల్లో మొగుడుకొట్టి వెళ్ళగొట్టాడట, అనీ, దీని వ్యవహారం మొగుడుకి తెలిసే అట్లాచేశాడట అనీ చాటు చాటుగా ప్రచారం చేస్తూనే వుండేవాళ్లు—అలాంటి వ్యవహారాలలో ఆరితేరినవాళ్లు కొంతమంది నన్ను బాగా ఎరిగున్నవాళ్లు ఇప్పుడే కాదు అప్పుడుకూడా నామీద మాట పడనిచ్చేవాళ్లు కాదు

నేనసలు ఇల్లువదలి పడిపంచలు చేరవలసి రావటం సత్యం నెపంతోనేకదా తన కారణంవల్లనేనీ విసంగా కావటాన సత్యం ఎంత బాధపడుతుంటాడు బాధపడడుమరి? సత్యానికి నాకువున్న పరిచయం తెలిస్తే సత్యమేకాదు హృదయంవున్న వాళ్లెవళ్లైనా బాధపడి తీరవలసిందే.

సత్యము నేను చిన్నప్పటినుండి ఒకేస్కూల్లో చదువుకుంటుండేవాళ్లం వాళ్లోపాటు ఇంకాకొంతమంది ఆడపిల్లలుకూడా వుండేవాళ్లు ఆ స్కూల్లో ఏకారణాల వల్లనోకాని సత్యం మా అందరికంటే పెద్దవాడైనప్పటికి చేరిచేరటమే మా క్లాసులోనే చేరాడు మాఅందరిలో సత్యం ఇము-లేకపోయాడు. మాకు ఆలస్యంగాను సత్యానికిత్వరగాను పాఠాలు వస్తుండేవి చివరకు ఆయనకు వేరేక్లాసుపెట్టి చదువు చెప్పవలసివచ్చేది మిగిలిన మా అందరిలోకి మల్లీ నాకు త్వరగా పాఠాలు వస్తుండేవి ఎప్పుడైనా మేస్టరుగారు మాక్లాసుకి సత్యాన్ని పాఠాలు చెప్పమనేవారు వాళ్లందరికీ చెప్పబోయి వాళ్లకు త్వరగా రాకపోవటాన విసుక్కుంటుండేవాడు నాకు చెప్పటం అంటే సరి చాలా సరదాగా చెప్పేవాడు చదువుకునేటప్పుడు ఎక్కువగా మే మిద్దరమే జంటగా తిరుగుతుండే వాళ్లం మా యిల్లు వారియిల్లు దగ్గరగానేవుండేవి పైగా ఎక్కడో ఏదోకొంచెం బంధుత్వంకూడా కలిసివున్నదని పెద్దవాళ్లు చెబుతుంటారు ఈ కారణాలవల్ల సత్యానికి ఫలానా వారమ్మాయినిచ్చి చేస్తారట అనిజనం అనవసరంగా వాదుకలు పుట్టించారు అప్పటికి నాకంతగా ఏమీ తెలియదు సత్యానికిమాత్రం బాగా ఏమోకాని కొంతవరకైనా తెలిసే వుండవచ్చు నాకుతెలిసిం

వల్లా సత్యానికి బాగా పాఠాలు వస్తాయనీ, నాకంటే సరదాగా పాఠాలుచెప్తాడనీ, ఏదైనా తెచ్చిపెడ్తా నంటేసరి నాకోసం ఎంతకష్టపడైనాసరే తప్ప కుండా తెచ్చిపెడతాడనీ,అంతవరకుమాత్రం తెలుసు స్కూల్లో తిరిమ్మా పిల్లలంతా అబద్ధాలాడుతుంటే వాళ్లకొని సత్యంమాత్రం అబద్ధం ఆడడనీ, సత్యం సత్యమేననీ ఇదొక వాడుక కూడా

అప్పుడు సత్యంఅంటే నాకుచాలాఇష్టంగానే వుండేది తరువాత నేనుకొంచెం ఎదుగుతున్న కొలదీ సత్యం సహవాసానికి మావాళ్లు నన్ను పోనిచ్చేవాళ్లు కాదు మాపెద్దవాళ్లు వాళ్ల పెద్దవాళ్లుకూడా బాగానే వుంటుండేవాళ్లు క్రూనావారమ్మాయిని సత్యానికి ఇచ్చి పెళ్లిచేస్తారట అని జనం చెప్పుకుంటూనే వుండేవాళ్లు జనం అవిసంగా చెప్పుకోగా చెప్పు కోగాచివరకు మా పెద్దవాళ్ళకుకూడా ఆ ఉద్దేశాలే కలిగినవి అంతలోనే నేను పెద్దదాన్నయాను

అంతకుముందే సత్యం చెబుతుండేవాడు ఇంకా కొద్దికాలానికి నిన్ను మీవాళ్లు చదువు మాన్పించ టానికి ప్రయత్నించవచ్చు నీవు మాత్రం చదువులో వలసినదేనని పట్టు పట్టుమని ఆయన చెప్పినట్లే ఇకస్కూలుకు పోవద్దన్నారు మావాళ్లు నేను పట్టు పట్టాను కాని లాభం లేకపోయింది నేను పెద్దదాననైన తరువాతకూడా సత్యం ఏదైనా పనిమీద మా యింటికి వస్తూవుండేవాడు మొదట మొదట సత్యానికి చాటుకు పోవాలో ఎదుట వుండాలో తెలిసేదికాదు నాలో ఏదోఒక కొత్త దనం రావటాన ఎదుటవుండటానికి సిగ్గుగా నే వుండేది నిన్న మొన్నటివరకు కలసిమెలసి తిరుగుతూ ఒక్కసారి చాటుకు పోయినా ఏమనుకొంటాడో నని వుండేది నాకు తెలియకుండానే రెండుపనులు చేస్తూనే వుండేదాన్ని సత్యంవచ్చినా మా అమ్మ తోనో మా నాన్నతోనో మాట్లాడి పోయేవాడుకాని నాతో ఏమంత ఎక్కువగా మాట్లాడేవాడేకాదు

ఒక్కనాడుమాత్రం చేతిరుమాలమీద పన్నిని మెలిక కుట్టుకుంటున్నాను నా దగ్గర సరిగా అలాంటిదే ఒకటివున్నది కాని సాదాగావుంటుంది, అదినీవు తీసుకుని ఇదినాకు ఇస్తావా అన్నాడు. అలాగే ఇస్తానన్నాను, ఒకసారి తనేమో కథ వ్రాశానని, ఆకథ ఫెయిర్ చేసి పెట్టమని అడిగాడు. అలాగేచేసి పెట్టాను అలాఆయన నాకేదైనా చిన్న చిన్న పనులు చెపుతుండటం నేను చేసిపెడు తుండటం అలవాటైపోయి ఎప్పుడుఏది చెప్పినా సరేలెమ్మంటుండే దాన్ని, ఒక్కసారి కోపంలో అన్నాడు నేను ఇప్పుడు ఏది చెప్పినా ఒక్క సారైన చెయ్యనంటావేమో అంటే అనవేమి? అది చెయ్యనని ఎందుకనాలి అన్నాను

కాదు సాధారణంగా ఇతరులు ఎప్పుడు ఏదో ఒకపని చెపుతూవుంటే విసుగ్గావుండదుమరి? అనే వారు నాకు అలావుండదని చెప్పేదాన్ని నిజంగా నాకు ఇంట్లో పనుంకంటే సత్యమేదైనా పని చెప్తే ఎంతో సరదాగా చేసిపెట్ట బుద్ధయేది నాకలా వుండటానికి ఆశక్తి ఆయనలోనే ఏదోవున్నది నేను అలాగే ఆయన ఏబస్తీకవెళ్ళా ఎస్తున్నారని తెలిస్తే సరి గాజులనీ, రిబ్బన్లనీ, ఏవేవో పనులు పురమా యించేదాన్ని ఆయన ఒక్కటికూడా మరచి పోకుండా తెచ్చిపెట్టేవారు అలా ఇద్దరం పూర్వం లాగానే స్నేహంగా వుంటుండేవాళ్లం తరువాత సత్యానికి వున్న ఆస్తి కాస్తా వాజ్యంలో చిక్కుకు పోయింది అది అప్పట్లో తేలేటట్లుగాకూడా లేదు అందువల్ల నన్ను ఎక్కడైనా వేరేఇచ్చి వివాహం చేస్తే బాగుంటుందని మావాళ్లు ఆలోచించటం మొదలు పెట్టారు అప్పటినుండీ, ఎప్పుడో ఏమోకాని సత్యం మా యింటికిరావటం మానివేశాడు నాకు వేరే సంబంధాలు రావటం ప్రారంభించాయి నిజంగా నాకే సంబంధం ఎంతమాత్రం ఇష్టంలేదు. అయినా మానాన్నముందు మావాళ్ళ పనిపిల్లకూడా ఎదురుచెప్పే వీలులేదు నాకువచ్చిన సంబంధాల్లో ఇంత నిక్షేపంలాంటి సంబంధాన్నే మావాళ్లు ఖాయం చేశారు

తరువాత రెండుమూడు రోజులకే నన్ను పెళ్లి కూతుర్ని చేశారు. నాకు పెళ్లికళరాలేదనీ, నాకీసం బంధంఇష్టంలేకపోవటానికి కారణం సత్యానికి నాకు ఏదో ఉండివుంటుందనీ, అమ్మలక్కలంతా అప్పుడే చెప్పుకోవటం ప్రారంభించారట అదే అలాఅల్లు కుని ఆలా అల్లుకుని మా అత్తగారు మా వారివరకు కూడా పాకింది అదుగో పులి అంటే ఇదుగోతోక అనేవాళ్లేకాని అసలక్కడ పులివున్నదో లేదో కాస్త ఆలోచించి తెల్చుకోగల విజ్ఞానం మనలో

ఎంతమందికున్నదీ? వాళ్లవీళ్ల మాటలునమ్మి మావారు, ఎలాగైనా పిల్లాజల్లా కలిగేటట్లుగాలేరు, పైగా సొమ్ముకూడా రాలేదని దీన్ని వెళ్ళగొట్టి ఇంకొక దాన్ని తెచ్చుకుంటే బాగా కట్నకొస్తుందని మా అత్తగారూ, ఇద్దరు ఏకమై నన్నీవిధంగా చేశారు ఎవరైనా అదేమని అడిగితే ఒక్కపనన్నా ఒళ్లువంచి చేసేదికాదనీ, చెప్పినట్లుగా వినేదికాదనీ, ఎదురు తిరిగి ఏది పడితే అదిఅంటుందనీ, అలాంటి దానితో మేమెట్లా కాపురం చేయించుకుంటామని చెపు తుంటేవాళ్లు నేను ఇక్కడకు వచ్చినకొత్తలో ఆ మాటలు పట్టుకొని మా అమ్మకూడా 'నీవు ఇక్కడ వున్నావుకదా అని పరుగెత్తుకొచ్చావా? లేపు వాళ్లింక జన్మన్నా కట్టుకుంటే నిన్నుకూడా మాకొత్తిన ఎక్కడ ఎక్కించుకుంటామనుకున్నా అయిన తరువాత వాళ్లుచెప్పినట్లుగా వినకపోతే ఎట్లాగనీ, వాళ్లు గిట్టినాపడాలి కొట్టినా పడాలి, తప్పుతుందామరి? ఈరోజుకే నేనుపడేది నేను పడటల్లా?' అనీ, చాటు చాటున కోప పడుతూ ఉండేది నా భాగ్యత, తనుమీద పడితేఎట్లాగా, అనే భయంవల్లను తిమకాతురు కాలం చేయటం లేదని లోకం నిందిస్తుందనీ జంకువల్లను ఆవేదనంతా భరింపలేకనో ఏమో, ఇలాంటి విషాదపరిస్థితుల్లో వున్న నన్ను ఆదరించటానికి బదులు ఒకొకసారి ఎంతో ఉద్రేకపడినా వళ్లబోసేది అలాంటి పరిస్థితుల్లో నా స్థితిమరీ అధ్వాన్నమైపోయేది నాకు శాంతి అనేది ఎక్కడ? ఎవరికైనా ఒకచోట దెబ్బతగిలితే ఇంకొకచోట విశ్రాంతిఉండాలి ఆ మాత్రంకూడా స్థానంలేనప్పుడు మనమింకా ఈ బ్రతుకు బరువును మోయగలిగేదెట్లా? ఫుట్ బాల్ ను తన్నినట్లుగా ఇటువస్తే వీళ్లొకతన్ను అటుపోతే వాళ్లొకతన్ను తన్నుతూవుంటే మనగతేంకాను? ఈ కష్టాలన్నీ ఎవరికి చెపితే ఎవరి హృదయంలో దాచుకోగలుగుతాను? ఈ అంతులేని కష్టపరంపర ఎప్పటికైనా దానంతట అది విరమించవలసినదేకాని ఎవరికి చెపితేమాత్రం ఎవరు తీర్చగలుగుతారు?

సత్యం వార్ధక్యం జయించి తనకుతగిన ఇంకొక అమ్మాయిని వివాహం చేసుకొని వార్ధక్యంతోపాటు జీవితాన్నికూడా జయించాడు ఎంత అదృష్టవంతుడు అని నేననుకుంటుంటానేకాని ఆయనకుమాత్రం ఆ విశ్వాసంలేదు అంటే తను వార్ధక్యం జయించ లేదనీకాదు, తగిన అమ్మాయిని, వివాహం చేసు కోలేదనీకాదు. జీవితాన్ని జయించానన్న విశ్వా సంమాత్రంలేదు నా వివాహమైన తరువాత ఆయన నేను రెండుమూడు సంవత్సరాలు మాట్లాడటమే సంభవించలేదు వారింట్లో వారెవ్వరూ మా యింటికి వచ్చేవారుకారు మేమెవ్వరమూ వారింటికి వెళ్లేవాళ్లంకాదు అందువల్ల ఎప్పుడైనా బజార్లో అలా కనబడుతూవుంటే దూరాన్నుంచీ చూపటమేకాని, దగ్గర్లో కలుసు కోవటంగానీ, మాట్లాడటంగాని జరిగేదికాదు తరువాత వారిఅమ్మకు చాలా జబ్బుచేసింది దాదాపు బ్రతకదన్న పరిస్థి తుల్లో మేము వారింటికి వెళ్లటం, తరువాత తరువాత వారుకూడా మా యింటికిరావటం జరుగుతూ ఉన్నది సత్యము నేనుకూడా మామూలుగానే మాట్లాడు తుంటుండేవాళ్లం మా పెళ్లిళ్లు కాకముందులాగా అంతచనువుగా మాట్లాడుకునేవాళ్లం కాదు ఎక్కు వగా నేను నా కష్టాలను గురించే చెపుతుండేదాన్ని ఆయన చాలాబాధపడుతుండేవారు నాకష్టాలు అలా చెప్పి చెప్పి ఆయన మనస్సును పాడుచేయటం నా కంత ఇష్టం ఉండేదికాదు అందుకని నేను మాఅత్త గారింటి దగ్గరనుండి వచ్చిన కొత్తరోజుల్లో ఏమిటి సంగతులు? అని ఆయన అడిగినా ఏమీలేవు సంగతులు అనేదాన్ని ఒకొకసారి నేను అలా అన్నప్పుడు నా పరిస్థితులు తనకు తెలియకేయటం లేదని ఆయనకుఎంతో కష్టంగావుండేది నేనేమైనా ఆయన్ను అడిగితే ఆయనకూడా చెప్పేవారుకాదు నేను నా కష్టాలనుగురించి చెప్పకపోతే ఆయన బాధ పడ్తారనిగానీ, నే నే చెప్పకుండా దాచుకోలేక పోవటం వల్లగాని ఎక్కువగా చెపుతూవుండే దాన్ని నేను మావారి మనస్తత్వాన్నిగురించిచెపుతూ వుంటే ఒకొకసారి ఆయనముఖం కోపంతోఎఱ్ఱబారి, విచారంతో కమిలిపోయేది వీరుమాత్రం తగిన ఆమెను వివాహం చేసుకొని వార్ధక్యంతోపాటు- జీవితాన్నికూడా జయించారు అన్నా నొకసారి ఆయన్ను విచారాన్నుంచి మరల్చటానికి నీలాంటి బాధలనుభవిస్తున్నంతవరకు నేను నా జీవితాన్ని జయించాననుకోలేను అన్నారు. ఆయనకు నామీద వున్న ఇలాంటి కరుణవల్లను, నన్నుపూర్తిగా అర్థం

చేసుకున్నందువల్లను, నాకు ఆయనమీద ఎంతైనా అభిమానము, గౌరవము ఆదరము ఉంటుకొని అంత కన్నా ఇంకేమీ లేదు. ఇదంతా ఇతరులు అర్థంచేసుకోవాలంటే సాధ్యమా? ఆలోచనలతో నిమిత్తం లేకుండా ఎవరిష్టంవచ్చినట్లు వారు చెప్పుకుంటారు

నేను మాయింటికి వచ్చినతరువాత అప్పటి కింకా మంచిచీర కట్టుకోనిగానీ, తలలో పూలు పెట్టుకోనిగాని ఎరుగను ఎందుకో ఒకసారి డ్రామాకు వెళ్లాలనిపించింది అందరుజేస్తూ నన్ను కూడ రమ్మంటే, సరేనని ఆరోజు ఇస్త్రీచీరకట్టుకొని ఇస్త్రీజాకెట్ తొడుక్కుని ఒకసారి అద్దంలో చూచుకునేటప్పటికి తల్లో పూలుకూడా పెట్టుకుంటే బాగుండుననిపించింది నాకు తెలియకుండానే నేను వెళ్లే దారిలోనే సుబ్బమ్మగారి ఇల్లుంది ఏకాలంలో నైనాసరే వారింట్లో ఏవో ఒకపూలు పూస్తూవుంటవి. మా పొరుగింటామే కదా అని పూలు కోసుకోటానికి వారింటికి వెళ్లాను అంతా ప్రొద్దుపోతుండటాన ఆమె ఒక్కతే వున్నది ఆ ఇంట్లో ఆమె నాకు ఎదురు వచ్చి ఎక్కడికి? ఏమిటి? అని అడిగిందాశ్చర్యంగా

డ్రామాకు వెళ్తున్నానన్నాను

డ్రామాకువెళ్తే ఇస్త్రీ చీర కట్టుకోవాలా? అన్నది మళ్ళీ

పదిమందిలోకి వెళ్లేటప్పుడు మామూలు చీరైతే ఏం బాగుంటుందని కట్టుకున్నాను పూలున్నవిగా మీచెట్టున - అంటూనే చెట్టుదగ్గరకు పోతున్నాను

ఎవరెవరు వెళ్తున్నారు డ్రామాకు? వెళ్తే పూలెందుకు? అని ప్రశ్నలమీద ప్రశ్నలు కురిపిస్తూనే వున్నదామె. నేనామె ప్రశ్నల్లో కాటిల్యాన్ని గ్రహించక పోలేదు నాఅంతటనాకు ఎన్నాళ్ళకో పూలుపెట్టుకోవాలనే కోరిక కలగటంవల్ల ఆమె మాటలను లక్ష్యపెట్టకుండా అలాగే పూలుకోసాను కాని ఆమెమాత్రం ఏవిధంగానైనాసరే నా ఉత్సాహాన్ని చంపివేయాలనే ధోరణిలోనే వున్నది. గచ్చుమీదకూర్చుని పూలు ముందువేసుకొని తల్లో పెట్టుకోటానికి వీలుగా మడుస్తున్నాను

భర్తదగ్గర లేకపోతే పతివ్రతలు పూలుపెట్టుకోరు అన్నదామె పుటుక్కున ఆమాట కొంచెం ముందగించిన నా ఉత్సాహపు పుటలలో ఒకపిడుగు పడినట్లైంది. అయినప్పటికి సమాధానం చెప్పకుండా

వుండటం ఏమంత బాగుండదని నవ్వుతూ ఎవరో చేశారని ఇప్పుడెలా ఎవరు చేస్తున్నారు? అన్నాను ప్రొంగిపోతున్న ఉత్సాహంలోనుంచి కొంచెం తెప్పరిలుచుకుని

'వనేమిటి? ఇప్పుడైనా భర్తదగ్గరలేనివాళ్లు భర్తమీద ప్రేమగలవాళ్లైతే పూలుపెట్టుకోరు. ఎక్కడదాకానో ఎందుకు? మాచెల్లెలి భర్త జైల్లో వుండగా మా చెల్లెలు ఒక్కనాడైనా తల్లో పువ్వు పెట్టుకో లేదుగదా! భర్తమీద ప్రేమగలవాళ్లెవరైనా అంతే అసలదిపతివ్రత లక్షణంకూడా.' అన్నదామె మళ్ళీకొంచెం ఉద్రేకంతో వాళ్ళచెల్లెలు పూలు పెట్టుకొనేదో లేదో నాకాజ్ఞాపకం లేదుగాని వారానికి రెండుసార్లయినా సినిమాలకనీ వాటికనీ, వీటికనీ ఎక్కడికో ఒక చోటికి పోతూనేవుండేది ఆమె భర్త జైల్లోవున్నాడని ఆమె మంచి మంచి చీరెలు కట్టుకోకపోవడంగానీ, సరదాగా వుండక పోవడంగాని ఏమీ వుండేదికాదు అంతామామూలు గానే వుండేది అన్ని విషయాల్లోను మామూలు గానే వుంటూ పూలెందుకు పెట్టుకునేదికాదో మరి నాకర్థంకాలేదు బహుశః ఏ శాస్త్రాన్నో పట్టుకుని అలావుంటేగాని పతివ్రతత్వము కామేమోననుకొని అలా చేసివుండవచ్చు

నిజమే ఆమెఅన్నట్లు ఆమె చెల్లెలికి భర్తమీద ప్రేమ ఎక్కువగా వుండటానే పూలుపెట్టుకోలేక పోయేదేమో వాళ్ళు భార్యాభర్తలు ఒకరికొకరు తగినవారు కావటాన బాగా మనస్సులు కలసిపోయే వుండవచ్చు వాళ్ళకు అన్నీ కలసివచ్చినవి వాళ్లు శుభసమయాల్లోనైనా కష్టసమయాల్లోనైనా మంచినే సంపాదించుకోటానికి అవకాశములున్నై కాని నేనో, నాకు నిజంగా వారిమీద అంత ఎక్కువగా ప్రేమలేనిమాట వాస్తవమే అది నాతప్పా? నాకు తగి నంతలో నేను కాంక్షించినవేవీ వారిలో లేకపోవటం తప్పు ఉన్నదేదో ఉన్నది లెమ్మని కొంత సాను భూతితో ఆలోచించుకుని ఆత్మసంతృప్తి అయినా చెందుతుండేదాన్ని ఇదివరకు నన్నివిధంగా చేసిన తరువాత అదికాస్తా పోయిందిమరి. దానికి నేనేం చేయగలను! ప్రేమవుండడం లేకపోవటం మాట అలావుంచి జీవితంలో సుఖసంతోషాలు ఎప్పుడైతే పోయవో సాధారణంగా అప్పుడే ప్రతివస్తువుమీద

ఇది రక్తవృద్ధిని చేయు విలువ గల వస్తువులచే తయారు చేయబడినది. మేహములు, నిర్బ్కాశ నిస్సత్తువ, ఒళ్ల నష్టము, అతిమూత్రము మొదలగు వాటిని ఖండించి, మంచిబలమును వీర్యపటుత్వమును కలిగించుటలో అద్భుతమయినది ఆరోగ్య సర్టిఫికెట్లు గలవు 2 డబ్బీలు చాలును

20 తులముల డబ్బీ రు. 2/-

పోస్టేజి ప్రత్యేకము.

పి. సి. ఏ. అండ్ కంపెని

ఆయుర్వేదసమాజం

కొరిదేపి, (నెల్లూరు జిల్లా)

కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహ మచ్చలు, సెగ. సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స, క్యాటలాగు ఉచితము.

జి. వి. రెడ్డి అండ్ కో

(రిజిష్టర్డు)

"భాస్కరాశ్రమము"

గోపాలపురం, తూ. గో. జిల్లా

ఆర్షరసాయనసాల

ముక్త్యాల, కృష్ణా

స్థాపితము 1925.


ప్రశస్తాయుర్వేదౌషధములకు నిలయము. ఏ మందు కావలసినను మాకు వ్రాయుడు. నమ్మకమైనవి లభింపగలవు

ఆయుర్వేదభూషణ

వేటూరి శంకరశాస్త్రి,

ఎ. ఎం. ఏ. సి.

Consulting Physician



విరక్తి కలగటం సహజం. నా వరకు నాకు ఇక్కడకు వచ్చిన తరువాత అలంకరణమీదనే అభిలాష నశించింది. అసలు ఏ వేళలోగాని ఆ అలంకారానికి సంబంధించిన ఏ వస్తువు కనపడినా అది నాకు సంబంధం లేనిదిగానే వుంటుంది ఎవరైనా సహృదయులు ముత్తయిదువా పూతురవు పూలు పెట్టుంటావేమని తల్లో పెడుతూవుంటే గట్టిగా వారించలేను గట్టిగా వారించటానికి చూచేవాళ్ళు ఇదొక వేషం అనుకోం టారనికూడా భయమే భర్త దగ్గర లేనంతమాత్రాన పూలు పెట్టుకుంటే పతివ్రతలం కాకుండాపోతామనే భయం నాకు లేకపోటాన అంతగట్టిగా వారించవలసిన అవసరంకూడా రాలేదు. ఆరోజు నా అంతట నాకే పూలు పెట్టుకోవాలనే కోర్కె అంత ఎక్కువగా ఎందుకు కలిగిందో నాకే ఆశ్చర్యమౌతుంది ఆరోజు నా మనోవైరాగ్యభావాన్ని తెరలు తెరలుగా ఆవరిస్తున్న పూర్వ సంస్కారాలను ఆ సుబ్బమ్మగారి ప్రశ్నపరంపర ఎక్కడికక్కడే పటాపంచలు చేసేసింది అంతే ఆ రోజుకీ ఈ రోజుకీకూడా నాకు మళ్ళీ తల్లో పువ్వులు పెట్టుకోవాలనే కోరికే కలగలేదు

ఏమిటోలే, మొగుడు వుండా అంటే ముష్టి కొచ్చినవాడూకూడా వుండా అన్నాడట అట్లా ఇప్పుడు నేనందరికీ అసలు ఎప్పుడైనా సాయంత్రమప్పుడు ఏమిటోనక నేనలా వాళ్ళింటికి వెళ్తే ఆ కృష్ణమ్మగారుకూడా అలాగే నేనుఎప్పుడో ఒకసారి వస్తాలెమ్మన్నా వినిపించుకోకుండా, ఆమాంతం పైటచెరగు పెంలవేసుకొని వాళ్ళఇంట్లోకి లాక్కెళ్ళి కూర్చోబెట్టుకొని ఇక ప్రారంభిస్తుంది పవంతా అయిందా? అంటుంది ముందు ఇంకా వంటకాలేదు మా అమ్మచూస్తున్నది వంటసరి అంటాను

మీ అమ్మ చూడకపోతే మీ వదినేం చేస్తున్నది అంటుంది మళ్లీ మా అమ్మకు కావలసిన వన్నీ అందిస్తున్నది అని నేనవగానే ఇక తనకేమీ సందు దొరక్క, ఊఁ లేక ఏమిటిలే నీ వనే బాగున్నది హాయిగా నిజంగా నాకీ పిల్లలుండబట్టిగాని లేకపోతేనా? అంటుంది వ్యంగ్యంగా అది నేను గ్రహించి - అంతహాయిగా ఉంటుందనుకుని పెళ్లి పోవాలంటే పిల్లలుమాత్రం అడ్డంవస్తారటలే, అనే దాన్ని. నేనెప్పుడు కనిపించినా సరే ఏదో రకంగా ఎత్తిపొడుస్తూనే ఉంటుందావిడ బయట చూస్తే ఈ విధంగా వున్నదా ఇక ఇంట్లో మాటేంటి ఏవిధంగా వుంటుందో

నేను ఇక్కడకు వచ్చినతరువాత వారు మళ్లీ పెళ్లి చేసుకోవటమునుందు అయిదారు మాసాలవరకు మా అమ్మ ఎప్పుడూ నా మీద కోపంగానే వుండేది తన కెవరివల్ల కష్టంకలిగినా ఆకోపమంతా కూడా నా మీదనే చూపిస్తూవుండేది ఆమె అలాచేస్తూ వుంటే, నేనీవిధంగా కాబట్టికదా నన్నీ రకంవిధంగా బాధించినా అని నాలో లోలోపల మరుగుతున్న దుఃఖం ఒక్కసారి పొంగులాగా వచ్చేది ఆ పొంగును ఆర్పటానికి నేను లేనిశక్తిని తెచ్చుకో వలసివచ్చేది

నేనెంత సార్థ్యంవిడిచి చెప్పినాకాని మా అమ్మ అసలు నేనేపని ఎగురు మాట్లాడివుంటానో, పనులన్నీ సరిగ్గా చేయలేదనో అనుమానంగానే ఉండేది ఆమె అవిధంగా నన్ను అనుమానిస్తూవుంటే ఆమె హృదయం లో ఎక్కువభాగం చీకటితెరలు ఆక్రమించినవేమో నన్నంత బాధపడేదాన్ని తల్లిని బిడ్డ అర్థంచేసుకో లేకపోవటం ఎక్కడైనా సంభవం, సహజంకూడా కావచ్చునేమో కాని కన్నతల్లి అర్థంచేసుకోలేక పోవటమంత అన్యాయం ఎక్కడా లేదేమో తనవాళ్లే అర్థంచేసుకోకపోవటంకంటె పైగా ఆపదలో కూడా ఉన్నప్పుడు మనుష్యుల కంటకంటే వేరే బాధ అనేది ఎక్కడ వుంటుంది?

వారు పెళ్లిచేసుకున్నదాకా అంటే ఇక నన్ను అక్కడకు పంపించే ఆశారేఖలు అంతరించేవరకూ మా అమ్మ నన్ను ఆ విధంగానే ఒత్తిడిచేసింది ఆ పరిస్థితుల్లో మా అమ్మతప్ప నన్ను ఆదరించటంలో మా వదినగారే, ఇంకా ఇరుగుపొరుగువాళ్ళయినా కొంత నయమనిపించింది వారు మళ్ళీ పెళ్ళిచేసు కున్నారు మా అమ్మ మనస్సు విచిత్రంగా మారి పోయింది ఆమె కెందుకో నా మీద జాలి జ్వరం కలిగినది ఆమె హృదయంలోని చీకటితెరలు చించుకుపోయినవి ఆమె హృదయంలోని వెన్నెల కాంతులు నామీద ప్రసరించసాగినవి కాని అప్పటి నుంచీ అంటే ఇక నేను నా యింట్లోనే వుండటం ఖాయమని తేలినప్పటినుంచీ నా కష్టాలు ఇంకొక రకమైన తీవ్రస్వరూపం దాల్చినవి. మా అన్నయ్య

వదినలు మాకు పూర్తిగా వ్యతిరేకమైనారు ఆఖరికి మా అక్కచెల్లెళ్లదగ్గరనుంచి కూడా వ్యతిరేకతే ప్రారంభమైనది అయినప్పటికీ ఈ భారాన్ని నాకంటే మా అమ్మే ఎక్కువగా మోస్తూ వుంటూన నాకు కొంత సులభమే అయింది కాని నే కొంత పనిచేస్తున్నా ఇంకా పనిచెయ్యటం లేదని, నాకు అంత ఖరీదుగల చీరెలు జాకెట్లు ఎందుకెక్కువాలనీ ఏకోరకంగా మా వదిన, అక్కచెల్లెళ్లు అందరు పేచీలు పెడుతూ నేవుంటేవాళ్లు అంటే దానికి కాపురమా కాలిపోయిందా? ఏ గుడ్డలిస్తే మాత్రం ఏం కట్టుకు నింట్లో పడుంటేదానికి? అనే ధోరణిలో మాట్లాడుకుంటూవుంటేవాళ్లు వాళ్ళెంతా అయినా వీటెని నే నేమంత లక్ష్యపెట్టలేదు నేనింకా ఎక్కువ విచారంలో మునిగిపోటానికి వేరే కారణం వున్నది

మా నాన్నగారు నా చిన్నతనమందు, అయిన తరువాతకూడా కొంతకాలంవరకూ, మనిషిని చూస్తేనే భయంగాను, ఎంతో హుందాగాను వుంటేవారు అలాంటివారల్లా ఒక్కగానొక్క కొడుకైతే మా అన్నయ్య కూడా తనమాట వినకపోవటం, కేవలం భార్యను వాళ్ళవైపు వాళ్ళను వినకవేసుకుని ప్రతి దానికి కయ్యానికి కాలుదువ్వటం, ఒక్కడుగదా ఏవిధంగానైనా చదువు చెప్పించి అభివృద్ధిలోకి తీసుకురావాలంటే చదువుకోకపోగా ఎక్కడ అప్పులు పుడితే అక్కడల్లా నోట్లువ్రాసి అప్పులు చేయటం, ఇవన్నీ మొదలుపెట్టేసరికి అదోక విచిత్రంగా మారిపోయారు అంతకుపూర్వం వున్న గంభీరత, ఇంట్లోవాళ్ళను గడగడలాడించటం అదంతా మారిపోయింది మరీ మా సంసారం అట్లా అయిన తరువాత ఆయన కవలు మరేపోయింది ఆయన మనస్సుతోపాటు ఆరోగ్యం కూడా పూర్తిగా చెడిపోయింది నే నిక్కడకు రావటాన్నిగురించి మేమంతా అనేకవిధాలుగా కిందా మీదా పడుతూ వుంటేవాళ్లమూ? ఆయన ఒక్కనాడైనా నాతో ఏమిటిది అనిగాని, నీవు వెళ్లు, వెళ్ళవద్దు అనిగాని ఒక్కసారికూడా నోటా పల్లాపట్టి అడిగిన పాపాన పోలేదు మానవుడు కాని మా అమ్మ ఇలా మెదలకుండా వూరుకుంటే ఎట్లామరి? అసలు సంగతేమిటో కనుక్కురారాక అని అనగా అనగా ఒకసారి కాలోజు బయలుదేరి వెళ్లారు మా అత్తగారి వూరికి, వెళ్ళటం కూడా వారింటికే వెళ్లారు. ఎందుకలా పంపించాలిసొచ్చింది? ఎన్నడు మాపోటివాళ్ళకన్నా ఎదురు చెప్పే పిల్లకాదే మా పిల్ల లందర్లోకి ఈ అమ్మాయి ఇంకా నిదానమైనది ఏమిటిదంతా? అని అడిగారట వారిని

మీ పిల్ల మీకు ఎదురు చెప్పకపోతే అందరికీ ఎదురు చెప్పదని నమ్మక మేమిటి? అది ఎన్నెన్ని చిత్రాలు చేసేదో మీకేం తెలుస్తుంది మేం చెప్తే మాత్రం మీరు నమ్ముతారా? అని మా అత్తగారు అందుకున్నదట

మీ రుండండి మిమ్మల్ని కాదు నే నడిగింది ఆయన్ని సమాధానం చెప్పనివ్వండి అన్నారట మా నాన్నగారు

ఇంకా ఇంతమంది చెప్పటాని కేమున్న దక్కడ? ఎవరుచెప్పినా అదే—అన్నారట వారు సరే మీ అల్లుడిచేతనే చెప్పించుకోండి నేనొద్దన్నానా అని మా అత్తగారు అన్నదట

ఒకరడిగే దేమిటి ఒకరు చెప్పేదేమిటి నా జోలి ఒకరి కెందుకు? నా యిష్టం వచ్చినట్లు నేను చేసుకుంటాను ఒక రెవరు నన్నడిగేటాని కసలు— అని వారు కోపంగా మాట్లాడారట

ఇట్లా తొందరపడి మాట్లాడినంత తేలికగా పోతుందా అబ్బాయి చేసుకున్న తరువాత అని మా నాన్నగారు అనేటప్పటికి

పోకపోతే చేతనైందేమైనా వుంటే చేసుకో పోయి ఇదిమొదలు చేసుకుని నా వాకిలిచాయలకు రాకోకండి ఎవరైనాసరే—అని లేచివెళ్లారట అంతే అప్పటినుంచీ ఇక నా విషయంలో ఆయనకు పెద్ద విచారం ఏర్పడిపోయింది మనస్సులో ఆయన వ్యాధి కూడా ఇంకా ఎక్కువ కావటం మొదలు పెట్టింది వారు మళ్ళీ పెళ్ళిచేసుకున్న తరువాత ఆయన వ్యాధి ఇంకా ప్రబలమై చివరకు ప్రాణాలు కూడా విడువవలసి వచ్చింది మా నాన్న ప్రాణం పోయేటప్పుడు ఆ బాధ చూడలేక నేను చాటుకు పోయి కళ్ళనీళ్ళు పెట్టుకుంటున్నప్పటికీ ఆయన ప్రాణం పోయేటప్పుడు కూడా నన్నే తలుస్తూ వుండటం నాకు కూడా వినబడుతూనే వున్నది తను పోతున్నానే అనీ, నేను కష్టంలో వున్నాననీ, నాకు బాగా జరుగుతుందో జరగదోననీ, ఆయన

భయం. అందువల్లనే ఆయన నన్నంతగా తలుస్తూ ప్రాణాలు వదిలారు.

అప్పటినుంచీ ఇక నా కష్టాలు అడుగుతారు. అంతకుముందు నే ననుకుంటుండేదాన్ని—జరిగిందేదో జరిగింది మా అమ్మా నాన్న బాగుండగానైనా నేను చనిపోతే బాగుంటుందని కాని నేను జీవితంలో వేటికి భయపడ్డానో అవల్లా నాకే జరుగుతూ వచ్చినవి అక్కడినుంచి ఇక్కడికి రావటం ఇంటికి దూరమై నెట్టుకొనేందుకు వచ్చినట్లయిం దిప్పుడు నాపని మా అమ్మ కిప్పుడు నామీద ఎంత ప్రేమవుంటే మాత్రం ఏంచేయగలుగుతుంది! మా నాన్న వున్నప్పుడే అంతంత మాత్రమాయె మా నాన్న పోయిన తరువాత మా అమ్మ నోరెత్తటానికి వీలులేకుండా పోయిందా యింట్లో ఆమె మా అన్నయ్యదగ్గర మనోవర్తి పుచ్చుకోవలసిన పరిస్థితుల్లో ఇంకా నన్నేం పోషించగలుగుతుంది! ఈ పరిస్థితుల్లో నా పౌరుషం కోసమని నా భారాన్ని కూడా ఆమె మీద మోపి ఆమెను బాధించేకన్నా ఎన్నికష్టాలైనా రానీ, నా భారాన్ని నేనే మోయాలి ఈ పని చేయాలంటే మళ్ళీ అక్కడికి వెళ్ళక తప్పదు ముమ్మాటికీ తప్పదు. కాని నిజంగా అలా చేయగలనా! ఏమిటో నిరాశామూలాన కలిగే నిస్తబ్దతవల్ల అలా అనుకోవటమే కాని చెయ్యక ఏంచేస్తాను! జీవితంలోని ఈ నిస్తబ్దత సర్వనాశానికే దారితీసేదిగా కనబడుతూ వుంది ఈ నిస్తబ్దతనుంచీ బయటపడాలి అంటే తప్పకుండా మళ్లీ అక్కడికి వెళ్లాలి ఇప్పుడు అక్కడి పరిస్థితులు వెనకటి పరిస్థితులు కావు. ఆనాటి అత్తగారు లేదు. వారిలో కూడా వయస్సును బట్టి అయితేనేం, అనుభవాలనుబట్టి అయితేనేం, ఆనాటి ముందుదుడుకుతనమూ లేదు. నిజంగా అంత ముందుదుడుకుతనమే ఉంటే మళ్ళీ రమ్మంటారా! పరిస్థితులు మార్పు మానసికమైన మార్పుకూడా తోడ్పడవచ్చు. ఈ అవకాశాన్ని పురస్కరించుకుని వారిలో మార్పు తీసుకురావటానికి ప్రయత్నం చేయాలి ఈమాత్రం నేను చేయలేకపోతే నా బాధలు నాకే కాకుండా ఇతరుల కష్టాలను ఇనుమడింపచేయటానికి కూడా తోడ్పడతవి నా క్షేమంకోసం కాకపోయినా కనీసం నా సంబంధీకుల క్షేమంకోసమైనా మళ్ళీ అక్కడకు వెళ్లితీరాలి కాని అబ్బబ్బ నా జీవితాన్ని నేనే ఒకసారి పునరాలోకనం చేసుకుంటేటప్పటికి ఆ సంఘటనలన్నీ కళ్ళల్లో కదను త్రొక్కుతూ హృదయంలోకి దూసుకుపోతున్నై. ఈ ఆలోచనలతో నా మెదడు చుట్టలు తిరిగిపోతూ వున్నది ఈ బాధలతో నా హృదయం రక్తాన్ని చిమ్ముతూ వున్నది నా తెలివితేటలు ప్రతిభ, యవ్వనము అన్నీ మిళితమై మనసై ఈ చుట్టలు తిరిగిన రక్తపు చేరులలో కలసిపోయినవి ఇంకా నాకు స్వతంత్రతేమిటి? ఆలోచనేమిటి? నిర్ణయమేమిటి? ఈ సమాజంలో ఇదేనా నా స్థానం? ఇదేనా భారతనారీమణుల సౌశీల్యసంప్రదాయం? ఇదే కాబోలు భారతనారీమణులు గవర్నర్లుగా వుండటం, మంత్రులుగా వుండటం, విదేశాంగ రాయబారులుగా వుండటమూను!





సీతారామ లక్ష్మణులు.

దెందుకూరి శిథిల శిల్పసంపద

★

శ్రీ కో. రాఘవాచారి

నైజాముమండలములోని మధిర తాలూకాకు చెందిన దెందుకూరు గ్రామములో ఆంజనేయ స్వామి దేవాలయము ఒకటి కలదు. ఈ ఆలయ ప్రాంగణములో ఒక సత్రమును నిర్మించు సదుద్దేశ్యముతో శ్రీమతి కపిలవాయి సీతమ్మగారు ఆలయపు దక్షిణభాగములో పునాదులు త్రవ్వించుచుండగా రెండున్నరగజముల లోతున, ఒకదానిపై నొకటి పేర్చియున్న విగ్రహములు ఇరువదిఒక్కటి బైట పడినవి ఇక్కడి బొమ్మలో వాటిని చూడవచ్చును

క్రింది వరుసలో పద్మాసనస్థులైనవారు ఏడు గురున్ను, వెనుక నిలచియున్నవా రైదుగురున్ను చేరి పన్నిద్ద రాళ్వార్లు ఇరుప్రక్కల త్రిభంగిని, నిలచియున్నవారు ద్వారపాలకులు. మధ్యభాగములో సీతారామలక్ష్మణులు లక్ష్మణునికి కుడిప్రక్కన గరుడా ళ్వారు పై వటములో సీతారామలక్ష్మణుల మూర్తులు పెద్దవిగా చూపించవచ్చు

వాని పీఠములు ప్రత్యేకముగా పద్మములుగా మలచుటకు వీలులేకపోవుటచేత కాబోలు, పాదముల దిగువ పద్మములను అర్థశిల్పముగా మలచినారని యూహించవచ్చును. విగ్రహములకు దిగువనున్న కాల్లుపలకల రాతి మేకులనుబట్టియు, విగ్రహముల చిన్న పొడవునుబట్టియు (మూడున్నర అడుగులు) ఈ విగ్రహములు ఏదోనొక పెద్దదేవాలయ ప్రాంగణములో నిర్మించిన చిన్న కోదండరామస్వామి ఆలయములో ప్రతిష్ఠ చేయబడియుండునని యూహించ వీలగుచున్నది

ఈ ఆంజనేయ ఆలయప్రాంగణములోనే ఈ విగ్రహములు దొరకుటకు రెండు నెలలు ముందుగా, నాల్గున్నర అడుగుల ఎత్తుగల ముఖమంటప శిలయొక్కటి లభించినది. దీనిపై, ప్రాచీనాంధ్ర లిపిలో ఎనిమిది పంక్తుల దానశాసనమొకటి ఉన్నది. అది ఇది

"స్వస్తి శ్రీ మహామండలేశ్వర మన్మ భా
గి గణపయ రాజులు కొలని కేశవ
దేవరకు రెండు మట్తురులు వేసవి వా
న కాలాలు ఆచంద్రార్క స్థాయిగా నిస్తిమి"

దీనిబట్టి ఈ ప్రాంతములోనే కేశవస్వామి ఆలయము ఒకటి పెద్దగ వుండియుండునవియు, పైన చూపిన కోదండరామస్వామి ఇత్యాది విగ్రహములు ఆ కేశవస్వామి ఆలయములో నుండిన చిన్న దేవళము లోనివైయుండునని వూహించుచున్నాము.

పైన చెప్పిన (ఆంజనేయస్వామి) ఆలయములో ఇంతకు పూర్వము, ఈ రీతిగనే ఆంజనేయ విగ్రహము, రెండు శివలింగములు, పూర్వపు దేవాలయమునకు సంబంధించిన పునాదులు, బైటపడినవట. గ్రామీణులలో పెద్దలైన శ్రీ కపిలవాయి కృష్ణయ్యగారు ఆంజనేయ విగ్రహమును మాత్రము నేటి ఆలయములో ప్రతిష్ఠించి, శివలింగములు భిన్నమైనందున ఆలయప్రాకారములోనే పూడ్పించిరట. నేటికిని, ఆలయప్రాంగణములో రెండు పాత పానవట్టములు, వినాయకుని విగ్రహము, దేవీ విగ్రహములు విడిగా కనబడుచున్నవి.


ఈ పెందుకూరు గ్రామము నూరు, నూటయాభై సంవత్సరముల పూర్వము ఏర్పడినదని, అంతకుముందు ఈ ప్రదేశములో సారంగపట్టణము పేర ఒక పట్టణము వుండెడిదని ఒక శ్రుతి. ఈ పట్టణము అనేక శైవ, వైష్ణవ దేవాలయములకు ఆటపట్టని ప్రసిద్ధి.

దొరికిన విగ్రహములు విరివిగా శైవ, వైష్ణవ సాంప్రదాయములకు చెందియుండుటనుబట్టి, ఈ జనశ్రుతి సత్యమే యైయుండునని మనవిచేయుచున్నాము. శాసనపు లిపి కాకతీయ యుగమునకు అనంతరపు లిపివలె గోచరించుచున్నది. కాకతీయులు పరమశైవులు. వీరి పతనానంతరము, తెనుగు దేశము నేలిన రెడ్డిరాజులు శైవులే అయినను,



పన్నిద్దరాళ్వార్లు

శ్రీరంగమునుండి, ఉత్తరాదికి వచ్చిన వైష్ణవస్వాముల బోధవల్ల వైష్ణవాలయములుకూడ కట్టించినట్లు కొండ కొండవంటి వైష్ణవ క్షేత్రములు సాక్ష్యమిచ్చు చున్నవి. పన్నిద్దరాళ్వార్లు, గరుత్మంతుడు, (బహుశా ఆంజనేయస్వామికూడ యుండియేయుండును) ద్వార పాలకులు చేరిన పిండోలగముతో సీతారాములకృష్ణు లుండిన పూర్ణ వైష్ణవ సాంప్రదాయము కడపటి రెడ్డి



దానశాసనము.

రాజులకాలములో గాని కడతేరియుండదనియూహించుచు, ఈ విగ్రహములు పదునైదవ శతాబ్దము నాటివై యుండునని యూహించుచున్నాము. (వైఖానస మును, ఈవిగ్రహములను ఒకే కాలమునకు చెందిన యుండునను యూహ సత్యదూరము కాకపోయినను, నిర్ధారించి చెప్పుటకు వీలులేనిది) శిల్పమైనను మూర్తి వైష్ణవమత సాంప్రదాయ విజృంభణకు నాంది రూప మగు సాంకేతిక సాంప్రదాయము ననుసరించినట్లున్నది గాని, దేశమునందు స్థాయిగానుండి, పూర్ణ వికాసము నొందిన శిల్పసంపదకు చెందినట్లు లేదు విన్యాసములో కాకతీయ సాంప్రదాయమునకు చెందిన లాలిత్యము గోచరించుటలేదు అట్లని విజయ నగరకాలపు పూర్ణవికాసముకూడ కనబడదు ఈకారణములచే, ఈ విగ్రహములు కాకతీయ, విజయనగర కాలములకు నడిమికాలమునకు చెందినవని వూహచేసినాను విగ్రహములన్నియు ఒకదానిపై నొకటి పేర్చి, భూస్థాపితము చేయబడియుండుటను బట్టి ఏభామినీసుల్తాను కాలములోనో ఇవి నాశనము చేయబడునను భయముకలగ, భక్తులు కీటివి భూగర్భమున దాచి, ప్రాణరక్షణకు దక్షిణాదికి తరలిపోయిందురేమో యని వూహించవచ్చును కనుక ఈప్రాంతము నందు విరివిగా భూగర్భపరిశోధన చేసినచో పైన చెప్పిన సంధికాలపు సంఘచరిత్ర నిర్మాణమునకు సాయపడగల శిలాశాసన విగ్రహసంపద విరివిగా లభించునని మనవి చేయుచున్నాను.

పోయిన పుటలు



శ్రీ అంగర వెంకటకృష్ణారావు

నేను ఆదవపుజిల్లా మేజిస్ట్రేటువద్ద క్యాంపు గుమాస్తాగా వున్న రోజులలో జరిగిన వొక సంఘటన, నన్ను మూలాంతంగా వొక దశాబ్దానికి పైగా వెనక్కు నెట్టింది

ఆ రోజులలో నాకు రోజూ ఒక అరగంట సంక్షిప్తలేఖనం, సుమారొక గంట టైపుపని వుండేది మా ఆఫీసరుగారు న్యాయమైన ప్రభుత్వాధికారి, నిజమైన ప్రజాసేవకుడు ఇంటికి రావొద్దని చెప్పిన గజెటెడ్ ఉద్యోగి నా యెరికలో అతనొకడే

కాని నే నక్కడ అట్టే కాలం మనలేకపోయేను. అక్కడ నా జీవితం నిర్మానుష్య ద్వీపంలో 'క్రూసో' బ్రతుకులా వుండేది మోసం ఉచ్ఛ్వాస నిశ్వాసాలుగా జీవిస్తూన్న ఆ ఆఫీసు ఉద్యోగుల మధ్య నాకు వూపిరాడలేకుండేది కాదు నిర్వ్యాపకంగా వున్న నిముషాల్లో, సంఘానికి, జీవితానికి, నాకు గల సామరస్య వైషమ్యాలు వూహాకందక, శూన్యంలో మనసు కరిగి కలిసిపోవడం పరిపాటిగా వుండేది

అట్లాంటి సమాధిపరిస్థితిలోనే వున్న వొక నాటి మధ్యాహ్నం బంట్రోతు వచ్చి 'బాబూ— చిన్న పిటీషను టైపు చెయ్యండి' అని బ్రతిమాలేడు. సమాధిలో వుంటే, ఆ కాగితం అందుకుని, అప్రయత్నంగా చివరవరకూ చదివేను

'ఎవరిదోయ్ యీ పిటీషను?'

'ఒక బీద బ్రాహ్మణుడిదండి'

'అతనిని పిలు' బంట్రోతు వెళ్ళేడు

పిటీషను వ్రాసిన ఆ సామి వచ్చేవరకూ నా మనసు దట్టమైన పొగమంచు క్రమ్మిన హేమంత చంద్రికారాత్రివలె వుంది అతను వచ్చి నాముందు నిలబడ్డాడు—లోతుకు పోయిన బుగ్గలు—చెవు కాలపు జులగ కొత్తరు యూవక్తూ తెల్పి చేయగా మిగిలిన బొమికలలోను! జరిగిపోయిన రోజులను కబళించిన విస్మృతి అనే చీకటిని చీల్చ ప్రయత్నిస్తూంది నా జ్ఞాపకశక్తి విస్మృతిరాహువు దవడలు బిగువులు తూంటే, క్రమేపీ జ్ఞాపకంలోకి వుదయిస్తున్నాడా వ్యక్తి—అదంతా వొక పెద్ద అపశకునములా వుంది అతని ఫాలభాగం వెడల్పై, కాంతి తేరి, బాలారుణ బింబంకంటె కుంకుమరేఖతో విరాజిల్లింది తరుణ రక్తం పూరించి బుగ్గలు మిసమిసలాడేయి అన్యాయమైన ప్రభావం వల్ల తేజస్సు కలిగిన ఆ నేత్రాలు తిరిగి తళుకులు పలికేయి కరటంగా ఛాతీ లేచింది దంతలలో కంపలు కళ్ళెచ్చులు తిరిగేయి పదిహేళ్ళ క్రిందటి విగ్రహం నామదిలో పొడచూపింది

'పతంజలిశాస్త్రిగారూ! నేను జ్ఞాపకం వున్నానా!' హఠాత్తుగా అతని కవ్వ నేత్రాలలో గుడ్లు మరీ లోతుకు కుంచుకపోయేయి

'లేదండి!' చిరిగిపోయిన డప్పులా ఆ గొంతు భయపెట్టింది అతను యింటికోసం వ్రాసిన అర్జీ కాగితం నా చేతులోంచి జారి క్రింద పడిపోయింది ఒక ధర్మాత్ముడు తన యిళ్ళలో వొకటి సద్బ్రాహ్మణ కుటుంబానికి నివాసంగా యిచ్చేనిమిత్తం కేటాయించి, ఆ అధికారం జిల్లా కలెక్టరుకిచ్చి చనిపోయేడు—ఆ యిల్లు తనకిమ్మని అర్జీ దాఖలు చెయ్యబోతున్నాడీ సద్బ్రాహ్మణుడు!

'శాస్త్రిగారూ, మీరు పీఠనగరంలో కొన్నాళ్లున్నారు కదూ?'

'అవునండి' అతను తడబడ్డాడు 'కాని మీ పేరులో నాకు తెలీదు నేను మీ రనుకున్న మనిషిని కాను—మనిషిని పోలిన మనిషుంటాడు' ఆ మాటలలో జాలి, దొంగతనం, విసుగు, యస్కేపిజం, కుస్తీలు పడుతున్నాయి

నా మానసఫలకమీద గతించిన రోజులు, ఆటలు, నవ్వులు, రెప్పపాటు దృశ్యాలుగా మనో స్మృతితో విరిసి, కరిగి, మాయమౌతున్నాయి.

'మీరు అంజనేయస్వామిమందిరంలో సుమా

నైజేల్లుండి 'ఘన' పరీక్షకు చదువుతున్నారు కదూ?' అతని పసిచెయ్యి అప్రయత్నంగా ముఖాన్ని కప్పింది. గదిలోకి జొరబడిన తటిత్కాంతి మెరుపై పోగానే మాయమైనట్టు, వెనుదిరిగి అతను వెళ్ళి పోయేడు. అప్రమత్తుడనై వున్న నా మనసింకా శూన్యంగానే వుంది. బుర్రలోకేమీ అర్థంకాక నోరెల్లబెట్టి 'మొతకు బాబీ వంగుయు' అన్నాను. నా దృష్టి భూపతనమైన 'పతంజలి శాస్త్రి' సంతకంమీద పడింది.

* * * *

ఉదయం ఆరుగంటల వేళ పసుపుపచ్చని నీడలు పొడవుగా వ్యాపింపచేస్తున్న శీతాకాలంలో పొగ మంచు కరిగి తుషార వర్షాన్ని భ్రమింపచేస్తోంది. లెక్కలు చెయ్యడానికి చాపేసి కూచోగానే వొక యిత్తు గేలు అంటుపొడిచింది. 'మొర్రో' అని కేక పెట్టి గంతేసాను. రెండు మూడు నిమిషాలు గడిచేక మఠం లోంచి వచ్చిన ఆ వ్యక్తి వొక మంత్రం వెయ్యగానే బాధ పటాపంచలైంది. ఆ తరువాత మా యింట్లో పెద్దవాళ్లు కనుక్కోగా తెలిసింది అతను చదువుకోడానికి ఆ వూరికి వచ్చేడని—అతని పేరు పతంజలిశాస్త్రి—పద్దెనిమిదేళ్లవాడు.

ఆంజనేయస్వామి మఠం వొక జమీందారుని దానిలో వేద పాఠశాల వుంది. పండితులకు వైదీకం, వటువులకు బ్రాహ్మణీకం నేర్పుతూ వుండటంచేత అన్నదానం సన్నగిల్లింది—ఒకసారి చూసినవాడు గురు శిష్యులు బంపులు గుంపులుగా చేరి, వర్షాకాలపు కప్పలవలె వారి దమకాలు ఆగ్ పవిగా వల్లించేవారు ఎగవేస్తే పది పదిహేను దినాల వరకూ నీళ్ళ తుంటేవారు కారు. కాని ఆ మఠం నా వంటి పిల్లకాయలకు చాలా సదుపయోగపడేది—వింక దాని మండపంమీద దొంగాట లాడుకుంటూ, పొగడ చెట్టెక్కి పళ్లుతింటూ—వెనకప్రక్క చెరువు వంటివున్న పెరటిలో శాదం చెట్టుమీద కోతి పిల్లిన గజ్జి అను కుంటూ హాయిగా వుండే వాళ్లం. అందరికన్నా పెద్ద ఆటలలో 'లీడరు' నేనే—నాకు ఆంజనేయులనే 'అసిస్టెంటు' వుండేవాడు. వాడు పేరుకు తగ్గట్టూ మహా అల్లరి చేసేవాడు. నేనూ అల్లరి చేసేవాడిని, కాని తెలివిగా పనిచేసేవాడిని. ఆంజనేయుల్ని సాధారణంగా పెద్దవాళ్లు మొదర మందం చేస్తూండే వారు.

పతంజలిశాస్త్రి వచ్చిన రెండో నాడు ఉదయం నేను మా వీధి చావడిలో చదువుకుంటూంటే గంభీర స్వరంతో అతని గదిలోంచి వినవస్తోంది,—'కిరీటినం గదినం చక్రిణంచ తేజోరాశిం సర్వతో దీప్తిమన్తమ్ పశ్యామిత్వాం దుర్నిరీక్ష్యం సమన్తా ద్దీప్తానలార్కద్యుతి మప్రమేయమ్.' నాకా వాక్యాల కర్థం తెలియనప్పటికీ, ఆ గీతా వాక్యంలోని శక్తి, శంఖారవంవలె సరదేని శాస్త్రి కంఠగాంభీర్యం నన్నటు ఆకర్షించేయి. మళ్లం చెప్పక్కా శాస్త్రి గది తలుపు జన్నలను తలుపు ఓరోరగా వుంది. లోనికి జొరడానికి జంకు కలిగింది. కాని ఆ గీతాప్రవంతి బుసగ బుసగలై, నురగలు క్రక్కుతూ, తుద కొక మహా ఘూర్ణికగా ప్రవహిస్తోంది 'దంష్ట్రా కరాలాని చ తే ముఖాని దృష్ట్వైవ కాలానల సన్నిభాని, దిశో న జానే న లభే చ శర్మ ప్రసీద దేవేశ! జగన్నివాస' తలుపు తోసేను. నీలివర్ణం పట్టుపంచ ధరించి, విభూతి త్రిపుండ్రాంకితములైన ఫాల భాగము దండలు కలిగి, గాయత్ర్యుపాసనాలబ్ధమైన ఓజస్సుతో రెండవ సూర్యునిలా ప్రకాశిస్తున్న శాస్త్రి, పూర్వోత్తులు కలిగింది శంకరుని పటానికి తగిలిస్తున్నారు.

'రా అబ్బాయ్' నేను లోన ప్రవేశించా. విశాల నేత్రాలు స్నేహపూర్ణాలు ప్రసరిస్తున్నాయి.

'నీ పేరేమిటబ్బాయ్'

'గోపాలం—శాస్త్రిగారూ మీరింతాకా చదువుతున్నదింకా చెప్పరండి.'

'బాగుందా చదువుతాను 'యథా ప్రదీప్తం జ్వలనం పతఙ్గా విశన్తి నాశాయ సమృద్ధవేగాః తథైవ నాశాయ విశన్తి లోకాస్తవాపి వక్త్రాణి సమృద్ధవేగాః' ఇది యిలా ఎంత చదివినా, విన్నా బాగుంటుంది. కాని మీరేం చదువుకుంటున్నావు?'

'ఐదో ఫారం'

'ఇంత చిన్నవాడివిలా వున్నావే అప్పుడే ఐదో ఫారం కొచ్చావా!'

'మరి మీరింత చిన్నవాళ్లు కదా మీ కన్ని వచ్చాయా!' శాస్త్రి మందహాసం చేసేడు.

ఈ లోగా నోటి కద్దంగా వెయ్యి పెట్టుకుని నైలులా కూతపెడుతూ ఆంజనేయులు మళ్లం

ఇంట్లోకి నా కోసం అటూ యిటూ పరికించి, వణ్ణాగదిలో చూసి, వొక్క గంతున లోన ప్రవేశించేడు వాడికి కొత్త లేదు—నా కంటె వొక్క యేడాది చిన్నైనప్పటికీ మాకు క్లాసులు తక్కువ. ఒస్తూనే గది అంతా కలయ చూసేసు శాస్త్రి వేపు చూసి 'నా కొక్క పుదొాత్రి యివ్వండీ' అని అడిగేడు.

'వీడు నా స్నేహితుడు—అంజనేయులు', పతంజలిశాస్త్రి నవ్వేడు — పేరు చెప్పక్కర లేకుండానే తెలుస్తోంది'

అంజనేయులు శాస్త్రివేపు తీక్షణంగా చూసి, పళ్లికిలించి నవ్వి, రెండు కాళ్లూ యెగరేసి 'అక్క ధాస్ కృతాస్ బాగా పాల్చేసేవే లబ్బులబా, లబ్బులబా, లబ్బులబా' అని గంతులేసి, తిరిగి హేళనగా నవ్వుతూ పరుగెత్తేడు. శాస్త్రి వేపు నేను ఉదాసీనంగా చూసి 'వెంకి నెగడ' అన్నా. వాడి తరఫున క్షమ వేడుకుంటూన్నట్టు శాస్త్రి 'కాదు వాడు మంచివాడే' అని బంతి పువ్వురంగు శాలువపై మీద కప్పుకున్నాడు. 'జాగ్రత్తగా వుండవలసిన వాడివి నువ్వే నువ్వు బాగుపడతావు' నేనప్రయత్నంగా అన్నా 'ఉంటారా యిక్కడ కొన్నాళ్లు?'

'ఉండాలనేవచ్చా' అంటూ అతను నా కళ్లలోకి తీక్షణంగా చూసేడు

మఠంలో ఆరాధన తక్కువగా వుండేది పూజార్లు ఆ ఆవరణలోనే నివసిస్తూండేవారు పిల్లల నందరం కూడి ప్రతి సాయంత్రం 'భజన' పేరిట ఏవో పాటలు పాడే వాళ్లం. అంజనేయులు కన్నడ పాటలు అపశృతిలో నక్క కేకలులా పాడే వాడు అక్కడ వొక బొక్కి హార్మోనీ కూడా వుండేది

ఆవేళ సాయంత్రం నేను కృతిలాగుతున్నాను అంజనేయులు 'తిర్పాగళమ్మనే బొప్పి కాళ్లో మమ్మప్పకాయ కేకా తిమ్మప్ప నీవూ' అని భయంకరంగా అరుస్తున్నాడు మిగిలిన కుఱ్ఱకారంతా యెవరికి తోచిన లయలో వాళ్లు చప్పట్లు చరుస్తున్నారు. అప్పుడు శాస్త్రి నెమ్మదిగా వచ్చి అంజనేయులు మెడమీద చెయ్యి ఆనించి చూచున్నాడు అంజనేయులు చెంచులా కొండ దించి చిరునవ్వుతో పాట సాగనిచ్చేడు.

'అంజనేయులూ, బాగా పాడతావే!' మెడ మీది వేళ్లు బిగించేడు.

'ఉండండే, కోతిలా మీరూను'

'ఏం కోతులు?'

'వంకాయలు, గుమ్మడికాయలు. యిహిహిహి—' అంతా గొల్లున నవ్వేం

'అలాక్కాదోయ్ చూడు ఆ హార్మోనీ శబ్దం యెలా వుంది అది శృతి అంటారు'

'చెప్పక్కర్లేదు'

'ఆ శృతిలో నీగొంతు కలపాలి—మాట స్వచ్ఛంగా పలకాలి అలా పాడితే హాయికి ఆనందం కలుగుతుంది'

'లేకపోతే' అని కొంటె ప్రశ్న వేసేడు

'చుట్టుప్రక్కలవాళ్లకి బాధగా వుంటుంది. చూడు యిలా పాడాలి'

శాస్త్రి హార్మోనీ శృతిలో గొంతు 'ఆ' అని కలిపి ఆ పాట తిరిగి మృదువుగా, హాయిగా, భక్తిగా పాడి వినిపించేడు మాకందరికీ ఒళ్లు పులకరించింది పూజార్ల యింట్లో పనిచేసే 'మైకి' వచ్చి మండపంక్రింద బొమ్మలా నిలబడి పాట వింటూంది దానిలో కూడా భక్తి వికసించింది కాబోలు.

'అబ్బాయిలూ, మనం అంతా కలిసి వొక బాలభక్త సమాజంగా తయారవుదాం నెల కొకసారి రావిచెట్టు క్రింద వున్న ధర్మమండపలివారి భజన పార్టీనికూడా పిలిచి, చక్కగా భజన చేస్తే, అంతా వచ్చి ఆనందిస్తారు అప్పుడు మనం భజన యింకా సక్రమంగా చెయ్యొచ్చు ఏమంటారు?'

మాకు చాలా సరదా వేసింది అలాగే అన్నాం కాని అంజనేయులే చిన్న సమస్య లేవదీసేడు 'ఆ డబ్బు దవాలంతా చేరకరకూ మనకేదైనా ప్రసాదాల యేర్పాటుందా లేక మన భజన మిరియాల దండుగకేనా?'

'ప్రసాదాలు కావలసినన్ని అవన్నీ నేను చేయిస్తాను' ఆ మాట వినగానే అంజనేయులు అంజనేయస్వామిలా పొంగిపోయి, గక్కుమని లేచి గుండెలను కాళ్లు తగిలేలా కుప్పి గంతులేసి 'అక్క ధాస్ కృతాస్ బాగా చెప్పేవ్—లబ్బులబా లబ్బులబా' అని పల్లె తాండవం చేసేడు. మంగళహారతి

ముగియగానే అంతా వెడిపోయేరు—నేనూ శాస్త్రీ వెళుతూంటే పైడి మండపం చాటుకు మెల్లగా తప్పుకుంది.

పతంజలిశాస్త్రి మీద చుట్టుప్రక్కల పెద్దలందరికీ గౌరవభావం యేర్పడింది ఆ కారణంవల్ల అతనిమీద నాకున్న గురుభావంవల్ల నేనతనితో అనునిత్యం వుండటం మా వాళ్లు హర్షించేరు శాస్త్రి కూడా నన్ను శిష్యవాత్సల్యంతో చూస్తూ, నే నెప్పుడూ సక్రమ మార్గంలో నడిచేటట్లు చెయ్యడానికి ప్రయత్నించేవాడు నేనూ వకుళం వొంటరిగా వున్న సమయాల్లో యేదో పని కలిపించి నన్నెక్కడికో పంపుతూండటంవల్ల వకుళానికి నా మీద కొంత అసహ్యం కలిగింది వకుళం మా పొరుగింటి ప్లీడరు గారి కూతురు—చురుకైనది—మంచి నెమ్మది కలిగినది—ఆ పిల్ల నాకు ప్రాణంకంటె యెక్కువ

వకుళం ఆంజనేయులకు దూరపు బంధువు వాడివల్లే నాకాపిల్లతో పరిచయం కలిగింది

ఆవేళ సాయంత్రం ఐదు దాటిన తరవాత మఠం డాబామీద శాస్త్రీ నేను కూచుని యేవో కబుర్లు చెప్పుకున్నాం తరవాత శాస్త్రి సంధ్యావందనానికి వెడిపోయేరు పిల్లిలా చప్పుడు చెయ్యకుండా వకుళ వచ్చి నా వెనక నుంచుంది

'ఏమి టాలోచిస్తున్నావు?' పరధ్యానంగా వున్న నేను ఉలిక్కిపడ్డాను వెనుదిరిగి ఆమెను చూడగానే నా ఆశ్చర్యం పెరిగింది ఆమెలో యేదో గొప్ప మార్పు కనిపించింది అప్పటికి సుమారు వారం రోజులనుంచి వకుళం నా కంట పడలేదు. ఆంజనేయులు నడిగితే, 'వకుళ మూన్నాళ్ళపాటు దూరంగా కూచుందిరా యేమిటో—పెద్దమనిషైందనుకుంటున్నారు' అన్నాడు నాకేమీ అర్థం కాలేదు పెళ్లికాకుండా పెద్దమనిషెలా అయిందిరా అంటే వాడికి బోధపడలేదు.

'ఏం వకుళా! వారంరోజులై యెక్కడా జాడ లేదు!'

'వారం రోజులై నేను జాడలేదుగాని, నువ్వెన్నాళ్ళయి జాడలేదో గుర్తుందా? శాస్త్రి దగ్గర వైదికం నేర్చుకుంటున్నావా?'

'వైదికం నేర్చుకోడానికి మాకర్హత లేదట'

'అయితే మంత్రాలు నేర్చుకుంటున్నావా?'

నాకేం జవాబు చెప్పాలో తోచలేదు ఆమెను చూస్తున్నకొద్దీ ఆమెలో యేదో విచిత్రమయిన మార్పు గోచరిస్తోంది నిజంగా పెద్దమనిషయిందా? అంటే యేమిటి? నే నెప్పుడు పెద్దమనిషవుతాను? వాడంతలు, హృదయభాగం చూసుకున్నా ఇలా ఆలోచిస్తూంటే పడమటి దిక్కునుంచి అరుణారుణ కాంతుల్ని కలిపిస్తూ వొక కారుమేఘం పరుగెత్తి వస్తోంది రివటగాలి పెనుగాలిగా మారి వుధృతంగా టపటప చినుకులు పడసాగేయి డాబామీద దక్షిణ దిక్కున దగ్గరగా వున్న గదిలోకి పరుగెత్తేం వెంటనే ఆవాన పెద్దదై వుత్తరగదిలోకి మమ్మల్ని వెళ్లనివ్వలేదు దక్షిణగది చెట్లు కూలిపోయివుండటం చేత అక్కడ మేం ఖైదయిపోయేం ఎదురుగా కిటికీలోంచి వకుళయిల్లు కనిపిస్తోంది ఆమె కిటికీ మూసింది

'కిటికీ మూసేవేం?'

'చలిగాలి వీస్తోంది' ఆమె మందహాసం చేసింది

'వకుళా! నీలో యేదో మార్పు కలిగింది అది నాకర్థం అవడంలేదు నాకు చెప్పవూ?' ఆమె సుదీర్ఘమైన కనురెప్పలు బరువుగా వాలేయి ఎందుకో వాటిని చుంబించాలనిపించింది హోరని వర్షపు శబ్దాన్ని చీల్చుకుని క్రింద మండపంమీంచి ఆంజనేయులు 'లబ్కులబో' వినిపిస్తోంది నెమ్మదిగా వకుళాన్ని సమీపించి దగ్గరకు తీసుకున్నా తటాలున ఆ పిల్ల నా హృదయంమీద రెండు చేతులూ ఆదిమి వెనక్కి నెట్టి, ధారాపాతంగా కురుస్తున్న ఆ వర్షంలో, డాబామీదుగా పరుగెత్తి ఉత్తర గదిలోంచి అదృశ్యం అయింది ఆమె వెడిపోయిన విగునిమిషాల తరవాత 'గోపాలం' అని పతంజలి శాస్త్రి పిలుపు వినబడింది

అతను గంటసేపు నన్ను ప్రశ్నించిప్రశ్నించి విషయం అంతా గ్రహించేరు అమాయకంగా నా ఆరాటం అంతా అతనికి చెప్పేను శాస్త్రి వుగ్ర రూపం ధరించేరు భగవద్గీత చేతిలో పట్టుకుని 'దీనిమీద చెయ్యివేసి ప్రమాణం చెయ్యి మళ్లీ అలాంటి పొరపాటు చెయ్యనని' అని గద్దించేరు – బైట వర్షం పడుతూన్నట్టు నాకళ్లంట అశ్రువులు జలజల రాలేయి. ప్రమాణం చేసేను. గీత చేతిలో వుంది. అది అతని చేతిలో

కూడా వుంది ప్రమాణవాక్యం నా నోటిలో ధ్వనిం
చింది అతని హృదయంలోనే!

ఆ నిముషంనుంచీ కొంతకాలం నా మనసు బాధపడింది. అనుభవహీనుడిని అజ్ఞానం నన్నలా తప్పత్రోవలోకి నెట్టివేస్తోంది తరవాత నాలుగైదు రోజులవరకూ వకుళంతో మాట్లాడలేకపోయేను. ఆమెకూడా నాతో మాట్లాడాలన్న అభిలాష అంతగా చూపలేదు.

ఒకనాడు సాయంత్రం మసక వెన్నెలలో నేనొంటరిగా పొగడచెట్టుక్రింద కూర్చుని, పర్వంనాటి సాయంత్రం జరిగిన సంఘటన నెమరువేసుకుంటున్నా. ఆంజనేయులు వెనకచాటునే వచ్చి కళ్లు మూసేడు నేను విదిలించుకున్నా.

'ఏమాలోచిస్తున్నావురా?'

'ఏం లేదు'

'నాకు తెలుసు'

'ఏమిటి ?'

'వకుళం—'

'ఎవరన్నారు?'

'నాకు తెలుసు వకుళం అందంగా వుంటుందిరా కాని నన్ను చూస్తే దానికి వెక్కిరించాలని వుంటుంది నవ్వంటే దానికి చాలా సరదా'

'ఎప్పుడు చెప్పింది'

'ఇందాకా—వాళ్ళనాన్నగారి కెవరో పూతరేకు లిచ్చారట—నీ కిమ్మని యిచ్చింది' జేబులోంచి ఆకుమెత తీసేడు దానిలో రెండు పూతరేకులున్నాయి

'నీకిచ్చిందా?'

'లేదు దొంగ కాని జాగ్రతగోయ్ వాళ్ల నాన్నకి తెలిస్తే వీపు యిస్త్రీ అయిపోతుం దిద్దరికీ'

'ఏమిటి తెలిస్తే—పూతరేకు యిచ్చిందనా?'

'నాకూచే ఊరగవ్ కాని హోలేయ్ నాకు కోజూరాయేదైనా వైద్యం చెపితే నీకు మంచి సాయం చేస్తా' నా మనస్సు వికసించింది. ఒక పూతరేకు వాడికిస్తూ అన్నా 'పోనీరా—నువ్వంతా యెంగాళ్ళి చేస్తావూ నాకలాంటి వుద్దేశమే లేదు'

'దాని కుంటేనో'

'అక్కే'

'అలా క్కాదు'

'నిజం!'

'అక్బర్‌ఖాన్ క్నఖాన్—యేమీ ఊరగవ్—అబ్బాలబ్బా, అబ్బాలబ్బా' రెండో పూతరేకు కూడా వాడికిచ్చేను అప్రయత్నంగా నాట్యంచేస్తూ వరుగెత్తేడు మళ్లీ నిశ్శబ్దం—ఒంటరితనం వకుళం పెద్దమనిషైంది నేనింకా కాలేదు—అయేవరకూ వేచి వుండాలి కామోసు ఈ అగమ్యగోచరపు లోకంలో వున్న నన్ను 'బాబూ' అన్న పిలుపు మేలుకొలిపింది వెనుదిరిగి చూసేను వైదే! అది నన్ను రమ్మంటోంది ఎవరో పిలిచేరట యంత్రంలా దానివెంట నడుస్తున్నా

చుట్టు తిరిగి మఠంవెనక వున్న చెరువుగట్టు మీంచి సుమారు మఠం పెరటివరకూ వచ్చేక వైదే ముందు దారితీస్తోంది చెరువు నానుకొని దిబ్బ—ఆ దిబ్బ యెక్కితే పాడైన మెట్లవరస అక్కడి తలుపు లెప్పుడూ మూసివుంటాయి కాని అప్పుడవి తెరచి వున్నాయి తూర్పునుంచి వుదయేందుకిరణాలు సూటిగా గదిలో పడుతున్నాయి

ఆ మెట్లు నే నెన్నడూ యెక్కలేదు వాటి కిరుపక్కలా గడ్డి మొలిచి వుంటుంది చెరువుగట్టు మీంచి అక్కడకు చేరడానికి సరైనమార్గం లేదు. పైగా ఆ పెరటింటికెదురుగా చెరువుగట్టుగోడ నానుకొని వొక పెద్ద రావిచెట్టుంది మఠంలో విరాగియైన వొక వితంతువు సిగ్గు భరించలేక ఆత్మహత్య చేసుకోవడంచేత దయ్యమై ఆ చెట్టును పట్టివుందని పుకారు అంచేత ఆ వైపు వెళ్ళేవాళ్లం కాము పెల్లమీద పాముకు కూడా వుంది

మీద మెట్టెక్కి వెనక్కి తిరిగి చూసేసరికి వైదే తిరోగమిస్తోంది కారణం ఆలోచిస్తూండగా మేడకొక్క గదిలోంచి ఖణేలుమని గాజులచప్పుడు వినపడింది కుసుమాలనుంచి హఠాత్తుగా వొక కోమలాంగి వచ్చి, నావేపు చూసి 'ఓహో వచ్చావా' అన్నట్టు మందహాసం చేసింది ఆమెను చాలాసార్లు చూసేను కాని ఆ లావణ్యంలో యెన్నడూ చూడలేదు వెన్నెల చుంబించిన ఆమె పలువరసనుంచి ప్రసారితమైన కాంతులు నా కళ్లకు మిరుమిట్లు గొల్పేయి. ఆమె డాక్టరు అయ్యంగారి కూతురు—బాలవితంతువు—పేరు అలిమేలు.

'నీ పేరేమిటి?' నేను అడిగేను.

'గోపాల కృష్ణుడివా?' తమాషాగా నవ్వింది. అది కొంటెగానే వుంది కాని దానిలో వొకవిధ మైన జాలి వుంది దానిలోనే యేదో కాంక్షని సూచించే ధ్వనివుంది అది జాలిగొలిపే యేదో విజ్ఞాపనపత్రంలో ముందు వ్రాసే విషయసూచికంలా వుంది

బూజులు పట్టి, గోడపెళ్లలు రాలిపోయిన ఆ పాడుగదిలో, వెన్నెలవెలుగులో, ఆమె యేవో ప్రశ్నలు వేస్తూంది కాని, ఆమె మాటలు నాకు వినిపించడంలేదు నేనేవో జవాబులు చెపుతూంటే ఆమె ముసిముసి నవ్వులు నవ్వుకుంటూంది తెలుగు పలుకులమధ్య ఆమె అరవయాస వింతైన కమ్మదనం కలిగివుంది

అతను—నీతో తిరుగుతూంటారు, ఎల్లగా—ఆయన పేరేమి?'

ఈప్రశ్నతో నాకు తెలివివచ్చింది ఆ ప్రయత్నంగా 'పతంజలిశాస్త్రి' అన్నా వెంటనే ఆమె మాటలు నేర్చుకుంటూన్న చిలుక క్రొత్తమాట విన గానే దానిని లోలోపలే పలుకరిస్తూ పుర శ్చరించినట్టు 'పతంజలిశాస్త్రి' అని రెండుమూడు సార్లు గొణిగింది

'అయనకు యీ చీటీయిస్తావూ?'

మాతరామ్! నా గుండెలలో రైళ్లు సుద్దు తున్నాయి

'పతంజలి శాస్త్రి అంటే యెవరనుకున్నారు? అదొక మహాగ్నిజ్వాల!'

'ఆ చీటీలో అతడిని తిట్టుతూ వ్రాయలేదే!' ఆమె కొంటెగా అంది—కాని నవ్వుతూనే

'పొగుడుతూ వ్రాసినా, వ్రాసిన మిమ్మల్ని, అందిచ్చిన నన్నూ మసి చేస్తాడు'

'ఫరవాలేదు ఇవ్వకూడదా' చీటీ అందిస్తూ జాలిగా పలికిన యీ వాక్యంలో వుద్రేకం అను పించింది చీటీ తీసుకుపెళ్లి యివ్వడానికి ధైర్యంకలగ లేదుగాని, ఆమెకు ఆశాభంగం కలిగించడంలో హింసగోచరించింది. సరే యిమ్మన్నా చీటీయిచ్చిన చెయ్యి పట్టుకుని 'ఎవ్వరికీ చూపించకూ—'అంది.

కొయ్యగొట్టుకుపోయి తిరిగి వెనుతిరిగి చూసేను. ఆమె గది గుమ్మంముందు నుంచుని చూస్తూంది నావెంపు. చందమామ ఆమె సౌందర్యాన్ని గ్రోలుతున్నాడు ఆ జ్యోత్స్నావికాసంలో ఆమె అరబ్బీరాత్రుల కథలలో యే దేవకన్యకో అనిపిస్తూంది

చీటీ పట్టుకెళుతున్నానన్న మాటేగాని అది అందివ్వడానికి గుండెలు లేవు కుంటేనకొంటుడి కుంటే సాహసం నాలో మృగ్యం సందు మలుపు దగ్గర అయ్యంగారి మేడముందు పెద్దనీడ యేర్పడింది ఆ నీడ చేరగానే పైడి సన్నని అవరుద్ధ కంఠం విని పించింది 'ఏటన్నారు బాబూ' నేను సంగతి చెప్పేను 'నా నిచ్చేస్తాను బాబూ, తెండి' ఆ కీ నీడలో దాని మత్తిలోచనాలు మెరిసేయి నా తల మీంచి పర్వతం దింపేసినట్టయింది

నేను పిల్లిలా మా గుమ్మంముందు నిలబడి పైడి శాస్త్రిగదిలోకి వెళ్లడం, ఐదు నిమిషాల తరవాత తిరిగి రావడం చూశా అది తిరిగి అయ్యంగారింటికి ప్రదక్షిణం చెయ్యడానికి గామోసు బయల్దేరింది నేను బిక్కుబిక్కుగా దానిని సమీపించి అడిగా—

'ఏమయింది?'

'నీ టిచ్చేరు'

'నే విస్తానే'

'పెదు బాబూ నేనే యిస్తా'

'అక్కర్లేదు—నే నే యిస్తా'

'మీ నాన్నగోరితే సెప్పనా?'

నా గొంతుక తడి ఆరిపోయింది దాని కెందు కంత కోపం! అది దూరం అవుతూన్నకొద్దీ దాని తెల్లచీర వొక మచ్చలా మారుతూం దా వెన్నెలలో. అది అయ్యంగారింటి పెరటివేపు వెళ్లడం లేదు— మలుపుదగ్గరున్న పెద్ద రావిచెట్టు నీడలో కొంచెం ఆగి తిరిగి బయల్దేరింది నాకు అనుమానం వేసింది, అది తిన్నగా వెళిపోతూంటే నన్ను నేను మరిచి పోయి అలా నిలబడ్డపాళంగా, ఆంజనేయులు నా కెదురుగా వచ్చేడు వాడి నొసట విభూతిరేఖలు నడుమ సిందూరం మెరుస్తూంది

'ఏమిగోయ్! అలా నిలబడి నిద్రపో తున్నావు!'

'అలాగేరా ఎక్కడనుంచి వస్తున్నావు'?

'నా కోరికమంచి. యింద ప్రసాదం.'

కాని నువ్విలా వస్తూన్నప్పుడు ఆ రావిచెట్టు క్రింద ఏమిటి చూస్తున్నావురా?'

'ఏం? మన సైడి'

'ఏం చేస్తూంది'

'ఏదో కాగితం చింపినట్టుంది'

'పద చూదాం'

వెళ్లి అక్కడ పడివున్న నాలుగు చిన్న కాగితం ముక్కలు ఏరితీయి ఎదురుగుండా వున్న కిల్లీకొట్టు దీపంవద్ద అవి దగ్గరచేసి చూసేం. అది అలివేలు శాస్త్రికి వ్రాసినలేఖ నా కత్యాశ్చర్యం కలిగింది అంజనేయులు వర్లిగిలించి 7ంత నారంభించేవు, 'లబ్బు లబా'

ఆరాత్రి నాకు నిద్రపట్టలేదు పతంజలిశాస్త్రి ముంచిపనిపోయి వుంటాడు. కొంపతీసినా ప్రమేయం తెచ్చిందేమో. పైకి ఏప్పు శాస్త్రిముఖం యెలా చూసెడం ఈ ఆలోచనలతో మూడుఝాములు దాటేనవరకూ కునుకురాలేదు ఎప్పుడు నిద్రపట్టిందో తెలీదు కాని హటాత్తుగా యింతముందు మ్రోగిన భేరీ ఝాంకారాలతో తెలివివచ్చింది

ఉషస్సునుంచి మన్నస్వాములవారు శిష్య గణంతో, వాయంపటాటోపంతో వచ్చి తెల్లవారు ఝామునకే మరంరాలి దిగరు ఆ నిముషంనుంచి మరం వచ్చిపోయే జనంతో, పూజావిధానాలతో, పండితగోష్ఠితో హాస్యమ్రోగింది ముఖ్యంగా పిల్లలకు రెండు విశేషాలు ఆహ్లాదం కలిగించేయి ఒకట స్వాములవారి సొన్నాయిమేళం, నగారా — రెండు రూపయాత్రన ఉపాసనాభూషణుడైన స్వామి — పి మహాపండితుడు పిల్లలముక్క యిట్టే పసిపిల్లవానిగా మారిపోయేవాడు

ఈకోలాహలంలో పతంజలిశాస్త్రి దృష్టి నుండి తప్పించుకోవడం నాకు సులువైంది అతను దూరంనుంచి నావేపు చూచినప్పుడల్లా నాగుండెలు టువ్వటువ్వుమనేవి కాని అతని ముఖంలో నాకేమీ మార్పు అగుపించలేదు పైగి వొకవేళ నాప్రమేయం తేలేదేమో!

సాయంత్రం ఐదుగంటలకు మఠంప్రక్క దూర్పు వరండామీద పిల్లలంతా చేరి గోలచేసుకున్నారు. ఎదురుగుండా అరుగుమీద వకుళ అమాయికంగా నిల బడి పిల్లల ఆట చూస్తూంది. ఒక్కొక్కప్పుడా పిల్లను కల్లిచేసుకొని దొంగాటాడుతున్నారు. నేనూ అంజ నేయులు అటువేపు వెళ్ళేం వన్ను చూడగానే వకుళం చిరునవ్వు నవ్వింది అమె కనురెప్పలమీద పూర్వకోప చిహ్నం లేమైనా వున్నాయేమో అని అనుమానం వేసింది అమె ముందహాసంలో 'పోకిరీ వాడా' అని నన్ను తూలనాడే భుజకీర్తాంకం మసక మసకగా గోచరించింది అంజనేయులు 'వెళ్లరా' అని నన్ను పొడిచేడు. వాడికి మాయిద్దరినీ బాగా తెలుసు — వాడికి వకుళం నాన్నంటే కూడలు

కాని నేనూ వకుళం యెక్కడుంటే పిల్లలంతా అక్కడే చేరుతున్నారు. గోల చేస్తున్నారు ఒకటి రెండుసార్లు పెరటిలోకి వెళ్లడానికి ప్రయత్నించేం — కాని ఆ వానరమూక అంతా వెంటపడ జొచ్చింది

ఇంతలో, అంజనేయులు కల్లింతలు చేసి, చేతులు త్రిప్పుతూ — శాంస్కృతం పోలిన యేవో కోటితడాకాలు వాగుతూ, 'నేను ముద్రధారణ స్వాములవారినీ — రండి — మీ కందరికి ముద్రలు వేస్తాను' అని వాళ్లొక్కరినీ పిలిచి జబ్బగిల్లులు ప్రసా దించసాగేడు గిల్లు తిన్నవాడు మొర్రో అంటే మిగి లినవాళ్లంతా గొల్లున నవ్వుతున్నారు మేమిద్దరం చాటంచెట్టు పెరటిలోకి జారితీసేం

ఎండిన బాదరూకులు మా కాళ్లకిందపడి పకపక కిర్దిస్తున్నాయి పడమటి సూర్యుని రక్తకిరణాలు ప్రాగ్దాకాశంమీద పొర్లుతున్నాయి చెరువునీరు షర్బత్ లా మెరుస్తూంది

మేం దిబ్బదొక్కగచ్చెరు చెట్లనడుమ జొద్దుగా చేరిన యెండు పండుబాదమాకుల దిండుమీద కూచున్నాం మారంగా మఠంలోంచి అంజనేయుల ప్రశాపం వినిపిస్తూంది మేమున్నస్థలం రహస్యంగా వుంది చెట్లమీద, చెరువులోను, పిట్టల అరుపులు, తొగరుపూల గమగమలు, తల దిమ్మెక్కిస్తున్నాయి

'వకుళం! కోపం వచ్చిందా?'

'ఎందుకూ?' అమె నావేపు జాలిగా చూసింది.

'అవేళ ' అమె కోపం లేదన్నట్లు నవ్విన విధానం మాస్తే, అవేళ తిరుక్తా వర్షకాలంలోపాలి

పోతదానికి నిశ్చయమయిన కారణంలేదని, కేవలం గాభరాపడ్డమేనని తెలుసుకోగలిగేను

ఆపిల్ల కాళ్ళల్లో, బిగువైన పెదవులు, చిక్కటి కాయలవంటి (కళ్ళు, పండు కమలాపాళ్ళవంటి పాదాలు, నాలో పాపాన్ని రేకెత్తేయి స్పర్శకు ఆమె వణికిపోయింది కళ్ళంట జలజల ముత్యాలు రాలిపోయేయి నా నోటిలోంచి వెలువడ్డ నిట్టూర్పుల వేడికి తల్లడిల్లిపోయింది కాబోలు, కాదమాకుల దిండుమీద వాలిపోయింది పసమొట్టికేసి అప్పుడే వుదయించిన తోకతార తెగి మహావేగంతో రాలిపోయింది

వకుళం రోదిస్తూ వడిపోయింది. నేనా పిల్లని సాధ్యమైనంతవరకూ, పంకిలహృదయానికి కలిగే చెడుపాటువల్ల గాద్గదకంఠంతో వోదార్చటానికి ప్రయత్నించేను కాని అది కళ్ళు వాచిపోయేలా రోదించింది ఆ పిల్ల వాడిపోయింది ఎంత పాపం చేసేను! అజ్ఞానంవల్ల చేసిన యీ కృత్యంతో నా జీవితాన్ని కళంకితం చేసుకుని, వకుళహృదయంలో చిచ్చురగిల్చేను అది నన్ను క్షమిస్తుందా? అగ్నిహోత్రం వంటి పతంజలి శాస్త్రిచేతిలో చెయ్యివేసి చేసిన ఘోరప్రమాణాన్ని భంగపరచి, సత్యాన్ని, వ్రతాన్ని, ఆ మహనీయుడి వద్ద శిష్యరికాన్ని నవ్వులపాలుచేసేను నేను మను కర్తాపినా! వికల హృదయంతో మండపం యెక్కుతూంటే నా వేపు చూసి అంజనేయులు కొంటెగా నవ్వుతూ యెగిరి 'లబ్బూలబా' నృత్యం చేసేడు ఈ అత్యాచారానికి అవకాశం కల్పించిన వాడి పీక నులిమెయ్యాలనిపించింది

ఆరాత్రి పండితగోష్ఠి జరుగుతూంది వేదాంత గ్రంథంచాటున నక్కికూచున్నాను జగన్మిథ్యాతత్వాన్ని, ఆత్మపరమాత్మల అవినాభావవాదాన్ని ఖండిస్తూ స్వామి సంస్కృతంలో ప్రసంగించేరు. ఎవరో పండితుడు వారి వాక్యాల్ని తెలుగులో చెప్పేరు. పతంజలిశాస్త్రి మెరుపుతీగలా రంగంలోకి దూకేరు అపరశంకరుడిలాగ మెరిసిపోతూన్న అతని మూర్తి ప్రభకు, ధురీప్రతిచ్ఛన్నమైన ఆ దేవ భాషాపాండిత్యానికి అంతా మంత్రముగ్ధులయేరు. కాని అతనిమీద ప్రశంసకంగా రెండుకళ్ళు నిలిచిపోయి, అతడిని ప్రోత్సహిస్తున్నట్టు కనిపెట్టేను. అవి అలి

మేలుది ఆమె అప్పుడప్పుడు వాళ్ళకేసి చూసి ముసిముసినవ్వులు నవ్వింది. అక్కడివు రాజదాని కామెనున్న ధైర్యానికి, ఆ ధగధగ మెరిసే కుంకుమ ధరించిన సాహసానికి నే ఆశ్చర్యపోయేను.

సభముగియగానే అంతా కోలాహలంగా వెడిపోతున్నారు. అలిమేలు నా ప్రక్కగా వచ్చి చెవిలో 'రేపుదయం పది గంటలకు—అక్కడికి' అని ఊదింది

మర్నాడుదయం నిర్ణీతసమయాని కా శిథిలమైనగది చేరేను కాని అలిమేలింకా రాలేదు నా మనస్తత్వంలో వోక విచిత్రమైన పరివర్తన ఆ తొలినాటి సాయంత్రంనుండీ కలిగింది అంచేత కాబోలు, తరవాత అలిమేలు తీగ కదలినట్టు వస్తూంటే, యిలాటి దివ్యవిగ్రహం వలచివస్తే కాదనే ప్రవరాఖ్యుడుకూడా అనిపించింది ఆమె వస్తూనే చిరునవ్వుతో 'చీటీయిచ్చేవా' అంది నేను వనిగేను ఆమె కళ్ళు కొంచెం కెవ్వురించేయి నాకు భయమేసింది

'ఇవ్వలేదా?'

'నే నివ్వలేదు'


'మరి అదేంచేసేవు?' ఎవరికైనా చూపేవా?'

జీవితంలో మధుర రహస్యం గుర్తెరిగినవ్వాడె తన (ఒక వేళవుంటే) అయిదేళ్ళ తమ్ముడిగా భావిస్తూంది

'నేను స్వయంగా యివ్వలేకపోయేను పైడి ద్వారా పంపేను'

'పైడిద్వారా ! చెడ్డపని చేసేవు!!' తీవ్ర రూపం ధరించింది కాని మరునిమిషంలో ఆమె మందహాసం చేసి అంది, 'పోనీ! భయంలేదు. ఇది . యీవుత్తరం యిస్తావా ?'

హాశరాం! నన్ను కామునికొంచి వదిలేలా లేదు కాని ఆమెమాటలో నిజయ్యలేకపోయేను ఈ త్తరం అందిస్తూ ఆమె నాయెడమచేతి వ్రేళ్ళన్ని తన రెండుచేతులతో అదిమి, 'చూడు! నేను శాస్త్రి గారిని యెంతో ప్రేమిస్తున్నాను అయనకోసం నా హృదయం దహించుకుపోతూంది నువ్వాయనతో యెప్పుడూ తిరుగుతుంటావు. అంచేత నువ్వు సహాయం చెయ్యాలి. చేస్తావుకదూ—నేను తిరిగి నీకేమీ ప్రవ


"లక్స్ టాయ్‌లెట్ సబ్బు
నా చర్మ
సౌందర్యమునకు
దివ్యమైనది"
అని
బి.ఎస్.సరోజ
చెప్పుచున్నది
LUX

కాలం చెయ్యలేదు కాని ప్రతిక్షణం కాలం నీవు మిక్కిలి కృతజ్ఞతలో వుంటాను,' అంది

ఆమె వాక్యాలు నాలో కరుణరసాన్ని తరగ లెత్తేయి చీటీ తీసుకుని బయల్దేరా కాని వీధి లోకి రాగానే హఠాత్తుగా భయం వేసింది నేను శాస్త్రికి యిది యివ్వడమే అసంభవం! తిరిగి నా మెదడు గాయాలలో చెదురుగ పడలే వలిగిపో చ్చింది

ఎదురుగా అంజనేయులు వస్తున్నాడు గబగబ చీటీ పంట్లాం జేబులో దాచేను. కాని వాడి కళ్లు తేగ కళ్లు!

'ఏమిట్రా జేబులో దాచుకుంటున్నావు? ప్రాణికలా వుంది!' వాడి కెప్పుడూ తిండి గోలే

'కాదురా—ఇప్పుడో చిక్కు వచ్చింది చాలా రహస్యంగా వుంచాలి సంగతి—' విషయం అంతా చెప్పేను వాడు చెవులు రిక్కించి, పక్లిగిలించి విన్నాడు—

'అరి మేలే! వారేవా—మన శాస్త్రీ నే! గోడల మీద వ్రాసేద్దాంరా వీళ్ల పేర్లు!' వాడిని కొట్టిన చెంపకాయకి నా చెయ్యి కందిపోయింది కానివాడు తడుముకుని దులిపివేసేడు

'నువ్విస్తావా శాస్త్రికి?'

రెండో చెంప తడుముకుని, 'ఏం—యిది ఛాతీగా వుంచిపోయిందనా?' అన్నాడు

'మరేలాగా?'

ఒక్క చిటిక వేసేడు, 'పోస్టు చేద్దాం'

'దేనాంతకుడివిరా అంటే!

'ఆ కృభాస్ కృభాస్, లబ్కులబా '

'ఆగరా—ఆగరా—ఈచీటీమీద అలి మేలు తన పేరైనా వ్రాయలేదు మరి శాస్త్రి ఆమెకెలా జవాబు వ్రాయగలడు, పోనీ తనే వ్రాయాలనే వుంటే?

'గట్టిదిక్కే నువ్వు వ్రాసేయరాదూ!'

'నా వ్రాత శాస్త్రి పోల్చేస్తాడురా - నువ్వు వ్రాయి'

'చిత్తం చే!'

అంతవని జరిగింది. పతంజలిశాస్త్రి ఆ చీటీ లోని అంజనేయులు లాటిపీట వ్రాతపోల్చేడు—వాడిని తనగదిలోకి తీసుకపెళ్లి నాలుగుచెంప కాయలు లాగి, కళ్లు మ్రుచ్చుకు నేసరికి వాడు సంగతి అంతా తుచ తప్పకుండా చెప్పివేసేడు. శాస్త్రి నన్ను పిలిపి పడచివాట్లు వేసేడు, 'చెడిపోవడానికి యిష్టంగా వుందా? మీ వాళ్లతో చెప్పనా? తెలివైనవాడివి, బాగుపడతావని, నీమీద యింత శ్రద్ధతీసుకుంటున్నా—నువ్విలా సంచరిస్తే, నాతో తిరుగు తూండడం చేత నాకు అపఖ్యాతి వస్తుంది ఈ అలి మేలు మ్లేచ్ఛరాలు—దానివద్దకు నువ్వెందుకు వెళ్ళేవు? ఇక ఎన్నడూ వెళ్ళకద్దు—తెలిసిందా? ఓయ్ అంజనేయులూ, మళ్ళీ యిలాంటి సలహా యిచ్చేవా, నీ తోక తెగగోస్తా' అంజనేయులు లేచి వెక్కిరిస్తూ పారిపోయేడు నేనుమాత్రం బరువుగా కాళ్లీడ్చుకుంటూ వెళిపోయేను

నేను వారంరోజులవరకూ ఎవరితోనూ మాట్లాడలేదు మతంలో కాలు పెట్టలేదు నను శాస్త్రి కెంతుమూడుసార్లు దూరం నుంచే తప్పించు కొన్నా అపిల్ల పిల్చింది కూడా నేను లెక్క చెయ్యలేదు

కాని ఆ వేళ నేనొంటరిగా పొగడచెట్టు ప్రక్క అరుగుమీద కూచున్నాను ఎండ తీక్షణంగా వుంది వసుకం జెనకబాటుగా వచ్చి నా మెడమీద వ్రాలింది నేను వెనక్కు తిరిగేను ఆమె నవ్వింది

నేను దిగులుగా అడిగేను 'నామీద కోపం వచ్చిందా?'

ఇది ప్రేమికుడు అను నిత్యం ముక్కోన్న సంద ర్భాలలో వేసే జట్టిప్రశ్న లేదని జవాబు రావాలని కోరి వేసే ప్రశ్న యిదొక్కటే ప్రేమ విపణిలో ఈప్రశ్న చెలామణి కాసు కన్నిసార్లో వేసేను అప్పుడామె దానిని గ్రహించే పరిస్థితిలో లేదు—కాదో—సంగతి తారుమారైంది ఆమె చిరచిరలాడి. మేను మెలికలు తిరుగుతూ నగంలో ఆగి, పిటగోడ మీద గడ్డం ఆనించి, మెరిసే నేత్రాలతో, బుంగమూతితో 'రా' అంది అది మా ద్వితీయ సమాగమం—అద్వితీయ సమాగమం

తరవాత గాలికోసం కిటికీ తలుపులు తెరిచి
[illegible]

'క్షణికమైన యీ సౌఖ్యంకోసం పవిత్రమైన శీలాన్ని ధ్వంసం చెయ్యడం అజ్ఞానం!'

'క్షణికమైనదైనా ఆనందం, ఆనందం కాదా? అనుభవించగూడదా? ఓహో—శాస్త్రిగారి వేదాంతం కొంత నీకు కూడా పట్టిందే?' ఆమెను చూస్తుంటే నా కాశ్చర్యం వేసింది 'సత్ప్రవర్తనకి చాలా వ్యవధి కావాలి దుష్ప్రవర్తన యిట్టే కలుగుతుంది'

'అదిగో తిరిగి వేదాంతమే చెపుతున్నావు ఈ ఆచారాలు, కట్టుబాట్లు ప్రచారం చేసే పెద్దమనుషులే చివరకు యెంతో అనాచారాలకి దిగిపోతారు.'

'నిప్పుకు చెదపట్టొచ్చు కాని శాస్త్రిగారు మహాగ్నిజ్వాల తెలుసా!'

అనే సమయానికి శాస్త్రి అక్కడ ప్రత్యక్షమయేడు శరీరం గబగబ వణుకుని, తలవంచుకుని పడిపోయింది నాకు తలకొట్టి నేలమీద పడిపోయినట్టయింది. అతని కళ్ళలోకి చూడలేకపోయేను అతని పాదాలమీద పడి క్షమించమని ప్రార్థిద్దామనుకున్నా కాని పెదవులైనా కదపడానికి శక్తిలేకపోయింది అది క్షమించే సందర్భం కాదని, నా నేరం క్షమించరానిదని నాకే తోచింది కాని నా అభిప్రాయం తప్పని వెంటనే అతను రుజువు చేసేడు 'నువ్వు వున్నతస్థితికి వస్తావని, సాధారణంగా నీయీడువాళ్లందరికన్నా శతాధికంగా తెలివిగలదానివని, నిన్నెంత కని పెంచుకున్నా కాని గుర దృష్టవశాత్తూ నువ్వే నీ జీవితాన్ని ధ్వంసం చేసుకుంటున్నావు ఉన్నతపదవి అలంకరించే శక్తులు నీ హస్తంలో ప్రకాశిస్తున్నాయి ప్రజాబాహుళ్యాన్ని నీవనక త్రిప్పుకొనే లక్షణాలు నీలో వున్నాయి కాని పడిపోవడానికి దోహదం చేసే దుష్టశక్తులు కూడా పగనొన్న క్రమంలా బలంగాను తోంది దాని కోటనుంచి నిన్ను తప్పించడానికి నా తపశ్శ్రియం (?) ంతా నువ్వు పెద్దవేకా సర్వ స్వాతంత్ర్యవతివిగా వుంచడం నేను చూపలేను ఇప్పటికైనా తెలివి తెచ్చుకుని సన్మార్గంలోకి రా!'

అతడి వాక్ప్రవాహం నీకు జరిగిన నాటకాలకున్నా భూమిమీదికి ప్రవహించి, దానిని పవిత్రీకరించి పావనం చేస్తుందనిపించింది అతనిపుడతని ళ్ళాలు దానిమీదపడి మెరుస్తి మహోత్కృష్టంగా పెరిగి, నవనంతమైన భ గాలిస్తూన్నట్టయింది ఆతని వదనంలో, సిగ్గుచేత కృంగిపోయిన మనస్సులో— పశ్చాత్తాపంతో కుతకుతలాడుతూన్న హృదయంలో, పడిపోయేను

కుమారు నాలుగోజుల తర్వాత ఓనాడు పైకివారద్దకు వచ్చి రాత్రిపగంటికి ఆగది దగ్గరకు రమ్మని అలివేలు చెప్పిందని చెప్పింది నాకు వెళ్లాలని లేదు కాని ఆమెకి కబురు చెప్పకపోవడం న్యాయం కాదనిపించింది పదిగంటలకు వెళ్ళేసరికి ఆమె అక్కడే వుంది నేను వస్తూనే తమార్పు గతో ఆరంభించేను తన వృత్తాంగురించి అడిగింది అంతా వూపనుచ్చినట్టు చెప్పేను ఆమె నవ్వింది

'నువ్వెంత పిరికివాడివో లేదు'

'పిరికి నే—అతని విషయంలో దేవుడైనా అంతే అతిపావనో నీకు తెలీదు కదా'—

'పరమహర్హా?'

'అంతే'

'పిచ్చివాడా—నీకు మధనం లేదు—ధైర్యం లేదు—నీ సంకాలన్నీ ఓక చెంపకొడితే పాలు, ఓక చెంప కొడితే నీకు కాక కుళం దగ్గరే! నా కాశ్చర్యం కలిగింది 'నీకు చకులాన్ని తెలుసా?'

'నాని కుర్మగారి కూతుగా చకులాన్ని తెలుసు. నిన్నూ తెలుసు—బాదం చెట్టు పెరడూ తెలుసు' నాకు సిగ్గువేసింది

'అలాచూడు' నా వెనక నే వుంది కిటికీ—దాని లోంచి సూటిగా మకం బాదం చెట్టు పెరడు కన్పిస్తోంది గన్నేరుచెట్లు, వాటినానుకు బాదమాకుల దిండ్లు—అంతా నన్ను మరొకసారి చిక్కుప్రశ్నలు, తిక్కప్రశ్నలు వేస్తూన్నట్టు, నేను వాటికి జవాబు చెప్పలేక తికమకలౌతూన్నట్టు, రెండు నిమిషాలు నాలో వూహించుకొని అతలాకుతలం అయిపోయేను

'క్షమించు, ఏమైనా నేనా విషయంలో చట్టి పిరికిపందనే'

'పరవాలేదు నీకంటే పిరికివాళ్లు చాలా మంది వున్నారు. కాని, యిది—యీ వుత్తరం అందజెయ్యి' అంటూ నన్ను అయ్యవారిలా గడమా యిస్తూంది నాచాతకాని తనం వల్ల విచారం, శాస్త్రిని తల్చుకుని భయం, అలివేలు దిక్కుతోంచ

రాత్రికి పరవశం కలిగి నేను స్వప్నలోకంలో తేలిపోతూన్నాను. నా ముందు ఆమె చెయ్యెత్తి కాలసర్పిణివలె, ఆ చేతిలో చీటీ ఆసర్పిణి నాలుక వలె ఆడిస్తున్నాయి. నేను మాట్లాడలేదు కాని జాలిగా కళ్లు ఆమె వేపు త్రిప్పేను

'నువ్వు స్వయంగా యిక్కడకు రాలేదోయ్ ఆయనగదిలో దొరికేటట్టు పడేయి, చాలు' నేనా చీటీ తీసుకుని ఓడిపోయిన సైనికుడిలా బయటపడ్డాను 'ధా ధా' అలిమేలు లంకా దహించింది కేకదీసినపటి' అనుకొంటూ ఆ చీటీచూపెగానే నా గుండె గుభేలు మంది అమర్నాథు రాత్రి పన్నెండు గంటలకు తనుగదికి వస్తున్నానని, అతనిపాదాలకు తన యౌవన సౌందర్యాలు అంకితం చేసేనని, ఆదరించినా కాలదన్నినా తనభాగ్యమేనని, ఎక్కడికీ వెడి పోకుండా గదిలో వుండమని ప్రార్థిస్తూ శాస్త్రికి వ్రాసింది చివాంతకురాలు!!

మర్నాడు అర్థరాత్రి బైటికివచ్చా వీధి నిర్మానుష్యంగా వుంది గాఢాంధకారంగా వుంది శాస్త్రిగదిలో లైటు వెలుగుతూంది తలుపు ఓరగా కలిగావుంది శాస్త్రి చేసే ఆచీటి పడవేశానను కుంటూను తేవు నాకు పెళ్ళిచేస్తాడు, అనుకుం టున్నా వునుకు గమగమ గుబాళించింది నల్లని ఆకారం నా కేసి చూస్తూ (నవ్వుతూ కూడా కాబోలు) మరం మెల్లెక్కి కుడిప్రక్కగది వేపు వెళ్ళింది ఓరగాకలిగా వున్న తలుపుతోసుకుని లోపలికి వెళ్ళింది తలుపు తిరిగి మూసుకుంది చడీ చెయ్యకుండా నేనుయివతల నిలబడి చూస్తున్నా, తలుపు కన్నంలోంచి

అలిమేలు మొగలాయి సౌధాంతరాలలో విహరించే తార్తారు సుందరిలా గోచరించింది తప్తకాంచనం వంటిశరీరంమీద నీలాంబరం పట్టుచీర, సాలిగ్రా అంచుల జంపరు, రవ్వల దుద్దులు, తళుకు తళుకు మనే పేరి, కళ్ళుమిరుమిట్లు గొల్పుతున్నాయి అపారమైన కురాలు చివార్ కుంకుమ బొట్టు తీర్చి దిద్దింది దానిలోని తళుకు ముఖం కదిలినప్పుడల్లా కిరణ జాలాల ప్రసరిస్తూంది

వెళ్ళగానే ఆమె శాస్త్రికి నమస్కరించింది అతడూ నమస్కారాన్ని బాకులవంటి చూపులతో సత్కరించేడు వారిద్దరి మధ్య జరిగిన సంభాషణలో చాలాభాగం నాకు వినపడలేదు కాని వినుక వినుకూనికి అతను వర్థమాన చండకిరణుడివలె వేడె క్కిపోయేడు ఆమె నవనీతంలా కరిగిపోయింది. చివరకామె మోకరిల్లి అతని పాదాలమీద వాలి గాద్గదికతో రోదించింది అతడు కొంచెం జరిగి, పెదవులు బిగించి ఆమెవేపు తృణీకారంగా చూసేడు తక్షణం వెడిపొమ్మని ఆజ్ఞాపించేడు. నేనిక అక్కడ నిలవలేకపోయేను

మరికొన్ని నెలల తరువాత వసంతం వెళ్ళాయి ఆ తర్వాతింటికి వెడిపోయింది ఆ పిల్లకి నాకూ మధ్య యేర్పడిన బాకీలు తీరు అలిమేలు డాక్టరీ చదువు దానికి విశాఖపట్నం వెడిపోయింది మూడేళ్ళతరువాత నేను కాలానుసరణంగా దేశం నాలుగు మూలలా పరిభ్రమించేను యుద్ధవిమానాల గోల చల్లారకా నేనా కనుబొమలపై పెంచుకలవంటి ప్రభుత్వో ద్యోగంలో పడ్డాను

ఆపతంజలి శాస్త్రి ఆ వేళయింటికోసం అర్జీ పట్టుకు వచ్చేసి తరవాత కొన్నాళ్ళకి వొకనాడు నా గదిలో కూచుని యేదో వ్రాసుకుంటూండగా— మా యింటికెదురు వెల్లిలో వంటనిమిత్తం వొక బ్రాహ్మణితో మాట్లాడుతున్నారు అతను లాడూ ఘూసకపకావని, పులిహోర రుచిగాయ్యానని, వంటలుచేస్తానని, వడ్డించనని యేవోవరకులు చెప్తున్నాడు— నేను తలుపు కొంచెం తీసిచూసేను ఆ పతంజలి శాస్త్రి!

మగికొన్నాళ్ళకు గాజద్దాల తలుపులుంటే బండీ తోసుకుని, పకోడీ, కారపుపూసా అమ్ముకునే వొక బ్రాహ్మణిని చూసేను—ఆ పతంజలి శాస్త్రి!

ఇంకొక సందర్భంలో వొక బ్రాహ్మడిని అడిగేను, 'ఫలానా' మనిషినిగురించి తెలుసా అని అత డన్నాడు—

'వాడి పూర్వ చరిత్ర యెవ్వరికీ తెలిసినట్టు లేదు బాబూ! ఇక్కడివాళ్ళకు తెలిసినంతవరకూ వాడొక భ్రష్టుడ ఎక్కడినుంచో వొక హీనకులజని లేవదీసుకు వచ్చేడు పెండ్లిభార్య పిల్లలను, మూరుగా విడిచిపెట్టినచే అపులంతలేని దానింట్లోనే వుంటాడు దానివంటే తింటాడు—వాడాకళ్ళావికి చాల్నని పూనుకున్నాం కేమంతా'

'ఆ ఆడదానిపేరు తెలుసా?'

అతడు పొడుంపీల్చబోయి, ఆగి 'ఎవరైతే యేం బాబూ, చెడిపె, అంటారు, దానిపేరు 'సైతి' అన్నాడు

నాళరహిత గ్రంథులు

(Ductless Glands)



శ్రీ బి. వి. వి. యస్. మూర్తి

శరీరము, మెదడు సరిగా పని చెయ్యాలంటే వాటికి సంబంధించిన వివిధ మండలాలు ఒకదానికొకటి సరిగా అమర్చబడి వుండాలి ఉదాహరణకి మానవ శరీరానికి పెరుగుదల పది, పదిహేను సంవత్సరాల వయస్సుల మధ్యనే జరుగుతుంది ఆ తరువాత జ్ఞానేంద్రియముల అభివృద్ధితో పాటు శరీరపు పెరుగుదలకూడ తగ్గుట మొదలిడుతుంది

ఈపై రెండు పనులు అనగా జ్ఞానేంద్రియముల పెరుగుదల సరిగా శారీ పెరుగుదల తగ్గిపోవుట గాని లేక పెరగుటగాని హెచ్చి జ్ఞానేంద్రియముల అభివృద్ధిని నిరోధించటముగాని అసమానంగా జరగకుండా మన శరీరములో నాళరహిత గ్రంథుల సమ్మేళనముతో 'ఎండో క్రైన్' మండలము తయారయినది.

మానవులు, జంతువులు టెలిఫోనులా పనిచేసే నాడీ మండలము వలననే అంత పొందికగా జీవించగలుగుతున్నారు అలాగే శరీరములో రక్త ప్రవాహము రెండో వార్తావాహినిలా పనిచేస్తుంది రక్తనాళికలు హాలెండులో కాల్వల మల్లే శరీరములో మూలమూలకు ప్రవహిస్తున్నాయి ప్రకృతి మితవ్యయి అందుచేతనే అంత చాకచక్యముగా రెండు పనులను నిర్వర్తింపచుతుంది రక్తముద్వార వార్తలను శరీర భాగాలకందచేస్తూ నాడీ మండలానికి సహాయకారిగా పనిచేస్తుంది ఈ పంపబడిన వార్తలు రసాయన పదార్థములు ఏ ఏ పనులను నియమింపబడ్డాయో ఆయా స్నాయువులపై వివిధ అంగాలమీద పనిచేసి వాని పనులను నిర్వర్తిస్తాయి వీనినే "హార్మోన్సు" అన్నారు.

తమ ద్రావకములను నాళములద్వార ప్రత్యేక ఇంద్రియముల లోనికి ప్రవహింప చేయుటకు బదులు ఏకంగా రక్తములో పోయుటయే వీని విచిత్ర లక్షణము ఈ కారణమువల్లనే వీనికి నాళరహిత గ్రంథులని పేరువచ్చినది

వీనిలో ముఖ్యమైనవి "థైరాయిడ్" "పేరా థైరాయిడు" "ఎడ్రినల్స్" "ఐలెట్సు ఆఫ్ లేంగర్హాన్సు" "పిట్యుటరి" "గోనేడ్సు" అనునవి

"థైరాయిడ్" అనబడు నాళరహిత గ్రంథి గోడి గ్రుడ్డు ఆకారములో నుండును దీని బరువు ఇంచుమించు ఒక ఔన్సు కంఠమణికి ఇరుప్రక్కల చెరొకటి వుంటాయి

"పేరా థైరాయిడ్"—ఇవి నాలుగు బఠాణీ గింజలమల్లే వుంటాయి ఇవి థైరాయిడ్ చుట్టుపట్లా వుంటాయి

ఎడ్రినల్స్—ఇవి మూత్రపిండాలకు కొంచెము పైగా వున్న చిన్న గ్రంథులు. వీని బరువు థైరాయిడ్లో 1/7 వంతు వుంటుంది

వృక్కకము చుట్టునున్న నాళరహిత గ్రంథులనే "ఐలెట్సు ఆఫ్ లేంగర్హాన్సు" అంటారు

వీనిలో ఏఒక దాని ద్రావకమైన "హార్మోను" అనే పదార్థాన్ని కలిగుంటుంది ఇంద్రియాన్ని ప్రేరేపించడము దీనిపని.

నాళరహిత గ్రంథ మండలమును గూర్చి యిప్పుడిప్పుడే పరిశోధనా ఫలితాలు గోచరిస్తున్నాయి. అనవసర గ్రంథులను శరీరమునుండి తీసివేస్తే అనుకోని ఫలితా లేర్పడ్డాయి పూర్తిగా గండమాలని కుదర్చడానికని థైరాయిడ్ని పూర్తిగా తీసివేస్తే క్రమంగా ఆ వ్యక్తి పొడిగాను, మందముగాను, గేదె చర్మము గలవాడిగాను, కుండ బొట్టతోను, తయారయేడు అయోడిన్, థైరాయిడ్ ఎక్స్ట్రాక్టు తినుమాత్రంగా యిచ్చినట్లయిన మళ్లీ మామూలుగా తయారయేడు దీనినిబట్టి యీ నాళరహిత గ్రంథియొక్క ప్రాముఖ్యత తెలియుచున్నది

‘థైరాక్సిన్’ మానవుని ఆరోగ్యాభివృద్ధికెంతో ముఖ్యమని తెలియుచున్నది. న్యూజిలండ్ స్విట్జర్లండు మొదలగు దేశములలోని భూములలో ‘అయొడిను’ పాలు తక్కువగా ఉండటచే ‘గండమాల’ అనే రోగము విస్తారము ఈ కొరతను తీర్చడానికై ఉప్పులో అయొడిను కలిపి వుపయోగిస్తున్నారు స్విట్జర్లండులో

థైరాయడ్ హెచ్చుగా పనిచేయుట మూలముగా పిండి పదార్థములు మండుట అతి త్వరగా జరుగును దానివలన ఆ మనిషియొక్క బరువు హెచ్చిపోయి ఆ గ్రంథివలననే ప్రాణహాని సంభవించును

థైరాయడ్ శస్త్రచికిత్స సమయములో అకస్మాత్తుగా కాని పేరా థైరాయడ్ గ్రంథిని తీసివేయుటవలన స్త్రీకి, 8 లేక 9 సంవత్సరముల తరువాత ఆరోగికి ‘Titanus’ సుద్దు వాతమునకు గురియయి చనిపోతాడు అప్పుడు—రక్తమును పరిశీలించగా ‘కాల్సియము’ అను పదార్థము దానిలో తక్కువయి పోవుటవలన సుద్దు వాతము బయలుదేరినది బుజువైనది

‘ఎడ్రినల్’ మన శరీరములో సెయ్యవలసిన విధులు చాల వున్నాయి అందు మొదటిది రక్తపు పోటునుచక్కపెట్టుట దీనివలన శరీరానికి ‘గ్లూకోజ్’ అనే పదార్థమును సరిగా అందిచ్చుట, ఆకలి కలిగించుట, జాతీయ వృద్ధికి తోడ్పడుట జరుగుతాయి ‘ఎడ్రినల్’ గ్రంథిలో తయారయిన హార్మోను ‘ఎడ్రినలిన్’ ఇది శరీరావశ్యకతలపై చర్యవల్ల రక్తపు పోటుని క్రమపరుస్తుంది దానిని పదించుకు వీటుల్లు చేస్తుంది దీనివల్ల శరీరోష్ణమును క్రమపరుస్తుందన్నమాట ఎడ్రినలిన్ కారిజములోని ‘గ్లైకోజ్’ అనే పదార్థముపై చర్యవల్ల ‘గ్లైకోజన్’ ‘గ్లూకోజ్’ క్రింద మార్చబడును ‘ఎడ్రినలిన్’ ఎక్స్‌ట్రాక్టును మామూలు మనిషిలోనికి పంపిస్తే ఆకలి చచ్చిపోతుంది

ఇది జాత్యభివృద్ధి కెంతవరకు తోడ్పడుతాయో ఇంకా ఇప్పటిదాకా నియమింపబడలేదు కాని అది పిట్యూటరీ పనితో దీనికి సంబంధము ఉందని శాస్త్రజ్ఞుల ఆలోచన

ఐలేట్సు అఫ్ లాంగర్‌హాన్సు తయారు చేసిన ఇన్సులిన్ అనే పదార్థాన్ని కారిజములో తయారైన గ్లూకోజ్ ఎడ్రినలీ గ్రంథుల ప్రోత్సాహముతో స్నాయువులు తీసుకొంటాయి ఎవరిరక్తములో యీ ‘ఇన్సులిన్’ తక్కువగా వుంటుందో వారు ‘గ్లూకోజ్’ని ఉపయోగించుకోలేరు అందు మూలంగా రక్తములో ‘సుగర్’ భాగము ఎక్కువైపోయి అతిమూత్రవ్యాధి (*Diabeter Mellitus*) సంభవిస్తుంది స్నాయువులు గ్లూకోజ్ లేని మూలముగా తీసుకొన లేక పోషణ తక్కువయి సరిగ్గా పని చేయవు రోజురోజు రోగి బలహీనుడౌతాడు ‘ఇన్సులిన్’ని శాస్త్ర పరిశోధనలద్వారా కనిపెట్టడం మూలముగా అతిమూత్రవ్యాధిని ‘ఇన్‌జెక్షన్’ ద్వారా కుదర్చడము తేలికయింది

పిట్యూటరీ రెండు భాగములు ఒక్కొక్కటి మూడు ప్రత్యేక కార్యములను నిర్వర్తిస్తాయి వెనుక భాగము మూత్రపిండమును క్రమపరచి గర్భాశయమును అందంచేలా చేసి రక్తోద్రుక్తాల్లో కొంత ప్రాతవహిస్తుంది ముందటిభాగము పెరుగుటను క్రమపరచును, జాత్యభివృద్ధిని హద్దులోనుంచుటను, పాల తయారీ తను మాత్రంగాను ప్రోత్సాహిస్తుంది ఈ ప్రభావాన్ని థైరాక్సిన్‌తో పోల్చినప్పటికిని ఇది ప్రోటీన్‌లాంటి పదార్థమై యుంటుందనన్నారు పిట్యూటరీ ఎనుముభాగమును క్రమ పరమటలో చాల సహాయము చేస్తుంది ఇది కాని సరిగ్గా పనిచేయని యెడల మరుగుజ్జుత్వాన్ని, శిసుత్వము (*Infantilem*) (అంటే జాత్యాంగాలభివృద్ధిలేనివిగా ఉండుట) సంభవించును ఎక్కువగా కనక పనిచేస్తే యవ్వనము రాకపూర్వములోనికి దారి తీస్తుంది

Case—11 సంవత్సరముల బాలుడు 250 పౌనుల బరువు, 9 అడుగుల పొడవు ఉన్నాడు మరుగుజ్జత్వాన్ని నిదర్శనంగా 9½ సం॥ల బాలిక 35½ అం॥ల పొడవు 37½ పౌ॥ల బరువు కలిగివుంది

ఇది హెచ్చు లేక తగ్గగా పని చేసినయెడల జాత్యభివృద్ధికి నిరోధకము కలుగుతుంది ఈడొచ్చిన తరువాత దీనిలోని ముందు భాగము ఎక్కువగా పని చేస్తుంది దీన్నే *acromegaly* అంటారు అటువంటప్పుడు అభివృద్ధి కలకాలం వున్న భాగాలు అనగా చేతులు, కాళ్ళు, ముఖం ముఖ్యంగా గడ్డము ముక్కు ఇటువంటివి ఘోరంగా పెరిగి మృదుత్వం పోయి ఓవిధమైన గరుకుతనం యేర్పడుతుంది.

పిట్యూటరి ఎదటి భాగములో ‘*Harmone*’ కాని చాలీచాలకుండా ప్రవిస్తే ఓ విధమైన అత్తాలత్వము ఏర్పడుతుంది. ఈ విషయము *Pickwick-papers*’ లోని కుంభకర్ణుని ద్వారా అర్థం చేసుకొన వచ్చును

దీని మిగతా కార్యాలు థైరాయిడ్ మీద, ఎడ్రినల్ మీద, గోనాడ్స్ మీద పనిచేస్తూండడం ఇంచుమించు దీనిపని పెదపు మరాలకూ వున్న సంబంధంలాంటిది; ఎండోక్రైన్ మండలంలో అతి ముఖ్యమైనది

గోనాడ్స్ (ఓవరీస్, టెస్టీస్) ద్వితీయ లైంగికాంగముల అభివృద్ధిలో సహాయపడడం దీని పని స్త్రీలో "ఆస్ట్రిన్" అనే హార్మోన్ బుతుకాలాన్ని ఓవ్యులేషన్ని క్రమపరుస్తుంది పక్వమైన "ఓవమ్" fertilise అయింతర్వాత విసర్జించిన "గ్రాఫియన్ ఫాలికల్" 'కార్పస్ లూటియమ్' క్రింద పెరుగుతుంది ఇదప్పుడు 'ల్యూటిన్' అనే హార్మోనును తయారుచేసి, 'మెన్స్ట్రువేషన్ని' ఓవ్యులేషన్ని అధికం కాకుండా చేస్తుంది అంటే ముట్టు అవకుండా చేస్తుంది పాలగ్రంధుల్ని బలపరిచి ఇది పాల తయారీనికూడా ప్రోత్సహిస్తుంది గర్భవతులలో అలాంటి హార్మోన్లనే పిట్యుటరీ ఎదటి భాగంలో ప్రవించే 'ఆస్ట్రిన్'లాంటి హార్మోన్లనూ, "ఆస్ట్రిన్" యీ రెండూ ఆ స్త్రీ మూత్రంలో విసర్జింపబడతాయి వీటిని బట్టే స్త్రీలు గర్భవతులో కాదో నిర్ధయించుకుంటుంది ఇదొక్కటే నిశ్చయమైన పరీక్ష, మిగతవన్నీ అనుమానాలే

ప్రాబల్యం Influence నాళరహిత గ్రంధుల హార్మోన్లు శరీరంమీద ప్రాబల్యత కలిగివుండటచే మనిషియొక్క స్వభావం (Temperament) మీద కూడా వీని ప్రాబల్యత కనిపిస్తుంది ఉదాహరణంగా థైరాయిడ్ కొంచెం ఎక్కువగా పనిచేస్తే చురుకుదనం, తక్కువగా పనిచేస్తే మందత్వం వుంటాయి

ఒకప్పుడు 'Vornaffs' అనే ఆయన 'టెస్టిస్'ని మారుస్తే ముసలితనం పోతుందన్నాడు కాని ఈ రోజుల్లో పద్ధతి అనుమానాస్పదంగావుంది శస్త్రచికిత్స తాత్కాలిక ఫలితాల్నిచ్చింది కాని శాశ్వతఫలితాల్నియ్యలేదు అనేక విధాలుగా అనేకమంది విషయములో పనిచేసిరు 'Steinachs' అనే ఆయన అనేక విధాలుగా శస్త్రచికిత్స చేసి పరిశోధించగా 'వారనల్స్' చికిత్స ఫలితాలే కనిపిస్తే 'ఎండోక్రైనాలజీ'లో పెద్ద క్యోతి కలిగించదనుకున్నారు మానవ సృష్టిలో

ఎండోక్రైన్ హార్మోన్ గుణాన్ని యీ క్రింది విధంగా పరిశీలించాలి

1. ఏ గ్రంథయితే హార్మోన్ని తయారుచేస్తున్నదో దాన్ని జంతువునించి తీసేసి, గుణాన్ని పరిశీలించాలి

2. మామూలు జంతువుకి 'హార్మోన్' యిచ్చి చూడాలి (అప్పుడా జంతువులో యిది ఎక్కువుంటుంది)

3. అప్పుడా గ్రంథియొక్క రోగలక్షణాల్ని పరిశీలించాలి 'థైరాయిడ్'ని యీ విధంగానే పరిశీలించేరు. తలకప్ప (Tadpole) లో 'థైరాయిడ్'ని తీసేస్తే అది పెద్ద కప్పక్రిందతయారవలేక పోయింది మళ్లా 'థైరాయిడ్ ఎక్స్ట్రాక్టు'ని కాని అది నివసించే నీటికి కలిపితే అది తిరిగి కప్పక్రింద పెరగడం ఆరంభించింది మామూలు తలకప్పవుంటే నీటికి అధికంగా కాని 'థైరాయిడ్ ఎక్స్ట్రాక్టు' కలిపితే అది చెప్పలేనంత పెద్ద కప్పగా తయారయింది. ఈ ప్రయోగాల్ని బట్టి థైరాయిడ్ యొక్క, గుణగణాల్ని మానవుల్లో కూడా తెలుసుకున్నారు

అప్పుడప్పుడు పిల్లలి థైరాయిడ్ గ్లాండు లేకుండాగాని, పనిచేయనిదిగా కాని పుట్టుంటారు వీళ్ళని 'Cretins' అంటారు పిల్లలు పుట్టిన ఆరునెలలవరకూ శరీరం ఆరోగ్యంగానే ఆ వృద్ధి పొందుతూన్నట్టు కనిపిస్తారు కాని తరువాత వాళ్ళలో యీ 'క్రెటినిజమ్' వృద్ధిపొందుతుంది ఇది అలా 6 7 నెల్లదాక రాకపోవడానికిగల కారణం విశదంగా లేదు ఆ పిల్లపుట్టక పూర్వము తల్లి రక్త ప్రవాహంలోని థైరాయిడ్నీ, తరవాత తల్లిపాల ద్వారా తీసుకొన్నదీ ఆ పిల్లలో 6 నెలల దాకా 'క్రెటినిజమ్' రాకుండా కాగలదై యుండవచ్చు థైరాయిడ్ కొరత సాధారణంగా పిల్లల మొదటి సంవత్సరపు కొసభాగంలో ఛాయలు మాపుతుంది అప్పుడు కాని సరైనవైద్యం లేకపోతే, ఆజీవితంగా తెలివితక్కువగానూ మానసికంగానూ అభివృద్ధి చెప్పరానిదిగా అడ్డేస్తుంది అలాంటివాడు పొద్దుగా, మందంగా, నీరసంగా తయారవుతాడు వాని కండరముల ఎముకల్ని వాని క్రమస్థానముల్లో ఉంచనీయక పోవుటచే వంగిపోయి అవాకారంగా తయారవుతాయి వాడి నాలికవాడి నోటికి చాలనంత అయి ముందు కొచ్చేస్తుంది పంది ముక్కులా తయారవుతుంది వాడి కేశాలు తక్కువై పోయి ముట్టుకుంటే పోతూన్నట్టుంటాయి కనురెప్పలు పెద్దవిగా ఉబ్బుతాయ్, భుజాలమీద ముద్దముద్దలా క్రొవ్వు పెరుగుతుంది శరీరంమీద చర్మము ఎండిపోయి గరుకుగా ఉంటుంది

ఇంగ్లండులో ప్రస్తుతం ఈ 'క్రెటినిజమ్' చాలా తక్కువ డాక్టర్లు, పిల్లలే విద్యార్థిం మానసికంగానూ, భౌతికంగానూ బలహీనంగా కనిపిస్తే 'థైరాయిడ్ Extract' ఇచ్చేసి క్రెటినిజమ్ రాకుండా కాపాడుతున్నారు

పెద్దవారిలో యీ గ్రంథి పనిచేయుట మానేస్తే 'మిక్సోడిమా' అనే వ్యాధి వస్తుంది. మందంగానూ, మానసికంగానూ వృద్ధిలేని బాలుగనూ, చర్మము బాడిపోవటం, బోడితల, భుజాలమీద ముద్ద, ముద్దలాంటి క్రొవ్వు పెరిగి, అసహ్యంగా కళ్ళుచుటు ఉబ్బడం, దీని లక్షణాలు దీన్ని థైరాయడ్ *Extract* ఇచ్చి పోగొట్టవచ్చును అలా ఇస్తే మళ్లా మనిషి మామూలుగా తయారవుతాడు

థైరాక్సిన్ ముఖ్యమైన హార్మోన్, ఇది మామూలుగా పెరుగుటకేకాక, మానసిక, శారీరకాభివృద్ధికి మూలవిరాట్టు అదివను (*Iodine*) దీనిలో విస్తారంగా వుంటుంది కొన్నిచోట్ల భూసారంలో ఇది తక్కువై 'గండమాల' అనే రోగం వస్తుంది హిమాలయాల్లోనూ, ఆల్ప్సపర్వతాల్లోనూ ఇలా తక్కువై యుంటుంది ఒక్కొక్కప్పుడు ఈ 'గ్లాండ్' పెద్దదై గుండెల దాకా వ్రేల్లాడుతూ వుంటుంది అటువంటప్పుడు దీని పెరుగుదల కారణంగా పనిచేయుట మానివేయవచ్చును

థైరాయిడ్ హెచ్చుగా పనిచేయటంవల్ల కలిగే ఫలితాలు వేరు దీనివల్ల బాధపడే రోగుల కళ్లు ముత్యాలాగా వుంటాయి కారణం వాళ్ళ కనుగప్పలు ముడుచుకుపోయి కళ్ళు కనిపిస్తాయి కోపం కొద్దిగా వచ్చినప్పటికీ ధైర్యహీనంగా, చిరాకుగా *Excite* అయిపోతారు విసరించుకొన్న థైరాయడ్ గ్లాండ్ వుంటే మెడమీద ఉబ్బుకాయ మొలవటం, గుండెలు వేగంగా కొట్టుకోవటం, మొదలయినవి బయలుదేరుతాయ్ అలాంటప్పుడు హెచ్చుగ పనిచేసున్న ఆ థైరాయడ్ *Extract* లో కొంతభాగం తీసిస్తే ఆ రోగాన్ని బాగుచేయొచ్చు—

పెరాథైరాయడ్స్ కాని జంతువులోంచి తీసేసే దాని నాడీమండలం, కండరాలూ, హెచ్చుగా ప్రేరేపించటానికి 'ఫిట్స్' వచ్చేయ్. ఈ న్యూరో మస్క్యులర్ ఉద్రేకత (*Irritability*) అవస్థని *Tetany* అంటారు పెరాథైరాయడ్ హార్మోన్ లేకపోతే ఆ జంతువాట్టే కాలం బ్రతకదు

వీని పని రక్తంలోని కాల్షియాన్ని బలపరచడం కుర్రాళ్లలో ఒకొక్కప్పుడు *Tetany* రావచ్చు అప్పుడు పెరాథైరాయడ్ గ్లాండ్ కాదు, వాళ్లలో రక్తము లేకపోవడంమే కారణం పై రెండు రోగాల్ని కాల్షియం *Inject* చేస్తే నయం చెయ్యవచ్చును

పెరాథైరాయడ్ హెచ్చుగా పని చేస్తే రక్తంలో కాల్షియం మామూలుకన్న ఎక్కువై ఎముకల్లో గ్రహించి వాటిని మెత్తగా చేస్తాయి వాళ్లకి కొంచెము దెబ్బతగిలితే ఎముకలు వంగిపోతాయ్ హెచ్చుగ పనిచేస్తున్నప్పుడు *Tumour* క్రింద వస్తాయ్ వాటిని తీసివేస్తే మామూలుగా వుంటారు

Suprarenals — ఒక్కొక్క మూత్ర పిండం మీద కుచ్చుటోపీలా వుంటాయ్ ఇవి ఒక్కొక్కటి రెండు భాగాలు పైభాగాన్ని కార్టెక్స్, మధ్య భాగాన్ని మెడ్యుల్లా అని అంటారు

మెడ్యుల్లా ఎడ్రినలిన్ అనే (*Harmones*) హార్మోన్స్ తయారు చేస్తుంది ఈ మెడ్యుల్ల (*Medulla*) నరముల్లోంచే జనించింది

అలా కాకుండా కార్టెక్స్ *Embryonic cells* లో నుంచి ఉత్పత్తి అయి *Glands* ని జనింపచేస్తుంది

కార్టెక్స్ సంగతి మనకింకా పూర్తిగా తెలియలేదు కాని అది ఒక జంతువునుంచి తీసేస్తే ఆకలి పోవటం, శరీరపు బరువు పోవటం, నీరసించి చివరకు చనిపోవుట సంభవించింది *cortex* ని నాశనం చేసే రోగం కాని మనిషిలో ప్రవేశిస్తే అతడు పై లక్షణాలే చూపుతాడు దీనికి సుప్రారీనల్ క్షయ కారణం దీనినే '*Addisons disease*' అన్నారు ఈ రోగం కుదర్చడానికై పరిశోధనలుచేసి *cortin* అనే హార్మోన్ కనిపెట్టేరు ఇది యిస్తే రోగం కుదురుతుంది

ద్వితీయ జాతి ధర్మం గలిగిన ఈ *cortex* భాగం కాని పిల్లలలో హెచ్చుగా పని చేస్తే నాలుగేళ్ల కుర్రాడిలో జాత్యంగాలు వయసు మనిషిలో జాత్యంగాలులా పెరుగుతాయ్ స్త్రీలలో హెచ్చుగా పనిచేస్తే పురుషుల్లా తయారవుతారు మీసాలు, గడ్డం, బొంగురు గొంతుక దీని లక్షణాలు ఈ మార్పు వాళ్ల తత్వాన్ని కూడా మార్చి పురుషుల్లా ప్రవర్తింప చేస్తుంది

పిట్యూటరీ చాలా ముఖ్యమైనది నాళరహిత గ్రంథుల్లో ఇది మెదడుకు కిందు భాగమున దాని కొమ్మకొకదానికి అంటుకొని చిన్న ఎముకలపెట్టెలో అమర్చబడి యుంటుంది ఇది రెండు భాగములుగ వుండి వానిచే వేర్వేరు పనులు నిర్వర్తింప చేస్తుంది దీన్ని గూర్చి తెలుసుకొన్నకొద్దీ దీని పనులు మన కాశ్చర్యాన్ని కలిగింపచేస్తాయ్ ఇది బటాణీ గింజకన్నా చిన్నదైనా పెక్కు హార్మోనులను తయారు చేస్తుంది తతిమ్మా గ్రంథులను కంట్రోల్ చేసి అవి కొక్కుల్లా సరిగా పనిచేసేటట్లు చూస్తుంది.

పిట్యూటరీని కనక శరీరంలోంచి తీసేస్తే జాత్య గ్రంథులు వృద్ధి చెందవు మామూలు ఎముకల్లోకి

పిట్యూటరీ *Extract* ని గాని పంపితే అవి పంది కొక్కుల్లా తయారవుతాయి

పిట్యూటరీ అభివృద్ధికరమగు హార్మోనును తయారుచేయుట కాక, ఇంకా యితర హార్మోనులని తయారు చేస్తుంది వీనిలో రెండు థైరాయిడ్ మీద *Suprarenal cortex* మీద పని చేస్తాయి ఇవే *Thyrotropic hormone*, *Adrenotropic hormone* అని పిలవబడుతాయి పిట్యూటరీ రెండు *gonadotropic hormones* ద్వారా జాత్యగ్రంథుల మీద పని చేస్తుంది దీని నుంచి తయారైన *prolactin* అనే హార్మోన, క్షీర గ్రంథుల్నించి పాలని స్రవింప (తయారు) చేయడంలోను, *parathyrotropic hormone*, పెరథైరాయిడ్ గ్రంథుల్ని బలపరచడంలోను పని చేస్తాయి *Diabetogenic hormone* రక్తంలోని *Sugar* శాతాన్ని హెచ్చు చేస్తుంది

పైన చెప్పిన *hormones* అన్నీ ఈ *gland* ఎదటి భాగం తయారు చేస్తుంది ఇవి ఈ మధ్యనే పరిశోధించబడ్డాయి ఈ గ్రంథి వెనుక భాగము వైద్యంలో చిన్నదైనా కూడా చాలా ఉపయోగకారిగా వుంది వెనక భాగం లేకపోతే *Diabetes Insipidus* అనే వ్యాధి వస్తుంది దీని లక్షణాలు ఎక్కువదాహం, అతి పల్చటి మూత్ర విసర్జన అవటం వెనక భాగపు *Extract* యిచ్చి దీన్ని కుదర్చవచ్చు జాత్య గ్రంథులు కాని జంతువుల పిల్లల్నించి తీసేస్తే వాని గర్భోత్పత్తి కారణభూతులయ్యే అంగాల అభివృద్ధి ఆగిపోతుంది క్రొవ్వు అసహజంగా పెంపొందుతుంది పెరుగుదల ఆగిపోతుంది

ఓవరీ (*Ovary*) ఆస్ట్రిన్ (*Oestrin*), ప్రోజెస్టిన్ (*projestin*) అనే రెండు హార్మోన్స్ని తయారు చేస్తుంది ఓవరీలో చుక్కలు, చుక్కలుగా గుండ్రటి కణము లుంటాయి వీనినే గ్రాఫియన్ *follicles* అంటారు ప్రతి నెలా యిందులో ఒక *follicle* పెరిగి పెద్దదై పక్వమైన అండము (*Ovum*) కల్గి గుండ్రని రంధ్రము (*cavity*) కలదిగా తయారవు తుంది ఈ 'కేవిటీ' కూడా ద్రవాన్ని కల్గియుంటుంది ఈ అవస్థలో *ovary* నుంచి వచ్చే కణాలు 'ఆస్ట్రిన్' అనే హార్మోన్ని తయారు చేస్తాయి

ఓవరీలోని 'గ్రాఫియన్ ఫాలికల్' పగిలి అందులోని అండము 'ఫెలోపియన్ ట్యూబ్స్' ద్వారా గర్భాశయములోనికి పోవును ఈ సమయంలో దీని చుట్టూ వున్న లావైన పసుపు పచ్చని కణాలతో నిండినదై గ్రాఫియన్ ఫాలికల్ *corpus luteum* అని పిలవబడుతుంది ఈ *Corpus-lutem* '*projestin*' అనే హార్మోన్ని ఉత్పత్తి చేస్తుంది ఇది గర్భాశయములోనికి రక్త ప్రవాహం ద్వారా తీసుకోపోబడి అండాన్ని ఆహ్వానించేందుకు తగు సన్నాహాల్ని చేస్తుంది

అండము రేతస్సు (*spermatozoon*) తో కలియక పోయినట్లయితే (*fertilise*), ముట్టుగోడల్లో ఇది బయటకు నెట్టబడుతుంది అలా అయినట్లయితే *corpusluteum* వెంటనే *ovary* నించి మాయమవు తుంది అలా కాక అండము కలిస్తే (*fertilise*) అయితే ఈ *corpus luteum* గర్భధారణ సమయం పొడుగునా పెద్దదౌతుంది ఇది రక్త ప్రవాహంలోకి కలిసే *projestin* అనే హార్మోన (*placenta*) మావి పెరుగుదలకీ, దాని అభివృద్ధికీ కారణం మావి ఒక వాహికరహిత గ్రంధి ఇది రెండు హార్మోనులని ఉత్పత్తి చేస్తుంది ఇందులో ఒకటి *oestrin* లాగే పని చేస్తుంది రెండోది *corpusluteum* పెరుగుదలని పోషిస్తుంది

జాత్యగోవృద్ధి — గర్భిణీ రోజుల్లో మావి నుంచి వచ్చిన ఆస్ట్రిన్ మూత్రంలో హెచ్చుగా కనిపిస్తుంది ఇది స్త్రీ గర్భిణి ఔనో కాదో తెలియ చేసే పరీక్ష దీన్ని '*Ascheium*', '*Zondk*' అనే యిద్దరు జర్మన్ శాస్త్రజ్ఞులు కనుగొన్నారు వీరు గర్భిణిగా యున్న స్త్రీ మూత్రాన్ని జాత్యంగాలు వృద్ధి కాని చిన్న ఎలుకలలోకి పంపి, కొన్ని దినాలయ్యాక ఎలుకని చంపి చూస్తే జాత్యంగాలు అభి వృద్ధి చెందాయి అనగా కొన్ని గ్రాఫియన్ *follicles* పక్వమై '*corpora Lutea*' ఏర్పడింది ఈ పరీక్ష వైద్యులకు గర్భ చిహ్నాన్ని బుజువు చేసింది

గ్రాఫియన్ *follicle* ఉత్పత్తి చేసిన 'ఆస్ట్రిన్' స్త్రీలో ద్వితీయ జాత్య గర్భాలు అభివృద్ధి అవడానికి బాధ్యత వహించింది

తరువాత తయారవే పురుష జాత్య గ్రంధి లోని హార్మోను అందులోని 'ఇన్టర్ స్టిషియల్' కణాల్ని తయారు చేస్తుంది ఇవే పురుషునిలో తరువాత *spermatoza* క్రింద తయారవుతాయి దీని పేరు *Testosterone* ఇది పురుషునిలో గొంతుమార్పు, గడ్డం మొదలైన ద్వితీయ జాత్యగుణాల్ని కలిగిస్తుంది పది, పదకొండు ఏండ్లు వచ్చే దాకా పిల్లల మూత్రంలో కనపడదు ఆశ్చర్యకరం ఏమిటంటే ఈ పురుష హార్మోన్ మగవాల స్త్రీ మూత్రంలో కని పిస్తుంది ఇది వాళ్ల శరీరంలో ఎక్కడ యేర్పడ్డదో, ఎందుకొరకు ఏర్పడిందో ప్రస్తుతం మనకింకా తెలియ లేదు.

ఈ రోజుల్లో కూడా ఇంకా దీని మీద పరి శోధనలు చురుకుగా జరుగుతున్నాయ్ భవిష్యత్తులో మనకింకా క్రొత్త క్రొత్త సంగతు లందివ్వవచ్చు.

కలగూరగంప

భారతీయ ప్రాచీన క్రీడలు

సంస్కృతి, సభ్యత, యీ రెండు శబ్దములు మిక్కిలి సంశ్లిష్టములు. ఇవి పరస్పరము ఆధేయ్య - అచ్ఛేద్య సంబంధము గలవి. సంస్కృతి ఆత్మ యనబో, సభ్యత శరీరము. సద్గుణములను ఆత్మలో ఆహిత మొనర్చుకొనుట సంస్కృతి. శరీరము అవయవములవలన ఆ సద్గుణములను అభివ్యక్తి చేయుటయే సభ్యత. పావముగాని మన పూర్వులుగాని Polo, Tennis, Foot Ball, Cricket మున్నగు క్రీడ లెరుగనే యెరుగరని కొందరి అభిప్రాయము. కాని అది సరి కాదు.

మన ప్రాచీనక్రీడలు నాల్గు విధములు. 1 ఆత్మమునో వినోదార్థమైనవి 2 ప్రేక్షకజనుల ఆనందము కొఱకు 3 సగోత్సవాది ప్రధానములు 4 మిశ్రితములు

కృత్రిమ వృషభ క్రీడ

బాలురు ఎద్దువలె బట్ట కప్పుకొని సింహమువలె చర్మము గప్పుకొని క్రీడింతురు. ఇందు పశుపక్షుల ధ్వనులు కూడా పలుకుదురు

నిలయన క్రీడ

1 కొందరు బాలురు దాగియుందురు కొందరు వారిని వెదకుదురు. కొందరు పిల్లలు దొంగలుగా కొందరు పోలీసులుగా ఆడెదరు

2. బాలురు మూడు విభాగములుగా విభక్తులగుదురు పశుపాలకుడు, పశుచోరుడు, సేవాయితుడు. సేవకుడు మయిన బాలకుని పశుచోరుడు ఎత్తుకొనిపోవును పశుపాలకుడు వాని నన్వేషించును. ఇది శ్రీకృష్ణుడు వత్సవారణమున ఆడియుండెనని భాగవతమున చెప్పబడెను

మర్కటోత్ప్లవ క్రీడ

బాలకులు వానరులవలె చెట్లెక్కి ఆకొక వృక్షములపై ఎక్కుచు దాగుచు తిరుగుదు రనుకొందరు. భాగవతమున యీ ఆట కూడ పేర్కొనబడినది.

శక్త్యాదిమోచన క్రీడ

ఇంటి బంతివంటి దానిని వాని కందకుండ ఇతరులవద్దకు విసరబడును. బంతి గలవాడు చూచుచు నూరకుండును. అతడలసి తన వస్తువును కోరినప్పు డాతని కిచ్చివేయబడును

అహమహమికాస్పర్ధ క్రీడ

మూరగుగా నున్న బాలుని ఎవరు ముందుగా ముట్టుకొనెదరో యని పందెముతో ఆడుట.

భ్రామణ క్రీడ

ఒక బాలకు డింకొకని చేయి పట్టుకొని తిరుగుచు లేక లేచుచు కూర్చుండు ఆట

గర్తాదిలంఘన క్రీడ

ఎవ రెంతమూరము దుముకగలరో యను పరీక్ష.

బిల్వాది ప్రక్షేపణ క్రీడ

తీగ గాని బంతి గాని దారిలోనే తగిలి ధ్రుట మించునట్లు విసురుట

అస్పృశ్యత్వ క్రీడ

ఒకని నొకడు ముట్టుకొన యత్నించగా రెండవ వాడు తప్పించుకొనుటకై ప్రయత్నించును

నేత్రబంధ క్రీడ

1 వెనుకనుండి వచ్చి కనులు మూయగా వానిని గుర్తించుట

2 కనులు బట్టతో మూయబడినప్పుడు దాగియున్న బాలురను వెదకి పట్టుకొనుట

3. కన్నులు బట్టతో మూయబడిన వానిని నితర బాలకులు వచ్చి స్పృశించుచుందురు. బద్ధనేత్రుడు వారలను పట్టుకొనుటకు ప్రయత్నించును.

ప్రేంఖాందోళికా క్రీడ

ఊగుచునే రెండుయూయెల్లలెక్కి ఇంకను నూగుచుపోవుచుండుట

నృప క్రీడ

ఒకనిని రాజుగా నొకనిని మంత్రిగా జేసుకొని పను లొనర్చుట

హరిణాక్రీడనకము

లేడివలె దుముకుచు ఒకడు రెండవవానికి ముందు పోవుటకు ప్రయత్నించుట

వాహ్యవాహక క్రీడ

పరాజితుని భుజమెక్కి విజేత నడిపించుట

దేవ—దైత్య క్రీడ

కొందరు దేవతలై — కొందరు రాక్షసులై దుమ్ము ఎగురజిమ్ముచు పాడుదురు శివాజీ ఆడుకొని నట్లు—యవనులను పరాజిత మొనర్చినట్లుగా ఆడు కొందురు.

జలక్రీడ

1. చెట్లపై కెక్కి నీటిలోని కురుకుట ఒకరిపై నొకరు నీరు జిమ్ముట

2. కాళిదాసు, భారవి, మాఘుడు చెప్పినట్లు యీ ఆట స్త్రీ పురుషులలో కూడ గలదు

కందుక క్రీడ

1. బంతి పైకెగుర వేయగా గెంతినవాడు దానిని పట్టుకొనవలె. అట్లు పట్టుకొనలేకపోయినచో నతను మొదట బంతి విసరినవాని భుజమెక్కి మరల విసురును. అప్పుడు ఇతరులు బంతి క్రింద పడకుండనే పట్టుకొందురు

2. ఈ ఆట బాలబాలిక లందరు నాడుదురు. భిత్తినిపై గాని నేలపై గాని బంతి కొట్టి అణచి పెట్టుట ఇదే నేటి *Volley Ball* అందురు

వనభోజన క్రీడ

అడవిలోని కేగి ఆడుట, అచ్చటనే వంటలు చేసుకొని భుజించుట దీనినే నేడు *Picnic* అందురు.

రాసక్రీడ —ఇదుక బృందావనములలో శ్రీకృష్ణ లీలాను కరణము. ఉత్తర హిందూస్థానమున రాసు లీల, ఇట్టిదే. గుజరాత్ దేశమున "గరబానృత్య" మించుమించుగ నిట్టిదే

ఛాలిక్య క్రీడ —ఇందు ఆనేవారలు మధించి హోలీ కోలాటలలో వలె పాడుచుగు వాద్యములు ప్రయోగింతురు ఇట్టి ఆట పురాణములలో గూడ వర్ణించబడియున్నది

నియుద్ధ క్రీడ —ద్రుష్టులు ముష్టుడు లేక ముష్టి దెబ్బలాడుచు ఆడుదురు జరాసంధ భీముల మధ్య ఈ ఆటవలెనే జరిగెను

నృత్య క్రీడ —కొందరు నాట్యము చేయు దురు కొందరు దప్పుల్ కొట్టుదురు బాలబాలికలు కలిసి గాని విడివిడిగా గాని యీ ఆట ఆడుదురు

అక్ష క్రీడ —మహాభారత కథకు ఆధారభూతమైనది యీ ఆటయే ఋగ్వేదములో దీనికి విశేషము చెప్పబడినది

మృగయాత క్రీడ —వేట పేరుతో ముఖ్యముగ రాజులలో నిది ప్రసిద్ధమైనది

పక్షి క్రీడ —శ్యేనములవలె బకుల బట్టుట నేర్పబడిన యాట

మత్స్య క్రీడ —నావలపై నెక్కి రాజ పుత్రులు చేపల బట్టుట నేర్పెడి ఆట

చతురంగ క్రీడ —నేటి చదరంగము నావంటి ఆట

శాలభంజికా క్రీడ —కర్ర బొమ్మలతో లేక మట్టిబొమ్మలతో ఆడెడి ఆట

లతోద్వాహ క్రీడ —చెట్టును తీగను పెంచి యీ రెండింటికి పెండ్లి చేసెడి ఆట కుటుంబల ఇట్లే చేయుచుండెడిది తులసీబృందా వివాహము ధార్మిక కృత్యమని విశ్వాసము

పీఠా క్రీడ —చిత్రసుల్ల యను నొక ఆట దీని వర్ణనము మహాభారతములో ఆదిపర్వమున గలదు

కనక శృంగకోశ క్రీడ —పిచకారితో ఆడుట

వివాహ క్రీడ —వరుడు వివాహమునకై పడి లిన తర్వాత స్త్రీలు—వర-వధూ వేషములలో ఆడు దురు.

హల్లీశ క్రీడ —ఒక బాలుడు ఒక బాలిక- బాలుడు బాలిక ఇట్లు కూర్చొని మండలాకారముగ తిరుగుచు ఆడెడి ఆట

గానవర్ధన క్రీడ —కొందరు పాడుచు కొందరు దుముకుచు నాడెదరు.

నౌకాక్రీడ — నదీతీరనివాసులు నౌకలున్వయముగ నడుపుచు నాడుదురు ఇది కాశీపట్టణమున నిప్పటికిని జరుగుచున్నది

జలక్రీడ — జలమధ్యస్థులై భోజనాదులు గావించుట దుర్యోధనుడు జలస్తంభ విద్య నేర్చియుండెనని మహాభారత పాఠకు లెరుగుదురు

వనవిహార క్రీడ — పూవు లేరుట, మాలలు కట్టుట, సామగ్రి లేవిపే భోజనము తయారుచేయుట దీని రెండవ పేరు పుష్పాపచయ క్రీడ

అములక ముష్ట్యాది క్రీడ — పిడికిలి బిగించి అడుగుట నాప్పనిచో లేక తప్పు చెప్పినచో విజేత వానిని ముష్టిప్రహారముతో బరాజితునిగా జేయును

దర్దురప్లావ క్రీడ — మండూకములవలె దుముకుచుపోయెడి ఆట

నాట్యక్రీడ — నాటక మాడుట

ఆలాత చక్రక్రీడ — కొఱవి వెలిగించి త్రిప్పుట దానితో ఆకాశమున అక్షరములు వ్రాయుట

గదా క్రీడ — కృత్రిమగదాయుద్ధము చేయుట. ఇట్లే ధనుఃక్రీడ మున్నగునవి

అశోక పాదప్రహార క్రీడ — ఒక చెట్టు నలంకరించి నీరు పోసి పెంచుట స్త్రీ చెప్పుదెబ్బలు తిని ఇది పెరిగినదని చెప్పుచుందురు. దీనిని కాళిదాసు వర్ణించెను

చిత్ర క్రీడ — విరహావస్థలలో యువతునికై చిత్రములు వ్రాయుట *Painting, Drawing*

కావ్యవినోద క్రీడ — ఇందు 'బిందుచ్యుతకము – మాత్రాచ్యుతకము – సమస్యాపూర్తి, ప్రహేళిక, ఖడ్గబంధము, పద్మబంధము మున్నగు కావ్యరీతులు వచ్చును నేటి *Puzzles* కూడా ఇందు చేరును

వాజివాహ్య క్రీడ — అశ్వము నెక్కి బంతియాడుట గీతావళిలో తులసీదాసు దీనిని వర్ణించినాడ

కరివాహ్య క్రీడ — గజము నెక్కి బంతియాడుట

వ్యాఘవాహ్య క్రీడ —జేడి-దువ్వల రథముపై ఎక్కి పరుగెత్తుచున్న పక్షి క్రీడ కాదుట

గోవ క్రీడ —ఇది రాసక్రీడలోనిదే

ఘటక్రీడ — శిరస్సుపై ఎన్నో కుండ లుంచుకొని నడుచుట, వివ్వలపై నడచుట, గడలు తీసుకొని నడచుట ఒక త్రాడుపై నడచుట ఇవన్నియు ఘట క్రీడలే

ఇవి ప్రాచీనభారతీయుల ఆటల కొందటి విధము సంక్షేపముగ జెప్పబడెను (కళ్యాణ్)

శ్రీ తటపర్తి సూర్యనారాయణ.

భారతీయాధ్యాత్మిక భావాలు పాశ్చాత్యుల నవలలు

19 వ శతాబ్దాంతం వరకు పాశ్చాత్య ప్రపంచం భవిష్యత్తును గురించి ఉత్సాహంగా కలలు కంటూ ఉండేది కాని ఇరవయ్యో శతాబ్ద ప్రారంభానికి పాశ్చాత్యులలో ఆ ఆశాభావం కాస్తా అడుగంటి వారికి ప్రపంచభోరణి అంతా అయోమయంగా తయారయింది పాశ్చాత్యుల కళా స్వరూపం తారుమారై, అనవసరమైన అతిశ్య విషయాలకు ప్రాధాన్యం హెచ్చింది పాశ్చాత్యుల్లో చీలిలు పొడచూపటం వల్లనే కళలలో ఇలాటి ఫలితాలు కలిగాయని ప్రొఫెసర్ టోయన్బీ అన్నారు

ఇది ఇలాగ ఉండగా శాస్త్ర విజ్ఞానం అణుగర్భం భేదించి పరమాణుశక్తిని ప్రపంచం మీదికి వదిలిపెట్టింది అయితే మానవునికి ప్రాకృతిక శక్తుల మీద వచ్చినంత అధికారం ఆత్మావగాహనలోను, ఆత్మనిగ్రహంలోను రాలేదు యంత్రానికి వచ్చిన ప్రాధాన్యమూ, మానవుని అధఃపతనమూ, దీని మూలంగానే ప్రారంభమైనాయి ఈ దృక్పథంలో జీవితోపకరణాల విషయంలో తీసుకున్నంత శ్రద్ధ, ఆధ్యాత్మిక లక్ష్యాల విషయంలో కనబడనే లేదు ఇందు చేత స్పెంగ్లర్ అనే విజ్ఞానవేత్త చెప్పినట్లు ఈ యాంత్రికయుగము, ఆకాశాన్నంటే మహా నగరాలు, సుందరమైనవన్నీ కుత్సితమై ఛిన్నమై పోగలవేమోనన్న భయం కలగడానికి గట్టి అవకాశాలున్నాయి

నేటికాలపు పాశ్చాత్య వాఙ్మయంలో సందిగ్ధస్థితి, జీవితం అంతా ప్రయోజనరహితమైనదనే నిస్పృహదృక్పథము బాగా ఎక్కువగా కనిపిస్తున్నాయి ఈ విషయాలన్నీ జేమ్స్ జాయిస్ తన రచనల్లో గొంతెత్తి ఉద్ఘోషించాడు ఇతని రచనలలో సమాజంలో ఏర్పడిన అయోమయ పరిస్థితి, మానవాత్మాంతరాళాల్లో ప్రవేశించిన దుర్గతి విస్పష్టంగా ప్రతిఫలించాయి ఇలాగే థామస్మాన్, మార్సెల్ ప్రౌస్ట్ అనే నవలారచయితలు తమ రచనలలో నేటి నాగరికతలోని అధఃపతనాన్ని గురించీ, నీతినియమ రాహిత్యాన్ని గురించీ, విస్తృతంగా చిత్రించారు ఈ ముగ్గురు నేటికాలపు పాశ్చాత్యవాఙ్మయంలో ఒరవడిదిద్దిన ఉత్తమోత్తమ నవలా రచయితలు

అపూర్వ భావిల స్వప్నాలను గురించి కలలు గనే నేటికాలపు నవలల్లో కొన్నింటిలో ఇలాంటి భావాలు మరీ బాగా స్పష్టంగా కనిపిస్తున్నాయి ఆదర్శలోకపు నవలా రచన ప్లేటో వ్రాసిన యుటోపియాతో ప్రారంభమైనది ఈ రకం రచన నేటి కాలంలో ఫిలిప్ ఆర్వెల్, ఆల్డస్ హక్స్లేల వరకు అవిరతంగా సాగుతూనే ఉన్నది ఆర్వెల్ వ్రాసిన '1984' అనే వ్యంగ్య నవల చదువుతూంటే మనకు చాలా భయం వేస్తుంది పేరెన్నికగన్న కాలంలో శక్తివంతులయిన రచయితల కొందరు ఈ జాతి రచనలెన్నో సాగించారు సర్ థామస్ మోర్, ఫ్రాన్సిస్ బేకన్, శామ్యూల్ బట్లర్, విలియంమారిస్, ఎడ్వర్డ్ బెల్లామీ, హెచ్ జి వెల్స్ ప్రభృతులీ వర్గానికి చెందిన వారే అయితే ఈ జాతి 'భూతల స్వర్గ' రచనల పరిణతి నిరూపించడం ఈ వ్యాస లక్ష్యం కాదు ఈ జాతి రచనలలో పాతవాటికీ, కొత్తవాటికీ ముఖ్య బాగా తేడా కనిపిస్తున్నది పాతవాటిలో మానవజాతి భవిష్యత్తు ఉత్సాహకరంగా ఉన్నట్టు కనిపిస్తుంది కొత్తవాటిలో నైరాశ్యం తాండవమాడుతున్నది ఇటీవల వ్రాసిన ఈ జాతి నవల ఒకటి చదివితే, అది భయపడిపోయిన మనిషి పెట్టిన ఒక పెద్దగావు కేకలా ఉంది 1887 లో వ్రాసిన బెల్లామీ నవలలో మానవజాతి విషయంలో ఇంకా కొంచెం ఆశాలేశం కనిపిస్తుంది అయితే రెండు ప్రపంచ యుద్ధాలకు మధ్య, హక్స్లే 'బ్రేవ్ న్యూ వరల్డ్' అనే నవలలో శాస్త్ర విజ్ఞానం భూతల స్వర్గం సృజించగలదనే అభిప్రాయాన్ని పట్టుకుని బాగా అపహాస్యం చేశాడు.

శాస్త్రవిజ్ఞానం సృజించే భూతలస్వర్గంలో కవిత్వము, సౌందర్యము క్రమక్రమంగా మాయమై పోతాయనీ, ప్రతీ విషయము ఒక యంత్రంలా భయంకరంగా సాగిపోతూ ఉంటుందనీ ఇతడీ నవలలో గట్టిగా అవహేళన చేశాడు. ఆ తరవాత హక్స్లే వ్రాసిన 'ఏప్ అండ్ దిఎసెన్స్' అనే నవల గాని, ఆర్వెల్ వ్రాసిన 1984 గాని చదివితే నైరాశ్యం ఇంకా బాగా హెచ్చు పెరిగిపోయినట్లు కనబడుతుంది. ఆర్వెల్ 1984 అనే నవలలో మనుష్యుల ఆలోచనలు కూడా పసికట్టి శిక్షించే పోలీసులుంటారనీ, పిల్లల మీద కూడా ప్రభుత్వం గూఢచారిదళం ఏర్పాటు చెయ్యగలదనీ అప్పటి ఆంగ్లదేశం ఒక పెద్ద నియంతృత్వం క్రిందపడి నలిగి గజగజవణికిపోతూ ఉంటుందనీ వ్రాశాడు.

ఇదంతా చూస్తే ప్రపంచంలో భవిష్యత్తు భయంకరంగా మారిపోగలదనే సూచన బాగా కనిపిస్తున్నది. అయితే నీతి నియమశూన్యమయిన పరిస్థితుల్లో ప్రపంచం చాలా కాలం నిలబడలేదనీ, మానవుడు తన భౌతిక ప్రపంచాన్వేషణలోనించి బయటపడి క్రమక్రమంగా ఆధ్యాత్మికాన్వేషణలో పడక తప్పదనీ ప్రస్తుత పరిస్థితులు రుజువు చేస్తున్నాయి. ఆధ్యాత్మిక విజ్ఞానం ద్వారానే మానవుడు తన భౌతిక సమస్యలు సాధించవలసిన అవసరం కూడా నేడో రేపో రాక తప్పదని నేటి ప్రపంచ పరిస్థితి రుజువు చేస్తున్నది.

ఇలాంటి పరిస్థితులలో ఈ వినమయిన భావాలపై తిరుగుబాటు బయలుదేరడం సహజమే. ప్రాచీన కాలంలో ప్రపంచం ఆధ్యాత్మిక విషయాలపై బాగా అభినివేశం కనబరిచింది. ఆటుపిమ్మట శాస్త్రీయపరిశోధన భౌతికవిషయాలవైపు బాగా ఆసక్తిచూపించడం ప్రారంభించింది. ఈ పైన మానవమేధస్సీ రెండు విషయాలు సమన్వయం చెయ్యడానికి ప్రయత్నించవచ్చును. హెగెల్ తన తాత్విక దృక్పథంలో ప్రపంచ పురోగతి ఈ విధంగా ఉండగలదని సూచించాడు. అందుచేత మానవ మేధస్సింకా నూతన మార్గం వైపు తన దృష్టి మరలించగలదని మనం ఊహించవచ్చును.

ఈ విషయంలో ముందుగా పేర్కొనదగినవాడు బెర్నార్డ్ షా. ఇతడు ఒకానొక దివ్యశక్తి ప్రేరితమైన ప్రకృతి క్రమంగా దివ్యత్వంవైపు పురోగమిస్తున్నదని తన రూపకాల్లో వ్యంగ్యంగా సూచించాడు. ఇతని 'బాక్ టు మెథూసిలా, మేజర్ బార్బరా, మాన్ అండ్ సూపర్‌మాన్' అనే రూపకాలు దీనికి ఉదాహరణంగా ఇవ్వవచ్చును. వెల్స్ కూడా ఈ వర్గానికి చెందినవాడే. ఆధ్యాత్మికతకు ప్రాధాన్యం ఇవ్వకపోయినా క్రమక్రమంగా ప్రపంచం అభివృద్ధివైపు పురోగమిస్తున్నదని ఇతని 'ఔట్‌లైన్ ఆఫ్ హిస్టరీ' మొదలయిన గ్రంథాలనుబట్టి గ్రహించవచ్చును. ఇతడు విజ్ఞానమే మానవవిముక్తిసాధనమని విశ్వసించే రచయిత.

ఇటు తరవాత పరిగణింపదగినవాడు జోసఫ్ కోనార్డ్. ఇతడు విశాల మానవత్వానికి వ్యతిరిక్తమయిన మానవప్రవృత్తి చివరికి మానవత్వానికే బాధాకరంగా పరిణమింపగలదని తన నవలా వ్యక్తుల ద్వారా సూచించాడు.

ఇ. ఎమ్. ఫార్స్టర్ తన నవలలలో మానవవ్యక్తిత్వానికి ప్రాధాన్యం ఇచ్చి గౌరవించాడు. ఈ విధంగా పాశ్చాత్య వాఙ్మయంలో క్రమక్రమంగా

ఆధ్యాత్మిక దృక్పథానికి ప్రాధాన్యం ఎక్కువైంది అందుచేత కొంతమంది రచయితలు ప్రాచ్యాధ్యాత్మిక విజ్ఞానంపైపు తమ దృష్టి మరల్చడం ప్రారంభించారు

ఈ విధంగా ప్రాచ్యాధ్యాత్మిక విజ్ఞానంపైపు తిరిగి చూచిన ఇద్దరు పాశ్చాత్య రచయితల నిక్కడ పేర్కొంటున్నాను

ఆల్డస్ హక్స్లే ఈ విషయంలో ప్రప్రథమంగా పేర్కొనదగిన రచయిత ఇతనిలో ఈ కాలపు వాఙ్మయ యుగస్వభావం ఎక్కువగా ప్రతిఫలిస్తున్నది ఈతనిలో కవిహృదయము, విజ్ఞానవేత్త మేధ చక్కని సమ్మేళనం పొందాయి ఈ యుగంలో హృదయము, మేధ రెండు పరస్పరాధిపత్యంకోసం పోటు పడుతున్నాయి అందుచేత ఇతడీ విషయాంలలో సమన్వయం ప్రదర్శించడానికి అన్నివిధాలా అర్హుడైన రచయిత

ఇతడు 1921 లో మొట్టమొదటగా 'క్రోమ్ యెల్లో' అనే నవల ప్రచురించాడు అటు పిమ్మట 1945 లో 'టైమ్ మస్ట్ హావ్ ఎ స్టాప్' అనే నవల ప్రచురించాడు ఈ మధ్య కాలంలో వ్రాసిన నవలలన్నిటిలోను ఇతడు అనేకమైన శాస్త్రీయ దృక్పథాలను గురించీ ఆధ్యాత్మిక దృక్పథాలను గురించీ గ్రహించాడు

ఇతని మొట్టమొదటి నవలలో కథానాయకుడు హక్స్లే వంటివాడేమో ననిపిస్తుంది ఇతడు తోటివారందరు ప్రేమ నాటకాలాలపై కాలక్షేపం చేస్తూండగా తాను దైవాన్ని గురించి తక్కువగా ఊహించే భావంలో పడతాడు హక్స్లే ఈ పుస్తకం వ్రాసిన 24 ఏళ్ల తరవాత టైమ్ మస్ట్ హావ్ ఎ స్టాప్ అనే నవలలో తన అభిప్రాయాలన్నీ స్పష్టంగా వివరించాడు ఇందులో పరమేశ్వరునిపైపు దృష్టి మరలిస్తే తప్ప వ్యక్తి సమాజ సమస్యలు సాధింపబడవని దక్షంగా నిరూపించాడు

ఈ తరవాత ఇతని రచనలలో పేర్కొనదగినవి 'ఎండ్స్ అండ్ మీన్స్' 'ఐలెస్ ఇన్ గాజా' అనే రెండు నవలలు. వీటిలో ఇతడు ప్రాచ్యమహర్షుల ఆధ్యాత్మిక భావాలు విపులంగా వివరించాడు ఈ నవలలో కాలప్రవాహం మిథ్య అనీ, మన దైనందిన ప్రత్యేకాత్మలను ఆత్మధ్యానం ద్వారా పరమాత్మలో విలీనం చెయ్యడంవల్లనే కాల సమస్య సాధింపబడగలదని నిరూపించాడు. హైందవ వేదాంతంలో అనాసక్తియోగం ముఖ్యమైనది హక్స్లే రచనలలో ఈ అనాసక్తియోగాభిప్రాయాలు బాగాల, ప్రకాశించాయి

ఈ అనాసక్తిని గురించిన చర్చ ఇతడు వ్రాసిన 'పెరిన్నియల్ ఫిలాసఫీ' 'ఆఫ్టర్ మెనీ ఎ సమ్మర్' 'గ్రే ఎమినెన్స్' అనే గ్రంథాలలో బాగా ఎక్కువగా కనిపిస్తుంది

ఈ సందర్భంలో సోమర్‌సెట్ మామ్‌ను కూడా ప్రధానంగా పేర్కొనదగిన వసరముంది ఇతడు అనేకంగా నవలలు నాటకాలు కథలు రచించాడు. అయితే ఇతని రచనలలో ప్రస్తుతం మనం పేర్కొనదగిన ముఖ్య రచన 'రేజర్స్ ఎడ్జ్' అది 1944 లో ప్రకటింపబడినది ఇంతకు పూర్వం 1938 లో మామ్ భారతదేశం వచ్చి ఈ దేశం అంతా తిరిగాడు ఇతనిక్కడ యోగులను, మహాత్ములను అనేకమందిని దర్శించి భారతీయాధ్యాత్మిక దృక్పథం బాగా అవగాహన చేసుకున్నాడు ఇందులో కథానాయకుడు లారన్స్ డారెల్ ఇతని జీవిత వృత్తాంతమే ఈ నవలలో కథావస్తువు ఈ కథానాయకుడు ఇంతకు పూర్వం జీవిత విషయంలో తనకు కలిగిన భావాలన్నీ విడిచి ఒక నూతన జీవిత దృక్పథం అవలంబిస్తాడు చివరికి ఇతడు వేదాంత దృక్పథం అవలంబించి, అనాసక్త భావంలో దైనందిన వ్యవహారాల్లో పాల్గొంటూ ఉంటాడు

ఈ విధంగా ఆంగ్ల సాహిత్యవేత్తలనేకులు ఆధ్యాత్మిక దృక్పథం అవలంబించనిదే జీవిత పరమార్థం గ్రహించడం దుష్కరం అని గ్రహించి తమ రచనలలో ఈ దృక్పథం కనబరుస్తున్నారు

మళ్లీ తిరిగి ప్రాచ్యాకాశరంగంలో నూతనాధ్యాత్మిక తారక ఉదయిస్తున్నది అనేక మంది సాహిత్యవేత్తల హృదయ దర్పణాలలో ఈ తారకా కాంతులు తళతళ మెరుస్తున్నాయి

డాక్టరు టి రామారావు
('1963 జనవరి త్రివేణి నుండి')



విమర్శనము



రాజగోపాల విలాసము

చెంగల్వరాయ కవి ప్రణీతము, తంజావూరు సరస్వతీ మహాలు గ్రంథశాల, తంజావూరు వెల మూడు రూపాయలు

ఇది క్రీస్తుశకము 1633 లో పట్టాభిషిక్తుడైన విజయరాఘవ నాయకుని కంకితమైన అయిదాశ్వాసాల పద్యకావ్యము

పీఠికలో సూచించినట్లిది విజయ విలాసం తరవాత కొద్ది సంవత్సరాలలో రచింపబడిన కావ్యము

తంజావూరు ఆంధ్రకావ్యాలలో విజయవిలాసం ఉత్తమోత్తమమని విమర్శకులందరు అంగీకరిస్తారు అయితే ప్రస్తుతం తంజావూరు సరస్వతీ మహాలువారు ప్రకటించిన రాజగోపాల విలాసం విజయవిలాసంతో సరితూగజాలిన ఉత్తమ కావ్యము కొన్ని విషయాలలో శ్లేషకవి చేమకూర వెంకటకవికంటె మిన్న అని అనవచ్చును

చేమకూర వెంకటకవి, తన కావ్యంలో రసోత్పత్తికంటె శ్లేషలమీద ఎక్కువగా ఆధారపడతాడు ఇతనిలో రసదృష్టి తక్కువ కనక నేటి శబ్దరత్నాకరకారుడు ఈ కవిని కవులలో చతుర్థకక్ష్యలో చేర్చినట్టు కనబడుతుంది శబ్దరత్నాకరకారుని విమర్శకదృష్టిలో కొంత అతిశయోక్తి ఉన్నదనిపిస్తుంది ఎంత తీసివేసినా శాస్త్రీయ కవిత్వ దృక్పథాన్నిబట్టి పరిశీలిస్తే విజయవిలాసం ఆ కాలపు కావ్యాలలో ఉత్తమమైనదే అని అందరు అంగీకరిస్తారు

కాళకవి కవితా దృక్పథం, వేరు ఇతని కవిత రసప్రధానమయినది ఎక్కడో సకృత్తుగాగాని శ్లేషలే కనబడవు చేమకూరకవి కవిత్వం ఎక్కువగా శబ్దంలోని శ్లేషశక్తిద్వారా మనస్సుకు ఆహ్లాదం కలిగిస్తుంది కాళకవి కవితలో శబ్దార్థాలు రెండు అప్రధానంగా ఉండి హాయిగా సహృదయులకు రసస్ఫూర్తి కలిగిస్తాయి దీనికి కేవల రసదృష్టితో చూచినప్పుడు కాళకవి చేమకూర కవికంటె గట్టివాడే శ్రీకృష్ణుని అష్టమహిషులలో ఉద్భవించిన అష్టవిధ నాయికాభావాలు ఈ కవి చాలా హృద్యంగా వర్ణించాడు ఒక్క కథాఘటనలో నే ఇతడు చేమకూర కవికంటె కొంచెం లొచ్చని అనిపిస్తాడు

జాంబవతి విప్రలబ్ధాభావం రూపించే పద్యాలు కొన్నిమాత్రమే ఇక్కడ ఉదాహరిస్తున్నాను ఇవి కాళకవి సామాన్య కవితాస్థాయి మాత్రమే సూచిస్తాయి ఇవి జాంబవతి తన చెలికత్తెతో పలికిన మాటలు

"చింతా సంతతిజిక్కి
సొక్కి టెపయిం దేశీర్చి చింతింప నీ
ప్రాంతారామనికుంజపుంజములు
ఛాయన్ నిల్పి వామాక్షి! నీ
కాంతున్ దబ్బరనంచు వేడుదునకన్
గాసింబడం జేసితే!
కాంతా! యూపులు వేయుమాటలకు
లోగాకుండు నా గర్వ్యరే!
తగవులు తెగువలు బిగువులు
నగవులు సైపరాతవలపునయగాసి ఘటిలన్
మగువా! ఈ తగవెల్లను
మగవానికి జెల్లుగాక మగువకు దగునే!"

"తల్లడమేల నీ వరున
దప్పవటంచు నచేక నాయికా
వల్లభు డాడుమాట
గొరవంచన యంచు దలంచవైతివో
హల్లకపాణి! యీవికచ
హల్లక జాతిపరాగ జాతముల్
దల్లని మేనిపై పెకలు చల్లగ
నేగతి తాళ జేస్తివే!"

"ఎన్నడు సన్నుతించునిక
కెన్నడు నన్ దయమీఱజూచు నిం
కెన్నడు పుష్పమెల్ల ఘటియించునో!
యంచుదలంచు నాథునే
నన్నిటి చాకచేకినన
జాతిరా! యెగతి నోర్వనచ్చునే!"

ఈ విధంగా ఈ కావ్యంలోని నాలుగాశ్వాసాలలోను ఈ అష్టవిధ నాయికా శృంగార భావాలు కవి ఔచిత్యయుతమైన సుకుమార శయ్యలో వణిపించుకు పోయినాడు. ఒక పంచమాశ్వాసం మాత్రమే సంగ్రహ కథాత్మకంగా ఉండిపోయింది. ఈ కథాభాగానికి పూర్వాశ్వాసాలకు ఏదో విధంగా ఏకసూత్రత సంఘటింపవచ్చును కాని కవి కేవల మాహాత్మ్యపరమైన ఈ ఆశ్వాసం పూర్వాశ్వాసాలతో చేర్చినంతమాత్రం సముచితంగా లేదు.

దీనికి శ్రీ నిడుదవోలు వెంకటరావుగారి పీఠిక నాటి నిఖిల చారిత్రకవ్యక్తికి తార్కాణంగా ఉన్నది.

ఈ కావ్యానికి చివర శ్రీ వెంకటరావుగారు బ్రహ్మాండ పురాణాంతర్గతమైన సంస్కృత దండకారణ్య మాహాత్మ్యంకూడా చేర్చారు. ఇది పాఠకులు రాజగోపాలవిలాసంలోని పంచమాశ్వాసంలోని దండకారణ్య మాహాత్మ్యంతో పోల్చి చదవడానికి బాగా సహకరిస్తున్నది.

[illegible] ప్రధాన కావ్యంగా పరిగణింపదగిన రాజగోపాలవిలాసం పీఠికాదులతో ప్రశస్తంగా ప్రకటింపించిన మద్రాసు ప్రభుత్వ ప్రాచ్యశాఖ, పీఠికాకర్తలు శ్రీ నిడుదవోలు వెంకటరావుగారు ప్రత్యేకంగా అభినందనీయులు.

రాజగోపాల విలాసం ప్రాచీనాంధ్ర కవితాభిమానులందరు తప్పక పఠింపవలసిన కావ్యము.

అమరుక కావ్యము

కావ్యతీర్థ, కవితావతంస, శ్రీ గట్టి లక్ష్మీనరసింహశాస్త్రి, సాహితీ సమితి, తెనాలి

అమరుకకావ్యాన్ని గురించి పూర్వం తెనుగులో అనేక వాదాలు నెలకొన్నాయి. అమరుకశతకం సంస్కృత వాఙ్మయంలో ఉదాత్త ముక్తక సముచ్చయముగా గౌరవం పొందిన కావ్యము. ఆనంద వర్ధనుడు ధ్వన్యాలోకంలో 'అమరుక కవేః ఏకః శ్లోకః ప్రబంధ శతాయతే' అని దీని ప్రాశస్త్యం ఉగ్గడించాడు. అమరుకుని ఒక్క శ్లోకము ప్రబంధశతంతో సమానమని దీని తాత్పర్యము.

గట్టి లక్ష్మీనరసింహ శాస్త్రిగారి అనువాదం సంస్కృతపద ప్రచురంగా సాగిపోతుంది. ఒక్కొక పదం మూలార్థ వివరణంకోసం అధికంగా వాడడం కూడా అక్కడక్కడ కనిపిస్తుంది. వీరి అనువాదంలో ఒక్కొక్కచోట మూలంలోని సారళ్యము, ధారాశుద్ధి కనబడకపోతే కనబడకపోవచ్చును. కాని కవితలో అంతటా ప్రౌఢమైన ప్రయోగము, ఉదాత్తత అనర్గళంగా జాలువారుతుంటాయి.

ఈ క్రింది అమరుక శతక శ్లోకము సంస్కృతాలంకార శాస్త్రంలో చాలా వాదోపవాదాలకు గురి అయింది. జగన్నాథ పండితరాయలీ శ్లోకార్థ నిర్ణయంలో అప్పయ్య దీక్షితులపై తన విమర్శన శరపరంపరలు శృంఖలాను శృంఖలాలుగా ప్రయోగించాడు. పాఠకుల పరిశీలనార్థం ఇక్కడ మూలశ్లోకం అనువాదంతో కూడా ఉదాహరిస్తున్నాను.

"నిశ్శేషచ్యుత చందనం స్తనతటం
నిర్మృష్టరాగోఽధరో
నేత్రే దూరమనంజనే పులకితా
తన్వీ తవేయం తనుః
మిథ్యావాదిని! దూతి! బాంధవజన
స్యాజ్ఞాతపీడాగమే
వాపీం స్నాతుమితో గతాసి!
న పునస్తస్యాధమస్యాంతికమ్"

దీని అనువాదం ఇది—

"చన్నుగంబంటితము బాసిపోవ
ఘనచందనంబెల్లయు నీలాంగనం
బలు, రంజనోష్ఠము మృష్టరాగము,
పరిమళాంచ ఇన్నటే, వింతయుం
దరియంబోవు సుహృద్వ్యథాగమంబు
దూతీ! పల్కుచూ మృషల్
లలిస్నానార్థము బావికేగితి వెటుల్
కాదా! ఖలుం జేరగాన్"

ఈ క్రిందిపద్యము సరసము, స్వాదువు అయిన కవి అనువాద శైలికి తార్కాణంగా తీసుకోవచ్చును

"ఉరమున దారహారముల
చొప్పగ దాలిచినావు, నాతి! బం
గరు మొలనూలిగజ్జియలు
గల్లన మ్రోగగ, నాత్మ నర్తనా
పురముఖరంబు లంఘ్రులిటు
మ్రోతలతో బ్రియుమాడ చేసుకుం
బర కిడ బెట్టితే దెసల పై
జలకేతువనముల్ వసింపతో న్"

అమరుక కవితాభిమానులందరు ఇది తప్పక పఠింపవలసిన అనువాద కావ్యము

మీగడ తరకలు

శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి. ప్రకాశకుడు: వి. శంకరశాస్త్రి, ముక్త్యాల, కృష్ణాజిల్లా. వెల: 2-8-0.

ఇది కీ. శే. వేటూరి ప్రభాకరశాస్త్రి గారు రచించిన వేర్వేరు వ్యాసాల సంపుటి. వీటిలో శాతవాహనులు, శివకవులు, పండితారాధ్య చరిత్రము, ప్రాచీనాంధ్ర వచన కావ్యములు, మొదలైన సారస్వత విషయాలపై శాస్త్రిగారు చేసిన విశేష పరిశోధన తెలుస్తున్నాయి. వీటిలో శాతవాహనులు ఆంధ్రులనే అన్న విషయం నిరూపించడానికి శ్రీ శాస్త్రిగారు కొన్ని ప్రబల ప్రమాణాలు పేర్కొన్నారు. అయితే ఇవి శాతవాహనులు ఆంధ్ర ప్రాంతంలో కూడా తమ పరిపాలన సాగించారనే విషయం నిరూపించగలవు గాని ఈ చక్రవర్తులాంధ్రులే అని నిర్ణయించడానికి ఇవి అంతగా సహాయకారులు కాజాలవు.

ఈ వ్యాస సంపుటి చివరభాగంలో భాషలకు సంబంధించిన రెండు వ్యాసాలున్నాయి. వీటిలో 'భాషాపరిణామము' వ్యావహారిక భాషా వాదానికి సంబంధించింది. దీనిలో శాస్త్రిగారు వ్యావహారిక భాషలో మార్పులు, మారేందుకు మొదలైన ప్రయోగాలు ఎవరికి తోచినట్లు వారు వ్రాసుకుపోయినప్పుడు భాషకు ఒక దారి తెన్ను లేకుండా పోతుందని తమ ఆందోళన సూచించారు.

అయితే వ్యావహారిక భాషావాదం శాస్త్రిగారు తలచినంత ఒక దారి తెన్నూ లేనిది కాదు. వ్యావహారిక భాషకు వ్యాకరణాది సంస్కారాలుండాలని వ్యావహారికవాదులూ అంగీకరిస్తారు. అయితే ఈ వ్యాకరణం శిష్టజన వ్యవహారాన్ననుసరించి మార్పు చెందాలనీ, వ్యావహారిక భాష శిష్టప్రయోగాలమీద ఆధారపడి ఉండాలనీ, ఆంగ్లాది భాషల వ్యాకరణాలన్నీ ఈ సంప్రదాయంమీదనే రచించారనీ, ఆ మార్గమే మనము అనుసరించాలనీ వ్యావహారికవాదు లంటారు.

బహుశః శాస్త్రిగారు ఈ వ్యాసం వ్యావహారికవాదం ప్రారంభమైన రోజులలో వ్రాసి ఉండవచ్చును.

శాస్త్రిగారి వ్యాసాలు ఆంధ్రభాషా పరిశోధకులకు అమూల్యములైనవి. ప్రభాకర పరిశోధక మండలి వారు శాస్త్రిగారి వ్యాసాలన్నీ పుస్తకరూపంలో ప్రచురించడం అత్యంతావశ్యకమైన విషయం. ఇల్లాగే వీరు శాస్త్రిగారు వ్రాసిన వ్యాసాలన్నీ క్రమక్రమంగా పుస్తకరూపంలో ప్రచురింపగలరని ఆశిస్తున్నాము.

ఈ గ్రంథంలో సమకూర్చిన వ్యాసాలకు చివర వ్యాసం ప్రకటించిన పత్రిక, కాలము కూడా ఉదాహరిస్తే పాఠకుల కిది ఇంకా ఉపయోగకరంగా ఉండేది.

ప్రజ్ఞా ప్రభాకరము

వేటూరి ప్రభాకరశాస్త్రి, ప్రకాశకులు: యోగ మిత్రమండలి మద్రాసు, కాపీలకు వి. శంకరశాస్త్రి, ముక్త్యాల, కృష్ణాజిల్లా. వెల లేదు.

ఇది శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారి ఆత్మకథ. ప్రభాకరశాస్త్రిగారి జీవితం రెండు విధాలుగా విభజింపవచ్చును. ఒకటి వారి నిరంతర సాహిత్య

పరిశోధన. రెండవది సహజంగా జీవితంలో అను స్యూతంగా వస్తున్న ఆధ్యాత్మికాన్వేషణ.

శాస్త్రిగారి వాఙ్మయపరిశోధన ఆంధ్ర సార స్వతాభిమానులందరికీ బాగా తెలిసినవిషయమే.

వారి ఆధ్యాత్మిక పరిణతిని గురించి వారికి అత్యంత సన్నిహితులైనవారి కొందరికో తప్ప ఇతరుల కంతగా తెలియదు

ప్రస్తుతం ప్రభాకర పరిశోధకమండలివారు ప్రకటించిన ఈ చిన్నపుస్తకంలో శ్రీ శాస్త్రిగారు అత్యుత్కృష్టమైన తమ ఆధ్యాత్మికానుభవాలెన్నో విపులంగా వివరించారు.

శాస్త్రిగారు చిరకాలం గడ్డువ్యాధులతో బాధపడుతూండేవారు. వారికి సెవివి ఆనే మహాయోగులతో పరిచయం కలిగిన ఉత్తరకాలంనుంచీ ఆరోగ్యం పటాపంచలై అనితర సాధారణమైన దివ్యానుభవాలెన్నో కలగడం మొదలు పెట్టాయి అప్పటినించీ వారి జీవితదృక్పథమే మారిపోవడం మొదలుపెట్టింది. తమ శక్తులతో వారు అనుదినము రోగపీడితులై బాధపడేవారి కెందరకు సహాయపడి చికిత్స చేస్తూండేవారు. చివరి దినాలలోకూడా వారు దీర్ఘమైన పరోపకార చింతతో శరీర ప్రాణ త్యాగం చేసినట్టు కనబడుతుంది.

దురదృష్టవశాత్తు శాస్త్రిగారు తలపెట్టిన స్వీయ చరిత్ర పూర్తికాకుండా వారు పరమపదించడం జరిగింది. అసంపూర్ణమైనా ఈ స్వీయచరిత్ర మన తెలుగు వాఙ్మయంలో బయలుదేరిన స్వీయచరిత్రలలో ఉత్తమోత్తమ కృతులలో చేర్పదగిన రచన దీనిలో శాస్త్రిగారి గ్రాంథికరచన ఉదాత్తగంభీర శైలిలో సాగిపోతూ, అడుగడుగునా అర్థగౌరవంతో తొణికిసలాడుతూ ఉంటుంది.

శాస్త్రిగారు తమ సాహిత్య జీవితంలో ఎదు ర్కొన్న ఒడిదుడుకులను గూర్చి ఈ ప్రజ్ఞా ప్రభా కరలో అంతగా వివరంగా వ్రాయలేదు 'సాహిత్య జీవనము—అరకుడుప్పు' అనే ప్రకరణంలో మాత్రమే వారు సాహిత్య పరిశోధనలలో తమకు, వీరేశలింగ కవికి మధ్య బయలుదేరిన వాదోపవాదాలనుగూర్చి, వాదాల పట్టుదల ఒక్కొక్కప్పుడు యథార్థ విష యాలను అస్తవ్యస్తం చేసిన సందర్భాలను గురించి, తమ ఉద్యోగ పరిస్థితులనుగురించీ ముక్తసరిగా వ్రాసుకు పోయారు

శ్రీ శాస్త్రిగారి జీవితచరిత్ర వారు రచించిన ఈ క్రిందిపద్యంలో చాలావరకు ప్రతిఫలిస్తున్నది.

"కవితాశిల్పము పల్పగా దొలుత
 తెన్గుల్ రేగ నాకుం, గృతుల్
చివురొత్తెన్; వినమోదము పెంచె
 విక నాచే జెల్లని కల్లబొ
ల్లి వినోదంబు లిటే జరామరణముల్
 చీపల్ వారంబార్చి, పు
ట్టువు సెన్కన్ సఫలీకరించుకొని,
 యింటుల్ గట్టితిన్ మాలిమై."

ఇంతటి ఉత్తమ స్వీయచరిత్ర ప్రకటించిన ప్రభాకర పరిశోధకమండలివారు ఆంధ్ర వాఙ్మ యానికి కొనర్చిన సేవ అమూల్యమైనది.

ప్రభాకర ప్రవచనములు

యోగమిత్రమండలి, తిరుపతి. వెల లేదు.

ఇది ప్రభాకరశాస్త్రిగారు అప్పుడు చేసిన ఇష్టగోష్ఠి ప్రసంగాలసంపుటి వారిపై శ్రద్ధాళువు లయిన శిష్యులు, అభిమానులు కొంతమంది ఆయా సందర్భాలలో వారు చేసిన ప్రసంగాలు సేకరించి ఇప్పుడీ పుస్తకరూపంలో వెలువరించారు

ఈ ప్రసంగాలలో కూడా చాలా చోట్ల వారు అనుదినము చేసిన చికిత్సలు మొదలైన వాటినిగూర్చిన విశేషాలున్నాయి. కేటి వైద్యవిధానాలు అనుసరించే వారికి చికిత్సావిధానం చాలా ఆశ్చర్యకరంగా కని పిస్తుంది

శాస్త్రిగారికి కాళిదాస కవిత కంటె భవ భూతి కవితపై ఎక్కువగా అభిమానం ఉండేది దీనికి గల కారణాలు, వారి సాహిత్య దృక్పథము, ఆధ్యా త్మిక వ్యక్త్వము మొదలైనవి తెలిసికోగోరే వారందరికీ ఈ పుస్తకం బాగా ఉపయోగిస్తుంది.

యోగమిత్రమండలివారు ఈ ప్రసంగాలు మొదలైనవన్నీ కలిపి శాస్త్రిగారి సమగ్ర జీవితచరిత్ర ప్రచురిస్తే, అది ఇంతకంట ఎక్కువగా శాస్త్రిగారి సర్వతోముఖ చరిత్రాభిమానులకు సహాయకారి కాగలదని భావిస్తున్నాను.

బుద్ధావతారము

[నాటకము]

విద్వాన్ బండ్లి సుబ్రహ్మణ్య కవి, కోట పాలెము, ఎమ్. ఎస్. ఎమ్. వెల : 1–12–0.


BETTER THAN THE BEST
Co-optex
FABRICS
కో-ఆప్టెక్స్
వస్త్రాలు
ఆబాల గోపాలానికి
ఆకర్షణీయమైనవి
మద్రాస్ స్టేట్ హాండ్ లూం వీవర్స్
కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్

[illegible] 7 అంకముల నాటకము

ఈ నాటకంలో [illegible] [illegible] నాటక [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] పాత్రోచిత [illegible] [illegible] [illegible] అందుచేత [illegible] నాటకములలో [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

[illegible] ఈ నాటకంలో [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ప్రాచీన [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

ఈ [illegible] రచనలో నాటక రచనా [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఉన్నది [illegible]

ఇది [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

[illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible]
సాగర [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible]

[illegible] [illegible]
[illegible] [illegible] "

[illegible]

[illegible] శ్రీ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

శ్రీ [illegible] [illegible] ప్రచురించిన [illegible] శ్రీ [illegible] ఉన్నది

1929 [illegible] ఈ [illegible] [illegible] [illegible] [illegible]

ఇది [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

సాముద్రిక విజ్ఞానము

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

ఇది శ్రీ [illegible]

ప్రాచీన సాముద్రిక శాస్త్ర [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

Printed & published by S Sambhu Prasad at the Andhra Patrika Press No 7, Thambu Chetty Street, Madras. Editor., S. Sambhu Prasad.

నేడు మీరు మెక్లీన్స్‌తో పళ్లు తోముకున్నారా?



మీటూత్ బ్రష్ మీద మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్‌పేస్టును కొంచెం వేసుకుని పళ్లుతోముకొండి — ఆటుపైన మీనోరు అత్యద్భుతంగా ఎంత పరిమళవంతంగా ఉంటుందో చూడండి. దంతక్షయానికి మూలకారణమైన నోటిలోని ప్రమాదకరమైన ఆమ్లాలను మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్‌పేస్టు వెంటనే విరిచివేసి అసహ్యకరమైన పసరకలను తొలగించి పళ్లను శుభ్రపరచడంతోపాటు మీశ్వాసను పరిమళభరిత మొనర్చుతుంది.

నోటి ఆరోగ్యం తెల్లని ఆకర్షణీయమైన దంతాల నిమిత్తం నిత్యం - రోజుకు రెండుసార్లు, మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్‌పేస్టును ఉపయోగించండి. దీని పరిశుభ్రతకు సాటిలేదు

కనుక మెక్లీన్సును కొనండి!



MTY-4 TEL.

ఇప్పుడు పెద్ద సైజులోనూ, మరిన్ని అధిక లాభకరమైన భారీసైజులోనూ దొరుకుచున్నది

వ్యాపార వివరాలకు జె ఎల్ మోరిసన్, సన్ అండ్ జోన్స్ (ఇండియా) లిమిటెడ్
పో బా 8527 బొంబాయి 26 పో బా 387 కలకత్తా పో బా 1370, మద్రాసు

అతిథి సత్కారానికి అమోఘమైనది



హేమ — ఏమిటి పిన్నీ, నిన్న మా ఇంటికి వచ్చిన పెద్ద మని
షిని కేవలం కూరల ప్రశ్నలు వేసి పంపించావు? కాస్త కాఫీ పెట్టి కొంచెం ఫలహారం గాని పానీయం గాని ఇవ్వ లేక పోయావా?

శ్రీరు — వస్తువుల ధరలు ఇలా మండి పోతూంటే ఏం ఫలహారాలు పెట్టగలనమ్మా? పైగా అతడు ఏ గడియా కూర్చుండు కాకా టైము లేదంటూంటే ఏం పానీయం ఇవ్వగలను?

హేమ — అదేమిటండీ, ఓ గ్లాసుడు 'టీ' తయారు చేసి ఇవ్వ వచ్చునే మీకు తెలుసు కదా — 'టీ' అతి చవకగా అతి త్వరగా శ్రమ లేకుండా తయారు చేయవచ్చునే!

శ్రీమ — అవును నిజమే సమయానికి తోచలేదు ఎంత మంద బుద్ధి నాది!

అతిథి సత్కారానికి నిజంగా 'టీ' అమోఘమైనది

మంత్ర శక్తి నిచ్చే పానీయం

"టీ" త్రాగండి



ఇండియా టీ కర్తృవారివల్ల ప్రచురింపబడినది

CTB 70